# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, మార్చి 12, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --6

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 21

**WEDNESDAY, THE 12th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 6**

21 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## బుధవారము, మార్చి 12, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగే విధంగా ''తొలుత కుదుర్చుకున్న రాయితీల ఒప్పందాన్ని ఉల్లంఘించడానికి కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ యాజమాన్యాన్ని అనుమతించడం గురించి
6. 2003–04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

అభ్యర్థనలకై చర్చ

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XI (11) | – | రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు |
| అభ్యర్థన నెం. XXXIV (34) | – | చిన్న తరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం. XXXIII (33) | – | భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం. XXXV (35) | – | ఇంధనం |

----------

**( కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు '' రైతుల నుంచి నిర్బంద వసూళ్లు నిలిపి వేయాలి '' అని వ్రాసిన ప్లే కార్డ్సు ప్రదర్శించారు)**

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకశిర): ముఖ్యమంత్రిగారు సభకు ఇచ్చినటువంటి హామీ కరువు ఉన్న ప్రాంతాలలో సహకార బ్యాంక్ రుణాలు వసూలు చేయవని చెప్పారు, నవంబరులో చెప్పారు. ఖచ్చితంగా వసూలు చేయమని ఆర్డర్సు పంపించారు, సహకార బ్యాంకులు నిర్బంధ వసూలు చేస్తున్నారు. దయచేసి మీరు చూడండి, ఈ ఆర్డర్ కాపీ మీకు పంపిస్తున్నాను. మీరు పర్మిషన్ ఇస్తే నేను చదువుతాను. ముఖ్యమంత్రిగారు సభలో ఇచ్చిన స్టేట్మెంటు, రెవెన్యూ మంత్రిగారు ఇచ్చిన స్టేట్మెంటు, ఈ సభకు ఇంత అవమానం . రైతులు పరిస్థితి ఏమిటి? ఈ లెటరు చూస్తావుంటే చాలా బాధ వేస్తుంది.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, బలవంతం వసూళ్లు చేయమని ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. రైతుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లా రైతులు మీకు విన్నపాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వానికి చలనం లేదని మీరు ఆదుకుంటారని మీకు విన్నవించుకున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ప్రజలలో విశ్వాసం కోల్పోతారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగామ): అధ్యక్షా, ప్రభుత్వం సభలో ఇచ్చిన హామీలకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు పొంతన లేకుండా ఉన్నది.

(అంతరాయం)

శ్రీ వనమా వెంకటేశ్వరరావు(కొత్తగూడెం): అధ్యక్షా, సన్నకారు రైతాంగం బాధపడుతున్నారు. వరంగల్ జిల్లాలో ఎన్ని ఆత్మహత్యలు చేసుకుంటున్నారో ఆయనకు తెలుసా?

MADAM SPEAKER ; First, let me read out the Adjournment Motions. I have received one Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding " Forcible collection of co-operative loans from poor, small and marginal farmers in spite of the Government assurance, leading to suicides in the State." The said Adjournment Motion has been Disallowed.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీనీ స్పెసిఫిక్‌గా చెప్పమనండి. Madm Speker, I am reading out the letter written by MD, APCOB, which is contrary to the announcement made by the Government in the House.

(అంతరాయం)

Madam Speaker it says " It is needless to mention that arrear demand under ST Loans and LT Loans is not eligible for conversion and postponement respectively. Further, considering the problems involved in conversion of ST Loans and postponement of LT Loans, you are advised to concentrate on recovery of loans for strengthening of the co-operative credit structure." Madam, this is the letter.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ రోజుతోటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిమాండ్ అయిపోతుంది. మధ్యాహ్నం మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. రేపు అగ్రికల్చర్, కోపరేషన్ డిమాండ్ , సెంకడ్ బ్యాచ్ మొదలు అవుతుంది. అప్పుడు గౌరవ సభ్యులు డిస్‌కస్ చేయవచ్చు. టైమ్ వృధా చేయకుండా తరువాత ఏజండాకు వెళితే బాగుంటుంది.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సభలో చెప్పిందానికి గౌరవ లేకుండా పోయింది.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ(పెదకూరపాడు): అధ్యక్షా, ప్రజలందరు గమనిస్తూ వున్నారు, ఇది ప్రజా సమస్య.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, వెంకటరావు ప్రొద్దు వాలింది, కొంచెము జాగ్రత్త.

MADAM SPEAKER : If you want to discuss, you can come in another form. I will certainly allow the discussion. But, now I will not allow anybody.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నెల రోజులైంది ఒక్క 304 వచ్చిందా?

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ అవర్ రెండు గంటలు తీసుకొంటే ఎట్లా వస్తాయండీ?

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మా హక్కులు కాపాడాలి., సిగ్గు లేనటువంటి ఆర్డర్సు ఇస్తున్నారు.

శ్రీ పి. లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చి ఇవ్వలేదని గుండె మీద చేయివేసుకొని చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, సిగ్గు, చీము, నెత్తురు ఏమైనా వుందా? వీరికి ఉన్నాయా? ఇటువంటి ఆర్డర్సు ఎట్లా ఇచ్చారు? తెలిసి ఇచ్చారా? తెలియక అధికారులు ఇచ్చారా చెప్పండి వివరంగా. మీ దృష్టికి నేరుగా రైతుల వచ్చి చెప్పుకున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మీరే ఆదుకోవాలి. మీరు మా రెస్క్యూకి రావాలి.

(అంతరాయం)

ఉ.8.40

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : పనికిమాలిన మాటలు ఎవరు మాట్లాడుతున్నారో, పనికిమాలిన పనులు ఎవరు చేస్తున్నారో ఈ సర్క్యులర్ చూస్తే తెలుస్తుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఇంతకంటే మోసం, దగా ఎక్కడైనా ఉందా? This government has become so thick skinned.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ప్రచారం చేస్తున్నారు. ఇంప్లిమెంటేషన్‌లో బాధ్యతారాహిత్యం చూపిస్తున్నారు. నిర్బంధ వసూళ్లు చేయమని చాలా బ్రహ్మాండంగా ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి సర్క్యులర్స్ ఒక్కసారి చూడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గవర్నమెంట్‌ను స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమనండి. లేదంటే క్వశ్చన్ అవర్ వాయిదావేసి చర్చను ప్రారంభించండి. రైతులగురించి వీరికేమీ అవసరం లేదు. నిర్బంధ వసూళ్లు చేసినా ఫర్వాలేదు, ఇంకేమైనా ఫర్వాలేదు, సభలో ఒకటి చెప్పి బయటకు మరొకటి చేస్తామంటున్నారు. మీరైనా వారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

MADAM SPEAKER: Do you want to give a statement?

శ్రీ వై. రామకృష్ణుడు: స్పీకర్‌గారు ఒక ఆల్టర్‌నేటివ్ ఇచ్చారు. ఇంకో ఫామ్‌లో వస్తే పోస్ట్ చేస్తామని చెప్పారు. నేను కూడా ఒక ఆల్టర్‌నేటివ్ ఇచ్చాను. కోఆపరేటివ్ డిమాండ్స్‌పైన మాట్లాడమని చెప్పాను. ఆ చర్చలో పాల్గొని చెప్పవచ్చు. ఈ రెండు ఆల్టర్‌నేటివ్స్‌లో దేనినో ఒకదానిని ఛూజ్ చేసుకోవచ్చు. ప్రతిరోజు 15 నిమిషాల టైమ్ వేస్ట్ చేయటానికే నిర్ణయించుకున్నారు. 30 x 15 నిమిషాలు చూస్తే వారు ఎంత టైమ్ వేస్ట్ చేశారో తెలుస్తుంది. ఇప్పటికైనా ఎజెండాకు రండి. తప్పకుండా డిమాండ్స్ వస్తాయి. డిమాండ్స్‌పైన మాట్లాడండి, మంత్రిగారు సమాధానం చెబుతారు. లేకపోతే స్పీకర్‌గారు చెప్పినట్లు సపరేట్‌గా నోటీస్ ఇవ్వండి. We are ready to answer.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, సమస్య తీవ్రతను దయచేసి గమనించాలని కోరుతున్నాను. మీరు మరొక ఫామ్‌లో రండి, ఎలా చేస్తామని అంటున్నారు. అంతా మీరు చూస్తూనే ఉన్నారు. 304లు రోజులతరబడి పోస్ట్‌పోన్ అవుతూపోతున్నాయి. ఇంతవరకు ఒక్కటి తీసుకురాలేకపోతున్నాము. అది మా పుణ్యమో, మీ పుణ్యమో అనేది ప్రజలు చూస్తున్నారు. దీంట్లో పుణ్యమేదైనా ఉంటే మాది ఉంటుంది, పాపం మీది ఉంటుంది. మంత్రిగారు ప్రతిరోజు 15 నిమిషాలు వేస్ట్ చేయటం ఆనవాయితీ అవుతోందని చెబుతున్నారు. మా బాధల్లా ఒక్కటే. దీనిని రెగ్యులర్ డిమాండ్స్‌పైనో, మరొక ఫామ్‌లోనే రెండు రోజులో, నాలుగు రోజులో, ఆరు రోజులో ఆగిన తరువాత చర్చిస్తే ఈ లోపల ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవటానికి అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితులు కళ్లకుకట్టినట్లుగా కన్పిస్తున్నాయి. ఈ హౌస్‌లో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పింది ఇంప్లిమెంట్ కావటంలేదు. ఇంప్లిమెంట్ చేయమని చెప్పండి, కేటగారికల్‌గా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. స్టేట్‌మెంట్‌పై ఏ క్వశ్చన్ అడగము.

శ్రీ వై. రామకృష్ణుడు: మీరు ఇచ్చిన ఎజెండా ఉంది. Is it not peopl's agenda? Is it not your agenda? Is it not BAC agenda? Are you not deviating from the agenda? We have to follow certain rules and regulations. You come in a different form we are ready to answer. అప్పటికప్పుడు లేచి స్టేట్‌మెంట్ ఇవ్వమంటే we are not ready for it.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇది మరీ అన్యాయం. ఆయనగారు ఎజెండా చూపించి is it not the agenda, అది ఫాలో కావాలా, వద్దా అని చట్టాలు, రూల్స్ చెబుతున్నారు. మాకు ఇందులో అర్థంకానిది ఒకటే. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ప్రొవిజన్ బుక్‌లో ఉందా, లేదా? అత్యవసరమైన ప్రజా ప్రముఖ్యత కలిగిన విషయంగురించి ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే హక్కు మాకు ఉందా, లేదా? అందులో ఏమి తప్పు ఉన్నది. ఇది చాలా అన్యాయం. This is a very unfortunate state of affairs. ఆత్మహత్యలు చేసకుంటున్న పరిస్థితులగురించి చెబితే ఇది కూడా అత్యవసర ప్రజా ప్రాముఖ్యత కలిగిన విషయం కాదంటే ఇంతకంటే ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశమేదో చెప్పాలి.

(అధికారపక్షం వైపునుండి అంతరాయం)

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్): ఆయన ఆత్మహత్య చేసుకోవాలా? ఏమిటి ఇది? మీరు ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ వి. వెంకటేశ్వరరావు: రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే ''నువ్వు చేసుకో'' అని అంటారా?

(ఈసందర్భంగా శ్రీ పి. వేణుగోపాలరెడ్డి, జె. రామ్మోహనరావు, శ్రీ వి. వెంకటేశ్వరరావు, డా. ఎమ్. తిప్పెస్వామిలు స్పీకర్ పోడియంవద్దకు వెళ్లారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: తప్పులు చేయటమేకాకుండా ఇంత చులకనగా మాట్లాడతారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: రైతులను చావనీ అంటారా? క్షమాపణ చెప్పించండమ్మా.

(అంతరాయం)

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి): ఎవరూ అనలేదు. కావాలని తగాదా పెట్టుకోవాలని అట్లా చెబుతున్నారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు వెళ్లి కూర్చోండి. మినిష్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మాట్లాడతారు.

(ఈసందర్భంగా శ్రీ పి. వేణుగోపాలరెడ్డి, శ్రీ జె. రామ్మోహనరావు, శ్రీ వి. వెంకటేశ్వరరావు, డా. ఎమ్. తిప్పేస్వామిలు పోడియంవద్దనుండి వచ్చి తమతమ సీట్లలో ఆసీనులయ్యారు)

ఉ.8.50

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులకు కాని, మిగతా మెంబర్స్‌కు కాని అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడానికి అర్హత లేదని నేను అనలేదు. అలా ఇవ్వడానికి వారికి ఎంత అర్హత వుందో, అంతకంటే ఎక్కువగా దానిని రిజెక్ట్ చేయడానికి స్పీకర్ గారికి అర్హత వుంది. వారిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను స్పీకర్ గారు రిజెక్ట్ చేసి proper form లో వస్తే allow చేస్తామన్నారు. ఆ విధంగా అన్నప్పుడు అజెండాలోని తదుపరి అంశానికి వెళ్లాలి కదా. అలా కాకుండా ప్రతి రోజూ అర గంట చొప్పున ఈ విధంగా హౌస్ టైమ్ వేస్ట్ అయిపోతున్నది. ప్రాపర్ ఫామ్‌లో వస్తే దానిపై ఆన్సర్ ఇవ్వడానికి గవర్నమెంట్ సిద్ధంగా వుంది. అలా కాదనుకుంటే డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడమనండి. మంత్రి గారు సమాధానమిస్తారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, చాలా సంతోషం అధ్యక్షా, కనీసం ఇప్పటికైనా మంత్రి గారు మాకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడానికి అర్హత వుందన్నారు. ఆయన ఆవిధంగా అన్నందుకు మేము ఆయనకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. బుక్కులో రూల్ కూడా వుందని వారి ప్రక్కనున్న అశోక్ గారు కూడా మా అర్హత గురించి చెబుతున్నట్లున్నారు. చాలా సంతోషం అధ్యక్షా. కాని వారి విప్‌లు.. గౌరవ సభ్యులు నన్ను కూడా ఆత్మహత్య చేసుకోమంటున్నారు. ఫరవా లేదు అధ్యక్షా! ఫైన్... ఫైన్.. అధ్యక్షా... వారు అలా అన్నంత మాత్రాన ఆత్మహత్య చేసుకోవడానికి నేను అంత ఆత్మస్థైర్యం లేనివాడిని కాదులే అధ్యక్షా .. నాకు ఇబ్బంది లేదు. కాని మేము రైతుల దగ్గరకు వెళ్లి ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని మేమువారికి చెబుతున్నాము.

మేడమ్ స్పీకర్ః సబ్జెక్ట్ లోకి వెళ్లకండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు అధ్యక్షా...

మేడమ్ స్పీకర్ః మీరు మాట్లాడుతున్నది సబ్జెక్ట్ కాదా?....

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, అత్యంత ప్రజా ప్రాముఖ్యత గల విషయం... ఇదే అసెంబ్లీలో చెప్పిన తరువాత కూడా... రైతుల దగ్గర నిర్బంధ వసూళ్లకు పూనుకోమని ఇదే అసెంబ్లీలో చెప్పినప్పటికీ ఆప్కాబ్ నుండి DCCB లకు instructions పోయాయి. గవర్నమెంటు అసెంబ్లీలో ఇచ్చిన అస్యూరెన్స్‌కు వ్యతిరేకంగా instructions పోయాయి. కాబట్టి మేము అడిగేదల్లా గవర్నమెంటును ఒక స్టేట్‌మెంటును ఇవ్వమనండి. దాని వల్ల positive signals బయటికి పోయి రేపు రైతుల వద్దకు బ్యాంకు అధికారులు బలవంతపు వసూళ్లకు దిగినప్పుడు గవర్నమెంటు ఈ విషయమై అసెంబ్లీలో హామీ ఇచ్చింది కాబట్టి మేము కట్టమని రైతులు ధైర్యంగా చెప్పడానికి అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వం చేత ఆ మేరకు ఒక స్టేట్‌మెంట్ అయినా ఇప్పించండి

అధ్యక్షా... ఇంతటి ప్రజా ప్రాముఖ్యత గల విషయం మీద ప్రభుత్వం ఎంత చెప్పినా స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ముందుకు రాకపోవడం చాలా శోచనీయం అధ్యక్షా. మేము ఇంత ప్రాధేయ పడినా స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వ చర్యలకు గాను కనీసం ప్రొటెస్ట్ తెలపడానికైనా మాకు అవకాశమివ్వండి అధ్యక్షా..

శ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం): అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ పదే పదే విప్‌లు మాట్లాడనివ్వకుండా అడ్డుతగులుతున్నారని అంటున్నారు. చివరికి మేము వారి గురించి అనని మాటలు కూడా అన్నామని అంటున్నారు. మేము వారి గురించి అనకూడని మాటలు అన్నామో లేదో రికార్డులు చూస్తే తెలుస్తుంది. మాకు ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారంటే చాలా గౌరవం. ముఖ్యమంత్రి గారి తరువాత మేము రాజశేఖర రెడ్డి గారికి కూడా అంతే గౌరవిస్తాము. వారంటే వారి పార్టీ వారికంటే మేమే ఎక్కువ గౌరవిస్తాము. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మాకు కూడా కొన్ని రైట్స్ వుంటాయి కదా అధ్యక్షా! మీరు మా రైట్స్‌ను కాపాడాలని కోరుతున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఒకరంటే మరొకరికి తప్పకుండా గౌరవముండాలి. ఆ విధంగా ఒకరినొకరు తప్పకుండా గౌరవించుకోవలసిందే. కాని అందరూ గౌరవించవలసింది టైమ్‌ను. కాబట్టి అందరూ టైమ్‌ను గౌరవించి మిగతా సబ్జెక్ట్స్ తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మాకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశమిస్తారా?

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారూ, రైతుల వద్ద బలవంతపు వసూళ్లు చేస్తున్నారన్న అంశం గురించి మీరు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దానిని నేను disallow చేసి వేరే ఫామ్‌లో వస్తే అలౌ చేస్తానని చెప్పడం జరిగింది. దానిపై మీరు గవర్నమెంటు నుండి స్టేట్‌మెంట్ ఇప్పించమని కోరారు. ఆ విషయాన్ని గవర్నమెంటుకు చెబితే స్టేట్‌మెంట్ అవసరం లేదని వారి అభిప్రాయం వారు చెప్పడం జరిగింది. ఇంతకుముందు కూడా ప్రొటెస్ట్ చేస్తామని చెప్పి దాని గురించి మాట్లాడుతూ సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాటాడడం జరిగింది. మళ్లీ ఇప్పుడు ప్రొటెస్ట్ తెలుపుతామంటున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, రైతుల నుండి బకాయిల వసూలు కోసం వారినుండి నిర్బంధంగా వసూళ్లకు దిగమని ప్రభుత్వం ఇదే అసెంబ్లీలో హామీ ఇచ్చినప్పటికీ దానికి వ్యతిరేకంగా బలవంతంగా రైతుల నుండి బకాయిలు వసూలు చేయాలని ఆప్కాబ్ డీసీసీబీలకు డైరెక్షన్స్ ఇచ్చినందుకు, వాటిని ఆపు చేయాలని కోరుతూ మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిఆ విధంగా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని మేము కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించి ముందుకు రానందుకు నిరసనగా మా కాంగ్రెస్ శాసన సభా పక్షం తరపున ప్రొటెస్ట్ తెలుపుతున్నాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## తుంగభద్ర, నాగార్జునసాగర్ రైతులు పొందిన నష్టాలు

ప్రశ్న నెం.161(5992)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్), సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. విద్యుదుత్పాదన కోసం 2002 సంవత్సరం జూన్, జూలై, ఆగస్టు మాసాలలో తుంగభద్ర డ్యాము నుండి 100 టి ఎమ్ సి ల నీటిని విడుదల చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. దాని వలన తుంగభద్ర, నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు పంటలను నష్టపోయారా?

ఇ. అయితే సహాయం అందించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా? అయితే అందుకు సంబంధించిన వివరము లేమిటి?

**భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇది చాలా సత్య దూరమైన మాట అధ్యక్షా. మంత్రి గారికి అన్ని విషయాలు తెలుసు. ప్రత్యేకించి నేను కోరేదేమంటే మొదటి ప్రశ్నకు సంబంధించి విద్యుదుత్పత్తి కోసం జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మీరు నీరు విడుదల చేశారు. అది పంటలకు ఉపయోగపడకుండా క్రిష్ణా బ్యారేజ్‌లో 12 అడుగుల లెవెల్ మెయింటైన్ చేయడం కోసం ఉపయోగించడం వల్ల ఎక్సెస్ వాటర్ అంతా సముద్రంలో కలిసిపోయింది. పంటలు లేనందువల్ల సుమారు వంద TMC నీరు సముద్రం పాలు చేశారు. ఈ విషయానికి సంబంధించి మాకు అనేక రకాలైన అధారాలున్నాయి. ఈపరిస్థితి ఎందుకు దాపురించిందంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో డెడ్ స్టోరేజి నుండి రెండు స్లూయిస్ గేట్స్ ద్వారా ఈ వాటర్‌ను వాడుకున్నారు. భవిష్యత్తులో వచ్చే ప్రమాదాన్ని మీరు ఎందుకు ఆలోచించలేదు?ఈ విధంగా చేయడం వల్ల నాగార్జున సాగర్ ఆయకట్టు కింద ఒకటవ జోన్‌లోని భూముల్లో వరి నాట్లు వేసిన రైతులు నష్టపోయారు.అందువల్ల రైతులకు నష్ట పరిహారం ఇప్పించవలసిన అవసరముంది.

ఉ. 9.00

మేడమ్ స్పీకర్ః నర్సింహయ్యగారూ వినండి. అరగంట అయింది. ఇంకొక అరగంట టైం ఉంది. 10 క్వశ్చన్స్. ఇది మొదటిది. దయచేసి ప్రశ్నలు అడగండి. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చదవడం, పెద్ద ఉపోద్ఘాతాలు చెప్పడం ఎందుకు? టైం సేవ్ చెయ్యాలని మీరే అంటారు. ప్రశ్న అడగండి. క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఒకటే అడుగుతున్నాను. మంత్రిగారు వాస్తవ విషయాలను సప్రెస్ చేశారు . వేరే మార్గం ఏమిటో మీరే చెప్పాలి. వారి నోట వారే ఒప్పుకున్నారు.

మేడమ్ స్పీకర్ః అందుకే క్వశ్చన్స్ ఎలవ్ చేస్తున్నాను. క్లారిఫికేషన్ అడగండి. స్పీచెస్ వద్దు.

శ్రీ నోముల నర్సింహయ్య: జూన్, జులై మాసాలలో నీరు విద్యుత్ తయారు పేరుతో విడుదల చేశారు. కృష్ణా బ్యారేజ్‌లో నిలువ లేని పరిస్థితిలో సముద్రంలో కలిసిపోయింది. అందు వల్లనే రైతాంగానికి సెప్టెంబర్ 1వ తేదీ వరకూ ఇస్తామని చెప్పి, 25వ తారీకు వరకే బంద్ చేశారు. 25 రోజులలో నీరు ఇవ్వడం వల్ల 120 రోజులలో వచ్చే పంట 20 రోజులలో వస్తుందా? దీని మీద సమాధానం చెప్పమనండి. స్పష్టత కావాలి.

శ్రీ కడియం శ్రీహరి: ప్రశ్నకు తప్పుడు సమాచారం ఇచ్చాననీ, వాస్తవాలు దాచిపెట్టాననీ వారన్నారు. 1వ ప్రశ్న చూడండి.విద్యుత్ ఉత్పాదన కోసం 2002 సంవత్సరం జూన్, జులై, ఆగస్ట్ మాసాలలో తుంగభద్ర డ్యామ్ నుండి 100టి.ఎం.సి నీటిని విడుదల చేసిన విషయం వాస్తవమేనా అన్నారు. సభ్యులు వేసిన ప్రశ్న ఏమిటి, నేను చెప్పిన తప్పేమిటి? తప్పు ప్రశ్న వేసి, మంత్రిగారు తప్పు సమాచారం ఇచ్చారంటే ఎట్లా? 2002 ఏప్రిల్ , మే, జూన్‌లలో ఏ ఒక్క రిజర్వాయరులోను ఈ సంవత్సరం సర్‌ప్లస్ కాలేదు. సర్‌ప్లస్ కాకుండా సముద్రంలోకి పోయిందంటే ఎట్లా? ప్రశ్న ఒక రకంగా వేస్తే, నేను చేసేదేమిటి? మా వద్ద గల సమాచారం ప్రకారం ఈ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్‌లలో 2002లో ముఖ్యంగా ప్రకాశం బ్యారేజి వద్ద 11.36 టి.ఎం.సిల నీరు సర్‌ప్లస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. 20 ఏప్రిల్, 2002 వరకూ కృష్ణా డెల్టాలో గల రబీ స్టాండింగ్ క్రాప్స్‌కు నీరు ఇవ్వడం జరుగుతుంది. 11.36 టి.ఎం.సిలు సర్‌ప్లస్‌గా ప్రకాశం బ్యారేజీకి పోయింది తప్ప పవర్ జనరేషన్‌కు ఎక్సెస్ డ్రా చెయ్యలేదు. ఈ సంవత్సరం రిజర్వాయర్లలో వాటర్ లేదనేది చెప్పాను. తరువాత వారన్నట్లు గేట్స్ ఆపరేట్ చెయ్యలేదు. ఏ డేట్‌లో ఆపరేట్ చేశారో వారి వద్ద సమాచారం ఉంటే చెబుతాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి(కమలాపురం): మంత్రిగారు చెప్పింది వాస్తవం. తుంగభద్ర కనుక టెక్నికల్‌గా చెప్పారు. కానీ మళ్లీ మంత్రిగారే నాగార్జున సాగర్ నీటి సామర్థ్యం గురించి చెప్పారు. లెవెల్స్ చెప్పారు. జులై 2వ తేదీన శ్రీశైలం రిజర్వాయరులో 800 ఎఫ్‌ఆర్‌ఎల్ ఉన్న మాట వాస్తవమా? ఆగస్ట్‌లో అది 752 ఎఫ్‌ఆర్‌ఎల్‌కు వచ్చిన మాట వాస్తవమా? ఆగస్ట్ చివరకు 846 ఎఫ్‌ఆర్‌ఎల్‌కు వచ్చింది. అంటే అదనంగా నీరు వచ్చింది. ఎం.డి.డి.ఎల్ కింద డ్రా చెయ్యకపోతే శ్రీశైలంలో 854 ఎఫ్‌ఆర్‌ఎల్‌కి వచ్చి, కెసి కెనాల్‌కు వచ్చే అవకాశం ఉన్న మాట వాస్తవమా? నాగార్జున సాగర్‌లో 2000కి 5180 ఎఫ్.ఆర్.ఎల్ ఉంది. కంబైన్డ్ కెపాసిటీ. లీనియర్ వాడుకోడానికి, క్రస్ట్ గేట్స్ పెట్టడానికి బచావత్ ట్రిబ్యునల్‌లో ఇచ్చారు. అందు వల్ల రబీ వేసుకోకపోతే ఖరీఫ్‌కు ఇస్తామన్నారు. కరెంటు కోసం 500 ఎఫ్.ఆర్.ఎల్‌కి పెట్టిన మాట వాస్తవమా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, 2002 జులైలో శ్రీశైలం డ్యామ్‌లో 800 ఎఫ్ ఆర్ ఎల్ పైన 846 ఎఫ్ ఆర్ ఎల్‌కు రీచ్ అయిన మాట వాస్తవం. ఆ వాటర్ సాగర్‌కు డ్రా చేసి, 1, సెప్టెంబర్ నుంచి నాగార్జున సాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్స్‌కు కొంత నీరు ఇచ్చిన మాట వాస్తవం. కానీ ఆ నీరు పవర్ జనరేషన్‌కు వాడలేదు. నాగార్జున సాగర్ డ్యామ్ ద్వారా ఆ వాటర్‌ను తెచ్చి, రైట్, లెఫ్ట్ కెనాల్స్‌కు ఇచ్చిన మాట వాస్తవం.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: అక్టోబర్,2001న 5180 ఎఫ్ ఆర్ ఎల్ నాగార్జున సాగర్‌లో ఉంది. శ్రీశైలం నీరు తీసుకుపోయిన తరువాత, రెండవ పంటకు నీరు ఇచ్చేందుకు సరిపోతుంది కదా? ఎందుకు ఇవ్వలేకపోయారు?

శ్రీ నోముల నర్సింహయ్య: నేను స్పెసిఫిక్‌గా అడిగాను. మైసూరా రెడ్డిగారు అంకెలతో చెప్పారు. నేను మామూలుగా విషయం చెప్పాను. మంత్రిగారు '' మేము దాంట్లో స్టోరేజికి విడుదల చెయ్యలేదు, అట్లాగే ఉంది'' అన్నారు. ఎక్కడకు మాయం అయింది? 20 రోజులకు కూడా నీరు ఇవ్వలేని దుస్థితి ఎందుకు వచ్చింది? యుటిలైజేషన్‌లో తప్పు చెయ్యడం వల్ల, ముందు చూపు లేకపోవడం వల్ల మాత్రమే జరిగింది. విద్యుత్‌కు సంబంధించి మాత్రం వాడలేదని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 11 టి.ఎం.సి లు మాత్రమే సముద్రంలో కలిసింది అన్నారు. ఇది అన్యాయం.

శ్రీ కడియం శ్రీహరిః ఈ వాటర్ ఇయర్‌లో 1 జూన్, 2002 నుంచీ ఇప్పటి వరకూ ఏ మాత్రం కూడా పవర్ జనరేషన్ ద్వారా కిందకు వదిలి పెట్టి ప్రకాశం బ్యారేజీ వద్ద సర్‌ప్లస్ అయిన సంఘటన లేదు. 1 జూన్ 2001 నుంచి 31 మే, 2002 వరకూ గత వాటర్ ఇయర్‌లో 11 టి.ఎం.సి వాటర్ ప్రకాశం బ్యారేజి నుంచి కిందకు పోయిన మాట వాస్తవం. అయితే ఈ సంవత్సరం అన్ని రాజకీయ పార్టీల వారితో చర్చించిన మీదట శ్రీశైలం రిజర్వాయరులో, నాగార్జున సాగర్ రిజర్వాయరులో వాటర్ లెవెల్ అంచనా వేసుకుని, యాంటిసిపేటెడ్ ఇన్‌ఫ్లోస్ పరిగణనలోకి తీసుకుని, 1, సెప్టెంబర్ నుంచీ నాగార్జున సాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్స్‌కు వాటర్ ఇచ్చాము. ముందు చూపు లేక ప్రభుత్వం చేసిందని గౌరవ సభ్యులు అంటున్నారు. అన్ని రాజకీయ పార్టీలతో చర్చించే నిర్ణయం చేశాము. దానిలో నర్సింహయ్యగారు కూడా ఉన్నారు.అది మరచిపోయి, ప్రభుత్వాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. అది సరైనది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః వారే ఒప్పుకున్నారు. జూన్‌కి ముందు నీరు సముద్రంలో కలసిన మాట వాస్తవం అన్నారు. చుక్కలు లెక్కపెట్టి శాస్త్రాన్ని నిర్ణయిస్తారా, విజన్-2020 పని చేస్తోందా? శాస్త్రీయమైన ఆలోచన లేకుండా ..

శ్రీ కడియం శ్రీహరిః నాగార్జున సాగర్ నుంచి పవర్ జనరేషన్, కృష్ణా డెల్టాకు వాటర్ ఇరిగేషన్ కోసం సప్లిమెంట్ చెయ్యాలి. ఆ మేరకు చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. 2002లో రబీకి ఎట్లాగూ లేదు, ఖరీఫ్‌కు మాత్రం 1 టి.ఎం.సి ప్రకాశం బ్యారేజి నుంచి సర్‌ప్లస్ అయింది. ఇక ముందు రోజులలో ప్రకాశం బ్యారేజి నుంచి వేస్ట్ కాకుండా, సముద్రంలోకి పోకుండా చెయ్యాలి. దానికి దీర్ఘకాలిక ప్రాజెక్ట్ తయారు చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః వారి నిర్వాకం వల్ల నీరు తక్కువయి, పంట ఎండిపోయిందని అంటే మా నిర్వాకం కాదు అంటారు. తప్పు లేదంటారు. మంత్రిగారు స్పందించిన తీరు అన్యాయం. మంత్రి గారి సమాధానం మీద మా నిరసన తెలియచేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి, వాటర్ రిలీజ్ చెయ్యాలని నిర్ణయించాము. ఆ తరువాత ఇన్‌ఫ్లోస్ బాగా పడిపోయాయి. 25 సెప్టెంబర్‌కి లెఫ్ట్, రైట్ కెనాల్స్‌కి వాటర్ ఇచ్చి, ఆపాము. అదృష్టవశాత్తు అక్టోబర్‌లో ఇన్‌ఫ్లోస్ వచ్చాయి. రాగానే వాటిని నాగార్జున సాగర్‌కు తెచ్చి, స్టాండింగ్ క్రాప్స్‌ను లెఫ్ట్, రైట్ కెనాల్స్ కింద ఉన్న వాటిని కాపాడుకున్నాము. రైతులకు న్యాయం చెయ్యడానికే ప్రయత్నం చేస్తున్నాము. రైతులకు నష్టం చేసే ప్రయత్నం ఏమీ లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నాగార్జున సాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్స్ విషయంలో బెడ్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు నీరు ఇచ్చి, ఒక తడికి నీరు ఇచ్చి, మళ్లీ నీరు ఇవ్వకపోయిన విషయంలో ప్రభుత్వానిది తప్పని, తప్పెరిగి, ఆ రైతాంగానికి నష్టపరిహారం ఇస్తామని మంత్రిగారు అంటే, రెండు రోజుల తరువాత, ముఖ్యమంత్రిగారు ఆ మంత్రిగారికి అవగాహన లేకుండా నష్టపరిహారం ఇస్తామన్నారు అన్న విషయం వాస్తవం అవునా, కాదా?

ఉ. 9.10

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు ,కడియం శ్రీహరికి అవగాహన వుందా లేదా అనే విషయాన్ని గుండె మీద చేయివేసుకొని ఆలోచించాలి. అది రాంగ్‌గా క్యారీ అయినది. దానిని మరుసటి రోజు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా వివరణ ఇవ్వడం జరిగింది. కాని, ప్రతిసారి ఈ విషయాన్ని హౌజ్‌లో ప్రస్తావించడం మీ హుందాతనానికి తగినది కాదని

చెబుతున్నాను. కడియం శ్రీ హరికి  అవగాహన వుందా లేదా అనే విషయం సభకు తెలుసు, రాష్ట్రప్రజలకు తెలుసు. పలుమార్లు ప్రస్తావించి లబ్ధి పొందడం సబబు కాదు.

## బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద నిధుల కేటాయింపు

ప్రశ్న నెం . 162 (6247)

సర్వశ్రీ  ఎం .వి.మైసూరా రెడ్డి, జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీ నారాయణ, సంబాని చంద్రశేఖర్(పాలేర్), బి. సారయ్య(వరంగల్), టి. జీవన్ రెడ్డి,  పి. రామచంద్రా రెడ్డి(పీలేర్), ఎస్. కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు), ఆర్. చెంగా రెడ్డి(నగరి), కె. ప్రభాకర రెడ్డి (తంబళ్లపల్లి) – గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)  రాష్ట్రంలోని  గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద 1999 నుండి 2003 వరకు గల సంవత్సరాలలో సంవత్సరం వారీగా బడ్జెటు కేటాయింపులో కేటాయించిన మొత్తాలు, ప్రతిపాదించిన గృహాల సంఖ్య ఎంత?
ఆ)  మంజూరైన గృహాల సంఖ్య పూర్తయిన గృహాల సంఖ్య ఎంత?

**గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ పి . రామసుబ్బా రెడ్డి):**

అ)  రాష్ట్రంలో బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద 1999 నుండి 2003 వరకు గలత సంవత్సరాలకు బడ్జెటు కేటాయింపులో సంవత్సరం వారీగా  కేటాయించిన మొత్తాలు ప్రతిపాదించిన గృహాల సంఖ్య ఈ  క్రింది విధంగా వున్నాయి:

| వరుస సంఖ్య | సంవత్సరం | బడ్జెటు కేటాయింపు ( రూ . లక్షలలో) | ప్రతిపాదించిన గృహాల సంఖ్య (గ్రామీణ, పట్టణ) |
|---|---|---|---|
| 1 | 1999-00 | 41814.36 | 400000 |
| 2 | 2000-01 | 40372.06 | 520000 |
| 3 | 2001-02 | 52283.66 | 520000 |
| 4 | 2002-03 | 52177.64 | 400000 |

ఆ)  1999 నుండి 2003 వరకు గల సంవత్సరాలలో మంజూరైన, పూర్తయిన గృహాల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది.

| వరుస సంఖ్య | సంవత్సరం | మంజూరైన గృహాల సంఖ్య | | పూర్తయిన గృహాల సంఖ్య | |
|---|---|---|---|---|---|
| | | గ్రామీణ | పట్టణ | గ్రామీణ | పట్టణ |
| 1. | 1999-00 | 283853 | 60000 | 231565 | 29878 |
| 2. | 2000-01 | 500000 | 20000 | 134191 | 9415 |
| 3. | 2001-02 | -- | -- | 208265 | 3785 |
| 4. | 2002-03 | -- | -- | 282309 | 9375 |

--------------------------------------------------------------------------------------------------

( 28-2-2003 వరకు )

--------------------------------------------------------------------------------------------------

డా.ఎం.వి. మైసూరా రెడ్డి: స్పీకర్ మేడమ్, ఈ ప్రశ్నకు సమాధానంతో మాకు జ్ఞానోదయం అయినది. ఎందుకంటే మూడు సార్లు ఈ ప్రశ్నను వేయడం జరిగింది. 2001 నుండి 2003 సంవత్సరానికి మిధ్య ఈ రోజు క్లియర్ అయినది. ఇది శాశ్వత గృహ నిర్మాణానికి సంబంధించిన విషయం . ఇప్పటికైనా మంత్రి గారు నిజం, వాస్తవం ఈ సభకు తెలియజేసినందుకు సంతోషం. ఈ రాష్ట్రంలో వున్న 293 మంది శాసన సభ్యులను పట్టి పీడిస్తున్న సమస్య. 293 ఎందుకన్నానంటే ఒకరు ముఖ్యమంత్రిగారు కాబట్టి, వారిని వదిలేసాను. మంత్రి గారు ఇప్పటికైనా 1999-2000 సంవత్సరంలో 41,814 లక్షలు కేటాయించామని చెప్పారు. నంబర్ ఆఫ్ హౌజెస్ నాలుగు లక్షలు అయినా, కంప్లీటెడ్ హౌజెస్ క్రింద బి. ప్రశ్నకు సమాధానం చెబుతూ 1999-2000 సంవత్సరానికి 2,83,853 కి కుదించారు. అంటే డబ్బు తగ్గిపోయినట్టే కదా. కేటాయించిన ప్రకారం గృహాలు మంజూరు చేయనటువంటి మాట వాస్తవమా? అలాగే, 2001-2002, 2002-2003 సంవత్సరాలలో గృహాలు మంజూరు చేయలేదని సమాధానంలో చెప్పారు. ఈ రెండు సంవత్సరాలలో కూడా ఒక్క శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద గ్రామీణ, అర్బన్‌కి కాని ఒక్క గృహం కూడా మంజూరు కాలేదన్నారు. నెంబర్ ఆఫ్ హౌజెస్ కంప్లీట్ చేశామని చెప్పారు. ఇవి స్పిల్ ఓవర్ వర్క్సా, ఇవి స్పిల్ ఓవర్ గృహాలా. మంత్రి గారిని ఇంకొక ప్రశ్న అడుగుతున్నాను. మీరే 1999 ఎన్నికల ప్రణాళికను చదివి వినిపిస్తున్నాను. 14 వ పేజీ తెలుగుదేశం ఎన్నికల ప్రణాళిక, పైన రామరావు గారి బొమ్మ వుంది, క్రింద చంద్రబాబు నాయుడు గారు సైకిల్ తొక్కుతూ వున్నారు. బలహీన వర్గాలకు ఏటా ఏడు లక్షల పక్కా గృహాల చొప్పున, 5 ఏళ్లలో 35 లక్షల ఇళ్ళ,నిర్మాణం చేపడతామని చెప్పారు. అదే విధంగా బడ్జెట్ ప్రసంగానికి 2001-2002 లో యనమల రామకృష్ణుడు గారు చెప్పారు for the year 2000-2001 Government has sanctioned five lakhs houses in rural areas. దానిని మాత్రం ఆలోచించలేదు. The same level of activities is proposed to be maintained in 2001-2002 బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఇక్కడేమో, 2001-2002 వచ్చేసరికి మంత్రి గారు ఒక్క గృహం కూడా మంజూరు చేయలేదు. కేటాయింపులేమో అయిదు లక్షల యాభై రెండు వేల నూట యనభై మూడు అంటే 521 కోట్లు 2001-2002 సంవత్సరంలో , 2002-2003 సంవత్సరంలో 5 వేల కోట్లు కేటాయించారు కాని ఇళ్లు మాత్రం మంజూరు చేయలేదు. వచ్చిన సమస్య ఏమిటంటే ఏ గ్రామానికైనా మేము పెళ్లికి, చావుకి వెళ్లినప్పుడు ప్రతి శాసన సభ్యుడిని కూడా బలహీన వర్గాల వారు, బడుగు వర్గాల వారు ఇళ్లు ఏమైనా ఇస్తున్నారా అని అడుగుతున్నారు. దానికి మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

పి. రామసుబ్బా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరా రెడ్డి గారు దీంట్లో ఏ విధంగా కేటాయింపులు చేస్తున్నారు, శాంక్షన్స్ ఇవ్వలేదని అడుగుతున్నారు. అదే విధంగా బడ్జెట్ కేటాయింపులో చూస్తే , ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్ కేటాయింపులు పెంచడం జరుగుతుంది. గతంలో కేటాయించిన దాంట్లో 1999-2000 లో అయిదు లక్షల ఇళ్లు శాంక్షన్ చేసిన తరువాత దానిని 2,83,853 ఇళ్లకు తగ్గించడం జరిగింది. తరువాత ఎలక్షన్స్ రావడం, శాంక్షన్ కాకపోవడం, పెండింగ్ పడి ఆగిపోవడం వల్ల నెక్స్ట్ ఇయర్‌లో క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకొని ఇవన్నీ 2,83,853కు కుదించి శాంక్షన్ కానివన్నీ చేయడం జరుగుతుంది. 2000-2001లో అయిదు లక్షల ఇళ్లు శాంక్షన్ చేయడం జరిగింది. అర్బన్‌లో ఇరవై వేలు శాంక్షన్ చేయడం జరిగింది. ఆ విధంగా పక్కా ఇళ్లు పూర్తి చేశామని గౌరవసభ్యులకు తెలియజేయడం జరిగింది. సభ్యులందరూ ఒకటి గమనించాలి. బడ్జెట్ కేటాయింపుల విషయం 1999 నుండి 2003 వరకు 18 వందల 66 కోట్ల 47 లక్షలు ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. డబ్బులు ఈ విధంగా ఖర్చు పెడుతున్నాము. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా మన ఇళ్ల కార్యక్రమాన్ని చూస్తే 1999-2003 వరకు మొత్తం ఖర్చు పెట్టినటువంటి డబ్బు ప్లాన్డ్ కాని నాన్‌ప్లాన్డ్ కాని రీపేమెంట్స్ కాని చూస్తే 2,340/- కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.

ఉ.9.20

గౌరవసభ్యులు చెప్పినట్లు 7 లక్షల ఇళ్లు కడతామని మానిఫెస్టోలో చెప్పడం జరిగింది. వాటిని పూర్తి చేయడానికి అన్ని విధాలుగా నిధులను ఖర్చు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ రేపేమెంటు చేయడం లేదు. బడ్జెట్‌లో 1800 కోట్లు కేటాయించి, ఖర్చు చేస్తున్నాము. దాదాపుగా రీపేమెంటు రావడం లేదు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా, రీపేమెంటు వస్తే నిర్మించడం జరుగుతుంది. 6 –7 లక్షలు పక్కా ఇళ్లు కట్టడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరుగుతుంది. కరువు పరిస్థితుల వల్ల రికవరిని ఆపడం జరిగంది. ప్రతి సంవత్సరం బాక్‌లాగ్ రికవరి వుంది. కొన్ని వాస్తవాలు తెలుసుకోవడం మంచిది. ఈ మంచి కార్యక్రమాన్ని అమలు పర్చవలసిన బాధ్యత వుంది. రాష్ట్రంలో పేదవారికి పక్కా గృహాలు కట్టించాలంటె, గౌరవసభ్యులందరు సహకరించాలి. మన ఆలోచనా విధానంలో మార్పు రావాలి. మొత్తం డిమాండు ఔట్ స్టాండింగు వుంది. రికవరి కేవలం రు. 184 కోట్లు మాత్రమే జరిగింది. ఇంకా 1350 కోట్లు వరకు ఔటు స్టాండింగు వుంది. దాని వల్ల అనుకున్న కార్యక్రమం జరగడానికి ఆలస్యం అవుతున్నది. రికవరి తగ్గిపోవడానికి గల కారణాలను గౌరవసభ్యులు తెలుసుకోవాలి. హడ్కో ఒక లెటర్ వ్రాసింది. 50 పర్సెంటు కంటె ఎక్కువ లోన్సు ఇవ్వకూడదని నారమ్స్ ప్రకారం కండిషన్ పెట్టారు. కార్పొరేషన్‌కు రు. 1000 కోట్ల కంటె ఎక్కువ ఇవ్వడం లేదు. ఆలాంటి సందర్భంలో లోన్ రి పే చేయడం, వున్న డబ్బులు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు రిపెమెంటు చేయడం వల్ల ఈ కార్యక్రమం చేయడం కొద్దిగా ఆలస్యం అవుతోంది. నాలుగు సంవత్సరాలలో ఎంత ఖర్చు చేశాము. గతంలో కాంగ్రెసుప్రభుత్వం ఖర్చు చేసింది చూస్తే, 1980లో ......

(ఇంటరప్షన్)

ఇది ఒక మంచి కార్యక్రమం కాబట్టి వాస్తవాలను తెలియచేస్తున్నాను. అందుకు సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. దాదాపు 2 వేల కోట్లకు పైగా ఈ నాలుగు సంవత్సరాలలో ఖర్చు చేశాము. అన్ని వివరాలు తెలియచేస్తున్నాను. ఈరోజు 1999 – 2000 , 2000–2001, 2001–2002, 2002–2003 వరకు ఈ తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో 2,340 కోట్లు బడ్జెట్ పెట్టాము. సుమారు 1866 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెసు పాలనలో 1989–90లో .........

(ఇంటరప్షన్)

నేను విమర్శించడం లేదు. బడ్జెట్ కేటాయింపులు గతంలో ఎట్లా వున్నాయి, ఇప్పుడు ఎట్లా వున్నాయని తెలియచేస్తున్నాను. 1989 నుంచి 1994 వరకు, 5 సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపులు 5,842 లక్షలు అయితే, ఈరోజు రు. 1800 కోట్లు పైగా ఖర్చు చే శాము. ఈ విధంగా డబ్బులు కేటాయిస్తున్నాము. కాని, రీపేమెంటు లేకపోవడం వల్ల అనుకున్నది సాధించలేకపోతున్నాము. ఉన్న డబ్బులు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు రిపేచేయడం జరుగుతున్నది. చాలా డ బ్బు ఈ విధంగా చేస్తున్నాము. తప్పకుండా అందరు సహకరించాలి. పక్కా గృహాలు పేదవారికి ఇస్తున్నాము. ఇంకా బాగా జరగాలంటె, ఇన్‌స్టాల్‌మెంటు రు. 125 ప్రతి నెలా కట్టాల్సి వుంది. కడితే ఇంకా కొందరికి ఇవ్వడానికి అవకాశం వుంది. ఇంకా ఎక్కువ ఇవ్వవచ్చు. ఇంకా బాగా చేయడానికి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పూర్తి చేస్తున్నాము. 4 లక్షల 21 వేలు ఇళ్లు పూర్తి చేశాము. దీంట్లో 14 లక్షల 86 000 13 సంవత్సరాలలో కట్టడం జరిగింది. ఈ 8 సంవత్సంలలో 7 లక్షల 36 వేలు చేశాము. బడ్జెట్ కేటాయింపులు పెట్టి చేస్తున్నాము. అనుకున్న వధంగా చేయడానికి 5 – 6 లక్షలు ఇళ్లు పూర్తి చేయడానికి బడ్జెట్ కేటాయింపులు వున్నాయి. రికవరి లేనిదాని వల్ల ఇబ్బంధి వుంది. ఏమాత్రం అనుమానం లేదు. ఈ రాష్ట్రంలో వున్న ప్రతి పేదవాడికి పక్కా గృహాలు నిర్మించే కార్యక్రమం

కొనసాగించడానికి ముఖ్యమంత్రిగారు ఎంత ఖర్చు అయినా సరె ఖర్చు పెట్టడానికి ఆలోచిస్తున్నారు . ఇవన్నీ పూర్తి కాకపోవడానికి ఇంకొక కారణం కూడా వుంది . ఎస్సి, ఎస్టి లబ్ధిదారులు పూర్తిగా పేదవారు కావడం వల్ల యూనిట్ కాస్టు సరిపోదని చెపుతున్నారు . దాని వల్ల ఆలస్యం అవుతోంది . ఇలా రకరకాలుగా కారణాలు వున్నాయి . పక్కా గృహాలు నిర్మించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించడం లేదు . రాష్ట్రంలో పేదవారికి పక్కా ఇళ్లు కట్టించే కార్యక్రమం కొనసాగించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు .

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ :- మంత్రులు డిమాండు మీద చెప్పినట్లు చెపుతున్నారు . అడిగినదానికి సమాధానం ఇస్తే బాగుంటుంది . ఎందుకంటె, సభా సమయం వృధా కాకుండా వుంటుంది . దీనిని బట్టి క్లియర్‌గా తెలుస్తున్నది . ఈ ప్రభుత్వం ఎన్నికలప్పుడు పనులు చే స్తామని చెప్పి, పన్నులు మాత్రం వేస్తున్నారు అనే మాట దీని ద్వారా చాలా క్లియర్‌గా తెలుస్తున్నది . మీరు పెట్టిన స్టేటుమెంటు వల్ల తెలుస్తున్నది . 2003-2004లో 4.5 లక్షలకు పైగా పక్కా ఇళ్లు నిర్మించాలని ఆలోచన ప్రభుత్వానికి వుందని డిమాండులో చూపించారు . ఈ సంవత్సరం అయినా 4.5 లక్షల గృహాలు కట్టిస్తారా? అలాగే, బడ్జెట్‌లో 2002-2003 సంవత్సరానికి పెట్టిన బడ్జెట్ ఆ సంవత్సరంలోనే ఖర్చు పెట్టాలి . బాక్‌లాగ్ ఫండ్సు ఈ సంవత్సరం ప్రభుత్వం ఖర్చు చేస్తుందా? కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో బడ్జెట్ ఎంత పెట్టింది అంటున్నారు . బడ్జెట్ రెవిన్యూ ఆరోజు ఎంత వుంది? ఈరోజు ఎంత వుంది? ప్రజల మీద వేసిన పన్నులు శాతం అప్పుడు ఎంత ఇప్పుడు ఎంత? ప్రజల దగ్గర నుంచి ఎంత అప్పు తెచ్చారు? ప్రపంచ బ్యాంకు నుంచి ఎంత అప్పు తెచ్చారో చెప్పాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . మొన్న ఇదే హౌసులో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 2001-, 2002, రెండు సంవత్సరాలకు హౌసింగు కింద రు . 429 కోట్లు అలాగే, 2002-2003 సంవత్సరానికి రు . 517 కోట్లు,. 2003-2004 సంవత్సరానికి రు. 534 కోట్లు బడ్జెట్‌లో పెట్టామని చెప్పారు .

ఉ.9.30

ఇది పూర్తిగా సభను ముఖ్యమంత్రిగారు తప్పుదోవ పట్టించడం కాదా? లాస్ట్‌టైం అడిగాము. ప్రతి సంవత్సరం బడ్జెటు కేటాయిస్తున్నారు, ఇళ్లు కట్టడం లేదు అంటే గట్టిగా బల్ల గుద్ది చెప్పారు. బడ్జెట్‌లో పెట్టాము, చేస్తున్నాము అని చెప్పడం హౌస్‌ను తప్పుదోవ పట్టించడం అవునా, కాదా? మొన్న కూడా అడిగాము. ఆర్.పి.హచ్ క్రింద శాంక్షన్స్ ఎం.ఎల్.ఎలకు ఇచ్చారు. ఐ.ఎ.వై కింద ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి వీకర్ సెక్షన్స్‌కు వస్తుంది. ఐ.ఎ.వై కింద పూర్తి చేస్తున్నారు. ఆర్.పి.హెచ్ కింద ఎస్.సి, ఎస్.టి బెనిఫిషరీస్ రావడం లేదు రాని చోట ఆర్.పి.హెచ్ కింద ఈ సంవత్సరం కోటాలో వేరే కమ్యూనిటీస్‌కి ఇవ్వడానికి పర్మిషన్ ఇస్తారా? ఎస్.ఎఫ్.టి 216కు మించరాదని ఉంది. 300 ఎస్.ఎఫ్.టి వరకూ కట్టినా ఫరవాలేదని పర్మిషన్ ఇస్తారా?

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): అధ్యక్షా, 2001-02, 2002-03లో బలహీన వర్గాల గృహ నిర్మాణంలోఎటువంటి మంజూరులు చెయ్యలేదని చెప్పారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ద్వారా వాల్మీకి ఆవాస్‌యోజన కింద గృహ నిర్మాణానికి రు. 50 వేల చొప్పున ఈ రాష్ట్రానికి ఇళ్లు మంజూరయిన విషయం వాస్తవం అవునా, కాదా? 50 వేల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ పనులు చేపట్టడానికి సిద్ధంగా లేదనే విషయంలో మంత్రి చెప్పాలి. మొదటి విడతగా రు. 50 వేలకు కేంద్రం ద్వారా సబ్సిడీ ఇచ్చారు. కేటాయించిన బడ్జెటుకి అనుగుణంగా ఇళ్లు మంజూరు చెయ్యకపోవడానికి కారణం ఏమిటి? మంజూరు చేసిన ఇళ్లను పూర్తిగా నిర్మించకపోవడానికి కారణం ఏమిటి? జాప్యం ఎందుకు? స్పష్టంగా చెప్పాలి. ఇళ్ల నిర్మాణ విషయంలో ముఖ్యంగా హైదరాబాదు రాష్ట్ర రాజధాని అయినా పూర్తిగా వెనుకబడిపోవడానికి కారణం ఏమిటి? గత సంవత్సరం 1000 ఇళ్లు మాత్రమే నిర్మించిన మాట వాస్తవమా? అయితే కారణం ఏమిటి? చెప్పాలి.

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః అధ్యక్షా, ఇప్పుడు హౌసింగ్‌కు రు. 17,500 ఇస్తున్నారు. దీని వల్ల ఎస్.సి, ఎస్.టిలు ఇళ్లు కట్టుకోవాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. ఏమయినా హౌసింగ్ స్కీమ్ పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. గతంలో కాంగ్రెస్ టైంలో రు. 1000, రు. 1500 ఇచ్చినాఇళ్లు కట్టుకున్న పరిస్థితి లేదు. ఫ్రీగా ఇచ్చేవారు. ఏదో చెప్పుకోడానికే ఉంది. కట్టించామని చెప్పుకోడానికే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. కానీ రామారావుగారు వచ్చిన తరువాత హౌసింగ్ పెంచడం, పక్కా ఇళ్లు నిర్మించడం జరిగింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత దానిని పెంచడం జరిగింది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సభ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ కరవు కాలంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. కట్టుకోలేని పరిస్థితి ఉంది కనుక రేటు పెంచాలని కోరుతున్నాను. యూనిట్ కాస్ట్ పెంచాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ఇళ్లే లేకపోతే రేటు పెంచడం ఎందుకు?

శ్రీ ఇ. దయాకర రావుః రాష్ట్రంలో పెద్దయెత్తున హౌసింగ్ బోర్డ్‌ను రన్ చేస్తున్నాము. దేశంలోనే ఈ 8 సంవత్సరాలలో మనం మొదటి స్థానంలో ఉన్నాము. యూనిట్ కాస్ట్ పెంచితే పేద ప్రజలకు సహాయం చేసినవట్లు అవుతుంది కనుక ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయం తెస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే, వారెంత చెప్పినా, లబ్ధిదారుల నుంచి తిరిగి లోన్స్ వసూలు కావడం లేదు కనుక కట్టలేకపోయామనే మాట చెబుతున్నారు. అంటే కేవలం లబ్ధిదారులు ఇన్‌స్టాల్‌మెంట్స్ కడితేనే ఇళ్లు కట్టాలని పాలసీని పెట్టుకున్నారా? గతంలో ఎలాట్ చేశారు. బడ్జెట్‌లోఎలోకేషన్ ఉంది తప్ప ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. ఆ డబ్బు ఏమయింది? అంతే కాదు. బడ్జెట్‌కు, ప్రభుత్వ కార్యకలాపాలకు ఏ మాత్రం సంబంధం లేదు అనే మాట దీని వల్ల అర్థం అవుతోందా లేదా? ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇళ్లు కడతామని చెబుతున్నారు. ఒక వైపు ఇన్‌స్టాల్‌మెంట్స్ వసూలు కాలేదు కనుక కట్టలేకపోతున్నామని అంటున్నారు. ఈ సంవత్సరం కరవు ఉందని తెలుసు. తెలిసిన తరువాత కూడా ప్రజలను, అసెంబ్లీని మభ్యపెట్టడానికి, తప్పుదోవ పట్టించడానికి మరొకసారి ఈ బడ్జెట్‌లో కేటాయింపు చేశారా? ఇది జరుగుతుందా, లేదా? కేవలం ఎలక్షన్స్ వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందా? ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. మునిసిపల్ ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రిగారు 1000 ఇళ్లకు శంఖుస్థాపన చేశారు. ఒకటయినా ఇచ్చారా? సమాధానం చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః గతంలో వెంకటరమణా రెడ్డిగారు ఇదే విషయం ప్రస్తావిస్తే, కొన్ని వివరాలు ఇచ్చారు. 6,39, 732 ఇళ్లు మొత్తం ఉంటే, ఇప్పుడు వారు పూర్తి చేసినవే 7 లక్షల వరకూ ఉన్నాయి. ఈ లెక్క తేడా ఎందుకు వచిందనేది చెప్పాలి. ఒక్క విషయం గమనించాలి. నల్గొండ జిల్లాకు సంబంధించి 24,232 ఇళ్లు మంజూరు చేశారు. పూర్తయినవి 3,604 మాత్రమే. అదే విధంగా మొత్తం రాష్ట్రంలోకూడా 7,021 ఇళ్లు చేశారు. గతంలో చెప్పిన దానికీ, ఇప్పటికీ తేడా వచ్చింది. ఒక్క విషయం అడుగుతున్నాను. కన్నా లక్ష్మీనారాయణగారు అడిగారు. 4.5 లక్షల ఇళ్లు వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రకారం కడతామని అన్నారు. ఎట్లా కడతారు?

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు)ః పట్టణ ప్రాంతాలలో వాల్మికి ఆవాస్ యోజన కింద హౌసింగ్ కార్యక్రమం ఉంది. లబ్ధిదారులను ఎంపిక చెయ్యకపోవడం వల్ల 1995 లోపు హౌస్ సైట్స్ ఇచ్చిన వారికే పరిమితం చేస్తామన్నారు.

(ఇంటరప్షన్స్)

( క్వశ్చన్ డైవర్ట్ చేస్తున్నారు అంటూ కాంగ్రెస్ పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఈ ప్రభుత్వ కాలంలో చాలా మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. వారికి కూడా వర్తించే విధంగా చేస్తారా? అదే విధంగా వీవర్ హౌసింగ్ పట్టణ ప్రాంతాలలో లేదు. రూరల్ ఏరియాస్‌లో కూడా చేస్తారా? యూనిట్ కాస్ట్ చాలా తక్కువగా ఉంది. ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కాస్ట్ పెంచాలని కోరుతున్నాను.

శ్రీ బి. సారయ్య: 2001వ సంవత్సరం వరకూ రాష్ట్రంలో 80 వేల ఇళ్లు ఎలాట్ చేసినట్లు చెప్పారు. వరంగల్ నగర పాలక సంస్థకు ఎన్ని ఇచ్చారు? అందులో ఎన్ని నిర్మించారు? ఇంకా ఎన్ని కావాలి? వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, చాలా సార్లు ఇదే హౌస్‌లో డిస్కషన్ వస్తే చెప్పాము. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టాము. దానిని మీట్ కావడానికి బడ్జెట్‌లో ఖర్చు చేశాము. ఆ విధంగా ప్రతి సంవత్సరం బడ్జెటులో పెడుతున్నాము. రెండు టార్గెట్స్ పెట్టుకుని ముందుకు పోతున్న సమయంలో, నాలుగయిదు సంవత్సరాలుగా కరవు రావడం, ఒకసారి సైక్లోన్ రావడం వల్ల అనుకున్న విధంగా రికవరీస్ రాలేదు. అయినప్పటికీ కూడా బడ్జెటును ఎప్పుడూ తగ్గించలేదు. ఆ విధంగా కంటిన్యూగా పెట్టాము. ఇప్పుడు కూడా మంత్రిగారు చెప్పారు. వివరాలన్నీ ఇచ్చారు. మీరు కూడా విన్నారు. హడ్కో ప్రారంభించిన నాటి నుంచి 31.3.02 నాటికి చూస్తే,ఆంధ్రప్రదేశ్‌లో 17,41,635 ఇళ్లు కడితే, ఆల్ ఇండియా లెవెల్‌లో 36, 14,348 ఇళ్లు కట్టారు. అన్ని రాష్ట్రాలలో చేసిన దానికంటే దానిలో సగం మన రాష్ట్రంలో కట్టాము. ఇది గర్వకారణం.15 రాష్ట్రాలలోకాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, ఎన్ని కట్టారో, మిగతా రాష్ట్రాలలో ఎన్ని కట్టారో దానిలో సగం మన రాష్ట్రంలో కట్టాము. ఇది మాకు పేదల మీద గల మా కమిట్‌మెంట్. అది నెరవేరింది, నెరవేరి తీరుతుంది. ఇళ్లు కడుతున్నాం కనుక అందరూ ఇళ్లు కావాలని అడుగుతున్నారు. కాంగ్రెస్ వారు కట్టలేదు కనుక అడిగే పరిస్థితి లేదు.
ఉ.9.40

ఎవరైతే పనులు చేస్తారో వారినే అడిగే పరిస్థితి ఉంటుంది. రెండవ విషయం, హడ్కో వారు బెస్ట్ ఫర్‌ఫార్మెన్స్ అవార్డును 1996-97 నుండి 2001-02 వరకు మన ఆంధ్రప్రదేశ్‌కే ఇవ్వడం గర్వ కారణం . ఇది వాస్తవం .

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : నేను వేసిన ప్రశ్న ఏమిటి, వారు చెపుతున్న సమాధానం ఏమిటి అధ్యక్షా,?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీ క్వశ్చన్‌కే వస్తున్నాను. మీరు క్వశ్చన్ అడగలేదు.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : క్వశ్చన్‌ను డైవర్ట్ చేస్తున్నారు. క్వశ్చన్‌కు సమాధానం చెప్పమనండి చాలు .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మైసూరారెడ్డిగారూ ఎందుకు ఉలికి పడతారు ? మంచి చేసామని ప్రజలకు తెలిసిపోతున్నదని భయపడుతున్నారు. చేసిన పనులను చెప్పుకోవడంలో తప్పు లేదు. ప్రజలకు చేస్తున్నాం . మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టో చూపించారు. చాల సంతోషం . ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పింది వాస్తవం . బడ్జెట్‌లో పెట్టిన మాట వాస్తవం . పేద వాళ్లు డబ్బులు కట్టలేకపోతే, బలవంతంగా వసూళ్లు చేయలేదు కాబట్టి కొంత వరకు మనం వెనకబడ్డాం . అయినా, మన

భారతదేశం మొత్తం చూస్తే, మీ 15 రాష్ట్రాల్లో అన్నీ కలిపి కట్టిన వాటి కంటె కూడ ఎక్కువుగా మన రాష్ట్రంలో కట్టాం . అది మీరు గుర్తు పెట్టుకోవాలి. మీకు పేద వాళ్ల మీద ఏ మాత్రం కమిట్‌మెంట్ లేదు.

ఈ సంవత్సరం ఒకసారి చూస్తే అన్ని స్కీమ్‌ల క్రింద 2003-04 సంవత్సరంలో మొత్తం ప్లాన్ కింద రూ. 255.17 కోట్లు, నాన్ ప్లాన్ కింద రూ. 279.21 కోట్లు మొత్తం కలిపి ఈ రోజున 534.35 కోట్ల రూ.లు హౌజింగ్ స్కీమ్ క్రింద ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెట్టుకున్నాం . అదే మాదిరిగా, ఇంత పెద్ద ఎత్తున ఏ వెల్ఫేర్ ప్రోగ్రామ్ మనం పెట్టుకోవడం లేదు. పేద వాళ్లు చాల ఆశలు పెట్టుకున్నారు. ఇంతకుముందు కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. అది వాస్తవం . మా లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ సందర్భంగా కూడ మా ఎం .ఎల్.ఏ.లు చాల మంది నా దృష్టికి తీసుకొని వచ్చారు. ఇప్పుడు ఉన్న యూనిట్ కాస్ట్ రూ. 17,500 నుండి రూ. 22,500 లకు పెంచుతున్నాం . అదే విధంగా రూ. 7,5000 సబ్సిడీ ఇచ్చి, మిగతాది బ్యాంకర్లు నుండి తీసుకొని మొత్తం ఖర్చు పెడుతున్నాం . ఆ విధంగా ఒక పద్ధతి ప్రకారం ఇండ్లు పూర్తి చేస్తున్నాం . ఈ సంవత్సరం దగ్గర దగ్గర 4 లక్షల 75 వేల ఇళ్లను ఈ తెలుగుదేశం ప్రభుత్వం స్టార్ట్ చేయడమే కాకుండా పూర్తి కూడ చేయబోతున్నామని మీకు తెలియచేసుకొంటున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతనే పర్మినెంట్ ఇళ్ల స్కీమ్‌ను ఈ రాష్ట్రంలో తీసుకొని రావడం జరిగింది. భారతదేశంలోనే ఒక మోడల్‌గా ఈ కార్యక్రమాన్ని ఏ మాత్రం డీవియేట్ కాకుండా చేస్తున్నాం . కొంత మంది పేద వాళ్లు డబ్బులు కట్టలేకపోయినా, ఎప్పటికప్పుడు చూసుకొంటూ, బడ్జెట్ పెంచుకొంటూ పోతున్నాం . That is our commitment. మీరు కూడ మీ యొక్క ఆల్ ఇండియా లెవల్‌లకో మ్యానిఫెస్టోలో పెట్టుకొని, మీరు దానిని బ్రహ్మాండంగా చేస్తున్నామని చెప్పుకోండి సంతోషిస్తాం . అంతేకాని, బాగా జరిగే కార్యక్రమాన్ని కూడ కేవలం విమర్శించడానికే మాట్లాడటం మంచిది కాదు. దయచేసి అందరూ అర్థం చేసుకోవలసిందిగా మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షా, సమయం ఏ విధంగా వృధా అవుతున్నది అనే విషయం చాల క్లియర్‌గా కనపడుతున్నది ఈ హౌజ్‌లో .....

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

క్వశ్చన్ ఏమిటి అధ్యక్షా? the year wise allocation, the number of houses sanctioned క్వశ్చన్ ఇది అయితే, వారు ఏమేమి విషయాలు మాట్లాడారో ఒకసారి ఆలోచన చేయండి అధ్యక్షా. ఆయనగారు అంటారు, మిగిలిన 15 రాష్ట్రాలకు సంబంధించి . అధ్యక్షా, మిగిలిన 15 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ కట్టిన ఇండ్లు కంటే ఎక్కువుగా ఆంధ్ర రాష్ట్రంలోనే కట్టామని చెప్పారు....

( ''ఔను ఔను'' అని ట్రెజరీ బెంచీల నుండి నినాదాలు )

ఊరుకోండయ్యా , ఎలక్షన్ మ్యానిఫెస్ట్ అంటే ఏమిటండీ? ఎలక్షన్ మ్యానిఫెస్టో అన్నది, it is a document which promises to the people that this is what we will do in the course of the next five years. అని వాళ్లకు వాగ్దానాలు చేసి, వాళ్లకు మాట ఇచ్చి, హామీలు ఇచ్చి, ఆ హమీల మేరకు వారు కూడ మిమ్మల్ని నమ్మి ఓట్లు వేస్తే, అధ్యక్షా, ఆ ఓట్లు వేసిన వాళ్లను మోసగించడం అనేదే మీ బాధ్యతా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''షేమ్ షేమ్'' అని)

మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చాల క్యాటగారికల్‌గా ప్రతి సంవత్సరం 7 లక్షలు కడతామని చెప్పారా లేదా? దాని ప్రకారం మీరు 7 లక్షల ఇళ్లు కట్టారా లేదా అని మేము అడగటం మా తప్పా ? అధ్యక్షా, మీరు ఏదో చాల గట్టిగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేశామన్నారు. అధ్యక్షా, మీరు డిమాండ్స్‌లో ఇచ్చిన లెక్కలనే చెపుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రోగ్రామ్‌కు మంచి బూస్ట్ ఇచ్చిందనే విషయం దీని బట్టి తేటతెల్లంగా అర్థం అవుతుంది. అధ్యక్షా, 1990-91 సంవత్సరం నుండి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు అది మొట్టమొదటి పూర్తి సంవత్సరం, ఆ సంవత్సరంలో 80,420 ఇళ్లు మాత్రమే కట్టడం జరిగింది. ఆ తరువాత 1991-92 వచ్చేసరికి I am only talking about the completed houses, ఆ సంవత్సరం 2 లక్షల 14 వేలు, 1992-93 లో 1 లక్షా 98 వేలు, 1993-94 లో 2 లక్షల 63 వేలు, 1994-95 లో 2 లక్షల 64 వేలు . అదే విధమైన ప్రోగ్రెస్ రామారావుగారు హయాంలో కూడ జరిగింది. 1995-96 లో 3 లక్షల 34 వేలు, కాని 1996-97 నుండి అది 3 లక్షల 54 వేలు అయింది, 3 లక్షల 44 వేలు అయింది, 3 లక్షల 74 వేలు అయింది. 1999-2000 సంవత్సరం వచ్చేసరికి 2 లక్షల 61 వేలు, 2000-01 వచ్చేసరికి 1 లక్షా, 43 వేలు, 2001-02 వచ్చేసరికి 2 లక్షల 12 వేలు, 2002-03 వచ్చేసరికి 2 లక్షల 33 వేలు అయింది. ఏదైనా పోయిన సంవత్సరం కంటె ఎక్కువ చేసి ఈ సమస్యను తీర్చే ప్రయత్నం చేయాలా? అంతకు ముందేమో ప్రోగ్రెస్ బాగా ఉండి, ఇంత తగ్గడానికి మీ గొప్పతనమే కారణమా? మేము అంటున్నాం అధ్యక్షా, గడిచిన రెండు సంవత్సరాలుగా శ్యాంపుల్‌కు ఒక్క ఇల్లు కూడ శాంక్షన్ చేయలేదు. మీరు బడ్జెట్‌లో ఎంత పెట్టారో మాకెలా తెలుస్తుందండీ ? రాష్ట్ర ప్రజలకు కదా తెలియాల్సింది. గ్రామాలకు పోయినపుడు గ్రామాల్లో ఇళ్లు లేని వాళ్లు, బలహీన వర్గాల వాళ్లకు సంబంధించిన వారు మాకు ఇళ్లు కావాలని మమ్మల్ని అడిగితే, ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులుగా మేము అడిగితే, గడిచిన రెండు సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడ ఈ రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేయలేదు....

(కాంగ్రెస్ సభ్యుల నుంచి ''షేమ్ షేమ్'' అని )

అని చెప్పవలసిన అవసరం వస్తే, ఇంత కంటె అన్యాయమైన విషయం మరొకటి ఉందా? నిసిగ్గుగా ఈవేళ ప్రభుత్వం ప్రకటించుకొనే పరిస్థితిని చూస్తే, ఇంత కంటె అన్యాయమైన విషయం మరొకటి ఉందా? మేము ఇప్పటికీ మనవి చేస్తున్నాం, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం కార్యక్రమాలు చేస్తారా, పనులు చేస్తారా? మళ్లీ ఇది ఎన్నికల సంవత్సరం ....

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం )

ఊరుకోవయ్యా . గడిచిన నాలుగు సంవత్సరాలుగా 28 లక్షల ఇళ్లు మీరు శాంక్షన్ ఇవ్వవలసి ఉంది. మీరు ఇచ్చింది కేవలం 6 లక్షల 47 వేల ఇళ్లు . అంటే 21 1/2 లక్షల ఇళ్లు తక్కువ ఇచ్చారు. ఈ బ్యాక్‌లాగ్, ఈ సంవత్సరం ఇవ్వవలసిన మరొక 7 లక్షలు మొత్తం 28 1/2 లక్షల ఇళ్లను ఈ సంవత్సరం శాంక్షన్ చేపించండి. ఇది ఎలక్షన్ ఇయర్ కాబట్టి దీనికి సంబంధించిన క్రెడిట్ కూడ మీరే తీసుకోండి, మాకేమి అభ్యంతరం లేదు. కనీసం మీరు ఆ పని చేసి మీరే క్రెడిట్ తీసుకోండి. కనీసం మీరు మీ ఎన్నికల ప్రణాళికలో చేసిన ప్రామిసెస్ ప్రకారం, ఆ కార్యక్రమాలు మటుకు పూర్తి చేయండి అని అడుగుతున్నాం . ఆ ఒక్క కార్యక్రమాన్ని చేయించండి. 28 1/2 లక్షల ఇళ్లను ఈ సంవత్సరం శాంక్షన్ చేసి, పూర్తి చేయండని కోరుతున్నాం .
ఉ.9.50

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణగారు, దివాకర్ రెడ్డిగారు, డాక్టర్ లక్ష్మణ్‌గారు, నరేంద్రకుమార్‌గారు, అదే విధంగా ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు చాల విషయాలు అడిగారు. కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న 216 చ అ. కన్‌స్ట్రక్టెడ్ ఏరియా పరిమితి సరిపోవడం లేదు, దానిని ఎక్కువ

చేయడానికి ఏమైన చేస్తారా అని అడిగారు. ఆల్‌రెడీ 10 పర్సెంట్ రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది. అయితే ఎం .ఎల్.ఏ. కోటా ద్వారా గాని, డిడిఆర్‌సి కోటా ద్వారా గాని మనం నిజమైన లబ్ధిదారులకు ఇచ్చినట్లయితే, దాని వల్ల సమస్య ఉండదు . కాని కోటాను మిస్‌యూజ్ చేసి, వేరే వాళ్లకు ఇచ్చినట్లయితే, అటువంటి సందర్భంలో మనం 216 కు బదులు 400, 500 చ . అడుగులకు మనం పర్మిషన్ ఇస్తే అది మిస్‌యూజ్ చేసినట్లు అవుతుంది, దాని వల్ల చెడ్డపేరు కూడ వస్తుంది. అందువల్లే 216 చ.అ.లకు పరిమితి విధించడం అయింది. రెండవది, ఎస్.సి.ఎస్.టి. లు కట్టుకోకపోతే, వాటిని ఇతర కులాల వారికి ఇస్తారా అని కూడ వారు అడిగారు. అది పాలసీ మ్యాటర్. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎస్.సి., ఎస్.టిలు కట్టుకోకపోయి ఉండవచ్చు. ఇంకా చాల మంది ఎస్.సి., ఎస్.టి. లు ఇళ్లు కట్టుకోవలసి ఉంది. అయితే ఇప్పుడు రేటు పెంచాం కాబట్టి, ఈ సారి పూర్తి చేసుకోవడానికి వారికి అవకాశం ఉంటుంది. దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఒక్క పక్కా ఇల్లు కూడ శాంక్షన్ చేయలేదన్నారు. వరదలు వచ్చిన సందర్భంగా ఐఏవై కింద స్పెషల్‌గా 25 వేల ఇళ్లు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అన్ని స్కీమ్‌లు కలుపుకొని ప్రతి సంవత్సరం కొత్తగా ఐఏవై కింద 1 లక్ష ఇళ్లు తక్కువ కాకుండా మనం కట్టడం జరుగుతున్నది. లక్ష్మణ్‌గారు అడిగారు వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కింద ఎన్ని ఇళ్లు ఇచ్చారు అని. ఈ సంవత్సరం దాదాపు 11500 వరకు శాంక్షన్ ఇచ్చాం . లాస్ట్ ఇయర్ 4 వేలు . ఈ సంవత్సరం ఇంకా 45 వేల పక్కా ఇళ్లు శాంక్షన్ చేయమని ఇటీవల ప్రైమ్ మినిస్టర్ ఇక్కడకు వచ్చినపుడు మన ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. వాటిని శాంక్షన్ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. యూనిట్ కాస్ట్ గురించి కూడ అడిగారు. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. యూనిట్ కాస్ట్‌ను రూ. 22,500 లకు పెంచుతున్నట్లుగా చెప్పారు. కాబట్టి ఈ విధంగా పక్కా గృహాల నిర్మాణ కార్యక్రమంలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్లుతున్నాం . వాస్తవ పరిస్థితులు గౌ.సభ్యులకు కూడ తెలుసు, రాజశేఖర్ రెడ్డిగారు అడిగినట్లుగా, మ్యానిఫెస్టో ప్రకారం ఇంకా 28 1/2 లక్షల ఇళ్లు కట్టాలని అంటున్నారు......

(అంతరాయం )

అదే విధంగా నరసింహయ్యగారు మాట్లాడుతూ, గతంలో 5 లక్షలు అని చెప్పారు ఇప్పుడు 7 లక్షల అని సంఖ్య ఎక్కువ చేసి చూపిస్తున్నారని అన్నారు. ఇది నిరంతరం చేసే కార్యక్రమం . ఈ సంవత్సరం 3 లక్షల ఇళ్లు పూర్తి చేయబోతున్నాం . శాంక్షన్ లేకుండా ఎట్లా పూర్తి అవుతుంది అని అడిగారు. స్పిల్ ఓవర్ ఉన్న వాటిని కూడ ఈ సంవత్సరం పూర్తి చేయడం జరిగింది. ఈ సంవత్సరం గ్యాప్‌లో దాదాపు ఒకటిన్నర నుండి రెండు లక్షల ఇళ్లు పూర్తి చేయడానికి బడ్జెట్‌లో నిధులు పెట్టుకున్నాం . రాజశేఖర్‌రెడ్డిగారు అడిగినట్లుగా, అవసరమయితే పేద వాళ్లను ఆదుకొనేందుకు 28 లక్షలే కాదు 30 లక్షల ఇళ్లు అయినా ఇచ్చి ఈకార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని చెపుతున్నాను.

డా.ఎం .వి. మైసూరా రెడ్డి : మేడమ్ నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం రాలేదు. మిగతా అన్నీ చెప్పారు మంత్రిగారు.

మేడమ్ స్పీకర్ : ఏమిటండీ, ఒక్క క్వశ్చన్‌కే గంటనా? Everbody wants to speak . ఎట్లాండీ?

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : మేడమ్ మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను మేము ఎన్నికై దాదాపు మూడు సంవత్సరాలు అయింది. ఒక మారు డిడిఆర్‌సి కింద 500 ఇళ్లు, జన్మభూమి కింద మరో 500 ఇళ్లు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు మాకు ఇచ్చిన సమాధానంలో బి ప్రశ్నకు ఏమిచెప్పారంటే, 2001-02 లో ఒక్క గృహం కూడ కేటాయించలేదని . 2002-03 లో ఒక్క గృహం కూడ మంజూరు చేయలేదు. కాని 2001-02 బడ్జెట్‌లో రూ. 522 కోట్లు, 2002-03 లో 521 కోట్ల రూపాయాలు కేటాయించారు. ఇన్ని కోట్లు కేటాయించమని చెపుతున్నారు కాని ఈ రెండు సంవత్సరాల్లో ఒక్క గృహం అయినా

కేటాయించారా అని అడిగితే, అది చెప్పరు . మంజూరు చేయకపోవడానికి కారణం ఏమిటని అడిగితే, దానికి కారణం చెప్పడం లేదు. ఇంత పెద్ద ఆన్సర్ చెప్పి సమయం వృధా చేశారు తప్ప .

(శ్రీ టి. జీవన్ రెడ్డి నుండి అంతరాయం )

మేడమ్ స్పీకర్ : కూర్చోండి. సిగ్నటరీ కాని వాళ్లకు అవకాశం ఇవ్వవద్దని చెప్పండి, రేపటి నుండి ఇవ్వను. ఎస్....మినిస్టర్‌ఫర్ హౌజింగ్

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ డిడిఆర్‌సి కింద 500 ఇళ్లే ఇచ్చారని చెపుతున్నారు. అదే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ, ఇళ్లు శాంక్షన్ చేయలేదన్నారు. 1991 నుండి 2003 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పక్కా గృహాల నిర్మాణం కొరకు చేసిన రిలీజీస్ చూడండి. ఈ సంవత్సరం 9 లక్షలు పూర్తి చేశాం, వాటికి, స్పిల్ ఓవర్ వర్క్స్‌కు మొత్తం కలిపి రూ. 1647 కోట్ల 21 లక్షల 29 వేలు రిలీజ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం డబ్బుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నాం .

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా........

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ ......రాజశేఖర్‌రెడ్డిగారు ఏమిటి ప్రొటెస్ట్ చెపుతారా?

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇదే సమస్యపైన పోయిన వారంలో అధ్యక్షా,[**] ★★ మేమూ వాకౌట్ చేశాం ఆ రోజున. కాబట్టి మళ్లీ వాకౌట్ చేయడం బాగుండదు ఇదే సెషన్‌లో . మొత్తం మీద మంత్రిగారు ఏమంటున్నారంటే, లబ్దిదారులు నుండి రావలసిన డబ్బులు రావడం లేదు కాబట్టి మేము చేయలేం అంటున్నారు. ఆ రోజు అయినా మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినపుడు కూడ ఇదే పరిస్థితి ఉంది కదయ్యా ? ఆ రోజున కూడ బోలెండంత ఉంది కదా ! కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి, ఎన్నికల వాగ్దానం చేసి ఈవేళ పూర్తి చేసే కార్యక్రమం చేయడం లేదు. కాబట్టి ఎన్నికల ప్రణాళికకు, ఎన్నికల వాగ్దానాలకు, ఆచరణకు ఎంతో పెద్ద ఎత్తున తేడా ఉంది. కాబట్టి బడ్జెట్ కేటాయింపులకు, పనులకు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉంది కాబట్టి మొత్తం మీద 28 1/2 లక్షలు ఇళ్లు కట్టవలసి వస్తే అందులో నాల్గవ వంతు అయినా కట్టని పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ఆక్షేపణ తెలియ చేస్తున్నది. కనీసం ఇప్పుడైనా ఈ కార్యక్రమాన్ని బ్యాక్‌లాగ్‌తో కలిపి కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇదే సమస్యపైన పోయిన వారంలో అధ్యక్షా,[**] ★★ మేమూ వాకౌట్ చేశాం ఆ రోజున. కాబట్టి మళ్లీ వాకౌట్ చేయడం బాగుండదు ఇదే సెషన్‌లో . మొత్తం మీద మంత్రిగారు ఏమంటున్నారంటే, లబ్దిదారులు నుండి రావలసిన డబ్బులు రావడం లేదు కాబట్టి మేము చేయలేం అంటున్నారు. ఆ రోజు అయినా మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినపుడు కూడ ఇదే పరిస్థితి ఉంది కదయ్యా ? ఆ రోజున కూడ బోలెండంత ఉంది కదా ! కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి, ఎన్నికల వాగ్దానం చేసి ఈవేళ పూర్తి చేసే కార్యక్రమం చేయడం లేదు. కాబట్టి ఎన్నికల ప్రణాళికకు, ఎన్నికల వాగ్దానాలకు, ఆచరణకు ఎంతో పెద్ద ఎత్తున తేడా ఉంది. కాబట్టి బడ్జెట్ కేటాయింపులకు, పనులకు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉంది కాబట్టి మొత్తం మీద 28 1/2 లక్షలు ఇళ్లు కట్టవలసి వస్తే అందులో నాల్గవ వంతు అయినా కట్టని పరిస్థితికి

[**] Expunged as ordered by the Chair.
[**] Expunged as ordered by the Chair.

నిరసనగా కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ఆక్షేపణ తెలియ చేస్తున్నది. కనీసం ఇప్పుడైనా  ఈ కార్యక్రమాన్ని బ్యాక్‌లాగ్‌తో కలిపి కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా,  మంత్రిగారు మాట్లాడుతూ, నేను ఏ దో లెక్కలు తప్పు చెప్పానని అంటున్నారు. టోటల్‌లో తప్పు వచ్చి ఉండవచ్చు కాని, కన్‌స్ట్రక్షన్‌లో వారు చెప్పిన దాంట్లో తప్పు  ఉంది.   పైగా ఈ సంవత్సరం నాలుగున్నర లక్షల ఇళ్ల కడతామంటున్నారు.  ఇప్పుడు కరవు ఉంది,  ఎక్కడకెళ్లి వాటిని కడతారండీ? కడతామని నమ్మబలుకుతున్నారు . మాటలకు చేతలుకు బోలెడెంత తేడా ఉంది. అందుకే ఈ రకంగా ప్రభుత్వం బలహీన వర్గాలను మోసగిస్తున్నది. దానికి నిరసన తెలియచేస్తున్నాం . ప్రభుత్వం తగిన విధంగా ఉండేటట్లుగా చేయివలసింది పోయి, ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు, మోసం చేయడానికే సిద్ధంగా ఉంది. అందుకు మేము నిరసన తెలియచేస్తున్నాం .

మేడమ్ స్పీకర్ : వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు  ఛీఫ్ మినిస్టర్ గారి గురించి మాట్లాడిన దానిని  I am expunging from the records.

ఉ.10.00

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ ఛీఫ్ మినిస్టర్ వాకౌట్ చేశారని చెప్పినట్లుగా వుంది.  ఆవిధంగా అన్నట్లుంటే  I am expunging the words 'walk out' from the records.

శ్రీ యన్. రఘువీరారెడ్డి:  వారు పెరుగెత్తి వెళ్లిపోయారని చెప్పవలసి వుండె, చెప్పలేదు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:  వారెందుకు ప్రొటెస్ట్ చేశారో అర్థం కావడంలేదు.  మంచి పని చేశామని ప్రొటెస్ట్ చేశారో, వేరేరకంగా చేశారో అర్థం కాలేదు.  ఈ రోజు ప్రొటెస్ట్ చేసిన దానికి చెప్పాలి కదా.  ప్రజలకు చెప్పాలి కదా.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

వారు ఒకటే సబ్జెక్ట్ మీద ఎన్నిసార్లు ప్రొటెస్ట్ చేస్తారు?  ఎందుకు ప్రొటెస్ట్ చేశారు మీరు?  ఒకే సబ్జెక్ట్ మీద ఈ హౌస్‌లో ఎన్నిసార్లు ప్రొటెస్ట్ చేస్తారు మీరు?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అధ్యక్షా, డెమోక్రసీలో వాళ్లు చెప్పినప్పుడు మేము విన్నాము.  వాళ్లు ప్రొటెస్ట్ చెప్పినప్పుడు గమ్మున కూర్చున్నాము.  వాస్తవాలు ప్రజలకు వెళ్లవలసిన అవసరం వుంది.  నేను పార్టీలను క్రిటిసైజ్ చేయడం లేదు.  వాస్తవాలను వినే ఓపిక వారికి వుండాలి.  హౌసింగ్ గురించి యిదే హౌస్‌లో చాలాసార్లు స్పష్టంగా చెప్పాము.  ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన దానికి అనుగుణంగా డబ్బులు పెట్టాము.  బడ్జెట్ కేటాయించాము.  ఏదయితే బడ్జెట్ పెట్టామో అది పెంచుకుంటూ పోయాము.  పే చేయవలసిన బెనిఫిషరీస్ డబ్బు పే చేసి వుంటే ఏడు లక్షలకంటే ఎక్కువ ఇళ్లు ప్రారంభించే వారము.  అందులో ఏమాత్రం అనుమానం లేదు.  కరువు కాలంలో పేదవారిని యిబ్బందిపెట్టకూడదనే వుద్దేశంతో , బలవంతపు వసూళ్లు చేయకుండా , ఈ ప్రభుత్వం ముందుకుపోతోంది.  ఆ విధంగా బడ్జెట్ పెంచుకుంటూ పోతున్నాము తప్ప మరొకటి కాదు.  హడ్కో ఒక మాట

చెప్పింది. " మీరు ఎక్కువ ఎక్స్‌పోజ్ కాండి. హౌసింగ్ కార్పోరేషన్‌కు యివ్వలేము" అంటే హౌసింగ్ బోర్డ్ ద్వారా బారో చేసి వీకర్ సెక్షన్స్‌కు ఖర్చు చేస్తున్నాము. హడ్కో ద్వారా మేక్సిమం డబ్బు డ్రా చేసింది దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మాత్రమేనని తెలియజేసుకుంటున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

హౌసింగ్ కోసం బారో చేశాము. బడ్జెట్‌లో పెట్టాము. కొంతమంది పేదవారు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. అది ఆలోచించాము. పేదరికంలో వున్న వారి పరిస్థితులను చూసిన తరువాత యూనిట్ కాస్ట్ రు. 17,500 వున్న దాన్ని రు. 22,500 చేశాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

హైయెస్ట్‌గా పెద్ద ఎత్తున వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కొరకు మనం యిస్తున్నాము. ఈ రకంగా పేదవారి కొరకు ఇళ్ల నిర్మాణంతో ముందుకు పోతున్నాము. అదే విధంగా అందరూ వాస్తవాలను గమనించాలి. ఈసంవత్సరం 4 లక్షల 75 వేల ఇళ్లు కట్టబోతున్నాము. రు. 534 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. మీరు ప్రొటెస్ట్ చేసేముందు, క్రిటిసైజ్ చేసేముందు ఆలోచించాలి. 1979 – 83 మధ్య కాలంలో 51, 567 ఇళ్లు, 1990 – 95 మధ్యకాలంలో కూడా కలిపి మొత్తం 10 లక్షల 72 వేల 489 ఇళ్లు కట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం 1983– 90 మధ్యకాలంలో 9 లక్షల 12 వేల 141 ఇళ్లు కట్టింది. 1995– 2003 మధ్య కాలంలో 23 లక్షల 36 వేల 619 అంటే, మీరు 10 లక్షల 72 వేల ఇళ్లు కడితే మేము 32 లక్షల 42 వేల 720 ఇళ్లు కట్టి చరిత్ర సృష్టించాము. క్రిటిసైజ్ చేసేముందు కొంత ఆలోచన చేయాలి. మీరు 25 సంవత్సరాలు అధికారంలో వున్నారు. కేంద్రంలో అధికారంలో వున్నారు. ఏరోజూ పేదవారికి ఇళ్లు కట్టాలనే ఆలోచన మీకు రాలేదు. పేదవారి కొరకు శాశ్వత గృహ నిర్మాణం చేయాలనే ఆలోచన రాష్ట్రంలో, దేశంలో మొట్టమొదట చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేసుకుంటున్నాను. ఆవిధంగా కట్టాము. భారతదేశానికే యిది ఆదర్శం . క్రిటిసైజ్ చేసేటప్పుడు వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని క్రిటిసైజ్ చేస్తే సబబుగా వుంటుందని తెలియజేసుకుంటున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోదలచుకోలేదు. కారణం ఏమంటే యిక్కడ పార్లమెంటరీ సాంప్రదాయాలకు పూర్తిగా తిలోదకాలిస్తున్నారు అధ్యక్షా. ఒక సమస్య చర్చకు వచ్చింది. ఆ సమస్యకు ప్రభుత్వం తనదైన పద్ధతిలో సమాధానం చెప్పింది. మాకు అభ్యంతరం లేదు. ఆసమాధానానికి మేము శాటిస్‌ఫై కాకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రొటెస్ట్ చేస్తాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు వుంటే , ఆయన్ను చూసి ఎక్కువ గొడవ చేస్తారు. మీరు లేనప్పుడు యింతగా గొడవ వుండదు. మీరు కంట్రోల్ చేయండి వారిని.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: నేను లేనప్పుడు మా సభ్యులు కామ్‌గా వుంటారని అంటున్నారు. నేను వున్నప్పుడు రాజశేఖరరెడ్డి కూడా ఎక్కువగా గొడవ చేస్తున్నారు అధ్యక్షా.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందో, లేదో, పరిస్థితులు ఎలా వున్నాయనేది ప్రజలు చూస్తున్నారు. ఒకసారి ప్రభుత్వం సమాధానం చెప్పిన తరువాత ఆసమాధానానికి if the Opposition Party does not

get satisfied, ప్రొటెస్ట్ చేసే ఆనవాయితీ, పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా జరిగేదే. కానీ యిక్కడ మామూలు ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతులు తమకు అవసరం లేదని అంటున్నారు. ఎన్ని రకాలుగా కావాలంటే అన్ని రకాలుగా దుర్వినియోగం చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలు యిస్తున్నందుకు నిరసనగా మరలా ఒకసారి ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము. ప్రొటెస్ట్ తరువాత వారిచేత మాట్లాడించే విధానం మాన్పించండి. ప్రొటెస్ట్ తరువాత యివ్వకూడదు. అది కరెక్ట్ కాదు.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, ఒక సందర్భంలో నేను ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలిచి మాట్లాడడం జరిగింది. అప్పుడు మీరు కూడా చెప్పారు. 'ప్రొటెస్ట్ చెప్పి మేము వెళ్లిన తరువాత మంత్రులు మాట్లాడుతున్నారు' అన్నారు. అప్పుడు లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిస్టర్ గారు యింటర్‌ఫియర్ అయి ' వారు మామూలుగా ప్రొటెస్ట్ చెప్పి వెళ్లిపోతే మాకు అభ్యంతరం లేదు. అలా కాకుండా స్పీచ్ యిచ్చి, యింకో రకంగా ప్రొవోక్ చేస్తే యిబ్బందికరంగా వుంటుంది' అన్నారు.

(అంతరాయం)

దయచేసి వినండి. నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

వాట్ ఈజ్ దిస్. ' ఆ రకంగా వారు చేస్తే ప్రభుత్వం తరపున మేము చెప్పుకోవలసి వుంటుంది. సబ్జెక్ట్ లోకి వెళ్లకుండా వాళ్లు ప్రొటెస్ట్ చేస్తే మేము యింటర్ ఫియర్ కాము ' అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ భవిష్యత్తులో ఆవిధంగా వుంటే బాగుంటుంది. నేను మళ్లీ ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను నా ఛాంబర్‌కు పిలిచి మాట్లాడతాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, all that I am asking is a Ruling from the Chair. ఈరోజు నేను ప్రొటెస్ట్ చెప్పిన సందర్భంలో ఏదయినా ప్రొవొకేటివ్‌గా వుందా అనేది చూడండి.

మేడమ్ స్పీకర్: నేను వెరిఫై చేస్తాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, సబ్జెక్ట్ మటుకే చెప్పి ప్రొటెస్ట్ చేశాము. ప్రొవొకేటివ్‌గా వుందా లేదా అనే విషయం తమరు వెరిఫై చేసి రూలింగ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER: I will call all Floor Leaders to my Chamber. వెరిఫై చేయడమే కాదు not only verify, I will call all Floor Leaders to my Chamber.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు ప్రొటెస్ట్ చేసిన దానికి మాకు అభ్యంతరం లేదు. కాకపోతే వారు ఎందుకు ప్రొటెస్ట్ చేశారో మాకు అర్థం కాలేదు. దాన్ని క్లారిఫై చేయడానికి ముఖ్యమంత్రిగారు లేచారు. ప్రజలకు లాభం చేకూరే విధంగా యూనిట్ కాస్ట్‌ను పెంచుతే, యూనిట్ కాస్ట్ పెంచి వారికి మేలు చేస్తే , ప్రజలకు లాభం కలిగే విషయంలో వారు ప్రొటెస్ట్ చేస్తే అనుమానం కలిగింది.

మేడమ్ స్పీకర్: ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను నా ఛాంబర్స్‌కు పిలుస్తాను. ఇది ఇంతటితో వొదిలిపెట్టండి. From now onwards, Single Supplementaries.

ఉ.10 . 10

## హైదరాబాద్ నుండి శ్రీశైలంకు కొత్త రైల్వే లైను

ప్రశ్న నెం . 163(5904-ఎల్)

సర్వశ్రీ జి జయపాల్ యాదవ్(కల్వకుర్తి), ఎన్ స్వామిదాస్(తిరువూరు), పై ఎల్లారెడ్డి(మునక్తల్), కె దయాకర రెడ్డి – గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజస్తారా ః

అ) ప్రభుత్వం హైదరాబాదు నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కల్వకుర్తి మీదుగా కొత్తరైల్వే మార్గాన్ని ప్రతిపాదించాలని ఉద్దేశిస్తునారా ?

ఆ) లేనట్లయితే, భవిష్యత్తులో ప్రభుత్వం అటి ప్రతిపాదన చేస్తుందా ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు)ః**

అ మరియు ఆ) హైదరాబాదు నుండి శ్రీశైలం వరకు కల్వకుర్తి మీదుగా రైల్వే మార్గాన్ని చేసే ప్రతిపాదనను కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది .

ఒక గౌరవ సభ్యుడు ః దక్షిణభారతదేశంలో శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం . అక్కడకు నేరుగా ట్రైన్‌లైను లేకపోవడంవలన భక్తులు ఇబ్బంది పడుతున్నారు . దయచేసి హైదరాబాదు నుండి ట్రైన్‌లైన్ నిర్మించే చర్యలు మంత్రిగారు తీసుకోవాలని కోరుతున్నాను .

మేడమ్ స్పీకర్ ః ప్రశ్న నెం . 6895, మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ .

డా కె లక్ష్మణ్ ః మేడమ్ ఈ ప్రశ టెక్నికల్, స్కూల్ ఎడ్యుకేషన్ రెండింటికి సంబంధించి . రెండు కలిపి చెప్పాలని కోరుతూ, దీనిని పోస్ట్‌పోన్ చేయాలని కోరుతూన్నాను .

MADAM SPEAKER: Can I postpone this question? I will postpone this question. The question is postponed at the request of the Member. డా . లక్ష్మణ్ వేసిన ప్రశ్న అనుకున్నాను . 6943. The Member is here. He does not want postponement.

(Interruptions)

మేడమ్ స్పీకర్ ః తొందర పడవద్దు . క్లారిఫికేషన్ అడగండి .

SRI M. VENKATESWARA RAO: I have no objection. I am ready to give detailed reply today or tomorrow. Even now, I am prepared to give detailed reply.

MADAM SPEAKER: Can I postpone this question No.6895?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, postpone this question. It is very important question.

SRI REDDY SATYANARAYANA: It is left to you, Madam Speaker.

శ్రీ కాగిత వెంకటరావు ః అధ్యక్షా, తమరు ఏ నిర్ణయం తీసుకుంటే దానికి మేము కట్టుబడి ఉంటాము .
MADAM SPEAKER: Q.No. 6895 is postponed at the request of the Member. Now, Q. No. 5905.

## చార్మినార్ ప్రాంతంలో పాదచారుల జోన్

ప్రశ్న నెం .165 ( 5905 )

సర్వశ్రీ డి నాగేందర్(ఆసిఫ్‌నగర్), పి శంకర రావు(షాద్‌నగర్), జి చిన్నారెడ్డి(వనపర్తి), బొమ్మ వెంకటేశ్వర్(ఇందుర్తి) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) ప్రభుత్వం చార్మినార్ ప్రాంతాన్ని పెడిస్ట్రియన్ జోన్‌గా ప్రకటించిందా ?
ఆ) అయితే, పెడిస్ట్రియన్ ఏ ప్రదేశం నుండి మొదలై ఎక్కడ ముగుస్తుంది ?
ఇ) జోన్‌లో గుర్తించి వెడల్పు చేసిన రోడ్ల సంఖ్య ఎంత ?
ఈ) దానిని ఎప్పటిలోగా పూర్తిచేయడం జరుగుతుంది ?
ఉ) ప్రజల అవగాహన కోసం, జోన్‌మ్యాప్‌తో సహా ఏదేని సైన్ బోర్డులను ప్రదర్శించడం జరిగిందా ?

**మద్యనిషేధ శాఖ మంత్రి .(పర్యాటక, సాంస్కృతికి శాఖ మంత్రిగారి తరఫున )( శ్రీ తమ్మినేని సీతారాం)ః**

అ) అవునండీ . ఒక ప్రతిపాదన ఉంది .
ఆ) లాడ్‌బజార్, మహబూబ్ చౌక్, మదీనా జంక్షన్, ముక్కామసీదు దిశగా చార్మినార్ చుట్టూరా 350 మీటర్లకు వర్తించే విధంగా పెడస్ట్రైజేషన్ పథకాన్ని ప్రతిపాదించడమయింది .
ఇ) వాహనాల రాకపోకలను మళ్లించేందుకు 7 కి . మీ పొడవు గల రింగ్‌రోడ్ లూప్‌ను గుర్తించడమయింది .
ఈ) 2004 చివరికి పూర్తవుతుంది .
ఉ) లేదండీ . ప్రభుత్వం త్వరలోనే ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తుంది .

శ్రీ డి నాగేందర్ ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఎ ప్రశ్నకు There is proposal అన్నారు . తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . What is the cost of the project? అని అడుగుతున్నాను . కాస్ట్‌లో ఎంతవరకు ఖర్చుచేశారు ? రెండవది ముక్కామసీదు నుండి రోడ్ వైడెనింగ్ కార్యక్రమం జరిగితే ఇంతవరకు ముక్కామసీదు, ఫలక్‌నామా వరకు రోడ్ వైడెనింగ్ కార్యక్రమాలు జరగలేదు . కారణం ఏమిటి ? మూడవ తేది . గతంలో గుల్జార్ హౌస్, పత్తర్‌గట్టి గాని చుట్టు పక్కల పెరల్ షాపులు, జ్యూయెలరీ, గాజుల షాపులు మన రాష్ట్రంలోనే కాక దేశం మొత్తం మీద కూడా , ఇతరదేశాల నుండి వచ్చిన వారు కూడా హైదరాబాద్‌లోని చార్మినార్ హిస్టారికల్ స్థలానికి వచ్చి సందర్శించడం తద్వారా ఆ బిజినెస్‌లు అభివృద్ధి కావడం కూడా జరిగింది . దీనిపై ఇదివరలో కాంగ్రెస్‌పార్టీ, ఎం ఐ ఎం కూడా ప్రొటెస్ట్ చేయడం జరిగింది . వచ్చే వాహనాలు ఎలౌ చేయడంలేదు . తద్వారా అక్కడ జరుగుతున్న బిజినెస్ దెబ్బతింటున్నది . ఈవిధంగా చేయవద్దు ఇది

చాలా మంచి బిజినెస్ , దీనిద్వారా వేలాదిమందికి ఎంప్లాయిమెంట్ ఉందని తమరిదారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను . ఆటోల వరకు పరిమితం చేయండి . ఇతర వాహనాలు నయాపూల్ నుండి ఖిల్వత్ వరకు డైవర్ట్ చేసినా అభ్యంతరం లేదు . హైదరాబాద్ సిటీలో పెడిస్ట్రెంట్ సిస్టం చార్మినార్, ఇతర ప్రాంతాలలో ఐడెంటిఫై చేయడం జరిగిందని అన్నారు . మంత్రిగారు సమాధానం చూస్తే 7 కిలోమీటర్ల పొడవు రింగ్‌రోడ్ నుండి ఇతర ప్రాంతాలను ఐడెంటిఫై చేయడం జరిగిందనీ , 2004 కు పూర్తిచేస్తామని అన్నారు . హైదరాబాద్‌లో మీకు తెలియంది కాదు . మునిసిపల్ కార్పొరేషన్‌కు, టూరిజం డిపార్ట్‌మెంట్‌కు మధ్య కో ఆర్డినేషన్ లేదు . రోడ్ వైడెనింగ్ కార్యక్రమం జరిగితే మన వద్ద ఒక పద్ధతి ఉంది .

మేడమ్ స్పీకర్ : ఇది రిలెవెంట్ క్వశ్చనా చెప్పండి .

SRI D. NAGENDER: It is very relevant, Madam. వారి మధ్య కో ఆర్డినేషన్ లేకపోవడం వలన ఇబ్బంది కలుగుతున్నది . రోడ్ వైడెనింగ్ గురించి ముఖ్యమంత్రిగారు, పోయిన ఇండ్లస్థలాలకు గాను ఎక్స్‌గ్రేషియా ఇస్తామని హౌస్‌లో చెప్పారు . తీసుకున్న వారికి ఫరవాలేదు గానీ , తీసుకోని వారి పరిస్థితి ఏమిటి ? మన హైదరాబాద్ హిస్టరీ తీసుకుంటే, హైదరాబాద్ షాన్ ను ఇప్పుడు మీరు హైటెక్ సిటీ అంటున్నారు . హిస్టారికల్ ప్లేస్‌గా హైదరాబాద్ సిటీని ' హైదరాబాద్ షాన్ ' అని నేను తెలియజేస్తున్నాను .

ఉ 10 . 20

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, when the Hon'ble Chief Minister visited Charminar a year ago he proposed that the park land would be taken over, it would be developed and the road would be extended. It is not done. Why is it not done? We totally oppose stopping of vehicular traffic from Pattarghatti to Gulzar House. If the vehicular traffic is stopped the whole business in the Old City will be closed and thousands of people will be rendered unemployed. If you want to beautify Charminar you put up sign-boards and zone map. I request the Minister to please clarify what exactly is meant by pedestrian.

శ్రీ తమ్మినేని సీతారాం : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు అక్కడ వాహనాలను రిస్ట్రిక్ట్ చేయడం జరిగిందని అన్నారు . అక్కడ ఒక కన్సల్టెన్సీని అపాయింట్ చేశాము . చార్మినార్ ప్రాచీన కట్టడం, అప్పుడు వారు నిర్మాణంలో వాడిన మూలకాలు కాలక్రమేణా పొడవుతూ, చార్మినార్ నుండి అందులో వాడిన యాష్ క్రింద పడడం వలన వారు ఇచ్చిన సజెషన్ ఏమిటంటే, వైబ్రేషన్, సౌండ్ పొల్యూషన్ మూలంగా ఆ కట్టడం దెబ్బతినే అవకాశం ఉంది కాబట్టి దానిని అరికట్టడానికి 350 మీటర్ల దూరంలో టూరిస్టులను దించి అక్కడ నుండి బ్యాటరీబస్ ద్వారా లోపలకు తెచ్చి, వెనక్కు తీసుకుని వెళ్లాలని చెప్పారు . గౌరవసభ్యులు చెప్పినట్లు హైదరాబాద్‌కు గుర్తింపు చార్మినార్ ద్వారానే వచ్చింది . ఈ భాగ్యానగరాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ఉంది . ఇది ఎఎస్ ఐ అంటే ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కంట్రోల్‌లో ఉంది . పాప్యులర్ కనస్ట్రక్షన్ వారు టేకప్‌చేశారు . రు 60 కోట్ల ఖర్చుతో చేస్తున్న ఈ కార్యక్రమానికి ఒకవైపు రోడ్ వైడెనింగ్ చేశాము . రెండవ వైపు 730 ఇండ్లు ఇందులో వున్నాయి . అందులో 600 మంది ఒప్పుకున్నారు అక్కడ డెవలప్‌మెంట్ జరగాలని సహకరించారు . వారికి కనస్ట్రక్షన్ కాంపెన్సేషన్ ఇచ్చాము . మిగిలిన 135 మంది ల్యాండ్, కనస్ట్రక్షన్ కాంపెన్సేషన్ అడుగుతున్నారు . దీనికి కూడా అవసరం అయితే ల్యాండ్ ఎక్విజిషన్ వారు వారికి కాంపెన్సేషన్ చెల్లించితే వచ్చే వర్షాకాలం నాటికి ఆ రోడ్ పూర్తి చేయాలని ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నాము . షాపింగ్ కోసం టైమ్ పెట్టాము . 9 నుండి 3 గంటల వరకు ఈ విధంగా టైమ్ పెట్టాము . ఎవరైనా వెళ్లవచ్చు రావచ్చు . ఆ చారిత్రాత్మకమైన కట్టడాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత కూడా మనమీదుంది . రోడ్ వైడెన్ చేసిన తరువాత దేశ, విదేశాల నుండి యాత్రికులు, పర్యాటకులు సందర్శించితే ఆ బజారు డెవలప్ అవుతుంది. మనం అనుకున్నట్లుగా వ్యాపారం పెరుగుతుంది అనే ఆలోచనతో చేస్తున్నాము . ఈ ప్రాజెక్టుకు రు 60 కోట్లు అంచనా

వేయగా ఇప్పటివరకు రు 21 కోట్లు ఖర్చుచేశాము . ఉదయం 9 నుండి సాయత్రం 5 గంటల వరకు చార్మినార్ మొదటి అంతస్తు ఎక్కడానికి 50 మందికి అనుమతి ఇస్తారు . అక్కడ 15 నిముషాలు ఉండవచ్చు . కల్పించబడిన సౌకర్యాలు గ్రీన్ లాన్స్, సిమెంట్ బెంచీలు ఏర్పాటుచేశాము . 1960 లో తీసివేసిన వాటర్ ఫౌంటెన్‌ను మనం కన్‌స్ట్రక్ట్ చేశాము . టూరిజం శాఖ శాశ్వత ప్రాతిపదికపై అదనంగా రంగురంగుల లైట్లు ఏర్పాటుచేశారు . డైనమిక్ ఛేంజ్ లైటింగ్ సిస్టం రు 33 లక్షలతో ఏర్పాటుచేశాము . ఇది పర్యాటకులను ఎంతగానో ఆకర్షించడరం జరుగుతుంది . రిమోట్ కంట్రోల్ సిస్టం ఏర్పాటుచేశాము .ఫలక్‌నామా, గుల్జార్‌హౌస్, హైకోర్టు, మక్కామసీదు, ఉస్మానియా హాస్పిటల్ వంటి కట్టడాలను కంప్యూటర్ స్క్రీన్ దారా చూడడానికి ఏర్పాటు చేశాము . మొత్తం ఎంత ఖర్చుచేసింది చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది . దీనిపై ఇంకా గౌరవసభ్యులు అభిప్రాయాలు తీసుకుని ఇంకా దీనిని ప్రమోట్ చేసే దానికి ఎటువంటి అభ్యంతరం లేదు . ఇందుకు సంబంధించి హైదరాబాదు, పాత నగరం శాసనసభ్యులతో సమావేశం జరపడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను .

శ్రీ డి నాగేందర్ ః మేడమ్ స్పీకర్, రోడ్ వైడెనింగ్‌లో పోయిన ఇండ్లస్థలాల వారు ల్యాండ్ కాంపెన్సేషన్ అడగడంలేదు . మునిసిపల్ కార్పొరేషన్‌కు, టూరిజం వారికి కో ఆర్డినేషన్ లేదు . మీరు ఎఎస్ ఐ వారి నుండి కాంపెన్సేషన్ తీసుకోడానికి చర్యలు తీసుకుంటున్నారా ? రు 60 కోట్లు ఖర్చుచేశామని చెబుతున్నారు . మీ ప్రశ్న చూడండి Whether any sign-boards including the zone map have been displayed for the awareness of the public? దీనికి నో అన్నారు . ఇంత ఖర్చుచేసి ప్రజలకు ఎవేర్‌నెస్ చేయడానికి సైన్ బోర్డులు పెట్టారా లేదా ? ట్రాఫిక్‌కు ఇబ్బంది లేనివిధంగా చిన్న వాహనాలు ఎలౌ చేయండి . బిజినెస్ ఇంప్రూవ్ అవుతుంది . Our State is going to be one of the tourist centres. టూరిస్ట్‌లను ఎట్రాక్ట్ చేయాలంటే, టైం లిమిట్ పెడితే దాని ప్రకారం టూరిస్టులకు కన్వీనియంట్‌గా ఉంటుంది కాబట్టి ఎలౌ చేయాలని కోరుతున్నాను .

శ్రీ తమ్మినేని సీతారాం ః మేడమ్, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు ప్రస్తుతానికి లేదని చెప్పాను . సైన్ బోర్డులు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము . ఇప్పటికి రు 21 కోట్లు మనం ఖర్చు చేశాము . ఇంకా డబ్బు ఉంది . దీనికి The consultancy has given suggestion to the Government. వారు ఎక్కడెక్కడ ఏమి సైన్ బోర్డులు పెట్టాలనేదానికి తప్పకుండా చేస్తాము . Sign-board is one of the items. బిజినెస్‌తో పాటు ఆ చారిత్రక కట్టడాని పరిరక్షించవలసిన బాధ్యత మనకు ఉంది . హైదరాబాద్ నగరానికి భాగ్యనగరంగా ప్రపంచస్థాయిలో గుర్తింపు రావడానికి అది ఒక కారణం . చిన్న వాహనాలను ఎలౌ చేస్తున్నాము . 9 నుండి 11 వరకు స్పెసిఫిక్ టైంలో ఎలౌ చేస్తాన్నాము . డెవలప్ అయితే బిజినెస్ డెవలప్ ఏవుతుంది, ప్రపంచ పర్యాటకుల వచ్చినందున ఆదాయం వస్తుందనే దానిలో ఎవరికీ రెండవ ఒపీనియన్ ఉండాల్సిన అవసరం లేదు .

MADAM SPEAKER: Q. No.166(7200) is postponed at the request of the Member.

## నాసిరకపు పశువుల మందుల సరఫరా

ప్రశ్న నెం . 167 (6943 )

డా. కె లక్ష్మణ్ – గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) 18వ విడత జన్మభూమి కార్యక్రమంలో నాసిరకం పశువుల ఔషధాలను సరఫరా చేసిన విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఆ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి ?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ నిమ్మల కిష్టప్ప ):**

అ) డ్రగ్ ఇనస్పెక్టర్లు 20 జిల్లాల్లో 111 శాంపిళ్లను సేకరించారు . డ్రగ్ నియంత్రణ యంత్రాంగం నుండి విశ్లేషణ నివేదికలు అందవలసి ఉంది .

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా కె లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు శాంపుల్స్ కలక్ట్ చేశామని చెప్పారు . వాస్తవంగా నాసిరకం మందులు 18వ జన్మభూమిలో సరఫరా చేయడం వలన చాలా నష్టం జరిగింది . సాంపుల్ కలక్ట్ చేసిన రిపోర్టు ఎప్పటిలోగా తెస్తారు ? వాస్తవంగా నాసిరకం అని తేలితే వారిపై చర్య తీసుకుంటారా ?

ఉ.10.30

అదే విధంగా ఈ 18వ విడత జన్మభూమిలో వెటర్నరీ క్యాంప్స్ ద్వారా మందులు సరఫరా చేసారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో జలగ రోగ నివారణ కోసం సరఫరా చేసిన యాంటీ స్టోమియాసిస్ డ్రగ్‌ను వారు కేవలం 2, 3 డోసులు మాత్రమే సరఫరా చేయడం జరిగింది. అయితే ఆ వ్యాధి పూర్తిగా నిర్మూలన కావాలంటే కనీసం 10 డోసులు సరఫరా చేయాల్సిన అవసరం వుంది. జన్మభూమి సందర్భంగా 2, 3 డోసులు ఇచ్చినా, ఆ తరువాత ఆ మందును 10 డోసుల వరకూ కంటిన్యూ చేయాలంటే, మందులను ఉచితంగా సరఫరా చేసే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందా ? అట్లాగే, 18వ విడత జన్మభూమి సందర్భంగా పశువుల క్యాంప్స్‌కు రు.1000 చొప్పున శాంక్షన్ చేసిన మాట వాస్తవమేనా ? అయినట్లయితే అది సక్రమంగా వినియోగం జరిగిందా ? ఈ విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, ఎన్ని రోజులలోపల రిపోర్ట్స్ తెప్పించి క్లియర్ చేస్తారని గౌరవ సభ్యులు అడిగారు. 30 రోజుల లోపల మొత్తం శాంపిల్స్ రిపోర్ట్స్ తెప్పించి వాటి మీద ఏమైనా సబ్ స్టాండర్డ్ అని తేలితే తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కేసుల సివియారిటీనిబట్టి యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

ఇక రెండో విషయం, గోదావరి జిల్లాలలో ఒక డిసీజ్‌కు సంబంధించి 2, 3 శాంపుల్స్ ఇచ్చారు, కనీసం 10 డోసులైనా ఇవ్వాలని అంటున్నారు. నా దృష్టికి ఈ విషయం రాలేదు, రిపోర్ట్స్ తెప్పించుకుని దానిపై తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా 18వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రతి క్యాంప్‌కూ మందుల కోసం రు.1000 శాంక్షన్ చేసారని చెప్పారు. ప్రతి క్యాంప్‌కూ రు.1000 ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా కంప్లయింట్ వస్తే చెప్పండి. ఇచ్చిన అన్ని మందులనూ సక్రమంగా వినియోగించడం జరిగింది, దానిపై ఏమైనా రిపోర్ట్స్ వుంటే తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

## విశాఖ పట్టణంలో జాతీయ క్రీడలకు వ్యయం, పెట్టుబడులు

ప్రశ్న నెం.168( 6446)

శ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి), శ్రీ కె.హరిబాబు(విశాఖపట్నం) – గౌరవనీయులైన క్రీడల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) హైదరాబాదుతోబాటు విశాఖపట్నంలో జాతీయ క్రీడలలోని 25 శాతం క్రీడలను నిర్వహించిన విషయం వాస్తవమేనా

ఆ) విశాఖపట్నంలో మొత్తం పెట్టుబడి వ్యయంలో కనీసం 5 శాతాన్ని కూడా చేయని విషయం వాస్తవమేనా ?

ఇ) అయితే, వాటి వివరాలేమిటి ?

**క్రీడల శాఖా మంత్రి (శ్రీ పి.రాములు)ః**

అ) అవునండీ.

ఆ) లేదండీ

ఇ) జాతీయ క్రీడల నిర్వహణపై రూ.26.69 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. అందులోరు.2.96 కోట్ల మొత్తాన్ని విశాఖపట్నంలో జాతీయ క్రీడల నిర్వహణకు ఖర్చు చేయడమైంది. ఇది 11 శాతానికి మించి వున్నది.

శ్రీ కె.హరిబాబు ః అధ్యక్షా, గత డిసెంబరులో మన రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జాతీయ క్రీడల పోటీలలో 25 శాతం ఆటలను విశాఖపట్నంలో నిర్వహించడం చాలా సంతోషకరం. 75 శాతం ఆటలను హైదరాబాదులో నిర్వహించారు. 25 శాతం ఆటలను విశాఖపట్నంలో నిర్వహించడానికి రు.2 కోట్ల చిల్లర ఖర్చుపెడితే, 75 శాతం ఆటలను హైదరాబాదులో నిర్వహించడానికి రు.26 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. నేను అడిగిన ప్రశ్నలో రెండు అంశాలు ఇమిడి వున్నాయి. ఆటల పోటీలను నిర్వహించడానికి అయిన ఖర్చు, అందుకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి పెట్టిన పెట్టుబడి రెండవ అంశం.

నేను రెండు అంశాలను అడిగాను, గౌరవ మంత్రిగారు ఒక్కదానికే సమాధానం చెప్పారు. 75 శాతం ఆటలను హైదరాబాదులో నిర్వహించడానికి, మౌలిక సదుపాయాలను హైదరాబాదులో కల్పించడానికి, నూతన స్పోర్ట్స్ స్టేడియంలను నిర్మించడానికి ఎంత పెట్టుబడి పెట్టారు, 25 శాతం పోటీలను నిర్వహించిన విశాఖపట్నంలో నూతన స్టేడియంలను నిర్మాణం చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఎంత పెట్టుబడి పెట్టారో చెప్పాలి.

అట్లాగే పెట్టుబడి ఇప్పుడు తక్కువ పెట్టినా, అంతటి మంచి వసతులు కలిగిన విశాఖపట్నంలో రేపు ఆఫ్రో–ఆసియన్ గేమ్స్‌ను మన రాష్ట్రంలో నిర్వహించే ప్రతిపాదన వుంది కాబట్టి, ఆ సందర్భంలో విశాఖపట్నంలో మరిన్ని క్రీడలను నిర్వహించి, నూతన స్టేడియంలను నిర్మించడంలో పెట్టుబడి పెట్టడానికి ఏమైనా ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర వున్నాయా ? ముఖ్యమంత్రి గారు ఒలింపిక్ గేమ్స్ కూడా మన దేశంలో, మన రాష్ట్రంలో నిర్వహించే విధంగా, అందుకు పెట్టుబడి పెట్టే విధంగా క్లెయిమ్ చేయాలని ఆలోచిస్తున్నారు. ఒలింపిక్ గేమ్స్ కూడా మన రాష్ట్రంలో నిర్వహించడానికి కావలసిన సదుపాయాలను విశాఖపట్నంలో కల్పించడానికి మీరు ఏమైనా ప్రతిపాదనలను రూపొందిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ పి.రాములు ః అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియజేసేది, మొత్తం రు.26.69 కోట్లను జాతీయ క్రీడలకు ఖర్చు చేయడం జరిగింది. అందులో విశాఖపట్నంలో జరిగిన జాతీయ క్రీడలకు రు.2.96 కోట్లను ఖర్చు చేయడం జరిగింది.

మొట్టమొదట ఒలంపిక్ అసోసియేషన్‌కు కాని, రాష్ట్ర ప్రభుత్వానికి కాని, విశాఖపట్నంలో జాతీయ క్రీడలను నిర్వహించాలనే ఆలోచన లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారూ, అదే విధంగా అక్కడ వున్న శాసన సభ్యులూ, ఈ రాష్ట్రంలో వున్న అన్ని ప్రాంతాల వారిలో ఒక మంచి క్రీడా స్ఫూర్తి రావాలంటే కొన్ని ఈవెంట్స్‌ను విశాఖ జిల్లాలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఎక్కడైతే మౌలిక సదుపాయాలు వున్నాయో, వసతులు వున్నాయో, అక్కడ జాతీయ క్రీడలను నిర్వహించాలనే ఒక ఆలోచన వచ్చినపుడు అన్నిటికీ అనుకూలమైన ప్రకృతి వనరులు బాగా వున్న, సుందర నగరంగా వున్న విశాఖపట్నంను ఎంపిక చేసి అక్కడ 8 క్రీడాంశాలలో జాతీయ క్రీడలను, అక్కడ వున్న గౌరవ శాసన సభ్యులు, జిల్లాకు చెందిన గౌరవ మంత్రులు అందరూ కలసి, పెద్దఎత్తున హైదరాబాదులో ఏ విధంగా నిర్వహించారో, అదే విధంగా బ్రహ్మాండంగా జాతీయ క్రీడలను విశాఖపట్నంలో కూడా అందరి సహాయ సహకారాలతో, అక్కడ వున్న దాతల సహకారంతో నిర్వహించడం జరిగింది.

విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో వున్న స్వర్ణభారతి స్టేడియం, పోర్ట్ ట్రస్ట్ వారి రాజీవ్ గాంధి ఇండోర్ స్టేడియంలలో కావలసిన మౌలిక సదుపాయాలు వున్నందువల్లే అక్కడ క్రీడలను బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగింది. రేపు రాబోయే కాలంలో అంటే, ఏప్రిల్ 6వ తేదీ నాడు అక్కడ జాతీయ వాలీబాల్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుంది. అక్కడ స్కేటింగ్ కోసం దాదాపు రు.29 లక్షలను ఖర్చు పెట్టి స్టేడియం నిర్మించడం జరుగుతుంది. నవంబరు నెలలో ఆఫ్రో–ఆసియన్ స్పోర్ట్స్ జరుగబోతున్నాయి. వాటిలో కాని, ఇంకా భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఏవైనా క్రీడలు జరిగినపుడు కాని విశాఖపట్నంలో కొన్ని ఈవెంట్స్‌ను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుంది. అక్కడ జాతీయ క్రీడలను నిర్వహించడానికి సహకరించిన సబ్ కమిటీ మెంబర్లు, శాసన సభ్యులందరికీ, మంత్రులందరికీ అభినందనలు తెలియజేసుకుంటూ, విశాఖ పట్నం నగరానికి, రేపు రాబోయే కాలంలో తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కార్వేటి నగరంలోని పి.హెచ్.సి. పునరుద్ధరణ

ప్రశ్న నెం.169(7389)

శ్రీ ఆర్. చెంగారెడ్డి – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) కార్వేటి నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శిథిలావస్థలో వున్న విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే ఆ భవనాన్ని నవీకరించడానికి తీసుకుంటున్న చర్య ఏమిటి ?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి ( డా. కోడెల శివప్రసాదరావు ):**

అ) లేదండీ
ఆ) రు.5.60 లక్షల వ్యయంతో 2003 ఏప్రిల్‌లో మరమ్మతులు చేపట్టడమవుతుంది.

శ్రీ ఆర్.చెంగారెడ్డి : మేడమ్ స్పీకర్ గారూ, వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రైమరీ హెల్త్ సెంటర్ శిథిలావస్థలో లేదని, మరమ్మతులకు మాత్రమే నోచుకుని వుందని చెప్పారు. ఇది వాస్తవానికి దూరం. మీకు తెలుసు. కార్వేటి నగరం మండలంలో ఇది చాలా ప్రముఖమైన, ప్రధానమైన ప్రైమరీ హెల్త్ సెంటర్. పంచాయతీరాజ్ వికేంద్రీకరణ జరిగినపుడు, అప్పుడు సమితులు ఏర్పడినపుడు ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పడడం జరిగింది. కార్వేటి నగరం పంచాయతీ సమితి పేరు

ప్రఖ్యాతులు కలిగిన, చరిత్ర కలిగినది. అటువంటి కార్వేటినగరంలో ఇప్పుడు వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్ పూర్తిగా శిధిలావస్థలో వుంది.

దానికి వారు మరమ్మతులు అనుకున్నా, సుమారు 10, 15 లక్షల రూపాయలు వుంటేనే కాని, ఆ మరమ్మతులు కావు. రు.4 లక్షలు పెట్టి మరమ్మతులు చేస్తున్నామని అంటే, ఇది వాస్తవానికి దూరం కాబట్టి దీనికి మరమ్మతులు చేయడానికైనా ప్రభుత్వం రు.10 లక్షలు ఇచ్చి టేకప్ చేస్తుందా ?
ఉ.10.40

అధ్యక్షా, మదర్ ప్రైమరి హెల్త్ సెంటర్‌లోఇప్పుడు రెండు, మూడు వెదురుకుప్పం, ఎస్.ఆర్.పురం, పాల సముద్రం ఉన్నాయి. దీనిని అప్‌గ్రేడ్ చేయమని చాలా రోజుల నుండి ప్రజలు కోరుతున్నారు. ఆ విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఆ 30 పడకల ఆసుపత్రి చేయడానికి ......

(బెల్)

మాకిచ్చే టైమ్ చాలా తక్కువ. మేము సీనియర్ సిటిజెన్స్, చిన్నచూపు చూస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః అడగండి, అవకాశం ఇచ్చాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డిః 30 పడకల ఆసుపత్రిగా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందా? నగరిలో 30 పడకల ఆసుపత్రి శాంక్షన్‌అయి ఐదారు సంవత్సరాలు అయింది. 1994-95లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాంక్షన్ చేశారు. అప్పుడు కన్‌స్ట్రక్షన్‌కి శాంక్షన్ చేశారు. దానికి వైద్యారోగ్య శాఖామాత్యులు మొన్ననే వచ్చి దానిని పిఏసిగా ఓపెన్ చేశారు. ఆ రోజు ఓపెన్ చేసేప్పుడు ప్రజలు రాహుకాలం ఉంది, వద్దన్నారు. సా. 4.30 ని.లకు ఓపెన్ చేశారు. అక్కడున్న మెడికల్ ఆఫీసర్ అది రావడానికి ఎంతో ప్రయత్నం చేశారు. 30 పడకల ఆసుపత్రికి సదుపాయాలు కావాలన్నారు. ఆయన గుండెపోటుతో చనిపోయారు. మీరు ఓపెన్ చేసిన సమయం మంచిది కాదు. ఆయన చనిపోయారు. ఆ ఆసుపత్రికి కావలసిన సదుపాయాలు ఎప్పటిలోపు చేస్తారు.

డా. కోడెల శివప్రసాద రావు ః కార్వేటి ప్రైమరి హెల్త్ సెంటర్ పాతది. దానిలో అంచెలవారీగా బిల్డింగ్స్‌కడుతూ వచ్చారు. దానిలో ఓపి బ్లాక్ ఫ్లోరింగ్ బాగా లేదు. వర్షం వస్తే ఆ బ్లాక్‌లో లీక్ అవుతుంది. అందువల్ల ఫ్లోరింగ్ అక్కడ పాడై పోయింది. వాటర్ లైన్స్, శానిటరి లైన్స్ తుప్పుపట్టి లీక్ అవుతున్నాయి. దానిని రిపేరు చేయవలసిన అవసరం ఉంది. ఆపరేషన్ థియెటర్‌కానీ, ఎమర్జెన్సీ బెడ్స్ వెయడానికి పెట్టిన వార్డ్ బాగాఉన్నాయి. దీనికి రు.5,60,000 ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఆ డబ్బుతో ఏప్రెల్ నుండి పనులు మొదలుపెట్టి రిపేరు చేస్తాము. అప్‌గ్రేడేషన్ గురించి అడిగారు. అవుట్ పెషంట్స్‌ఎక్కువగా వచ్చి అక్కడుండే ప్రజలకు ఎక్కువ అవసరం అనిపిస్తె ఈ విషయం ఆలోచించడం జరుగుతుంది.

ఈ ప్రభుత్వ విధానం ప్రతి మండలంలో ఒక ప్రైమరి హెల్త్ సెంటర్ ఉండాలనీ, తప్పకుండా అంతకన్నా మంచి ఇంకొక ప్రైమరి హెల్త్ సెంటర్ కావలసి వస్తే జనాభా ప్రాతిపదికన, ఏరియా ప్రాతిపదికన అదనపు ప్రైమరి హెల్త్ సెంటర్స్ మంజూరు చేయడం జరుగుతుంది. నగరి ఆసుపత్రి గురించి గౌరవసభ్యులు చెప్పారు. చాల బాధ పడ్డాను. రాహుకాలం సా.4.30 కి

అయితే మేము అక్కడికి సా.4.15 ని.లకు వెళ్లాము. ఆ ప్రారంభోత్సవం చేశాము. గౌరవసభ్యుల కోసం ముందుగా కబురు చేశాము. వారు 4 గంటలకే వెళ్లిపోయారు. I feel sorry for that. నేను వారుంటే బాగుంటుందని అనుకున్నాను. దానికి సంబంధించిన శాంక్షన్, నిర్మాణ పనుల్లో వారి పాత్ర ఉందని, వారుంటే బాగుంటుందని రాహుకాలానికి ముందే వారికి కబురు పంపించాను. అక్కడ కావలసిన సిబ్బందిని త్వరలో మంజూరు చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డిః పాపం, మెడికల్ ఆఫీసర్‌గారు చనిపోయారు.

మేడమ్ స్పీకర్ః వారు హార్ట్ ఎటాక్‌తో పోయారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డిః అధ్యక్షా, ఒక్క క్లారిఫికేషన్. మంత్రిగారు మాట్లాడుతూ, సా.4 గంటలకు శాసనసభ్యుల వెళ్లిపోయారని అన్నారు. దానిని ఇప్పుడు 30 పడకల ఆసుపత్రిగా ఏ సదుపాయం లేకుండా, ఐదారు సంవత్సరాల నుండి మౌలిక సదుపాయాలు కల్పించమని అన్నప్పుడు దానిని పిఏసిగా ప్రారంభోత్సవం చేయడంలో అర్థం, పరమార్థం ఏమిటి? అది పిఏసినా, 30 బెడెడ్ హాస్పిటలా? ఏమిసౌకర్యం కల్పించారు. కార్వేటి నగరంలో 30 పడకల ఆసుపత్రి చేయడానికి వీలు లేదు. షుమారు 300 మంది అవుట్ పేషంట్స్ ఉన్నారు. అక్కడ ఆంత్రాక్స్ వ్యాధి వచ్చింది. మన రాష్ట్రంలో మొదట ఆంత్రాక్స్ వ్యాధి వస్తే, అక్కడున్న డాక్టర్ పరిశీలించారు. అది రోగులకు నిలయం అయింది. దానిని అప్‌గ్రేడ్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి. దానిని చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు ః నగరిలో కుడా అప్‌గ్రేడ్ ప్రైమరి హెల్త్ సెంటర్‌కి కావలసిన పరికరాలన్నీ ఇవ్వడం జరుగుతుంది. చెంగారెడ్డిగారు అంటే నాకు గౌరవం. వారు సా.4 గంటలకు వెళ్లారో, 3.55 ని.లకు వెళ్లారో నాకు తెలియదు. నేను ముందు వెళ్లాను. వారున్నారని కబురు చేశాను. వారుంటే బాగుంటుందని కబురు పంపించాను. దురదృష్టవశాత్తు లేరు. అప్పుడు మెడికల్ ఆఫీసర్ ఉన్నారు. పరికరాలు ఉన్నాయి. ఇంకా సప్లిమెంటేషన్ అవసరమవుతుందని ఆసుపత్రికి ఇంకా పరికరాలు, సిబ్బంది అవసరమని అంటే, అప్పుడు అంచెలవారీగా ఇస్తామన్నాము. కార్వేటినగరంలో స్టాటిస్టిక్స్ తీసుకొని ప్రతి మండలానికి ఒకప్రైమరి హెల్త్ సెంటర్ తక్కువ కాకుండా ఉండాలని, అదే ఏరియా ఎక్కువయినా, జనాభా ఎక్కువయినా ఈ ప్రైమరి హెల్త్ సెంటర్ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రైమరి హెల్త్ సెంటర్స్‌లో టర్నోవర్ ఎక్కువగా ఉంటే, ఇన్ పేషంట్స్, ఓ.పి డిమాండ్ ఎక్కువగా ఉంటే అప్‌గ్రేడ్‌కి, అదనపు సౌకర్యాలకు ఆలోచించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## రాష్ట్రంలోని కొన్ని ప్రధాన రోడ్లను జాతీయ రహదారులుగా మార్చుట

ప్రశ్న నెంః 170(6286)

శ్రీ బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలోని కొన్ని ముఖ్యమయిన రోడ్లను జాతీయ రహదార్లుగా మార్చవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందా?
ఆ) అయితే, వాటి కోసం ప్రతిపాదించిన రోడ్లు ఏవి?

ఇ) కొవ్వూరు మీదుగా పశ్చిమ గోదావరి జిల్లాలోని గుండుగొలనును రాజమండ్రిలో కలిపే పూర్వపు జాతీయ రహదారిని ప్రతిపాదించిక పోవడానికి గల కారణాలేమిటి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః**

అ) అవునండి

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడం అయింది.

ఇ) ఆ రోడ్డును జాతీయ రహదారిగా స్థాయిని పెంచడానికి తరువాతదశలో ప్రతిపాదించడం అవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః ఏలూరు, రాజమండ్రి మధ్య గుండువాగు నుండి కొవ్వూరు మీదుగా రహదారి వేస్తే 50 కి.మీ. తగ్గుతుంది. హైదరాబాదు నుండి రాజమండ్రి వయా సూర్యాపేట వేస్తే కూడా 70 కి.మీ. తగ్గుతుంది. ఇటువంటి ప్రధాన రహదారిని నాలుగు నేల రోడ్డుగా నిర్మించి ఉంటే, సాలినా రు.72 కోట్లు జాతీయ ఆదాయం వృధాగా పోకుండా ఉండేది. ఎందువల్ల చేర్చ లేదు.

అదే విధంగా నేషనల్ హైవే 5-ఏ క్రింద చేరుస్తామని వాగ్దానం చేశారు. దానిని తప్పించారు. దేని వల్ల తప్పించారు. మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నేషనల్ హైవే 5-ఏ క్రింద దానిని టేకప్ చేయడానికి వీలుంటుందా? రాజమండ్రి రోడ్ కమ్ రైలు బ్రిడ్జ్ విపరీతమయిన ఒత్తిడికిలోనవుతోంది. మరో వంతెన గురించి ఏదయినా ప్రతిపాదన ఉందా? లేదంటే ఇప్పటికయినా ఎన్.హెచ్.5-ఏ క్రింద మరో ప్రాజెక్ట్ నిర్మాణానికి చర్యలు చేపడుతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః గౌరవసభ్యులు చెప్పినట్లు, ఎన్.హెచ్5-ఏ క్రింద భీమడోలు నుండి రాజమండ్రి వయా తణుకు, కొత్తపేట మీదుగా తీసుకోవడం జరిగింది. దానికి ఇప్పుడు నాలుగు లైన్ల క్రింద పనులు జరుగుతున్నాయి. అదే విధంగా భీమడోలు నుండి వయా దేవరపల్లి, కొవ్వూరు, రాజమండ్రికి ఎన్.హెచ్. 5-ఏ క్రింద తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమే కాకుండా గోదావరి మీద మరొక బ్రిడ్జ్ రావడానికి ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## తమిళనాడులోని రామేశ్వరం వద్ద గల టి.టి.డి. అతిథి గృహమును పునరుద్ధరించుట

స్వల్ప వ్యవధి నెంః 170 ఏ(7619-క్యూ)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి, ఎన్. రఘువీరారెడ్డి, జె. రత్నాకర రావు(బుగ్గారం), ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి(కోదాడ్), జె. కృష్ణారావు(కొల్లాపూర్), పి.గోవర్ధనరెడ్డి (మనుగోడు)- గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఒక అతిథి గృహాన్ని నిర్మించిన విషయం వాస్తవమేనా?

ఆ) సదరు అతిథి గృహాన్ని సక్రమంగా నిర్వహించలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అతిథిగృహాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న చర్యలేమి?

**దేవాదాయ శాఖమంత్రి ( శ్రీ దండు శివరామరాజు )ః**

అ) లేదండి
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. చిన్నారెడ్డిః గౌరవ మంత్రివర్యులు టి.టి.డి తరఫున రామేశ్వరంలో చాలా చక్కటి భవనం కట్టారు. అది అతిథి గృహమా లేక చౌల్ట్రీనా నాకు తెలియదు. అతిథి గృహం ఉందా, అది సక్రమంగా నిర్వహించడం లేదా అంటే మొదటి ప్రశ్నకు అతిథి గృహం లేదన్నారు. చౌల్ట్రీ ఉందా ఉంటే దానిని సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? అది ఎంతో మంచి లొకేషన్‌లో ఉంది. బే ఆఫ్ బెంగాల్ ప్రక్కన, మంచి సముద్రపు వ్యూ ఉంది. సముద్రానికి ప్రక్కనే ఉన్నందున కాంపౌండ్ గోడ అలల తాకిడికి పడిపోయింది. ఈ బిల్డింగ్ పైన ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ లీక్ అవుతోంది. అన్ని గదులకు నీరువస్తోంది. దాదాపు 20, 30 గదులున్న చౌల్ట్రీకి ఈనాడు ఏ ఒక్కరూ పోయే పరిస్థితి లేదు. నేను స్వయంగా చూశాను. దీని పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంది. టి.టి.డికి డబ్బు ఉంది. ఎందుకు మెయిన్‌టైన్ చేయడం లేదు. ఎంతో ముఖ్యమయిన తీర్థయాత్రా స్థలం . అక్కడ చాలా కష్టపడి కట్టిన బిల్డింగ్. ఆ బిల్డింగ్‌ని పునరుద్ధరించడానికి టి.టి.డి. తరఫున, ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః మంత్రిగారు టెక్నికల్‌గా జవాబు చెప్పినట్లున్నారు. చౌల్ట్రీ 1967లో నిర్మించారు. ఇంతకూ వారివద్ద లెక్కలు ఉన్నాయా, లేదా? ఇది చాలా దురదృష్టం. ఇది కూడా ఎవరయినా కబ్జా చేశారా? ఎందుకంటే మంత్రిగారి సమాధానం చూస్తూ ఉంటే అనుమానం వస్తోంది. అది పడిపోతోంది. జీర్ణ దశలో ఉంది. దీనికి వెంటనే చర్యలు తీసుకుంటారాఅని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.50

మంత్రి గారు దీని విషయంలో పర్సనల్‌గా వెళ్లి చూస్తారా? మేము ప్రశ్న వేసిన తరువాతనైనా మెయింటెనెన్స్ చేయడానికి కనీసం ఎస్టిమేట్స్ వేశారా? రాష్ట్రంలో ఎన్ని చౌల్ట్రీలు ఉన్నాయి. వీటి మెయింటెనెన్స్ ఏ విధంగా చేస్తునారు? మెయింటెనెన్స్ నిమిత్తం ఫండ్స్ కేటాయించారా? ఇతర రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శించే మన రాష్ట్ర భక్తుల సౌకర్యార్థం ఎన్ని చోట్ల చౌల్ట్రీలు ఉన్నాయి. రాష్ట్రంలోని విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయం, కదిరి లక్ష్మీనారసింహస్వామి దేవాలయం, లేపాక్షి, నా నియోజకవర్గంలో ఉన్న హేమవతి ప్రాంతంలోని శివుడు విగ్రహ రూపంలో ఉంటారు. మిగిలిన చోట్ల లింగాకారంలో ఉంటారు. హేమావతి దేవాలయానికి చాలా మంది భక్తులు వస్తారు. ఇక్కడ చౌల్ట్రీలు కట్టాల్సిన అవసరం ఉంది. ఎప్పుడో దశాబ్దాల క్రితం కట్టినవి తప్పితే, క్రొత్తగా చౌల్ట్రీలను నిర్మించడం లేదు. మీరు రాష్ట్రంలో ఎన్ని చౌల్ట్రీలను నిర్మించడానికి తయారుగా ఉన్నారో చెప్పండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, దేవాదాయ మంత్రి గారు ఎమోషనల్‌గా సమాధానం ఇస్తే బాగుంటుంది. శాస్త్రపరంగా, టెక్నికల్‌గా సమాధానలు ఇస్తున్నారు. రామేశ్వరం దేవాలయ సంగతి దేవుడెరుగు కానీ, తిరుమల లో ఉన్న చౌల్టరీలు మాత్రం చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వీటిని మెరుగుపరుస్తారా? ప్రయివేటు వారికి ఇస్తామంటున్నారు. అది కాదు. ఈ చౌల్టరీలను, సత్రాలను తిరుమలలో ఎక్కువగా నిర్మిస్తే, ఎన్విరాన్‌మెంట్ శాఖ వారు ఏమైనా అభ్యంతరం తెలియజేశారా? అడుగుతున్నాను.

శ్రీ దండు శివరామరాజు :- అధ్యక్షా, చిన్నారెడ్డి గారు, రఘువీరారెడ్డి గారు, వివేకానందరెడ్డి గారు మాట్లాడారు. వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ తిరుమల విషయాలను అడిగారు. నేను రామేశ్వరంలోని దేవాలయానికి సతీ సమేతంగా

నాలుగు నెలల క్రితం వెళ్లాను. తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం, ఎక్కడైతే పుణ్యక్షేత్రాలు ఉంటాయో అక్కడ షెల్టర్స్ కట్టి వాటిని ఉపయోగంలోకి తెస్తోంది. 1961వ సంవత్సరంలో రామేశ్వరం లో 10,044 గజాల స్థలాన్ని రామేశ్వరం దేవాలయం వారి నుండి 99 సంవత్సరాలకు వందరూపాయల నామినల్ రెంట్ చెల్లించే పద్ధతిలో తీసుకోని, 16 గదులతో సత్రం కట్టాము. చిన్నారెడ్డి గారు చెప్పినట్లు మంచి లొకేషన్‌లో ఆ బిల్డింగ్ ఉంది. గెస్ట్ హౌజ్‌లు కట్టడం టి.టి.డి. కి అలవాటు లేదు. అది పద్ధతి కాదు. అది భక్తులకు ఉపయోగపడే విధంగా, అకామడేషన్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమం చేశాము. రఘువీరారెడ్డి గారు మెయింటెనెన్స్ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని చెప్పారు. మెయింటెనెన్స్ టి.టి.డి. బేర్ చేసే పరిస్థితి ఉన్నందువల్ల ఈ కట్టిన చౌల్ట్రీలు ఆ సంబంధిత దేవస్థాన యాజమాన్యం కే అప్పగించడం జరిగింది. అటువంటివి రాష్ట్రంలో 29 చౌల్ట్రీలు వివిధ దేవస్థానాల ఆధీనంలో పెట్టాము. ఖాట్మండులో, తమిళనాడులోని రామేశ్వరంలో, తిరుత్తణిలో, కర్నాటకలోని శృంగేరి, బదరీనాథ్ ల దగ్గర కట్టడం జరిగింది. 29 ఈ స్టేట్‌లో కట్టి, 8 ఇతర రాష్ట్రాల్లో కట్టాము. తిరుమల తిరుపతి దేవస్థానం వారు కట్టినప్పటికి, యాజమాన్యం తీసుకొని మెయింటెనెన్స్ చేసే పద్ధతిని తీసుకోలేదు. యు.పి.లో బదరినాథ్ తదితర ఒకటి రెండు చోట్ల మాత్రమే తీసుకొన్నారు. అవి కూడా సంబంధిత దేవస్థానం మేనేజ్‌మెంట్‌కే అప్పగించడానికి ఆలోచిస్తున్నాము. ఆ ప్రకారంగా చిన్నారెడ్డి గారు చెప్పినట్లు రామేశ్వరంలో వారు సరిగా మెయింటెనెన్స్ చేయడం లేదు. నేను ఈ పరిస్థితిని చూసి వారిని ప్రశ్నించడం జరిగింది. వారే మెయింటెన్ చేసి భక్తులకు ఉపయోగకరంగా చేయాల్సిన కనీస బాధ్యత తీసుకోవాల్సి ఉంది. గౌరవ సభ్యులు మీ ద్వారా నా దృష్టికి తీసుకు వచ్చారు. కాబట్టి, దీనిపై ఒక కమిటీని వేసి పరిశీలించి తప్పనిసరిగా భక్తుల సౌకర్యార్థం ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానం విషయాలు తమరికి తెలియనివి కావు. మీరు ( వివేకానందరెడ్డి) నెల్లూరు నుండి వారానికి ఒకసారి వెళ్లి వస్తూ ఉంటారు. కాబట్టి, మీరు వేరే ప్రశ్న వేస్తే మంచిది. అప్పుడు వివరంగా చర్చిద్దాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- క్రొత్తగా చౌల్ట్రీలు కట్టే విధానాన్ని పూర్తిగా ఉపసంహరించుకొన్నారా? కనకదుర్గమ్మ దేవాలయం గురించి, అనంతపూర్ జిల్లా కదిరి గురించి, నా నియోజకవర్గంలోని హేమవతి దేవాలయం తదితర చోట్ల క్రొత్తగా చౌల్ట్రీలను కట్టే ఆలోచన ఉందా. ఆ నిర్ణయం చేయమని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు :-అధ్యక్షా, విజయవాడలో కనకదుర్గమ్మ దేవాలయం ఉంది. తిరుపతి వెళ్లిన భక్తులు వస్తూ వస్తూ ఈ దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకోవడం ఆనవాయితి. ప్రతి రోజు వేలాది మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తారు. వచ్చే సంవత్సరం పుష్కరాలు వస్తున్నాయి. ఇంద్రకీలాద్రి కొండ పై స్థలం లేదు. కాబట్టి ఆ కొండ దిగువన తిరుమల తిరుపతి దేవస్థానం వారి స్థలం ఉంది. అది ఎంత ఉంది. వచ్చే సంవత్సరం వచ్చే పుష్కరాలను మరియు దేవాలయానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని మంచి సత్రాన్ని, అతిధి గృహాన్ని కడతారా? కడితే ఎప్పటిలోపు ప్రారంభిస్తారో ఈ సభకి తెలియజేయాలి.

శిరిడీకి మన రాష్ట్రం నుండి ఎక్కువ మంది భక్తులు వెళుతుంటారు. అక్కడ ఒక మోడల్ అతిధి గృహం ఉంది. అదే తరహాలో టి.టి.డి. నుండి గానీ, వేరే విధంగా గానీ కనకదుర్గమ్మ వారి దేవాలయం కొండ దిగువన ఉన్న స్థలంలో కడతారా? కడతామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.11.00

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని గోదావరీ నది ప్రాంతాలలో వున్న ధర్మపురి, కాళేశ్వరం చాలా ప్రత్యేకమైన పుణ్య క్షేత్రాలు. అక్కడ పుష్కరాల సందర్భంగా డెవల ప్ చేసి, భక్తులకు వసులు కల్పించే

అవకాశాలున్నాయా? సిజిఎఫ్ కట్టి దేవాలయాలను రెకమెండ్ చేస్తూ తమకు పంపించడం జరిగింది. అవి ఇంకా పెండింగులో ఉన్నాయి. వాటిని శాంక్షన్ చేస్తారా లేదా తెలుపవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, నా నియోజక వర్గంలో పర్ణశాల చాలా ముఖ్యమైన క్షేత్రం . అక్కడ వసతులు లేవు. శ్రీరాంసాగర్ పెద్ద గిరిజన ప్రాంతం . అక్కడ భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నది వుంది. పేరంటలప్‌పల్లికి ఆదివారం రోజు వేలాది మంది భక్తులు వస్తూ వుంటారు. అది నదీ పరీవాహక ప్రాంతం . అక్కడ కూడా భక్తులు వస్తూ వుంటారు. అక్కడ అతిథి గృహం పెట్టవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, గద్దె బాబూ రావు గారి ప్రశ్నకు సమాధానం . ఈ రోజు 29 దేవాలయాలకు సంబంధించి చౌల్ట్రీలు కట్టడం జరిగింది. అరసవెల్లి, శ్రీకూర్మం, అన్నవరం, సింహాచలం తదితర ప్రాంతాలలో టిటిడి ఆధ్వర్యంలో చౌల్ట్రీలు కట్టి నిర్వహించడం జరుగుతోంది. దురదృష్టవశాత్తూ కనకదుర్గమ్మ దేవాలయం వద్ద లోగడ టిటిడి చేత చౌల్ట్రీ కట్టబడి వుండలేదు. ఇంద్రకీలాద్రిలో కనకదుర్గమ్మ కు ఆ ఒక్కటే స్థలం వుంది. అయితే అక్కడ చౌల్ట్రీ కట్టడానికి అవకాశం లేదు. కానీ గౌరవ సభ్యులు చెప్పినట్లు టిటిడికి చెందిన భూమి 3 ఎకరాల 20 సెంట్లు వుంది. అది కూడా కనకదుర్గమ్మ దేవస్థానం ప్రక్కనే వుంది. ఖాళీగా వుంది. నేషనల్ హైవే మీద వుంది. అది హై కాస్టు గల భూమి. ఆ స్థలం ఖరీదు కనీసం రూ. 2 లేక 3 కోట్లు వుంటుంది. కనకదుర్గమ్మ దేవాలయం వద్ద అకామిడేషన్ పూర్తిగా 12 గదుల సత్రం మాత్రమే వుంది. కాబట్టి దీనికి చాలా అవసరమని ఆ వున్న టిటిడి భూమిని ఇవ్వమని అడిగితే, ఆ దాతలు మేము దానం చేసింది వేంకటేశ్వర స్వామికి. ఆ స్వామి దేవస్థానానికి సంబంధించి మాత్రమే సౌకర్యాలు చేసుకోవాలి. కనకదుర్గమ్మకు కాదు , మీరన్నట్లకాదు మా మనోగతం అని అన్నారు. కాబట్టి మేము ఏమీ చేయలేకపోయాము. గౌరవ సభ్యులు కోరిన మేరకు టిటిడి వారు భక్తుల సౌకర్యార్థం విజయవాడలో తప్పని సరిగా , శిర్డీ మోడల్ లో ఒక చక్కటి చౌల్ట్రీని కనకదుర్గమ్మకు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను.

అలాగే రఘువీరా రెడ్డి గారు ఇక్కడకు వచ్చి నాకు ఆ విషయం చెప్పారు. మళ్లీ అడుగుతున్నారు , వారు నాకు మిత్రులు, వారు నాకు రాసి కూడా పంపిచారు. అవసరం అనుకుంటే తప్పనిసరిగా టిటిడి బోర్డు వారికి కూడా సలహా ఇస్తాము. పరిశీలించి అవసరం అనుకుంటే తప్పనిసరిగా వారు చెప్పిన దానిని కూడా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రామకృష్ణా రెడ్డి గారు పుష్కరాల గురించి చెప్పారు. అక్కడ రూ. 10 కోట్లు కేటాయించాము. ధర్మపురి, కాళేశ్వరాలలో దానిని టేకప్ చేయడానికి ప్రయత్నిస్తాము. లిస్ట్ వుంది. దాని ప్రకారం ఇది ఉందో లేదో తెలుసుకుంటాము. ఆ విధంగా తర్వాత ఎలకేషన్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఎలకేషన్ లేకపోయినా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

రాజయ్య గారు పర్ణశాల గురించి చెప్పారు. భద్రాచలంలో టిటిడి వారు బ్రహ్మాండంగా దేవస్థానం వద్ద సత్రం కట్టి వున్నారు. ఇప్పుడు వారు చెప్పింది. రెండవది. అసలు లేని చోట్లను చూసి అక్కడ కట్టిన తర్వాత తమ రిక్వెస్ట్ ప్రకారం రెండవ దానిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అలాగే శిర్డీకి నేను కూడా వెళ్లి పరిశీలించడం జరిగింది. అక్కడ చౌల్ట్రీలో రూ. 82 కోట్ల ఆదాయం వుంది. ఆ దేవాలయ ఆదాయంలో రూ. 42 కోట్లు మన ఆంధ్ర నుంచే వస్తున్నదని కూడా తెలియజేస్తున్నాను. అలాగే అక్కడ తప్పకుండా టిటిడి తరఫున సైట్‌ను అనుకూలంగా వున్న చోట్ల తీసుకుని చౌల్ట్రీని కట్టడం కొరకు ఈ ప్రభుత్వం పరిశీలిస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## అమరచింత నియోజక వర్గంలోని నర్వ మండలం కొరకు 'చంద్రఘడ్' ఎత్తిపోతల పథకం

స్వల్ప వ్యవధి ప్రశ్న సెం .170 –బి(7615–జి)

శ్రీ కె. దయాకర్ రెడ్డి, శ్రీ జి. జైపాల్ యాదవ్ – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) జూరాల తిరుగు ప్రవాహం /ఎన్‌టిఆర్ కాలువ నుండి అమరచింత నియోజక వర్గం, నార్వ మండలంలోని 8 గ్రామాలకు సాగునీటి సరఫరాకు ' చంద్ర ఘడ్ ' ఎత్తిపోతల పథకం కోసం సర్వే నిర్వహించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సర్వే నివేదిక వివరాలు ఏమిటి?
ఇ) పనులను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె. ఇ. ప్రభాకర్ )ః**

అ) అవునండీ .
ఆ) ఖరీఫ్ (ఐ.డి ) కాలంలో జూరాల తిరుగు ప్రవాహం నుండి అమర చింతల నియోజక వర్గం , నార్వ మండలంలోని 11 గ్రామాలకు చెందిన 14,830 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందించే ప్రాజెక్టుకు రూ. 44 వేల లక్షలు వ్యయం అవుతుంది.
ఇ) పథకానికి సంబంధించిన, అవసరమైన ఆమోదాలు, మంజూర్లు పొందిన తర్వాత పనిని ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ కె. దయాకర్ రెడ్డి ః– స్పీకర్ మేడమ్, మీ ద్వారా మంత్రి గారిని చంద్రఘడ్ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడుగుతున్నాను. దీనికి టెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ ఉన్నాయా? నీటి కేటాయింపు ఉందా? ఉంటే నీటి అవసరం ఎంత ? అవసరమైన పర్మిషన్స్ అన్నీ అబ్‌టైన్ అయిన తర్వాత చేస్తామంటున్నారు. అంటే టెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ అన్నీ ఉన్నాయి కాబట్టి ఎంత కాలంలో దీనిని కంప్లీట్ చేస్తారు? పని ఎప్పుడు టేకప్ చేస్తారు? మహబూబ్ నగర్ జిల్లాలో నార్వ మండలం చాలా వెనుకబడిన ప్రాంతం, దాదాపు 40 శాతం జనులు ఈ రోజు వరకూ కూడా ఇక్కడి నుండి వలసలు పోతున్నారు. మొన్న ముఖ్యమంత్రి గారు కూడా ఆ ప్రాంతానికి రావడం, పరిశీలన చేయడం జరిగింది. పరిస్థితులను చూశారు. మరి మంత్రి గారు చెప్పినట్లుగా టెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ , నీటి కేటాయింపు అన్నీ ఉన్నాయి కనుక దీని పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ ః– అధ్యక్షా, ఈ స్కీము కిష్టంపల్లి గ్రామం వద్ద నిర్మించబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ ఉన్నాయనీ, నీరు ఇవ్వగలమని, నీటి లభ్యత వుంది. అందుచేత మొత్తం అంచనా రూ. 44 కోట్ల తో ఆయకట్ 14,830 ఎకరాలకు అని చెప్పడం జరిగింది. దాని ప్రకారం ఎకరానికి రూ. 29,670 ఖర్చు అవుతున్నది. దీనిని బట్టి వయబిలిటీ వుందనే చెప్పాలి. నీటి లభ్యత గురించి వారు అడిగారు. దానికి కావలసిన నీటి పరిమాణం 1245 ఎమ్‌సి ఫీట్ వుంది. ఇందుకు గాను 19,956 నీటిని ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్టు ద్వారా అనుమతించడం జరిగింది. అందువల్ల స్కీము వయబుల్ అవుతుంది. దీనిని నాబార్డ్‌కు పంపించడం జరుగుతుంది. అక్కడ నుంచి పర్మిషన్ వస్తేనే దీనిని చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. దయాకర్ రెడ్డి ః- ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం . మంత్రి గారు టెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ వుంది అంటున్నారు. ఆ మండలంలో మొత్తం 11 గ్రామాలలో గత 8 , 10 సంవత్సరాలుగా చెరువులలో ఒక్క చుక్క కూడా లేదు. అవి పాత పంచాయత్‌లలో త్రవ్వబడిన చెరువులు . చాలా చోట్ల చెరువులు డ్రై అయ్యాయి. పూర్తిగా డ్రై స్పెల్ వుంది. అది డార్క్ ఏరియాగా కూడా అయ్యే పరిస్థితులున్నాయి. ఈ 11 గ్రామాలకూ సాగు నీరు, త్రాగు నీరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఇవ్వాలని ప్రపోజల్స్ చేశారు. గౌరవ మంత్రి గారికి అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు సర్వే చేయించినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరిటెక్నికల్ ఫీజబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ వుంది కాబట్టి నాబార్డ్ పంపించాము, వారి నుండి అనుమతి రావాలనే పద్ధతిలో వారు చెబుతున్నారు. అలా కాకుండా ఐడి రేట్స్‌లో లేదా ఇతర పద్ధతుల ద్వారా దీనిని టాప్ చేసి ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? అడ్మినిస్ట్రేటివ్ క్లియరెన్స్ పెండింగులో వుంది అంటున్నారు. హైడ్రో క్లియరెన్స్ దీనికి అవసరం లేదు. టెక్నికల్ ఫీజిబిలిటీ , ఎకనామికల్ వయబిలిటీ అన్నీ వున్నాయి కాబట్టి దీనిని క్లియరెన్స్ కోసం, శాంక్షన్ కోసం పెండింగులో పెట్టడం భావ్యం కాదు.
ఉ.11.10

శ్రీ కె.ఇ.ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ సభ్యుల అభ్యర్ధనమేరకు, దయాకరరెడ్డిగారు ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాసిన మీదట ఈ ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నీటి కేటాయింపులు ప్రియదర్శిని జూరాల పథకం క్రింద చేపట్టడం కోసం తగిన అనుమతి కూడా వుంది. ఈ స్కీమ్ వివరాలు రెండు స్టేజిలు పంపింగ్ చేయడానికి అవకాశం ఉన్నది. నాబార్డు వారికి పంపించి వారు అనుమతి ఇచ్చిన వెంటనే ఈ పని చేపట్టడానికి వీలౌతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి(ప్రొద్దుటూరు):అధ్యక్షా, 19-9-1999 రోజున ముఖ్యమంత్రిగారు ప్రొద్దుటూరు ఎన్నికల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటి అభివృద్ధికి 2 కోట్ల రూపాయలు డబ్బులు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేయడం జరిగింది. జిఒ. నెం .368 ఎం .ఎ. 9-7-1999 తేదీన జి.ఓ. ఇష్యూ చేశారు. ఇది నాలుగు విడతలలో విడుదల చేస్తామని జి.ఓ.లో చెప్పారు. ఆ జి.ఓ.లో మెన్షన్ చేసిన మాదిరిగా కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. మొత్తం రెండు కోట్ల రూపాయల పనులు పూర్తి అయిపోయినాయి. లేబర్ కాంట్రాక్టర్సు పనిచేశారు. 3 ½ సంవత్సరాలు అయినది. ఇంకా కోటి రూపాయలు ప్రభుత్వం రిలీజ్ చేయవలసిన అవసరం వుంది. చాలా రోజులు అయినది . కాంట్రాక్టర్సు ఇబ్బంది పడుతున్నారు. చాలా లెటర్సు వ్రాశాము, మా సిఎల్‌పి లీడరు ద్వారా ఉత్తరాలు పోయినా ఇంతవరకు ప్రభుత్వం ఏమి స్పందించలేదు. చాలా సార్లు హైద్రాబాదు వచ్చి సెక్రటరి గారికి, మంత్రిగారికి రిప్రజంటు చేయడం జరిగింది. మంత్రిగారు ఫైనాన్సు మంత్రిగారితోనో, ముఖ్యమంత్రిగారితోనో మాట్లాడి వెంటనే కోటి రూపాయాలు రిలీజ్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, మా పెద్దపల్లి డివిజన్‌లో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీస్ 1985 నుంచి అక్కడ పనిచేస్తుంది. ఈ కార్యాలయం గోదావరిఖని ప్రాంతానికి తరలించాలనే ఆలోచనతో ప్రభుత్వ ఆదేశాలు వచ్చాయని సిటిఒ చెబుతున్నారు. పెద్దపల్లి డివిజన్‌లో 80 శాతం ఆదాయం వస్తే, గోదావరిఖనీ లో కేవలం 20 శాతం మాత్రమే ఆదాయం వస్తుంది. గోదావరిఖని పట్టణంలో ఉన్న సింగరేణి కాలరీస్, ఎన్‌టిపిసి వాళ్లు సింగరే ణి కాలరీస్‌లో పన్నులు అన్నీ చెల్లిస్తారు. ఎన్‌టిపిసి వాళ్లు హైద్రాబాదులో పన్నులు చెల్లిస్తారు. అక్కడ ఉన్న సిటిఒకు ఉండడానికి సక్రమంగా లేదని చెప్పి రాచరికపోకడలను ఆయన చేస్తూ

ఇక్కడ నుంచి ఆఫీసును ఎత్తివేయాలని ఆలోచనతో చేస్తూవున్నారు. సిటిఒ ఆఫీస్ అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు: అధ్యక్షా, పెద్దపల్లిలో ఉన్న కమర్షియల్ ట్యాక్సు ఆఫీస్ గోదావరిఖనికి తరలించవద్దు అని చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఐ విల్ ఎగ్జామిన్ ఇట్ అండ్ టేక్ నెససరీ యాక్షన్.

جناب سید سجاد ۔ محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر اعلیٰ تعلیم کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ امبیڈکر یونیورسٹی میں بی۔ایس اور بی۔ اے سال دوئم کے طلباء جو اردو ذریعہ تعلیم حاصل کر رہے ہیں اُن لوگوں کو درسی کتب مہیا نہیں کی گئیں ہیں جبکہ امتحانات کیلئے صرف ایک یا دو ماہ باقی رہ گئے ہیں ' کتابوں کی عدم سربراہی کی وجہ سے طلباء کی تعلیم متاثر ہورہی ہے۔ ضلع محبوب نگر میں آج تک بھی کتابیں فراہم نہیں کی گئیں جسکی وجہ سے ان طلباء کا ایک سال ضائع ہونے کا خدشہ لاحق ہے۔ میں وزیر تعلیم سے مطالبہ کرتا ہوں کہ کتابوں کی فراہمی کے ساتھ ساتھ اسپیشل کلاسس کا بھی اہتمام کریں تاکہ طلباء کا قیمتی ایک سال ضائع نہ ہو۔

.శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:

سجاد صاحب نے جو کہا ہے اسکو میں نوٹ کرلیا ہوں۔ متعلقہ ڈپارٹمنٹ کے آفیسرس کو کھولنا کے اسپیشل کلاسس کے لئے انتظامات کریں۔

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మరుగులేని అవినీతి – గాజువాకలో 32 వార్డులలో 8,838 మరుగుదొడ్ల నిర్మాణం చేస్తే రెండుకోట్ల 60 లక్షలరూపాయలు బిల్లు ఇస్తే అందులో కోటి 19 లక్షల రూపాయలు అవినీతి . ప్రత్యేకించి మరుగుదొడ్లు లేకపోతే బాగా అవస్థపడేది మహిళలు. ఈ ప్రభుత్వం మహిళల మీద బాగా ప్రేమ వుంది చెబుతుంది. ఇంత అవినీతిమయమైన పరిస్థితులలో ఆఖరికి మరుగుదొడ్లలో చేతులు పెట్టే కార్యక్రమం వుంటే, ఇది దైనీయమైన స్థితి. దీని మీద విజిలెన్సు ఎన్ఫోర్సుమెంటు కమిటి వేశారు. ఎన్ఫోర్సుమెంటుకు సంబంధించి ఒక రిపోర్టు ఇచ్చారు. దీనికి సంబంధించి ఏరకమైన చర్యలు తీసుకుంటారు? మరుగుదొడ్లు నిర్మాణం చేసే దగ్గర కూడా రాష్ట్ర వ్యాప్తంగా బిల్లులు ఇవ్వని పరిస్థితి వుంది. వీటి మీద ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఒకటి గమనించాలి. కుష్టు వ్యాధి ఉన్నవారు బిక్షం ఎత్తుకుంటూ, వాడి బిక్షాటనలో గిన్నెలోని డబ్బులు తీసుకొనేంత దైనీయమైన పరిస్థితులు వుంటే, మేము రోజూ చూస్తామంటారు. ఏమి చూస్తున్నారండి?

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను. నా దృష్టిలో అది వుంది తప్పకుండా తగిన చర్య తీసుకుంటాము.

శ్రీమతి అన్నే విజయలక్ష్మి(వుయ్యూరు): అధ్యక్షా, ఉయ్యూరు నియోజకవర్గంలో వేలాదమంది ముస్లీమ్ మైనారిటీస్ ఉన్నారు. నియోజకవర్గం కేంద్రంలో ఉన్న జిల్లాపరిషత్తు స్కూలులో ఉన్నత ఉర్దూ స్థాయిలో పాఠశాల లేనందువల్ల ఈ సంబందిత విద్యార్థులు ఎలిమెంటరీ స్థాయి నుంచే విద్యను కొనసాగించలేకపోతున్నారు. 10 వేల మంది ముస్లీమ్ మైనారిటీస్ ఉన్న జిల్లా పరిషత్తు స్కూల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉర్దూ పోస్టును మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు ఉర్దూ సబ్జెక్టు గురించి తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్.మూలారెడ్డి(అనపర్తి): అధ్యక్షా, ధవళేశ్వరం సర్కిల్లో నా నియోజకవర్గం కుండా మూడు ప్రధాన కాలువులు ప్రవహిస్తున్నాయి. అందులోఒకటి సామర్లకోట కెనాల్, రెండు కాకినాడ కెనాల్, కాకినాడ కెనాల్ మీద రెండు లాక్‌లు ఉన్నాయి.
ఉ.11.20

మేడపాడు, తుసికిరపూడి రెంటిపై మెరక ఉండటంవల్ల నీరు సరిగా ప్రవహించటంలేదు. దానిపై చర్యలు తీసుకోవాలని మీద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాను.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల): నేను చెప్పబోయే విషయం ఆరోగ్యశాఖామాత్యులకు సంబంధించినది. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో ఒక్కొక్క పేషంట్‌కు ప్రతిరోజు రూ.15 ఖర్చుచేస్తున్నారు. అదే ఏరియా హాస్పటల్స్‌కు వచ్చేసరికి రూ.10 మాత్రమే ఇస్తున్నారు. తమకు ఇస్తున్న డబ్బు తక్కువగా ఉందంటూ అక్కడ నీళ్ల పాలు పేషెంట్స్‌కు అందిస్తున్నారు. మంచి చిక్కటి పాలు ఎట్లా ఇస్తామని అంటున్నారు. పేషంట్ ఎక్కడ ఉన్నప్పటికీ, ప్రాథమిక ఆసుపత్రిగాని, ఏరియా ఆసుపత్రిగాని ఎక్కడ ఉన్నప్పటికీ కనీసం ఒక్కొక్క పేషంట్‌కు రూ.15 చొప్పున పెంచాలని కోరుతున్నాను. ఈ విషయంలో హైకోర్ట్ డైరెక్షన్ కూడా ఉన్నది.

డా. కోడెల శివప్రసాదరావు: గౌరవసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను, అవసరమైన చర్యలు తీసుకుంటాను.

## అర్జీల సమర్పణ

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, 18 సంవత్సరాలనుండి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వారు సమర్పించిన పిటిషన్‌ను తమకు సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య: సిద్దిపేట పేలుళ్లలో చనిపోయినవారికి హెల్ప్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఈ విషయమై పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ కె. దేవేందరరావు(కరీంనగర్): మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి ఎస్.ఆర్.ఎస్.పి.కి సంబంధించిన పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: The House is adjourned for 10 minutes for tea.

(The House then adjourned at 11.22 A.M.)

సభ తిరిగి ఉ. గం.11.30 ని.లకు సమావేశమైంది
(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

CHAIRMAN: Now discussion on the notice given under Rule 304. Dr. Y.S. Rajasekhar Reddy garu please initiate the discussion.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగే విధంగా ''తొలుత కుదుర్చుకున్న రాయితీల ఒప్పందాన్ని ఉల్లంఘించడానికి కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ యాజమాన్యాన్ని అనుమతించడం గురించి

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, పోయిన అసెంబ్లీ సమావేశాలలోనే కాకినాడ పోర్టుకు ఈ ప్రభుత్వం ఇచ్చిన రాయితీల గురించి చర్చించాలని మేము నోటీసు ఇచ్చిన విషయం మీకు తెలుసు. కాని ఏదో విధంగా ప్రభుత్వం సమర్థవంతంగా పోయిన అసెంబ్లీ సమావేశాలలో దీనిని చర్చకు రాకుండా చేసింది. ఈ కాకినాడ పోర్టు చరిత్రకు వస్తే 1998వ సంవత్సరంలోనే ప్రభుత్వం ప్రయివేటు మోనోపలీకి ఇవ్వడానికి సాహసం చేసింది. మౌలికమైన ఒక infrastructure facility ని ఒక డై హార్డ్ కేపిటలిస్ట్ అయినా కూడా ప్రయివేటు పరం చేయడానికి ఏ ఒక్కరూ ఒప్పుకోరు. కాని ప్రభుత్వం అప్పుడున్న ప్రతిపక్షాలను కూడా బుల్ డోజ్ చేసి దీనిని ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టడం జరిగింది. ఆ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఏం చెప్పారంటే "ఈ కాకినాడ పోర్టును అభివృద్ధి చేయడానికి రు.300 కోట్లు అప్పు తీసుకువచ్చాము. ఆ అప్పును doller fluctuations ప్రకారం 20 సంవత్సరాల్లో repay చేయవలసివుంటుంది. ఈ అప్పు doller fluctuations ప్రకారం వడ్డీతో కలుపుకుంటే దాదాపు రు.800 కోట్లు అవుతుంది. ఈ కాకినాడ పోర్టును ప్రయివేట్ పరం చేస్తే మనకు రు.1600 కోట్లు వస్తుంది. రు.800 కోట్లు repayment కింద పోయినా ఇంకా రు.800 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది" అని 1988వ సంవత్సరం నవంబర్ నెల 24వ తేదీన ఆయన అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కోట్ చేస్తున్నాను. మొత్తం రు.200 కోట్లు ఈ ప్రాజెక్టు మీద అప్పు చేసి ఖర్చు పెట్టామని ఆయన చెప్పడం జరిగింది.

ఉ.11.40

ఆరోజు కేంద్ర ప్రభుత్వం ఇవ్వమని అడిగితే వారికి ఇవ్వడానికి ఒప్పుకోలేదు మన రాష్ట్ర ప్రభుత్వం . కేంద్రానికి ఇస్తే, వాళ్లు inefficient గా రన్ చేస్తే మనకు ఒక్క పైసా ఆదాయం కూడా రాదు. ఆ ప్రాంతం అభివృద్ధి కాదు, సేల్స్ ట్యాక్స్, ఇండస్ట్రీస్ మొదలగు వాటి ద్వారా రూ. 40వేల కోట్లు ఆ ప్రాంతానికి వచ్చే అవకాశం వుంది. inefficient గా రన్ అయితే రాదు. ఈనాడు మనం చేసిన డీల్ వల్ల, అంటే ఆనాడు కాకినాడ పోర్టును ప్రైవేటు కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేసిన డీల్ వల్ల టర్నోవర్ రేషియో ప్రకారం గ్యారంటీ ఇచ్చారు. 21.5శాతం చూస్తే, అంటే రూ. 296కోట్లకు రూ. 800 కోట్లు ఫారెన్ ఎక్స్చేంజ్ ఫ్లక్ట్యేషన్స్, ఇంట్రెస్ట్ లకు పే చేయాలి. వాళ్లు రూ. 1600 కోట్లు ఇస్తున్నారు, 20 సంవత్సరాలలో రాష్ట్రానికి రూ. 800 కోట్లు వస్తుంది, వారికి ఇచ్చే ఈ

మూడు బెర్తులకు ఇంత ఆదాయం వస్తుంది. పదిహేను బెర్తులకు చూసినట్లయితే ఇంకెంత ఆదాయం వస్తుందో ఆలోచించాలి. ఈనాడు వారికి ఇచ్చేది పర్మనెంటు కాదు. 20 సంవత్సరాల వరకు ఆపరేట్ చేసి మేనేజ్ చేసి వచ్చే లాభాలు షేర్ చేసుకుని మన ఆస్తిని తర్వాత ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఆలోచించి అందరూ మాట్లాడాలి. ప్రభుత్వం ఎందుకు చేయదన్నారు, వాస్తవమే నడిపించాలి . కాని లాభం మూడు సంవత్సరాల నుంచి చూసినట్లయితే 96-97లో ట్రయల్ రన్స్ అంటున్నారు, ఎన్ని సంవత్సరాలు ట్రయల్ రన్ చేయాలో ఆలోచించాలి . 96-97 నవంబరులో ప్రారంభం చేశారు, అప్పుడు రూ. 1.5 కోట్లు వచ్చింది. 97-98లో రూ. 3.5కోట్లు వచ్చింది, 98-99 లో రూ. 4.5కోట్లు వచ్చింది. 1996 నుంచి ప్రతి సంవత్సరం రూ. 33 కోట్లు కట్టాలి. సంవత్సరానికి రూ. 33 కోట్లు అంటే దానికి రూ. 5కోట్లు తీసుకున్నా సమర్థవంతంగా పని చేస్తే రూ.27కోట్లు వస్తుంది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు చెల్లించాలని తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు. అంటే ఈ ఈ వడ్డీలు, ఇన్‌స్టాల్‌మెంట్సు కట్టడానికి చాలా ఇబ్బంది అవుతుంది, కేవలం ప్రైవేటు వాళ్లకు ఇస్తే రూ. 1600 కోట్లు వస్తుంది, ఆ రూ. 1600 కోట్లలో రూ. 800 కోట్లు వడ్డీకి, ఇన్‌స్టాల్‌మెంట్ డాలర్ ఫ్లక్చువేషన్స్‌కు పోయినా ఇంకా రూ. 800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి మిగులుతుందని ఈయనగారు అసెంబ్లీలో చాలా గట్టిగా చెప్పి దీన్ని ప్రైవేటుపరం చేశారు. ఇంతేగాకుండా ఆ పోర్టుకు ఇంకా రూ. 287 కోట్లు ఫ్రెష్ ఇన్వెస్ట్‌మెంట్స్, క్రూషియల్ ఇన్వెస్ట్‌మెంటు కావాలి, ఈ డబ్బు అంతా వస్తే తప్ప పోర్టు ఎఫీషియంట్ గా పని చేయడానికి అవకాశం వుండదు. మనకు ఇచ్చే డబ్బే గాకుండా ఈ కొత్త ప్రమోటర్స్, ఇన్వెస్టర్సు ఇంకా రూ. 287 కోట్లు మళ్లీ కొత్తగా ఇన్వెస్ట్‌మెంటు కూడా పెడతారని చెప్పారు. తీరా రూ. 1600 కోట్లు ఇస్తున్నారని అసెంబ్లీలో చెప్పారు. మినిమమ్ గ్యారంటీ ఎమౌంటు కూడా ఫిక్స్ చేశామన్నారు. ఆ మినిమమ్ గ్యారంటీ ఎమౌంట్ కు వీరితో అగ్రిమెంటు అయ్యేసరికి రూ. 1600 కోట్లల్లా కేవలం రూ. 800 కోట్లు అయింది. ఎస్కలేషన్‌తో కలిపి రూ. 947కోట్లు, వితవుట్ ఎస్కలేషన్ – టేబుల్ ప్రకారం రూ. 462కోట్లు చూపించారు. రూ. 1635 కోట్లయితే మినిమమ్ గ్యారంటీ క్రింద చూపించలేదు. వాళ్లు ఒర్జినల్‌గా ఇచ్చిన బిడ్ అగ్రిమెంటులో వితవుట్ ఎస్కలేషన్ రూ. 462కోట్లు, విత్ ఎస్కలేషన్ రూ. 947కోట్లు ఏ మేరకు మినిమమ్ గ్యారంటీ ఇవ్వవలసి వస్తోందో ఆ మేరకు చూపించారు. వీళ్లు కోకనాడ పోర్టు అనే ఒక కంపెనీని ఫార్మ్ చేశారు. ఎవరైతే అంతకుముందు పోటీ పడ్డారో వారిద్దరే ఒక కన్సార్టియమ్‌గా ఏర్పడి అందులో మేజర్ పార్టనర్స్‌గా ఒకరు లార్సన్ అండ్ టూబ్రో , మరొకరు మీర్జా మహతి (ఈయన మలేషియా ప్రధానమంత్రి కుమారుడట )వున్నారు. వీరిద్దరూ ముఖ్యమైన పార్టీస్‌గా కాకినాడ పోర్టును 1.4.99 న హ్యాండోవర్ చేసుకున్నారు. హ్యాండోవర్ చేసుకున్న రెండు సంవత్సరాల మూడు మాసాలకు జూలై 24,2001 నాడు వీళ్లు గవర్నమెంటుకు ఒక ఉత్తరం వ్రాశారు. మేము ఈ అగ్రిమెంటుతో బ్యాంకుల దగ్గరకు పోతే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. కాబట్టి మళ్లీ ఈ కన్‌సెషనల్ అగ్రిమెంటులో వున్న టారిఫ్‌ను తగ్గించాలని ఆ ఉత్తరంలో అడిగారు. Owing to non-bankability of the concessional agreement in its present form, the financial institutions including IDFC could not forward in achieving financial closure for us. అప్పులు పుట్టడం లేదని వాళ్లు అంటారు, వీరి దగ్గర సొంత ఫైనాన్సెస్ కూడా ఏమీ లేవని అంటున్నారు. The total investment in the absence of financial closure has to be funded by the shareholders' equity which is increasingly becoming difficult to cope-up with the finances. వారే అంటున్నారు. ఒకవైపు వీరు చాలా ఎఫీషియంట్‌గా పని చేస్తారు, ఇన్వెస్ట్‌మెంట్స్ చేస్తారని ప్రభుత్వం చెబుతోంది. వాళ్లు చెప్పిన మేరకే కన్‌సెషనల్ అగ్రిమెంట్ ఎంటర్ అవుతారు. వాళ్లు తీసుకరావలసిన పెట్టుబడులు తీసుకరాలేక మళ్లీ టారిఫ్‌ను తగ్గించమని గవర్నమెంటు దగ్గరకు వస్తారు. ఇది పోయిన డిసెంబర్‌లో మళ్లీ డిస్‌కషన్‌కు వచ్చింది. ఈవిధంగా కన్‌సెషన్లు ఇచ్చే కార్యక్రమంలో మీరున్నారు, వాళ్లేమో వాళ్లు తీసుకరావలసిన రూ. 287 కోట్ల పెట్టుబడి తీసుకరాలేదు. వాళ్లు తీసుకుని రాలేదు కాబట్టే పోర్ట్ ఆపరేషన్స్ పెరగలేదు. ఇది నూటికి నూరు పాళ్లు వాళ్ల తప్పు, వాళ్ల తప్పుకు మళ్లీ మీరు రాయితీలు ఇచ్చే కార్యక్రమాలు చేయకూడదని అంటే 24.12.2001 నాడు మంత్రిగారు ఈవిధంగా అన్నారు. మేము ఆవిధంగా చేయం, ఎంత కన్‌సెషన్లు ఇవ్వాలో ఇంకా డిసైడ్ చేయలేదు, డిసైడ్ చేసిన తర్వాత హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామన్నారు. I quote what Tummala Nageswara Rao garu said. ఈ రెవెన్యూ షేర్‌లో ప్రభుత్వానికి నమ్మకం లేకనే వచ్చినా రాకపోయినా మినిమమ్ గ్యారంటీ వసూలు చేసుకునే ఉద్దేశ్యంతో గ్యారంటీ కండిషన్‌ను ప్రభుత్వం కోరికతో ఒత్తిడితో పెట్టించింది. గతంలో చేసిన వాటికి

గాని, చేయబోయే వాటికి గాని ఈ కాలమ్ లేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమే కావాలని ఈ ఎమౌంటును రక్షించుకోవడానికి పెట్టింది. కన్‌సెషన్స్ విషయంలో నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నపుడు హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని చేస్తాం, ప్రభుత్వం ఈ హౌస్‌ను కాదని చేసే ప్రసక్తే లేదని అన్నారు. మళ్లీ అంటారు, ప్రభుత్వం ఆ నిర్ణయం చేయవలసి వస్తే హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని చేస్తామని చెబుతున్నారు. ఇంతవరకు ఆ నిర్ణయం చేయలేదు, నిర్ణయం చేయకుండా వాళ్ల ముందు పెట్టమంటే ఏమి పెడతాం అన్నారు. నిర్ణయం తీసుకున్నపుడు హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని హౌస్ ముందు పెట్టి , హౌస్ ఒప్పుకున్న తర్వాతే సదరు నిర్ణయాన్ని అమలు చేస్తామని చాలా కేటగారికల్‌గా మంత్రిగారు ఈ హౌస్‌కు ఎస్యూరెన్ ఇవ్వడం జరిగింది. ఒకవేళ వాళ్లు నిర్ణయం తీసుకున్నా, తీసుకున్న తర్వాతైనా చెప్పాలి కదా. నిర్ణయం తీసుకున్న తర్వాత ఇప్పటివరకు రెండు అసెంబ్లీ సెషన్స్ అయ్యాయి. జీ.ఓ.ఎం.ఎస్. నెం .72(టి ఆర్ అండ్ బి ) ను జారీ చేస్తూ 22.5.2002 నాడు నిర్ణయం తీసుకున్నారు. పోయిన సంవత్సరం మే నెల తర్వాత జూలైలో ఒక సెషన్ జరిగింది. నవంబర్‌లో మరొక సెషన్ జరిగింది. వారు తీసుకున్న నిర్ణయాన్ని ఈ రెండు సెషన్లలో కూడా సభ ముందు ఎందుకు పెట్టలేదని అడుగుతున్నాను. హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని కేటగారికల్‌గా చెప్పారు కదా! నిర్ణయం తీసుకునే ముందు ఈ హౌస్‌లో చర్చించబడి, చర్చించబడ్డ తర్వాత మీ ఇష్ట ప్రకారం చేసుకోవచ్చు ఎందుకంటే మెజారిటీ మీకుంది కాబట్టి కావలసిన విధంగా ఓటింగు పెట్టుకున్నా మీరే గెలుస్తారు. హౌస్‌లో చర్చకు రాకుండా నే ఎందుకు నిర్ణయం తీసుకున్నారంటే దానికి జవాబు లేదు. ఇది సభను తప్పుదారి పట్టించడం కాదా? అని అడుగుతున్నాను. ఎన్ని రకాలైన కన్‌సెషన్స్ ఇచ్చారు వీళ్లకు? ఈరోజు ఇచ్చిన నోటును కూడా పూర్తిగా చదవలేదు.

ఉ.11.50

However, the payment of MGA has been rescheduled ensuring that the net present value of the amount to be paid during the concession period remain the same. అధ్యక్షా, ఈ హౌస్‌ను తప్పు పట్టిస్తున్నారు. దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. The major request of the concessionaire for the removal of MGA has not been accepted. ఈ 8% ఎస్కలేషన్ ప్రకారం 2001-02 నుంచి 8% ఎస్కలేషన్ వస్తే 2002-03కు అంతకు ముందు మినిమమ్ గ్యారంటీ యిచ్చిన 20 కోట్లు కాకుండా 21.6 కోట్లు అవుతుంది. ఆ విధంగా సంవత్సరం, సంవత్సరం ఎస్కలేషన్ కాంపౌండింగ్ చేసుకుంటూ పోతే 947కోట్ల రూపాయలు అవుతుంది. The Concession agreement is provided for 8% escalation compounding from 2001-2002. This is the most important condition of this agreement. దీని ప్రకారం the concessional agreement is for four shore connected berths at Kakinada Port between Government of Andhra Pradesh and International Sea Ports Private Limited, Singapore. According to clause 7(3), *Sharing of income to concessionaire,* the Concessionaire shall share with Government of Andhra Pradesh; income to Concessionaire, on the basis of sharing percentages as given for various years in table in 7(i) . When for years, the amounts worked out on the basis of these percentages are less than the escalated minimum guarantee share amounts; according to escalation rates as given in this clause, the Concessionaire shall pay the escalated minimum guarantee amounts. The unescalated minimum guarantee amounts are given in table 7(జీ). మినిమమ్ గ్యారంటీడ్ అమౌంట్స్‌ను ఎస్కలేషన్ చేశారు. సారీ, ఇంతకు ముందు 200102 అని చెప్పాను కాని 200203 But the compound escalation rate of 8% per annum shall apply with effect from 2002-2003. అధ్యక్షా! ఇంతకు ముందు చెప్పినట్లుగా మీరు ఇచ్చిన ఈ కన్సెషన్‌లో ఈ 8% కాంపౌండింగ్ అనేది they have given a go by to this. ఈ 8% కాంపౌండింగ్ అనేది తీసివేసి మీరు escalation will be as per the wholesale price index అన్నారు. ఈ మధ్య wholesale price index 3.6 శాతంగా వుంది. అది ఇంకొక అర శాతానికిగాని, 1 శాతానికి గాని పెరగవచ్చు, తగ్గొచ్చు. కాని ఆ రోజు ఎస్కలేషన్ కాంపౌండింగ్ అనేది చాలా క్లియర్‌గా అనుకున్నప్పుడు ఆ రోజు కూడా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ కూడా 8% లేదు. ఒకవేళ ఆరోజు అయినా హోల్‌సేల్ ప్రైస్ ప్రకారం లెక్కవేసారంటే కాదు. It was an intentional decision of the Government which was accepted by the Concessionaire that 8% escalation shall be given from 2002-2003. ఈ రోజు దానిని 8% నుండి 3.6% కు

తగ్గిస్తారు. కాని మీరు యిచ్చే నోట్‌లో మాత్రం the major request of the Concessionaire for removal of MGA has not been accepted అండర్‌లైన్ చేసి ఇస్తారు. ఈ 8% ప్రకారం 20 సంవత్సరములలో కనుక కాకినాడ పోర్టు కంపెనీ 947 కోట్ల రూపాయలు చెల్లించవలసి వుంది. ఈ రోజు హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం కేవలం 590.46 లక్షలు చెల్లించవలసి వస్తుంది. అంటే తేడా 356.56 కోట్లు. మీరు చాలా చక్కగా 8% కాంపౌండింగ్ అనేది తీసివేసి క్లాజ్‌లో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్‌కు టైఅప్ చేశారు కాబట్టి ఎస్కలేషన్‌ను 356.56 కోట్ల రూపాయలకు కన్సెషన్ యిచ్చి, మీరు యిచ్చిన నోట్‌లో యమ్‌జిఐ ఏ మాత్రం తగ్గించడం లేదంటే ఇంతకన్నా అన్యాయం, దుర్మార్గం మరొకటి వుంటుందా! ఎవరిని ఎలా, ఎంత మోసం చేశారో ఒక్క క్షణం ఆలోచించమని కోరుతున్నాను. దీని ప్రకారం 590 కోట్ల రూపాయలు వస్తే 800 కోట్ల రూపాయలు వచ్చిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు.ఈ 290 కోట్ల రూపాయల లోన్‌కి సంబంధించి డాలర్ ఫ్లక్చుయేషన్ + ఇంట్రస్ట్ కలిపి 800 కోట్ల రూపాయలు రీపేమెంట్ చేయవలసి వుంటుందని ముఖ్యమంత్రిగారు అన్నారు. 800 కోట్ల రూపాయల రీపేమెంట్ పోను యింకా 800 కోట్ల రూపాయలు మిగులుతాయన్నారు. కాని ఇక్కడ మీరు మార్చిన హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్‌కు కాంపౌండింగ్ ఎస్కలేషన్ ఫాక్టర్ మార్చారు కాబట్టి కేవలం 590 కోట్ల రూపాయలు వస్తుంది. అంటే 800 కోట్ల రూపాయలు రావలసి వుంటే 590 కోట్ల రూపాయలే వస్తుంది. 800 కోట్లరూపాయలు రీ-పే చేయవలసి వస్తే మీరు ఇంకొక 800 కోట్ల రూపాయలు లాభం అన్నారు. ఆ లాభాన్ని పక్కన పెట్టేయండి. రీపేమెంట్ 800 కోట్ల రూపాయలు మీరు చేయలేక 210 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. రీపేమెంట్‌కు కూడా చాలటం లేదు. దీనికి ఏమని జవాబు చెబుతారని అడుగుతున్నాను. ఇంకా మీరు చాలా చాలా కన్సెషన్స్ యిచ్చారు. కాపిటల్ డ్రెడ్జింగ్‌కి సంబంధించి కన్‌సెషన్‌లో అగ్రిమెంట్‌లో 7.5 of Concessional Agreement future capital dredging in harbour maintenance cost, Government of Andhra Pradesh covenance that the design water depth as on 1-4-1997 in the harbour of Kakinada Deep Water Port are adequate for servicing of ships, needing drafts upto 9.5 mts. The cost of Capital dredging for further deepening of the harbour shall be shared by all the terminal S.Cs. దీని ప్రకారం ఇంత క్లియర్‌గా వుంటే కాకినాడ పోర్టు కంపెనీ capital dredging అనుకున్న 9.5 మీటర్లు లేదు 7.5 మీటర్లే వుంది కాబట్టి సారీ, 7.5 మీటర్లు కూడా వుందని అనలేదు. 9.5 మీటర్ల డెప్త్ లేదు. మేము చేసికొన్నాము. మాకు డ్రెడ్జింగ్ కాస్ట్ యివ్వమంటే 9.69 కోట్ల రూపాయలు యిచ్చేస్తుంది ఈ గవర్నమెంటు 2 జి.వోలు యిచ్చి. జీ.వో.యమ్.యస్.నెం .114, తేది. 18.7.2002 మరియు జీ.వో.యమ్.యస్.నెం . 154, తేది 3.9.2002. ఇది మొత్తం ట్రాన్స్‌పోర్టు, ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ గ్రాంటింగ్. 9.69 కోట్లు రియంబర్స్ చేసేస్తారు. What do you call this? Does this deserve being called as swindling? Before handing over the berths to Concessionaires, survey should be conducted and the actual depth shall be notified to the Concessionaire. పోర్టు వాళ్లకు handover చేసేముందు ఇంత డెప్త్ వుందని చెప్పి నోటిఫై చేసి వాళ్లకు అప్పచెప్పిన తరువాత the cost of Capital dredging for further deepening shall be shared by all the terminal SCs. Why is the Government releasing Rs. 9.69 crores? . ఇక పోర్టు డ్యూస్ కన్‌సెషన్ వీళ్లకు యిచ్చారు. వీరికి గవర్నమెంటు యివ్వకపోయినా వాళ్లంతట వాళ్లుగా వాడుకున్నారు. పోర్టు డ్యూస్ అనేవి ఏవైనా అక్కడికి వచ్చిన షిప్‌ల నుండి, ఓడల నుండి కలెక్ట్ చేసేది. Specifically this has to be used for development of ports. గవర్నమెంటు పర్మిషన్ లేనిదే విత్‌డ్రా చేసుకోవడానికి కూడా లేదు. కాని ఈ కంపెనీ 6.5 కోట్ల రూపాయలు పోర్టు డ్యూస్ డబ్బులు విత్‌డ్రా చేస్తుంది. యమ్.జి.ఏ. ఎట్లా ఇస్తుంది. This is totally irregular and highly unethical.

మ. 12.00

According to 7.1 of Concessional Agreement, పోర్టులో ఇంతకుముందు మూవబుల్ అసెట్స్‌కి కాస్ట్ ప్రైస్ మరియు 18% ఇంట్రస్ట్ కలిపి డిప్రిసియేషన్ తీసివేసి అవి ఈ కాకినాడ పోర్ట్‌ట్రస్ట్ కంపెనీ టేక్ ఒవర్ చేసుకోవాలని అన్నారు. దాదాపు ఇరవై వేల కోట్ల రూపాయల ఎక్విప్‌మెంట్. ఇది 1991-92లో అక్వయర్ చేసారు. అప్పటి నుండి 18% ఇంట్రస్ట్ కట్టి, డిప్రిసియేషన్ తీసివేసినా కూడా కనీసం నలభై కోట్ల రూపాయల విలువ వుంటుంది. అంత విలువ వున్న ఎక్విప్‌మెంట్‌కు ఇంతవరకు రూపాయి కూడా కట్టలేదు. ఇవాళ ప్రభుత్వం ఈ18% ఇంట్రస్ట్ అనేది తీసివేస్తుంది. అంటే కేవలం కొన్న రేటుకు ఈ

10 - 12 సంవత్సరాల తరువాత డిప్రీసియేటెడ్ వాల్యూ కట్టామంటే ఆ ఇరవై వేల కోట్ల రూపాయల ఎక్విప్‌మెంట్ కనీసం రెండు మూడు కోట్లుగా కాదు, నలభై కోట్ల రూపాయల కనీసం రావలసి వుంటుంది. ఇప్పుడు రెండు మూడు కోట్లు అప్పగించారు. మీరు ఇచ్చిన జి.వో లో కూడా ఈ 285 కోట్ల రూపాయలు వాళ్లు తీసుకురావలసిన కొత్త ఇన్‌వెస్ట్‌మెంట్. ఇప్పటికైనా మీరు పలానా రోజు తీసుకురమ్మని చెప్పిన స్టిపులేషన్ కూడా లేదు. వాళ్ల ఇష్టం వచ్చినప్పుడు తీసుకువస్తారు. ఒరిజినల్‌గా 1.4.1999 నుంచి ఒకటిన్నర సంవత్సరం లోపల అంటే 1.10.2000 లోపల తీసుకురావలసిన 285 కోట్ల రూపాయల అడిషినల్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఇంతవరకు తీసుకురాకపోగా, ఇప్పుడు ఇన్ని కన్సెషన్లు ఇచ్చిన తరువాత కూడా మళ్లీ ఎప్పుడు తీసుకురావాలని స్టిపులేషన్ కండిషన్ పెట్టారేమిటి? ఎంత దిక్కుమాలిన పరిస్థితి ఈ ప్రభుత్వానిది. మీరు చేసిన ఘనకార్యాలు మొత్తం కన్సెషన్లు, 8% ఎస్కలేషన్ కాకుండా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్‌కు ఈ కాంపౌండింగ్ ఎస్కలేషన్ రేటు రిలీజ్ చేశారు కాబట్టి ప్రస్తుతం వున్న హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం లెక్క తీసుకుంటే దాని మీద ఇచ్చిన కన్సెషన్ 356.56 కోట్ల రూపాయలు. Capital dredging కి ఇచ్చిన reimbursement 9.6 కోట్లు, పోర్ట్ డ్యూస్‌కి సంబంధించి వాళ్లు అన్ ఎతికల్‌గా, ఇల్లీగల్‌గాడ్రా చేసుకున్నది ఆరున్నర కోట్లు. ఈ 18% ఇంట్రస్ట్, మూవబుల్ అసెట్స్ దానికి ఇరవై అయిదు కోట్ల రూపాయలు ఉజ్జాయింపుగా కన్సెషన్ ఇచ్చి నట్లవుతుంది. ఈ నాలుగు కన్సెషన్లు కలిపితే మొత్తం 397.75 కోట్ల రూపాయలు అంటే నాలుగు వందల కోట్లకు కేవలం రెండు కోట్ల ఇరవై అయిదు లక్షలు మాత్రమే తక్కువ. 397.75 కోట్ల రూపాయలు కన్సెషన్లు ఇచ్చారు. వీళ్లు ఇన్ని రకాలుగా చెప్పి న మాట ఏ ఒక్కటి నిలబెట్టుకోకుండా, ఇన్‌వెస్ట్‌మెంట్‌లు తీసుకురాకుండా, చేయాల్సిన పనులు ఏ ఒక్కటి చేయకుండా మళ్లీ ప్రభుత్వం దగ్గరకు వచ్చి వాళ్లు అడిగిన కన్సెషన్లకు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు కన్సెషన్లు ఇస్తూ , ఇదే కాకుండా ఇంకా అడిషనల్‌గా తాయిలాలు ఇస్తున్నారు. పేపర్లలలో పుంఖాను పుంఖాలుగా వస్తున్నాయి. ఇది వార్త పత్రికలోనివి. స్కామ్ ఎకనామిక్ జోన్ కాకినాడ పోర్టులో సర్కార్ అవినీతికి లంగరు, మిన్నంటిన నిరసనలు లెక్క లేదు, ఆశ్రిత పక్షపాతానికి అడ్డు లేదు. కాకినాడలో L&T ఆడింది ఆట, పాడింది పాట ఇది ఆంధ్రభూమి లోనిది. స్పెషల్ ఎకనామిక్ జోన్ అప్పనంగా అప్పగింత, రూల్స్ కి విరుద్దంగా ఉత్తర్వులు. మీరు ఎన్ని రకాలుగా తప్పులు చేసినా మళ్లీ ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్ ఇవ్వవలసిన అవసరం ఏమిటి? దీని వల్ల అక్కడ స్థానికంగా వచ్చే పరిశ్రమలకు బోలెడన్ని కన్సెషన్లు వుంటాయి. ఆ కన్సెషన్స్ ఎంజాయ్ చేసి సంస్థలకు వాళ్లు లాండ్ అలాట్ చేసే బాధ్యత వారికి వుంటుంది. ఇక్కడ లక్షలు చాలడం లేదు, అక్కడ కూడా లక్షలు చేసుకోమని చెప్పి గవర్నమెంట్ చేస్తుంది. A.P. Industrial Infrastructure Corporation ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ మేము ఆపరేట్ చేయడానికి ఏ విధమైన ఇబ్బంది లేదు, కష్టం లేదని గవర్నమెంటు కంపెనీ వారు చెబుతున్నారు కదా అని వీళ్లకు కట్టబెట్టే కార్యక్రమం చేస్తున్నారు. వడ్డించే వాడు మనవాడైతే బంతిలో ఎంత చివర వున్నా పరవా లేదు. I am yet to finally come to all the facts with regard to this. గోదావరి జలాలను కూడా ఎల్ అండ్ టి కి అప్పగించే కార్యక్రమం చేస్తున్నారు. విశాఖపట్టణం స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి .............

శ్రీ కె. విద్యాధర రావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈనాడు ఏ విధంగా సమయాన్ని వృధా చేసుకుంటున్నారనేది రుజువవుతుంది. వారి ఇచ్చిన నోటీసు ఏమిటి. They are allowed to give a notice on one subject. అది కూడా మూడు, నాలుగు సార్లు ప్రజలు తీర్పునిచ్చారు, దీని మీద డిస్కషన్ అయినా కూడా వారు తృప్తి చెందడం లేదు. ID యాక్ట్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇంప్లిమెంట్ చేస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి అన్ని రాష్ట్రాలకు కూడా అది ఆదర్శంగా తీసుకొని, ప్రయివేటైజేషన్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నియమించడానికి ఐడియా ఇంప్లిమెంట్ చేయమని సూచన చేసింది. ఆ విషయం వారికి తెలుసు. ఇప్పుడు ఇండస్ట్రియల్ వాటర్ గురించి ఎత్తారు తరువాత స్పెషల్ ఎకనామిక్ జోన్ గురించి ఎత్తారు. కాకినాడ పోర్ట్ ఆర్ అండ్ బి మినిస్టర్ గారు చూస్తారు, ఇండస్ట్రియల్ వాటర్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ చూసేది ఇండస్ట్రీస్ మినిస్టరు గారు. ఇద్దరు మంత్రులు లేచి సమాధానం చెప్పాలనా లేకపోతే ప్రజలను మభ్య పెట్టి, ప్రభుత్వం మీద బురద జల్లడమే కార్యక్రమంగా పెట్టుకున్నారా. If they have any issue, let them raise it. కేవలం పేపర్లను బేసిస్‌గా చేసి

మాట్లాడుతున్నారు. నేను ప్రత్యేకంగా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టించి డీటేల్స్ ఎక్స్‌ప్లెయిన్ చేసి డిస్‌జాయిండర్ ఇవ్వాలి. I have written to the Press Council of India. మాకు చెప్పుకునే అవకాశం కూడా వుండదు. వారు ఏవేవో ఆరోపణలు చేసి వెళ్లిపోవడం సమంజసం కాదు. లాండ్ కూడా ధారాదత్తం చేశారు. This is nothing but yellow journalism. Necessary action may be taken. SEZ కి సంబంధించి చూపించమనంటే ఏమి ఆధారాలు లేకుండా ఏదో పేపర్లలో వచ్చిందని చెప్పి టైం వృధా చేస్తున్నారు. అసలు పేపర్లలో వచ్చిందో లేక మీరే ఇప్పించారో మాకు అర్థం కావడం లేదు. Let him come out with a statement or let him come out with a proof that we have given the land to a private company free of cost or we have given permission with regard to allotment of land. పేపర్లలో వచ్చింది బేసిస్ చేసి ఇక్కడ టైం అంతా వృధా చేసి ప్రజలకు సంబంధించిన విషయాలు రాకుండా సమయాన్ని కాలయాపన చేస్తున్నది ఎవరు? I am not making any allegations. బేసికల్ అలిగేషన్స్ పెట్టుకొని ఎక్కడి నుండి ఎక్కడికో డీవియేట్ అయి లేనిపోని ఆరోపణలు చేస్తే I appeal to the Hon'ble Leader of the Opposition to please stop this wilful campaign of throwing mud on others. If they have any authentic statistics, they can quote on the agreement.

(INTERRUPTIONS)

రామ్మోహన రావు గారూ మీరు కూర్చొని మాట్లాడడం కాదు. Let them stick to the agreement and discuss. Let them throw a challenge to the Government. The Government is prepared to answer on that. By doing this, they are losing their case thoroughly. If they want to discuss about L&T, let them give a notice. We are prepared to answer. Let the Speaker approve. I am prepared to discuss the issue.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: మంత్రి సలహాలు నేను తీసుకుంటున్నాను. SEZ కి సంబంధించి ఏదో పేపర్లో వచ్చినటువంటి దానిని తీసుకొచ్చి CLP లీడరు గారు కోట్ చేస్తున్నారని అంటున్నారు. నేను జీవో పంపిస్తున్నాను. Approval of Special Economic Zone at Kakinada in Andhra Pradesh as proposed by Kakinada Sea Port Limited, Kakinada Power Private Sector. G.O.Ms.No.196, dt.23-4-2002 was issued. ఇది పి.వి. రావు గారు Chief Secretary to Government issue చేసింది . తరువాత ఆయన లాండ్ అలాట్‌మెంట్ చేయకుండా, అది, ఇది అంటున్నారు. కాకినాడ సీ పోర్ట్ వాళ్లు లెటర్ రాసారు.

మ.12.10

The area incorporated in the proposals of Special Economic Zone is free from all environmental clearances. ప్రపోజల్స్ పంపించమన్నారు . శాసన సభ్యులు రేజ్ చేసినప్పుడు సమస్య ఏమిటంటె, 290 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంటు తేకుండానే కాకినాడ సీ పోర్టును ప్రైవేటైజేషన్ చేసి దారాదత్తం చేశారు . అటువంటి వ్యక్తికే మళ్లీ స్పెషల్ ఎకనమిక్ జోన్ కింద ఎందుకు ఇవ్వాలి? రిలవెంటు డాక్యుమెంట్సు లేకుండా పత్రికల్లో వచ్చింది చదువుతున్నారని అంటున్నారు . రిలవెంటు డాక్యుమెంటును పంపిస్తున్నాను సార్ .....

SRI K. VIDYADHARA RAO: తెలివితేటలు వారిదగ్గర వున్నాయని అనుకుంటున్నారు . పేపరుకు అనుకూలంగా మాట్లాడుతున్నారు . గవర్నమెంటు ఇచ్చిన దానిని క్లియర్‌గా చదవమనండి? ఈ కండిషన్స్ ఫేబరెబుల్‌గా వుంటె, మరి కన్‌సిడరేషన్ చేయడానికి ఆభ్యంతరం లేదు అని గవర్నమెంటు ఆఫ్ ఇండియా చెప్పింది . లాండు ఇస్తేగాని, కండిషన్ ఇన్‌కార్పొరేట్ ఇ చేస్తామిని ఒక డాక్యుమెంటు చూపండి అధ్యక్షా? ... Yes. You have read out the G.O,

which is issued by P.V. Rao. మల్టినేషన్ ఇన్వెస్టుమెంటు, ఇతర ఇన్వెస్టిమెంట్లు అట్రాక్టు చేయడానికి కొన్ని కొన్ని రాయితీలు ఇచ్చి, చేయాలనే కాన్సెప్టు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టింది .

(Interruptions)

Let me complete. You will have your say. రికార్డు చూడండి . The Government of India has written, somebody has come forward saying that he would like to invest if he were given the permission. This Government is very clear. We will permit. The Government of India has been very clear. We will adopt specific economic zone policy. They are converting the export promotion zone into - what do you call - special economic zone on the zone of South Asian countries. We are prepared. You show one document. Let me show one. I throw challenge to you. You show one document where this Government has given land to the private party free of cost or any understanding with the party about land allocation. డాక్యుమెంటును చదవండి? I said regarding land allocation.

డా . ఎం .వి . మైసూరా రెడ్డి ః–రాయితీల గురించి ఇప్పుడు అంటున్నారు మంత్రిగారు . మేము అడిగేది ఏమిటంటె, ఒకసారి మోసం చేశారు – గణాంకాలు తప్పుగా చూపించి, మోసం చెసిన వ్యక్తికి ఎందుకు ఇచ్చారు? ఇంతవరకు ఇన్వెస్టుమెంట్సు లేవు . ప్రత్యేకంగా ఎకనమిక్ జోన్ కింద ఎందుకు రాయితీలు ఇవ్వాలి . నేను డాక్యుమెంటును పంపిస్తున్నాని . మీ దగ్గర రిలవెంటు డాక్యుమెంటు మీరు చెప్పండి, మీ దగ్గర ఏమి వున్నాయో చెప్పండి? నాది కాదు బాధ్యత . మంత్రిగారు బాధ్యత వహించాలి . రిలవెంటు డాక్యుమెంటును స్పీకరుగారి ముందు పెట్టండి? నీవు చదువు అంటున్నారు . నేను ఎందుకు చదవాలి? ఇన్వెస్టుమెంటు చూపించవలసిన బాధ్యత మీది . ఇట్లా వుందని రిలవెంటు డాక్యుమెంటు సభకు చూపించవలసిన బాధ్యత ప్రతిపక్షానికి వుండదు . నా బాధ్యత కాదు . ట్రాన్స్పరెన్స్ని, పవిత్రతను నిరూపించుకో .... నాకు ఏమి సంబంధం ఇది ....

SRI K. VIDYADHARA RAO: How conveniently the Member goes back? I have thrown challenge to the Hon'ble Members. Let them give a notice on that particular issue. I am prepared to come out with everything. Special economic zone has nothing to do with the seaport. You give us a separate notice. I am prepared to give answer. Conveniently he says: "You read out". You have raised allegation misleading the House. Go on. You read out. You have produced some document. Why have you read out a portion of the document, which is not connected? You show the records. I will never go back. You give notice on special economic zone of Kakinada. We are prepared to discuss. I will come out with all the details. మిస్ కోట్ చేస్తున్నారు .

డా.ఎం . వి .మైసూరా రెడ్డి ః– మళ్లీ నోటీసు ఇవ్వాలని చెబుతున్నారు . యు ఆర్ గోయింగు టాక్ ?

Dr. Y.S. RAJASEKHARA REDDY: I agree with what K. Vidyadhara Rao says. చాలా చక్కగానే చెబుతున్నారు . Fine. సెపరేట్గ నోటీసు ఇవ్వాలని అంటున్నారు . డిస్కస్ చేద్దాము .

(Interruptions)

I am not yielding.

SRI K. VIDYADHARA RAO: He has passed on a document.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Sir, I am not yielding. I am not yielding. దాని గురించి రేపే నోటీసు ఇస్తాము . ఆయనను స్టేటుమెంటు ఇవ్వమనండి, మాకు అభ్యంతరం లేదు . ఎల్ అండ్ టి పై ఇంత ప్రేమ ఎందుకని? ఇవి చెప్పాల్సి వస్తుంది . ఆయాం నాట్ ఈల్డింగు .....

SRI K. VIDYADHARA RAO: The Hon'ble Leader of the Opposition has ...

Dr. Y.S. RAJASEKHARA REDDY: After my speech you speak. No problem. Now, I am not yielding. సిచ్యుయేషన్ ఎట్లా వుందంటె, ఒక్క మాట కూడా చెప్పలేదు . Larsen & Toubro is a very reputed construction company. మాకు ఏమీ అభ్యంతరం లేదు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: Point of Order.

Dr. Y.S. RAJASEKHARA REDDY: No. I am not yielding.

CHAIRMAN: Point of Order.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am on a Point of Order. I draw your attention to Kaul & Shakdhar - Page 919. Normally, when a Member makes an allegation in the House against a Minister or a Member without giving advance notice thereof; provisions of the rule on the subject are in vogue and the Member is called for order. In many cases these allegations find place in the proceedings and if they go unchallenged they might affect the honour and dignity of the Member concerned. Therefore, where any such allegation has gone on record the Minister or Member against whom the allegations have been made is allowed if he so requests to make a statement in the House clarifying the position either on the same day or at a later day and brings the matter to an end. This is in concern with rule 280. Whenever there is an allegation to be raised notice can be given. Without giving notice what is the point of plunging the House against Parliamentary practices; against rules? This is my Point of Order. There is another rule also about Newspapers. I can even quote back also.

SRI K. VIDYADHARA RAO: Sir,

Dr. Y.S. RAJASEKHARA REDDY: No. పాయింటు ఆఫ్ ఆర్డర్ మీద రూలింగు ఇవ్వండి?

CHAIRMAN: Vidyadhara Rao garu, kindly bear with me.

SRI K. VIDYADHARA RAO: He is making allegation bringing a document here.

Dr. M.V. MYSOORA REDDY: I am on a Point of Order.

SRI ASADUDDIN OWAISI: He is on a Point of Order.

డా . ఎం .వి . మైసూరారెడ్డి :- పాయింటు ఆఫ్ ఆర్డర్ ... సర్, మీరు 919 రూలు రెఫర్ చేశారు . అలిగేషన్స్ అన్నారు . కాదు సర్ . మా లీడరుగారు ఒక ఇష్యూ రేజ్ చేసినప్పుడు, పత్రికలు మిస్‌కోట్ చేశాయని మీరు చెప్పారు . పత్రికల్లో మిస్‌కోట్ చేస్తున్నారు ంటె, రిలవెంటు డాక్యుమెంటు లేకుండా చేస్తున్నారని అన్నారు .

మ. 12.20

రిలవెంట్ డాక్యుమెంట్స్ తమరికి పాసాన్ చేశాను. వారికి ఇచ్చాము. వారు ఎక్స్‌ప్లెయిన్ చెయ్యాలంటే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. వద్దనము. He is having right to give a statement. Let him give a statement tomorrow after this 304.

SRI Y.S. RAJASEKHARA REDDY: Sir,

(Interruptions from Treasury Benches)

CHAIRMAN: You must co-operate with the Chair. I am giving you plenty of time. Why do not you co-operate?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, Point of Order.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నేను ఈల్డ్ కాలేదు. ఆయనది పాయింట్ ఆఫ్ ఆర్డర్ అయితే ఇవ్వండి.

ఛైర్మన్ః పాయింట్ ఆఫ్ ఆర్డర్.

SRI P. ASHOK GAJAPATHI RAJU: That is one angle which I have raised and he has agreed. I request you to refer to Page 918 of Kaul & Shakdhar also. An allegation based on a Newspaper report is also allowed unless the Member tabling it and if the Speaker substantially says that the allegation has some factual basis.

DR. M.V. MYSOORA REDDY: It is not at all an allegation.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, ఏమీ లేకుండానే ఇట్లా తీసుకుని, గౌరవ మంత్రిగారికి అవకాశం కూడా ఇవ్వకుండా చేస్తే this is not how this House can be run. It is our duty to bring it to your kind notice to correct aberations. Raising without giving notice is not proper.

CHAIRMAN: Co-operate with me.

DR.Y.S. RAJASEKHARA REDDY: I am on my legs. నేను మాట్లాడిన తరువాత ఆయనకు అవకాశం ఇవ్వండి. నాకేమీ అభ్యంతరం లేదు. I am not yielding. After my speech let him speak. No problem. This is not the way that a Minister behaves. ఇది తప్పండీ. After I conclude you please give him opportunity. How can he force? No. I am not yielding. This is not correct. No. This is not correct. I am not yielding.

CHAIRMAN: Please cooperate with the Chair.

SRI K. VIDYADHARA RAO: You please see the proceedidngs. I have clearly said that no land has been allocated to Special Economic Zone. You see. Government after careful examination recommend the proposal of Kakinada Sea Port Ltd., for its approval of setting up of project with private sector investment in Kakinada. That is the G.O issued. Government of India sought clarification saying that howev er, it is requested that in the formal proposal incorporated in the commitments of the State Government the following may be submitted to the Ministry for consideration and they have given so many conditions. There is nothing like what he says. He says that land has been allocated and that we have given permission. Where is it? Let him read first. Let them see this. It is baseless allegation.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

CHAIRMAN: Let us not deviate.

DR. Y.S. RAJASEKHARA REDDY: I want to go on record. When I was on my legs it was not proper for Mr. Vidyadhar Rao to interfere. ఆయన అడిగినప్పుడు, నేను ఈల్డ్ కాకపోతే, నా మైక్ కట్ చేసి, విద్యాధరరావుగారికి మైక్ ఇవ్వడం తప్పు అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కాగిత వెంకట్రావు, శ్రీ ఇ. దయాకర రావు, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి తదితరుల నుండి అంతరాయం)

CHAIRMAN: Do not jump to conclusions. It is expunged.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నేను అడిగింది ఒకటే. O.K But, still I go along with it. No problem.

CHAIRMAN: What Dr. Y.S. Rajasekhara Reddy said in connection with interfering by Mr. K. Vidyadhara Rao is expunged from the records.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ పర్టిక్యులర్ కాకినాడ పోర్ట్‌కు సంబంధించిన సబ్జెక్ట్. కాకినాడ పోర్ట్‌కే కన్‌ఫైన్ కావలసిన అవసరం ఉంది. స్పెషల్ ఎకనమిక్ జోన్ – గోదావరి నీరు ఎల్ అండ్ టికి ధారాదత్తం చేసే విషయం మాట్లాడకూడదు. నేను ఒప్పుకుంటాను. ఎందుకు చెప్పామంటే, అదే ఆర్గనైజేషన్‌కు when they have totally defaulted ఎన్ని రకాలయిన తప్పులు చేసినా,ఎన్ని డీవియేషన్స్ చేసినా, ఆ ఆర్గనైజేషన్ అంటే ఎందుకంత ప్రేమ? ఎల్ అండ్ టి ప్రెస్టీజియస్ ఆర్గనైజేషన్, మంచి ఇండస్ట్రియల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అన్నారు. అయితే కాంట్రాక్ట్ పని చేయించుకోండి. ఇదేమిటి? మొత్తం రాష్ట్రాన్ని అప్పచెబుతారా? నేను అడిగింది, స్పెషల్ ఎకనమిక్ జోన్ కింద కేంద్ర ప్రభుత్వానికి రాశాము, కేంద్ర ప్రభుత్వం చాలా కండిషన్స్ పెట్టి అప్పచెబుతున్నారు అంటున్నారు. నేను అంటున్నాను స్పెషల్ ఎకనమిక్ జోన్ ప్రైవెటైజ్ చేసే కార్యక్రమం చెయ్యాల్సి వస్తే, కనీసం టెండర్స్ పిలవ వద్దా? పిలవకుండా వారు లెటర్ ఇస్తే, మీరు ఇస్తారా? I concede that afterall, L & T is a prestigeous organization.

(ఇంటరప్షన్స్)

ఎన్నో రకాలుగా డిఫాల్ట్ అయిన వారికి కన్‌స్ట్రక్షన్ అగ్రిమెంట్ ప్రకారం రు. 947 కోట్లు ఇస్తామని, అందులో మళ్లీ రు. 400 కోట్లు కన్సెషన్ కావాలని వారంటే, స్వంత ఫండ్స్ లేవని చెబితే, అటువంటి కంపెనీకి, స్పెషల్ కన్సిడరేషన్‌గా, స్పెషల్ ఎకనమిక్ జోన్ ఇచ్చే అవసరం ఏమిటి? ఓపెన్ టెండర్స్‌కు ఎందుకు పోలేదు? Kakinada Port proposed and the Government favourably disposed in their favour. వారికి కావలసిన వారికి ధారాదత్తం చేసే విషయాన్ని ........

CHAIRMAN: Let us not go into it. You give notice

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

SRI K. VIDYADHARA RAO: You should control the Hon'ble Member. Again, he makes allegation.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మొత్తం మీద రు. 400 కోట్లు గవర్నమెంట్‌కు రావలసిన డబ్బు, ఏ విధంగా 8 శాతం ఎస్కలేషన్ మార్చివేసి, హోల్ ప్రైస్ ఇండెక్స్‌కి ఒప్పుకున్న దానికి రు. 356.56 కోట్లు, క్యాపిటల్ డ్రెడ్జింగ్ రియంబర్స్‌మెంట్ కు రు. 9.69 కోట్లు పోర్ట్ డ్యూస్ వసూలు చేసుకుని, వారు వాడుకునే దానికి అవకాశం ఇచ్చినందుకు రు. 6.50 కోట్లు, 18 శాతం మూవబుల్ అసెట్స్ మీద ఇంట్రస్ట్ వేవ్ చేసిన దానికి రు. 25 కోట్లు మొత్తం కలిపి రు. 397.75 కోట్లు ఈ కన్సెషన్స్ కాకినాడ పోర్ట్

కంపెనీకి ఇవ్వడంలో మతలబు ఏమిటి? రైతులు ఇబ్బంది పడుతున్నారు, కరవుతో బాధ పడుతున్నారు, రుణాలు కట్టుకునే పరిస్థితిలో లేరు, వాయిదా వేస్తున్నాము అంటారు, ఏ విధంగా ఫోర్స్ చెయ్యము అంటారు కానీ గవర్నమెంట్ నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ పంపుతారు, ఆప్కాబ్ నుండి జిల్లా సహకార బ్యాంకులను పంపి వసూలు చెయ్యాలని అంటారు. దయచేసి ఆలోచించండి.

(ఇంటరప్షన్స్)

ఇండియా సిమెంట్స్‌కు రు. 300 కోట్లు, జివికె, స్పెక్ట్రమ్, కొండపల్లి, బి.ఎస్.ఇ.ఎస్‌కు ప్రతి సంవత్సరానికి రు. 700 కోట్లు ఎక్సెస్, బి.పి.ఎల్‌కు ప్రొడక్షన్ లేకపోతే రు. 200 కోట్లు ఇస్తున్నారు సంవత్సరానికి. ఐ.ఎం.ఎఫ్.ఎల్‌లో ప్రతి సంవత్సరం రు. 300 కోట్లు ఎక్సెస్ చేస్తున్నారు. ఇదంతా స్వంత సొమ్మా అని అడుగుతున్నాను. వందల, కోట్ల రూపాయలు. ఇంతింత సొమ్ము ఇండస్ట్రియలిస్ట్‌లకు దోచి పెడుతున్నారు.

CHAIRMAN: Rajasekhara Reddy garu, you give another notice. It is totally a different subject.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః దీనిని ఏమంటారు? బ్రాడ్ డే లైట్ రాబరీ, డెకాయిటీ అంటారా? దయచేసి చెప్పండి. ఇప్పటికయినా కోరుతున్నాము. ఈ విధంగా వందల కోట్ల రూపాయలు కన్సెషన్ ఇవ్వడానికి అవకాశం లేదు. మీరు చెప్పినా, అసెంబ్లీకి ఇచ్చినా, ఫ్లౌట్ చేస్తున్నారు.

CHAIRMAN: You confine to the subject.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రాష్ట్రాన్ని పూర్తిగా అన్యాయానికి గురి చేసే కాకినాడ పోర్ట్‌లో రు. 400 కోట్లు కన్సెషన్‌ను ఇవ్వడాన్ని వెంటనే విత్‌డ్రా చెయ్యాలి. వారు చెప్పిన మేరకు పెట్టుబడులు తేలేదు కనుక, వారికిచ్చిన ఒరిజినల్ అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసి, మళ్లీ ఇవ్వాలనుకుంటే కొత్తగా టెండర్స్ పిలవాలి తప్ప, మీరిచ్చిన జి.వొ టోటల్‌గా ఇరెగ్యులర్. తప్పు. రు. 400 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు రావలసిన డబ్బు దోచిపెడుతున్నారు. దయచేసి ఆపాలని , ఆ జి.వొను క్యాన్సిల్ చెయ్యాలని కోరుతున్నాను. You will have to cancel the G.O and if need be, cancel the entire concessional agreement and save the people of Andhra Pradesh.
మ.12.30

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కాకినాడ పోర్ట్ మూడవ సారి మళ్లీ డిస్కషన్‌కు తీసుకు రావడం జరిగింది. గతంలో పోయిన సారి అసెంబ్లీలో వచ్చిన డీవియేషన్స్ మీద కాకినాడ పోర్ట్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కొన్ని విషయాల మీద క్లారిఫికేషన్ అడిగారు. కొన్ని అగ్రిమెంట్‌లో ఉన్న విషయాలను పునః పరిశీలన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడగడం జరిగింది. దానిని సబ్ కమిటీ పరిశీల్తిసున్నది. సబ్ కమిటీ పరిశీలించిన తరువాత ఈ రాష్ట్ర పెట్టుబడికి కాని, రాష్ట్రానికి రావలసిన ఎమౌంట్ ఏమాత్రం డీవియేషన్స్ లేకుండా ఈ సబ్ కమిటీ ఒప్పుకున్నటువంటి విషయాలు గౌరవ సభ్యులు రాజశేఖర రెడ్డి గారు చెప్పిన మినిమమ్ గ్యారంటీ ఎమౌంట్ (ఎమ్‌జిఎ) కాని అదే విధంగా మొబైల్ ప్రాపర్టీస్ మీద ఉన్న ఇంటరెస్టు కాని అదే విధంగా డ్రెడ్జింగ్‌కు అయిన ఖర్చులు కాని, పోర్ట్ డ్యూస్‌కి సంబంధించిన విషయాలను సబ్ కమిటీ కూలంకషంగా పరిశీలించింది. సబ్ కమిటీ పరిశీలించిన తరువాత వారు పెట్టుకున్న అనేక విషయాలలో ఏమాత్రం ప్రభుత్వానికి నష్టం వచ్చేది కాని, ఒరిజినల్ అగ్రిమెంట్‌కు డీవియేషన్స్ వస్తే సబ్ కమిటీ యాక్సెప్ట్ చేయలేదు. ఎమ్‌జిఎ కి సంబంధించి ఇప్పుడున్నటువంటి పాలసీలో ఎక్కడా లేదు. రీసెంట్‌గా ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం కూడా ఎమ్‌జిఎ క్లాజ్ తీసివేసింది, మీరు కూడా మినిమమ్ గ్యారంటీ ఎమౌంట్ క్లాజ్‌ను తీసి వేయండి అని వారు గట్టిగా పట్టుబట్టారు. అయితే ఇది ఒరిజినల్ అగ్రిమెంట్‌కు డీవియేషన్ అవుతుందని ఎక్కడైనా, ఏ సంవత్సరం అయినా వ్యాపారం చేసుకోలేకపోతే ఎమ్‌జిఎ కావాలి కాబట్టి మేము దానిని తీసి వేయము అని సబ్ కమిటీ వారికి

నివేదించడం జరిగింది. దానికి ఆ రోజున ఉన్నటువంటి హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్ల్యుపిఐ) 8 పర్సెంట్ అని అగ్రిమెంట్‌లో పెట్టుకున్నారు. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి అనుగుణంగా మార్చడం, తగ్గడం జరుగుతూ ఉంటుంది. కాబట్టి యాక్చ్యువల్ డబ్ల్యుపిఐ మీరు ఎస్కలేషన్‌కు వాడాలి, ఎమ్‌జిఎ ని ఎస్కలేట్ చేసేటప్పుడు యాక్చ్యువల్ డబ్ల్యుపిఐ ఉపయోగించండని వారు అభ్యర్థించారు. అది సబ్ కమిటీ ఒప్పుకోవడం జరిగింది. అంతే కాకుండా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ఏదైతే యాక్చ్యువల్‌గా ఉంటుందో ఆ పర్సెంటేజ్‌తో మనకు రావలసిన ఎమ్‌జిఎ ని ఇది చేయడం జరిగింది. దాని ప్రకారం జరుగుతుంది అని చెప్పి దానిని కూడా సబ్ కమిటీ ఒప్పుకోవడం జరిగింది. దానిని కూడా నెట్ ప్రెజెంట్ వాల్యూ ఎమౌంట్‌కి ఏమాత్రం భిన్నంగా లేకుండా మన ప్రభుత్వానికి రావలసిన అసలు ఆదాయానికి ఏమీ కాకుండా రీ షెడ్యూలు చేయడం జరిగింది అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాబోయే మొదటి సంవత్సరాలలో ఎమౌంట్ తగ్గించాము. ఆఖరి సంవత్సరాలలో ఎమౌంట్ పెంచడం జరిగింది అని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ రకంగా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 3 శాతం, 4 , 5, 6, 7 శాతం కాని ఏ పర్సెంట్ అయితే ఉంటుందో ఆ సంవత్సరం తోబాటు కాలిక్యులేట్ చేశాము. అది 8 శాతం ఉంటే రు.1150 కోట్లకు వస్తుంది అని చెప్పి ఆ రోజు ఊహించడం జరిగింది. ఈ ఎమ్‌జిఎ ఎప్పుడైతే బిజినెస్ చేసుకోలేకపోతారో ఆ సంవత్సరం వసూలు చేసే ఎమౌంట్ కాని బిజినెస్ జరిగి మన రెవిన్యూ షేర్ ఎమ్‌జిఎ కంటే ఎక్కువ వస్తే అడగవలసిన అవసరం లేదు. మనం ఎమ్‌జిఎ ని పట్టించుకోవలసిన అవసరం లేదు. వారు రాబోయే 20 సంవత్సరాలు కూడా ఎమ్‌జిఎ కడతారు అనుకుంటే వారు పోర్ట్ నడపలేరు. పోర్ట్ నడవదు. మనకు ఎమ్‌జిఎ కట్టే పరిస్థితి ఉత్పన్నం కాదు. వారికి బిజినెస్ జరగాలి. జరుగుతుంది. జరిగితేనే మన రెవిన్యూ షేర్ 20 శాతం తీసుకుంటాము. ఎప్పుడైనా బిజినెస్ జరగకుండా వారు నష్టాలకు గురైతే ఆ సంవత్సరం గ్యారంటీ కోసం ఎమ్‌జిఎ ని పెట్టుకున్నాము తప్ప, 20 సంవత్సరాలు ఎమ్‌జిఎ కడతారు అనే ఉద్దేశ్యంతో కాదు అని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి కూడా ఈ ఎమ్‌జిఎ 5 శాతం ఉంటే రు.882 కోట్లు వస్తుంది. 6 శాతం ఉంటే రు.963 కోట్లు వస్తుంది. 7 శాతం ఉంటే రు.1049 కోట్లు వస్తుంది. 8 శాతం ఉంటే రు.1150 కోట్లు వస్తుంది. దీనిని మొత్తం కూడా నెట్ ప్రెజెంట్ వాల్యూ అగ్రిమెంట్‌లో ఏదైతే పెట్టుకున్నామో అది నెట్ ప్రెజెంట్ వాల్యూ దీనిలో రీ షెడ్యూల్ ఎమౌంట్ పెట్టుకున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మనకు రావలసిన స్థూల ఆదాయానికి ఏ మాత్రం కూడా రీ షెడ్యూలు వల్ల కాని హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ మార్చడం వల్ల కాని ఏ మాత్రం కూడా తేడా రాదు అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా రు.287 కోట్లు వారు పెట్టుబడి పెట్టిన దానికి ఆరోజు అవసరం ఉందని చెప్పి అగ్రిమెంట్ తీసుకున్నాము. ఆ అగ్రిమెంట్ చేసే రోజు ఏంకరేజ్ పోర్టుకు సంబంధించి కార్గో కూడా వారు హ్యాండిల్ చేయాలి. దానికి కాకుండా సైలోస్ కాని గోడౌన్స్ కాని దానికి కావలసిన ఎమౌంట్ మొత్తం రు.287 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పి ఆ రోజు అనుకోవడం జరిగింది. అయితే ఏంకరేజ్ పోర్ట్ అక్కడ పని చేసే కార్మికులను దృష్టిలోపెట్టుకుని కార్మికులను రక్షించడానికి, కార్మికులకు పని కల్పించాలనే ఉద్దేశంతో అక్కడున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏంకరేజ్ పోర్ట్ యొక్క కార్గోని డీప్ వాటర్ పోర్ట్‌కి ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తిరస్కరించడం వల్ల కార్గో ఎక్కడైతే ఏంకరేజ్ పోర్ట్ హ్యాండిల్ చేయాలంటే దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏదైతే వారు అనుకున్నారో రు.287 కోట్లలో సైలోస్ కాని, గోడౌన్స్ కాని ఏంకరేజ్ పోర్ట్ వారు హ్యాండిల్ చేయడం లేదు కాబట్టి ఈ నాడు హ్యాండిల్ చేయవలసినటువంటి ఈ యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రు.287 కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. కేవలం రు.197 కోట్లు ఖర్చు పెడితే వారికి కావలసిన కార్గోని హ్యాండిల్ చేయడానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో రు287 కోట్లు ఏంకరేజ్ పోర్ట్‌హ్యాండిల్ చేసే కార్గోని కూడా డీప్ వాటర్ పోర్ట్ కార్గోని హ్యాండిల్ చేస్తే కావలసినన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో నుంచి మినహాయించడం జరిగింది. ప్రత్యేకమైన రాయితీలు దీనిలో కూడా ఇవ్వలేదు అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అది కాకుండా రాజశేఖర రెడ్డి గారు చెప్పిన ఈ యొక్క డ్రెడ్జింగ్ కూడా ఆ రోజు 1997 లో ప్రైవేటైజేషన్ చేస్తే రేపు వారికి హ్యాండోవర్ చేసిన దానిలో డ్రెడ్జింగ్ చేయవలసిన అవసరం రేపు అవుతుందో, ఎల్లుండి అవుతుందో ఫైనలైజేషన్ అనే ఉద్దేశంతో ఫస్ట్ టూ ఇయర్స్ కూడా మనం ఏదైతే 10.5 మీటర్లు ఉండాలి దానిని అప్పచెప్పే రోజుకు అనుకుని ఆ రోజు 10.5 మీటర్లతోటి అగ్రిమెంట్‌లో వేయడం జరిగింది. దానికి టూ ఇయర్స్ డిలే అయింది. ఏంకరేజ్ పోర్ట్ విషయంలో కాని,

వేరే విషయాలలో ప్రైవేటైజేషన్ భారత దేశంలో మొట్టమొదటి సారిగా మనమే దీనిని మొదలు పెట్టాము కనుక క్లాజులు కాని, అగ్రిమెంట్ విషయాలు కాని, ఏంకరేజ్ పోర్ట్ విషయంలో కాని ప్రైవేటైజేషన్ టూ ఇయర్స్ డిలే అయింది. ఆ టూ ఇయర్స్‌లో డీసిల్ట్ చేయవలసిన అవసరం ఆ రోజున మనం అప్పచెప్పే రోజుకి అది 9.5 మీటర్లు టూ ఇయర్స్ డ్రెడింగ్ చేయలేదు, మెయిన్‌టైన్ చేయలేదు. కాబట్టి ఆ ఒక్క మీటరు డ్రెడ్జింగ్ చేయడానికి కావలసిన ఖర్చుని మనం చేస్తే ఎంత అవుతుందో అంతే దానిని మినహాయించి ఇవ్వడం జరిగింది తప్ప కొద్దిగా డ్రెడ్జ్ చేయవలసిన దానికి ఎమౌంట్ ఇచ్చాము తప్ప వేరే అదనంగా ఇవ్వలేదు. అంతే కాకుండా పోర్ట్ డ్యూస్‌కి సంబంధించి, పోర్ట్ అభివృద్ధికి వాడవలసిన ఎమౌంట్ రు.7.6 కోట్లు వారి దగ్గర ఉంది. దానిలో రు.1.58 కోట్లు వారు ఖర్చు పెట్టారు. రు. 6.8 కోట్లు నిలువ ఉంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లేకుండా వారు ఖర్చు పెట్టడానికి అవకాశం లేదు. ఎప్పుడు మన పర్మిషన్ ఉంటే అప్పుడు ఖర్చు పెట్టుకోవాలి తప్ప దానికి వేరే అవకాశం లేదు. అదే కాకుండా మొబైల్ ఎసెట్స్ మీద ఇంటరెస్టుకు సంబంధించి కూడా అడిగారు. దానికి కూడా రు.25 కోట్ల విలువగలిగిన పరికరాలు అక్కడ ఉన్నాయి. రెండు సంవత్సరాలు ప్రైవేటైజేషన్ డిలే అయింది. ఆ డిలేకి సంబంధించి టూ ఇయర్స్ కూడా పరికరాలను మనం వాడాము. మెయిన్‌టైన్ చేశాము. ఆ రెండు సంవత్సరాలు మీరు వాడుకున్నారు కాబట్టి వాడుకున్న దానికి ఇంటరెస్ట్ మమ్ములను కట్టమనడం భావ్యం కాదని సబ్ కమిటీ ముందు చెప్పారు. సబ్ కమిటీ న్యాయమేనని ఆ ఉద్దేశ్యంతో ప్రభుత్వం వాడుకున్న రెండు సంవత్సరాలకు మినహాయించారు తప్ప టోటల్‌గా మినహాయించ లేదు. ఆ రకంగా ఎమ్‌జిఎ విషయంలో, హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ విషయంలో, నెట్ ప్రెజెంట్ వాల్యూ విషయంలో కాని, డ్రెడ్జింగ్ విషయంలో కాని పోర్ట్ డ్యూస్ విషయంలో కాని? ఇంటరెస్ట్ విషయంలో కాని జరిగిన వాస్తవాలు ఈ రెండు సంవత్సరాలు డిలే అయిన దానికి మనం అప్పచెప్పవలసిన ఆ రోజుకు ఆ రోజు పరిస్థితులకు అనుగుణంగా సబ్ కమిటీ నిర్ణయాలు తీసుకుంది తప్ప మనకు రావలసిన ఎమౌంట్ నెట్ ప్రెజెంట్ వాల్యూ ఏదైతే ఉన్నదో దానికి ఏ మాత్రం భిన్నం కాకుండా సబ్ కమిటీ యాక్సెప్ట్ చేసిన మాట వాస్తవం అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ. 12.40

దానికి అనుగుణంగా సబ్ కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి యిచ్చింది. ప్రభుత్వం దాన్ని ఆమోదించింది. కాకినాడ పోర్ట్ వారు అడిగిన ఏ విషయంలో కూడా , ప్రభుత్వానికి ఒక్క పైసా నష్టం వచ్చే విషయం వున్నా ప్రభుత్వం అంగీకరించలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అయినా టోటల్ సప్లిమెంటరీ ఎగ్రిమెంట్ పైన వారు సైన్ చేయడం జరగలేదు. ఏవయినా మార్పులు, చేర్పులు జరుగితే హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని , ప్రతిపక్షాలతో కూడా మాట్లాడి చేస్తామన్నది వాస్తవమని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. నెట్ ప్రెజెంట్ వేల్యూ రావలసిన ఆదాయానికి డీవియేట్ కాలేదు కాబట్టి ఒరిజినల్ అగ్రిమెంట్ పక్కదారికి పోలేదు కాబట్టే ఈయొక్క సప్లిమెంటరీ అగ్రిమెంట్‌ను అడుగుతున్నాము. కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రైవెటైజేషన్‌లో యంజిఎ లేకుండానే ప్రైవెటైజేషన్‌కు వెళ్లే పరిస్థితి వుంది. కేంద్రప్రభుత్వం ఆరకంగా ప్రైవెటైజ్ చేస్తోంది. మీరు ఎంజిఎ రిమూవ్ చేసి రెవిన్యూ గురించి చెబితే తప్ప రామని చెబుతున్నారు. సప్లిమెంటరీ ఎగ్రిమెంట్ మీద సంతకాలు జరగలేదు. ఈ అగ్రిమెంట్ ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ప్రభుత్వం ఆ కంపెనీతో నెగోషియేట్ చేస్తోంది. ప్రభుత్వ ఆదాయానికి ఎప్పుడూ డీవియేట్ కాలేదని, ఒరిజినల్ అగ్రిమెంట్‌కు తేడా లేదు కాబట్టి సభ ముందు వుంచలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. లేకపోతే ఏమి చేయాలో ఆలోచించి ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుంటాము. ఏ ఒక్కటి కూడా ఒరిజినల్ అగ్రిమెంట్‌కు డీవియేషన్ కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి గాని, ఆర్థికాభివృద్ధికి గాని పోర్ట్‌లు అభివృద్ధి చెందవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టలేని పరిస్థితుల్లో, అనేక దేశాల్లో ప్రైవెటీకరణ చేయడం మనం చూస్తున్నాము. ఈ పరిస్థితుల్లో మొత్తం భారతదేశంలోనే ప్రప్రథమంగా కాకినాడ పోర్ట్‌ను ప్రైవెటీకరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి హౌస్‌లో చర్చించడం జరిగింది. 24.11.98 నాడు ఈ యస్యూను 304 నిబంధన క్రింద చర్చించాము. 24.12.01 నాడు రూల్ 72 క్రింద చర్చించాము. ఆతరువాత యస్‌యన్‌క్యూ క్రింద చర్చించాము. డిమాండ్స్ సందర్భంగా చర్చించాము. ఈ సందర్భంగా ఒక మౌలికమైన, యిబ్బందికరమైన పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి, సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఆనాడు ప్రైవెటీకరణ చేసేటప్పుడు యాంకరేజ్ పోర్ట్ దృష్టిలో లేకుండానే టోటల్‌గా ప్రైవెటీకరణ చేయాలని , బెర్త్‌లు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. యాంకరేజ్‌పోర్ట్ మీద పది వేల మంది కార్మికులు బ్రతుకుతున్నారు. 150 బ్యాచెస్ ద్వారా మ్యాన్ హ్యాండ్లింగ్ ద్వారా చేస్తున్నారు.

( కాంగ్రెస్ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఈ రోజు యిచ్చినటువంటి రాయితీలు ఎందుకు యిచ్చారనే దానిమీద మనం చర్చించి సరియగు సూచనలు చేయవలసిన అవసరం వుంది. క్లారిఫికేషన్స్‌కే వస్తున్నాను రాజశేఖర రెడ్డి గారూ. ఇదంతా చెబితే కదా క్లారిఫికేషన్స్ అర్థమయ్యేది మీకైనా, నాకైనా. వంద లక్షల టన్నులు హ్యాండ్‌లింగ్ చేయవలసిన పరిస్థితి నుండి ఈ నాలుగు సంవత్సరాల్లో , అంటే ప్రైవెటీకరణ చేసిన తరువాత యాంకరేజ్ పోర్ట్ కాని, అదేవిధంగా మూడు బెర్త్‌ల ద్వారా ఎక్స్‌పోర్ట్ చేయడం ద్వారా, ప్రైవేట్ యాజమాన్యం కేవలం మొదటి సంవత్సరంలో 15 లక్షల మెట్రిక్ టన్నులు , రెండవ సంవత్సరం 18 లక్షల మెట్రిక్ టన్నులు, మూడవ సంవత్సరం 16 లక్షల మెట్రిక్ టన్నులు, నాలుగవ సంవత్సరం – ఈ సంవత్సరం – 16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే పంపడం జరిగింది. ఎస్టిమేట్ ఏమంటే మొదటి సంవత్సరం 30 లక్షల టన్నులు, రెండవ సంవత్సరం 32 లక్షల టన్నులు, మూడవ సంవత్సరం 33 లక్షల టన్నులు ఈ సంవత్సరం 40 లక్షల టన్నులు చేయాలి. అయితే స్థానిక శాసనసభ్యులు, సీనియర్ నాయకులు కాతా జనార్దనరావు గారు యాంకరేజ్ పోర్ట్ దెబ్బతింటే మత్స్యకార్మికులు, జట్లు దెబ్బతింటాయని కోరిన పర్యవసానంగా దీన్ని పక్కకు పెట్టడం, యాంకరేజ్‌పోర్ట్‌ను ప్రోత్సహించడం జరిగింది. యాంకరేజ్‌పోర్ట్ ద్వారా బియ్యం, ఆపరాలు ఎక్స్‌పోర్ట్ అవుతున్నాయి. పర్యవసానంగా యాంకరేజ్‌పోర్ట్ ద్వారా 1999 సంవత్సరంలో 12.5 లక్షల టన్నులు, 2000 సంవత్సరంలో 5 లక్షల టన్నులు , 2001 సంవత్సరంలో 8 లక్షల టన్నులు, 2002 సంవత్సరంలో 23 లక్షల టన్నులు, ఈ సంవత్సరం 23 లక్షల టన్నులు పంపించారు. మేజర్ పోర్ట్ ద్వారా 16 లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేస్తూ వుండగా, యాంకరేజ్‌పోర్ట్ ద్వారా 23 లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారు. మనం మొట్టమొదట ఈ పోర్ట్‌ను ప్రైవెటీకరించి అష్టదిగ్బంధనం చేశాము. వారు చాలా కండిషన్స్‌కు ఒప్పుకున్నారు. రైల్వే లైన్ చేస్తామని, బ్యాకప్ ఏరియా అభివృద్ధి చేస్తామని, పెట్టుబడులు పెడతామని అంగీకరించి ముందుకు వచ్చారు. ఏదో ఒక రకంగా పెట్టుబడులు తెచ్చి అభివృద్ధి చేయడం ముఖ్యం . గంగవరం కొత్త పోర్ట్ . కాబట్టి మెకనైజ్డ్ అవుతుంది. ఇక్కడ మనం హ్యాండిల్ చేసే వారిని తప్పించే పరిస్థితి లేదు. ఆనాడు యింత గ్యాస్ వస్తుందని, గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టులు వస్తాయని అనుకోలేదు. కాకినాడ పోర్టుకు మనం హామీలు యిచ్చాము. రెండు మనం డీవియేట్ అయినాము. గ్యాస్ ద్వారా విద్యుచ్ఛక్తి తయారీ లైన్స్ రావడం వల్ల అనుకున్న లక్ష్యం చేరలేని పరిస్థితుల్లో రాయితీలు యివ్వవలసిన పరిస్థితి వస్తోంది. ప్రతి విషయంలో వాదాలు, ప్రతివాదాలతో కాలయాపన చేస్తే పోర్టులు అభివృద్ధి కావు. అది కృష్ణ

పట్నం కావచ్చు, మరొకటి కావచ్చు . మనం పేపర్‌లో చూశాము రు. 400 కోట్లు రాయితీలు యిచ్చారనేది. అధ్యక్షా, వాయిదా వేసి ఇక్కడ పేమెంట్స్‌కు వెళ్లినప్పుడు మొత్తం దోచిపెట్టినట్లు ఎట్లా అవుతుంది? ఆఖరిలో టెస్టింగ్ చేసి గ్యారంటీ వచ్చే విధంగా చేశాము. ఎందుకంటే మనం రెండు సంవత్సరాలు ఆలశ్యంగా యిచ్చాము. పోర్ట్‌ను వెంటనే హ్యాండిల్ చేయలేదు. అధికారులు మీన మేషాలు లెక్కపెట్టి, గీసి, గీసి బేరాలాడి యిచ్చేవరకు రెండు సంవత్సరాలు దాటింది. రెండు సంవత్సరాలు ప్రభుత్వమే నడిపింది. మనం ఎక్కువ ఎక్స్‌పోర్ట్‌లు చేయలేకపోయినాము. ఆ పరిస్థితుల్లో గత్యంతరం లేకపోతే పెట్టుబడి దారు ఎలా

ముందుకు వస్తాడు? యాంకరేజ్ పోర్ట్ తీసివేస్తే వస్తారు. అది తీసివేసే పరిస్థితిలో లేము. స్థానిక పరిస్థితులవల్ల, కార్మికులకు అన్యాయం జరగకూడదనే వుద్దేశంతో తీసివేసే పరిస్థితిలో లేము. మొదట్లో చెప్పింది వేరు. అనవసరపు అపోహలు పెట్టుకోవద్దు. నేను మంత్రిగారిని కోరేది ఒకటే. మారిన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, పరిస్థితుల దృష్ట్యా మనం వ్యవహరించవలసిన అవసరం వుందా, లేదా? వాస్తవ దృష్టి లేకుండా అంచనాలు వేసి ఇదే చేయాలంటే ఎలా? మొదటి సంవత్సరం ఎస్టిమేటెడ్ రెవిన్యూ రు. 104 కోట్లు, వచ్చిన రెవిన్యూ రు. 13.20 కోట్లు. ప్రభుత్వానికి యంజిఎ తరవున రు. 11 కోట్లు కట్టాము. అదే విధంగా 2000-01లో రు. 127.60 కోట్ల రెవిన్యూతో మనం ఎస్టిమేట్ చేసి, ఎగ్రిమెంట్ ఎంటర్ అయినాము. వచ్చిన రెవెన్యూ రు. 15.30 కోట్లు కాగా కట్టవలసింది 20 శాతం అంటే రు. 3.06 కోట్లు. కానీ మనం చెల్లించింది రు. 16 కోట్లు. 2001-02లో ఎస్టిమేటెడ్ రెవిన్యూ రు. 154 కోట్లు కాగా వచ్చిన రెవిన్యూ రు. 17 కోట్లు, అందులో 20 శాతం కట్టాము. దయచేసి రాజశేఖర రెడ్డి గారు ఈ విషయాలన్నీ గమనంలోకి తీసుకోవాలి. రు. 154 కోట్లకు రు. 17 కోట్లు వస్తే డిఫర్డ్ పేమెంట్ చేసిన తరువాత కూడా రు. 4.50 కోట్లు వారు చెల్లించారు. ఆఖరి సంవత్సరంలో అడ్జెస్ట్‌మెంట్ కట్టవలసిన పరిస్థితి. 2002-03లో రు. 181.50 కోట్లకు రు. 18.50 కోట్లు రెవిన్యూ వచ్చింది. మనం డిఫర్డ్ రు. 7.75 కోట్లు , ఆ మొత్తం వారు చెల్లించడం జరుగుతోంది. రు. 64 కోట్ల రెవిన్యూలో రు. 39.25 కోట్లు వారు ప్రభుత్వానికి చెల్లించిన విషయం గమనంలోకి తీసుకున్నప్పుడు రు. 400 కోట్లు రాయితీలు యిచ్చారనడం సరి కాదు. దయచేసి వాస్తవిక దృక్పథంతో ఆలోచన చేయండి. కౌలాలంపూర్‌లోని వెస్ట్‌ఫోర్డ్ పోర్ట్‌కు శాసనసభ్యులం వెళ్లాము. అక్కడ మొత్తం మెకనైజ్డ్. షిప్ వచ్చిన 4 గంటలలోపల అన్‌లోడ్ అవుతుంది. మరలా ఆరు గంటల్లో లోడ్ చేసి పంపుతున్నారు. టోటల్ మెకనైజ్డ్. ఇక్కడ ఆ పరిస్థితి లేదు. చౌకగా వస్తువులను ఎక్స్‌పోర్ట్ చేయగలిగినప్పుడే పోర్ట్ వయబుల్ అవుతుంది. రాకపోకలు పెరుగుతాయి. కాబట్టి వోవర్ హెడ్స్ తగ్గాలి. వోవర్ హెడ్స్ తగ్గాలంటే మెకనైజ్డ్ అయితే కానీ కాదు. అక్కడి పరిస్థితి కాకినాడలోలేదు. ఇవన్నీ ఆలోచించకుండా ఎక్కడో ఆలోచించుకొని ఆరోపణలు చేస్తే సరిపోదు. మారిన పరిస్థితుల ప్రకారం ఎస్టిమేట్ చేసి, రిఆర్గనైజ్ చేయకపోతే పోర్ట్‌లు రావు. పెట్టుబడిదారులు రారు, పోర్ట్‌లు అభివృద్ధి కావు. వాటిని దృష్టిలో వుంచుకొని నేను మంత్రిగారిని ఒక విషయం కోరుతున్నాను. ఐయస్‌పియల్ వారు రైల్వే లైన్‌కు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలి. రైల్వే లైన్ లేకుండా ఎగుమతులు, దిగుమతులు రావు. అంతే కాకుండా బ్యాకప్ ఏరియా అభివృద్ధి చేయాలి. బ్యాకప్ ఏరియా అభివృద్ధి చేయకపోతే వాల్యూమ్ త్వరగా అభివృద్ధి చేయలేరు. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మ.12.50

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, I will not take much of your time. (Addressing Sri G. Butchiah Chowdhary) I do not know whether he is briefing about the Kakinada Sea Port or he is replying as the Minister concerned. క్రక్స్ ఆఫ్ ది ప్రాబ్లమ్ ఏమీ లేదు. కాకినాడ పోర్ట్‌ను ప్రైవెటైజ్ చేసేటప్పుడు ఈ శాసనసభకు ఏమి చెప్పారనేది ప్రశ్న. మంత్రిగారు ఈ దినం రిప్లయ్‌లో ' ఎడిబి నుండి లోన్ తేవడం వల్ల ఎఫిషియంట్ ఆపరేషన్ జరగలేదు కాబట్టి, డీప్ పోర్ట్ అభివృద్ధి చేయాలంటే రు. 200 కోట్లు ప్రైవేట్ యిన్వెస్ట్‌మెంట్ అవుతుంది. ఆ యిన్వెస్ట్‌మెంట్ కోసం మేము ప్రైవెటైజేషన్ చేయాలి' అని చెప్పారు. మరలా నేను రిపిటీషన్ చేస్తే అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులాగా చర్విత చర్వణం అవుతుంది. అప్పుడు వైట్ పేపర్ యిచ్చారు. తరువాత శాసనసభలో రిపిటీషన్ చేశాము. 304 నిబంధన క్రింద అడిగాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు చెప్పారు .అప్పటి మంత్రి గోపాలకృష్ణారెడ్డి గారు ఏమి చెబుతారా అని ఆలోచిస్తున్నారు. " అయ్యే వుంటే అమ్మాయికి ముసుగు ఎందుకు తొడగాలి" అన్నట్లుగా వుంది. సింగపూర్ పోర్ట్ మాదిరి డెవలప్ చేయడానికి ప్రైవెటైజ్ చేస్తున్నాము. మీ మైండ్ సెట్ మార్చుకోండి అని చెప్పారు. రు. 200 కోట్లు వస్తుంది కదా అని మా మైండ్ సెట్ మార్చుకున్నాము. ఈనాటికి కూడా 304 క్రింద చెప్పినా, కాల్ అటెన్షన్ యిచ్చినా, మిత్రులు చెప్పినా, ప్రైవెటైజేషన్ ఎడిబిది చాలలేదు. ఇప్పుడు మిత్రులు వచ్చారన్నారు. మీ ద్వారా సూటిగా ప్రశ్నిస్తున్నాను. 1999లో ఆపరేషన్ స్టార్ట్ చేశారు. మీరు ప్రైవెటైజేషన్ చేయడంలో వుద్దేశం, కారణం ఈ మూడు బెర్త్‌లకు తగినట్లు అదనపు బెర్త్ నిర్మాణం చేయాలి అనేది. మాస్టర్

ప్లాన్‌లో రు. 1500 కోట్లు కావలసిన అవసరం వుందన్నారు. మీరు విజన్ 2020 వున్నవారు కాబట్టి రోస్టర్ డ్యామ్ మాదిరి కట్టాలన్నారు. మేము , కాంగ్రెస్ వారమంతా పాత చింతకాయ తొక్కులం . మాకు పాత ఆలోచనలు, పాత వాసనలు వుంటాయి. ఇంతకు రు. 200 కోట్లు యిన్వెస్ట్‌మెంట్ తెచ్చారా, లేదా? లేనట్లయితే ఏమి పెనాల్టీ విధిస్తారు? మీరు సభకు ఎస్యూరెన్సు యిచ్చినందుకు ఏమి జవాబు చెబుతారు? రు. 200 కోట్లు ప్రైవేట్ యిన్వెస్ట్‌మెంట్ వస్తుందని ప్రైవెటైజ్ చేశారు. కాకినాడ సీపోర్ట్‌కు రు. 200 కోట్లు వారు యింతవరకు యిన్వెస్ట్ చేయలేదు. దీనికి సంబంధించి అన్ని రికార్డులు వున్నాయి. క్యాబినెట్ సబ్‌కమిటీ రికార్డులు వున్నాయి. మేము ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పడంలేదు. మంత్రిగారు దీనికి సూటిగా జవాబు చెప్పాలి. యాంకరేజ్ పోర్ట్‌లో వర్కర్స్ వున్నారు కాబట్టి రు. 287 కోట్ల నుండి రు. 190 కోట్లు అన్నారు. That 190 or whatever you are telling, whether it has come to the port for its development or not?
మిగతా సమస్యలు ఎందుకు సర్? మేము మార్చలేదు. మేము మార్చలేదు. " However, the payment of MGA has been rescheduled ensuring that the net present value of the amount to be paid during the concession period remained the same. " అంటారు. మీరు ఒక మారు యిస్యూ చేసిన జీవోలు చూస్తే 2006- 2007 వరకు వున్నాయి. 1999-2000 లో రు. 11 కోట్లు అన్నారు. 2001లో రు. 16 కోట్లు అన్నారు. బాగానే వుంది. అయితే 2001-02లో రు. 15 కోట్లు రావలసింది రు. 4 కోట్లకు తగ్గించారు యంజిఎ . 2002-03లో రు. 12.3 కోట్లు రావలసింది రు. 7.7 కోట్లకు కుదించారు. దీన్ని రిషెడ్యూల్ అంటారు. 2003-04లో రు. 14 కోట్లు పెట్టారు. అలాగే యిదంతా రిషెడ్యూల్ చేసి , ఎప్పుడో 20 సంవత్సరాల తరువాత రు. 1500 కోట్లు వస్తుందని, రిషెడ్యూల్ చేశామని అంటే, మరొక 5 సంవత్సరాలు ఈ పోర్ట్ వాడుకొని వారు వెళ్లిపోతారు. ఏమి గ్యారంటీ వుంది? రు. 200 కోట్లు ఎడిబి రుణం తెచ్చి మీరు ప్రజల మీద రుద్దారు. ఇంతకుముందు పెట్టిన యిన్వెస్ట్‌మెంట్ ప్రజల సొత్తు. ఎడిబి రుణం ప్రజల సొత్తు. ప్రజల ప్రాపర్టీస్ యిన్వెస్ట్ చేయకుండా వారికి ఏవిధంగా ధారాదత్తం చేశారని మూడుసార్లు ప్రశ్నించాము. మీరు యిప్పుడు ఏమీ చెప్పలేకుండా వున్నారు. ప్రభుత్వం ప్రజల సొత్తు ఒక్క రూపాయి కూడా యిన్వెస్ట్ చేయకుండా ధారాదత్తం చేశారు. మీరు మోసపోయారు. రు. 200 కోట్లు ఎడిబి లోన్ తెచ్చి వారికి సహాయం చేస్తున్నారు. రిషెడ్యూల్ చేయడం అంటే కండిషన్స్ మార్చడం కాదా? ఎందుకు కండిషన్స్ మార్చారు? అంత పెద్ద ఆర్గనైజేషన్‌కు ఎంత కార్గో హ్యాండిల్ అవుతుందనేది, ఎంత యిన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది, ఎంత ఖర్చు అనేది తెలియదా? వారు టెండర్ బిడ్‌లో పార్టిసిపేట్ చేసినప్పుడు, కేలిక్యులేట్ చేసినప్పుడు తెలియదా? అంత పెద్ద ఆర్గనైజేషన్‌కు టెక్నికల్ ఎవాల్యుయేషన్ చేసే స్థోమత లేనప్పుడు ప్రభుత్వం ఎలా హ్యాండోవర్ చేసింది? ఏరకంగా ధారాదత్తం చేసింది? యన్‌జిఎ రిషెడ్యూల్ చేశారు. పోర్ట్ ట్రస్ట్ ఫండ్ వుంది పోర్ట్ డెవలప్‌మెంట్ కొరకు. మంత్రిగారు ఎప్పుడో సెలవిచ్చారు . మా పర్మిషన్ లేకుండా పోర్ట్ ఆ డబ్బు ఖర్చుచేయడానికి వీలులేదని చెప్పారు. పోర్ట్ ట్రస్ట్ డెవలప్‌మెంట్ ఫండ్ డబ్బు రు. 9 కోట్లు ఏ బ్యాంకులో పెట్టారు? ఆ డబ్బును పోర్ట్ డెవలప్‌మెంట్ కొరకు మాత్రమే ఉపయోగించాలి. కాకినాడ పోర్ట్ దగ్గర ఆ డబ్బు వుండవలసిన ఆవసరం వుంది. కాకినాడ పోర్ట్ పేరుతో వుందా? ప్రభుత్వం పేరుతో వుందా? ఏ బ్యాంకులో ఎమవుంట్ వుందో దయచేసి చెప్పమనండి ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ కదా యిది. దయచేసి క్లారిఫై చేయమనండి. ఊరికే సమాధానం చెప్పడం ఏమీ బాగా లేదు. అధ్యక్షా, ప్యానల్ చైర్మన్‌గా వున్న మీ దగ్గరకు వస్తే మాకు కప్ కాఫీ యిస్తారు. అదే వేరే వారికి చెప్పేటప్పుడు వారి దగ్గరకు వెడితే కప్పు కాఫీ యిస్తారని చెప్పవచ్చు. లేదా వారి దగ్గరకు వెడితే కాఫీ నీళ్లు పోస్తారని కూడా చెప్పవచ్చు. మీకు ఎందుకు యింత ప్రేమ కాకినాడ సీ పోర్ట్ మీద. తప్పు చేస్తే శిక్షించండి. ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకు రండి. We will accept it. కానీ వారు మమ్మల్నే ప్రూవ్ చేయమంటే ఎలా? మేమా ప్రూవ్ చేయాలి? మేము పతివ్రతలం అని ప్రూవ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అడిగే హక్కు మాది, జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానిది. డొంక తిరుగుడు సమాధానాలు చెప్పవద్దు . రు. 200 కోట్ల యిన్‌వెస్ట్‌మెంట్ ఎందుకు రాలేదు? డొంక తిరుగుడు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. వర్కర్స్‌ను తీసివేస్తారు కాబట్టి

రు. 190 కోట్లు అని అన్నారు. మూడేళ్లలో ఆ డబ్బు వచ్చిందా? యన్‌జిఎ రాలేదు కదా. రిషెడ్యూల్ చేయవలసిన అవసరం ఏమిటి? ఆ సంస్థకు వ్యాపారం జరుగుతుందో, లేదో తెలియదా? వ్యాపారాభివృద్ధి కొరకే యిన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తే , వ్యాపారంలో షేర్ యిస్తామన్నది డీవియేట్ అవుతే మీరు ఏమి చెబుతారు? పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ ప్రపంచం తనను చూడలేదని అనుకుంటుందట. ఇంతకంటే మేము చెప్పేది ఏమీ లేదు. ప్రజలే న్యాయ నిర్ణేతలు, వారే సమాధానం చెబుతారు. డాక్యుమెంట్స్ మేము చూపించామంటే సిగ్గుపడవలసింది ప్రభుత్వం . When he asked me to quote the documents, I did not make any allegatiion. పోర్ట్ డాక్యుమెంట్స్ ఏవయినా మేము కోట్ చేస్తే , లేదండీ, ఎగ్రిమెంట్ వుందని చూపించవలసిన బాధ్యత మంత్రిగారికి వుంది. మేము ఎగ్రిమెంట్ కాగితాలు చూపిస్తే ఆ కాగితం వుంది, ఈ కాగితం లేదంటారు. ఫైల్ మొత్తం నా దగ్గరుంటే నేనే మంత్రిని అవుతాను. మరి మీరెందుకు? జవాబు చెప్పలేనప్పుడు తప్పులు చేశామని చెంపలు వేసుకుంటే , మేము దండం పెట్టి అడక్కుండా ఊరుకుంటాము.

మ.1.00

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు తెలివైన మనిషి . చక్కగా ప్రతిసారీ ఏ రకంగా ప్రభుత్వం మీద బురద చల్లాలనే ఆలోచనతో తన వద్ద ఉన్న డాక్యుమెంట్సును తనకి అనుకూలంగా మలచుకోడానికి ప్రయత్నం చేస్తారు. He tries to totally distort and concoct the facts. He has sent two documents to you. One is a G.O., issued by the Government in the name of P.V. Rao, the then Special Chief Secretary. The second one is the letter written by the Ministry of Commerce, Government of India, which was addressed to a private company. I don't understand as to how the Government is concerned with it. ఈ రెండూ బేస్ చేసుకుని ఎలిగేషన్ చేశారు. You can go through the proceedings. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ SEZ కి ప్రభుత్వం ల్యాండ్ ఇచ్చిందని ఆరోపణ చేసినపుడు I said that we have not given any such thing. మీరు నోటీస్ ఇవ్వండి. ప్రతి దానికీ సమాధానం చెబుతాను అన్నాను. చెప్పుకోడానికి లేదు. ఇండస్ట్రియల్ వాటర్ సప్లయి, ఇండియా సిమెంటు అని వారికి గుర్తుండేవి నాలుగైదు చెబుతారు. They have no other allegation to make and they have no other issue to raise. అరిగిపోయిన గ్రాంఫోను రికార్డు లాగా చెబుతారు. మైసూరారెడ్డి గారు బాగుండదని గుర్తు చేసుకుంటూనే ఆరోపణలు చేస్తారు. If you see the G.O., given by Mr. P.V. Rao, we have clearly said that under our vision document ......

DR. M.V. MYSOORA REDDY: (Addressing the Hon'ble Minister for Major Industries) Let him make a statement.

CHAIRMAN: Let the Minister explain.

SRI K. VIDYADHARA RAO: Why are you scared? I am quoting from your own documents. We have clearly stated that privatisation is the concept that this Government intends to follow and attract investments in the private sector. Today, every State Government including the congress ruled governments in the country are following the concept of privatisation. The Government of India is also following the system of privatisation. We have also gone in for attracting funds for infrastructure. The Government of India in their N.K.Singh report said " follow the line given by the Government of Andhra Pradesh in privatisation". It is there in the infrastructure Act అని క్లియర్‌గా చెప్పారు. ఆ ప్రకారంగా ఒక ప్రైవేటు సంస్థకి స్పెసిఫిక్ గ్రౌండ్సులో మేము ఏర్పాటు చేసుకుంటామని ముందుకు వస్తే, -- we have said that after careful examination recommended the proposal of Kakinada Sea Port Limited to the Ministry of Commerce and Industries Department for its approval to set up the project with private sector investment in Kakinada. అని మేమిచ్చాం. We have not given any other concession to it. దానికి కామర్సు మినిస్టరు గారు -- he has clearly written. He has got his own document. ఏమని రాశారంటే To the Promoter of Kakinada Sea Port Limited,S.E.Z. అని చెప్పారు. చెప్పి ఏమన్నారంటే, however it is requested that formal proposal

incorporated in the commitment of the State Government on the following may be submitted to the Ministry for consideration in principle. Approval shall be valid for a period of one year from the date of issue of this letter whithin which time the detailed proposal shall be submitted for formal approval. The validity is executed by the Department of Commerce on merits. ఇస్తూ దానిలో వాటరుందా? ల్యాండుందా? పవర్ సప్లయి ఉందా? స్టేట్ గవర్నమెంటు మీకు సేల్సు టాక్సు కన్సెషన్ ఇచ్చిందా అని రాశారు. ఇవి ఏమీ లేకుండా ఎవరో వచ్చి పెట్టుబడి పెడతామని వస్తే అది కూడా ఎందుకిచ్చారు? అంటే -- we want to develop a port for creating infrastructure, for generating economic activity, to assist the port to generate employment activity. The Government wants to assist in attracting investment. గవర్నమెంటాఫ్ ఇండియా పోలసీ ప్రకారం అనుమతి ఇస్తున్నాం. This is only to generate economic activity, to make the port viable in turn generate income to the State Government. అందుకోసం ఇస్తే దానిని వక్రీకరించి ఏదో వారికి ధారాదత్తం చేశామని, రికార్డ్సు వారి వద్దే ఉన్నట్లు, మా వద్ద లేనట్లు చేస్తున్నారు. నోటీసు ఇవ్వండి. I am prepared to show every thing infront of you. I have nothing to hide. I have brought to the notice of Hon'ble Member and asked him not to misquote the facts. He has again misquoted the facts. He is saying that every thing is clear in the records.

(Interruptions from Dr. M.V. Mysoora Reddy)

It is very clear in the records?

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. మేమేమయినా మీ ధర్మాసనం గురించి మాట్లాడితే అది మాకూ గౌరవం కాదు . మీకూ గౌరవం కాదు. మంత్రి గారు లీడర్ ఒక పాయింట్ రెయిజ్ చేసినపుడు నా వద్ద డాక్యుమెంట్సు ఉంటే ఇవ్వమన్నారు. స్పెషల్ ఎకనమిక్ జోన్ గురించి, నా వద్ద ఉన్న డాక్యుమెంట్సు ఇచ్చాను. ఆ డాక్యుమెంట్సు మీద మినిస్టరు గారు If he wants to make a statement మినిస్టరు గారు సభాసాంప్రదాయాల ప్రకారం ఈ రోజో రేపో ఎప్పుడైనా ఒక స్టేట్‌మెంటిచ్చే హక్కు వారికుంది. సీనియర్ శాసనసభ్యుడుగా సభా సాంప్రదాయాలు బాగా తెలిసిన వ్య క్తి, ఆ డాక్యుమెంట్సు తీసుకున్న తర్వాత, నీకు ట్రాన్స్‌పరెన్సీ ఉంటే, జవాబుదారీతనం ఉంటే, ధైర్యంగా ఈ హౌసులో -- why you are unable to make statement on your records? Why do you quote my documents? You are misquoting my documents. You must come with relevant documents before the Speaker. The Speaker must also give a ruling to submit the entire file. Then you can ask questions. He is misquoting my documents. He has no right to quote my documents. If he is having relevant information, let him bring it to you. Why a default organization was given such type of authorization. Here, రూ.200 కోట్లు తెస్తామని చెప్పి, డిఫాల్ట్ చేసిన ఆర్గనైజేషనుకు మళ్లీ స్పెషల్ ఎకనమిక్ జోన్ ఇవ్వడానికి ప్రపోజల్సు పంపిస్తే, ఒక జీఓ ఇష్యూ చేసి, దాని మీద రిలెవెంట్ ఫైల్సుతో స్పీకరు గారి ముందుకు రావలసిన మినిస్టరు బాధ్యతారాహిత్యంగా ఆ డాక్యుమెంటను పట్టుకుని మిస్‌కోట్ చేస్తారా? మీ సముచిత స్థానాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు. (Addressing the Minister for Major Industries) You have no right to talk like that.....

.

(Interruptions from Dr. M.V. Mysoora Reddy)

It is very clear in the records?

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. మేమేమయినా మీ ధర్మాసనం గురించి మాట్లాడితే అది మాకూ గౌరవం కాదు . మీకూ గౌరవం కాదు. మంత్రి గారు లీడర్ ఒక పాయింట్ రెయిజ్ చేసినపుడు నా వద్ద డాక్యుమెంట్సు ఉంటే ఇవ్వమన్నారు. స్పెషల్ ఎకనమిక్ జోన్ గురించి, నా వద్ద ఉన్న డాక్యుమెంట్సు ఇచ్చాను. ఆ డాక్యుమెంట్సు మీద మినిస్టరు గారు If he wants to make a statement మినిస్టరు గారు సభాసాంప్రదాయాల ప్రకారం ఈ రోజో రేపో ఎప్పుడైనా ఒక స్టేట్‌మెంటిచ్చే హక్కు వారికుంది. సీనియర్ శాసనసభ్యుడుగా సభా సాంప్రదాయాలు బాగా తెలిసిన వ్య క్తి, ఆ డాక్యుమెంట్సు తీసుకున్న తర్వాత, నీకు

ట్రాన్స్‌పరెన్సీ ఉంటే, జవాబుదారీతనం ఉంటే, ధైర్యంగా ఈ హౌసులో -- why you are unable to make statement on your records? Why do you quote my documents? You are misquoting my documents. You must come with relevant documents before the Speaker. The Speaker must also give a ruling to submit the entire file. Then you can ask questions. He is misquoting my documents. He has no right to quote my documents. If he is having relevant information, let him bring it to you. Why a default organization was given such type of authorization. Here, రూ.200 కోట్లు తెస్తామని చెప్పి, డిఫాల్ట్ చేసిన ఆర్గనైజేషనుకు మళ్లీ స్పెషల్ ఎకనమిక్ జోన్ ఇవ్వడానికి ప్రపోజల్సు పంపిస్తే, ఒక జీఓ ఇష్యూ చేసి, దాని మీద రిలెవెంట్ ఫైల్సుతో స్పీకరు గారి ముందుకు రావలసిన మినిస్టరు బాధ్యతారాహిత్యంగా ఆ డాక్యుమెంటను పట్టుకుని మిస్‌కోట్ చేస్తారా? మీ సముచిత స్థానాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు. (Addressing the Minister for Major Industries) You have no right to talk like that.....

(Interruptions from Dr. M.V. Mysoora Reddy)

It is very clear in the records?

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. మేమేమయినా మీ ధర్మాసనం గురించి మాట్లాడితే అది మాకూ గౌరవం కాదు . మీకూ గౌరవం కాదు. మంత్రి గారు లీడర్ ఒక పాయింట్ రెయిజ్ చేసినపుడు నా వద్ద డాక్యుమెంట్సు ఉంటే ఇవ్వమన్నారు. స్పెషల్ ఎకనమిక్ జోన్ గురించి, నా వద్ద ఉన్న డాక్యుమెంట్సు ఇచ్చాను. ఆ డాక్యుమెంట్సు మీద మినిస్టరు గారు If he wants to make a statement మినిస్టరు గారు సభాసాంప్రదాయాల ప్రకారం ఈ రోజో రేపో ఎప్పుడైనా ఒక స్టేట్‌మెంటిచ్చే హక్కు వారికుంది. సీనియర్ శాసనసభ్యుడుగా సభా సాంప్రదాయాలు బాగా తెలిసిన వ్య క్తి, ఆ డాక్యుమెంట్సు తీసుకున్న తర్వాత, నీకు ట్రాన్స్‌పరెన్సీ ఉంటే, జవాబుదారీతనం ఉంటే, ధైర్యంగా ఈ హౌసులో -- why you are unable to make statement on your records? Why do you quote my documents? You are misquoting my documents. You must come with relevant documents before the Speaker. The Speaker must also give a ruling to submit the entire file. Then you can ask questions. He is misquoting my documents. He has no right to quote my documents. If he is having relevant information, let him bring it to you. Why a default organization was given such type of authorization. Here, రూ.200 కోట్లు తెస్తామని చెప్పి, డిఫాల్ట్ చేసిన ఆర్గనైజేషనుకు మళ్లీ స్పెషల్ ఎకనమిక్ జోన్ ఇవ్వడానికి ప్రపోజల్సు పంపిస్తే, ఒక జీఓ ఇష్యూ చేసి, దాని మీద రిలెవెంట్ ఫైల్సుతో స్పీకరు గారి ముందుకు రావలసిన మినిస్టరు బాధ్యతారాహిత్యంగా ఆ డాక్యుమెంటను పట్టుకుని మిస్‌కోట్ చేస్తారా? మీ సముచిత స్థానాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు. (Addressing the Minister for Major Industries) You have no right to talk like that.....

శ్రీ కె. విద్యాధరరావు :- ఆవేశంతో సబ్జెక్టుకు రాకుండా మనిషి కంగారు పడినపుడు గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు అంటే ఇదే అధ్యక్షా.

DR. M.V. MYSOORA REDDY: You are a culprit here.

SRI K. VIDYADHARA RAO: When he spoke, I did not open my mouth. He does not have etiquette and courtesy to keep quiet when I am on my feet to speak. వారు ఆరోపణ చేసినపుడు నేను మాట్లాడలేదు. వారినిపుడు ఓపికగా వినమనండి. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు. What is misquoting? Does he know the meaning of misquoting? I read from the document that is sent by him through you. You go through the records. I said నోటీసివ్వండి. ప్రతి దానికీ సమాధానం చెబుతానని స్పష్టంగా చెప్పాను. I am prepared. I respect the law of the House. You don't respect the law of the House but I respect the law of the House. అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడినపుడు తలూపి Yes, we will give you notice అన్నారు. SEZ మీద ఇండస్ట్రియల్ వాటర్ సప్లయి మీద నోటీసు ఇవ్వండి. ల్యాండ్ ఇచ్చారన్నారు. డాక్యుమెంటు

చూపించండి అన్నాను. పేపరు రిపోర్ట్సు బేస్ చేసుకుని మాట్లాడవద్దని అన్నాను. You can go through the records. మైసూరారెడ్డి గారు నా వద్ద డాక్యుమెంట్సు ఉన్నాయని చెప్పి, ఒక ప్రైవేటు కంపెనీకి గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చిన లెటర్, మీ ద్వారా ఇచ్చి, ఇదిగో డాక్యుమెంట్సు మొత్తం అని, ప్రభుత్వం మీద బురద చల్లడం ఏమిటి? Who has misqoted the documents? Have I misquoted or has he misquoted? Let him apologise to the House for misleading the House. If he has any sense of decency, he must apologise.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. గట్టిగా మాట్లాడి, బొంకితే సరిపోతుందని అనుకుంటే, గుమ్మడి కాయల దొంగ అంటే ప్రభుత్వంలో నేనున్నానా? భుజాలు తడుముకోవలసింది మీరు. మీకు నిజాయితీ, ట్రాన్స్‌పరెన్సీ మీద నమ్మకం ఉంటే, స్పెషల్ ఎకనమిక్ జోన్ ఫైలుతో స్పీకరు గారి వద్దకు రండి. The Speaker must also give ruling. When the Speaker has given the documents to the Minister, the Speaker has possessed a right to call for the entire file. మరి మీకు పారదర్శకత ఉంటే, మీ ధర్మాసనం గురించి కామెంట్ చేస్తే, ప్రివిలేజ్ అవుతుందని పక్కనున్న మినిస్టర్లు అంటారు. మీరే అడగండి ఫైలు తెచ్చిపెట్టమని. అడగండి. డాక్యుమెంట్సు ఇచ్చారు. జీవో ఇష్యూ చేశారు. It is not a letter, it is a G.O., issued by the Special Chief Secretary. He is not a small man. సెక్షన్ ఆఫీసర్ జీవోల మీద సంతకం పెడతారు. కాని రూల్సు మీకు తెలియకపోతే ఏమో. జీవో మీద స్పెషల్ చీఫ్ సెక్రటరీ పెట్టారు సంతకం. You bring the entire file. Why do you hide? You can make a statement tomorrow. నేను అడుగుతున్నాను మిమ్మల్ని. స్పీకర్ సార్. ఇప్పుడే నోటీసు ఇస్తాను. 304 ఎడ్మిట్ చేయండి. లేకపోతే జీరో అవర్‌లో పర్మిషన్ ఇవ్వండి. ఎష్యూరెన్సు ఇవ్వండి.
మ 1 . 10

You give me an assurance. మీరు రేపు ఎడ్మిట్ చేస్తారా ?

ఛైర్మన్ ః తప్పకుండా చేస్తాను .

DR. M.V. MYSOORA REDDY: I am giving a notice. రేపు ఎడ్మిట్ చేస్తారా?

CHAIRMAN: If you are desirous of giving notice, he is also desirous of submitting a reply.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, నేను ఫర్‌దర్ క్లారిఫికేషన్ అడిగబోయే ముందు I want a small clarification. కాకినాడ పోర్టు ఎస్కలేటెడ్ ఎమౌంట్ నా లెక్క ప్రకారం రు 947 కోట్లు . తుమ్మల నాగేశ్వర రావుగారు జవాబు చెబుతూ, రు 11 వందల కోట్లు అన్నారు . అది క్లారిఫై చేయాలి . ఆయన క్లారిఫై చేసిన తరువాత మళ్లీ అడుగుతాను . ముందు క్లారిఫై చేయమనండి .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః రీ షెడ్యూలు ఎమౌంట్ మీద ఎస్కలేషన్ చెప్పాను . రీ షెడ్యూలు కాకముందు మీరు చెప్పింది కరక్టు . రీ షెడ్యూలు చేసిన తరువాత డబ్ల్యు పి ఐ ఏది ఇచ్చిందో అది ఇంత అని చెప్పాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః రీ షెడ్యూలు ప్రకారం రు 1150 కోట్లు . మొత్తం మీద కన్సెషన్ రు 400 కోట్లు కాదు రు 600 కోట్లు అవుతున్నాయి . విద్యాధర రావుగారు చాలా ఆవేశంగా ఏదేదో మాట్లాడారు . గుమ్మడికాయల దొంగ అని ఇంకొకటని ఏదేదో మాట్లాడారు . అధ్యక్షా, మాకు పెద్దగా తెలియదు అనుకుంటే, ఎడ్మినిస్ట్రేషన్ ఎట్లా చేయాలో మీ అంత ఎక్స్‌పీరియన్స్ మాకు లేదు మంత్రులుగా . ఇప్పుడు నాకు తెలియక అడుగుతున్నాను . స్పెషల్ ఎకనామిక్ జోన్ అనేది చాలా పెద్ద కార్యక్రమం అని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు . ఇంత పెద్ద కార్యక్రమానికి కేవలం కాకినాడ పోర్టు అనే డిఫాల్టెడ్ సంస్థ

అప్లికేషన్ పెడితే, వారికి ఫేవరబుల్‌గా ఆ సంస్థకు అవకాశం కలిగించారు . They applied. You favourably disposed off. ఎందుకు టెండర్లు పిలవలేదు . ఏమిటి ఇది ? టెండర్లు పిలవకుండా ఎందుకు చేశారు ? ఈ ఒక్కదానికి మీదగ్గర నుండి మాకు జవాబు ఉందా ? అధ్యక్షా, మేము 304 ఇస్తున్నాము . రేపు వచ్చేట్లు చూడండి . రేపు సీరియస్‌గా డిస్కస్ చేద్దాము . బుచ్చయ్యచౌదరి గారు యాంకరేజ్ పోర్టు విషయం మాట్లాడుతూ, చిన్న చిన్న పడవల వారికి మేలు కలిగేట్లు, యాంకరేజ్ పోర్టులో కార్గో ఇందులో కంటిన్యూ చేయాలి కాబట్టి ఈ పోర్టుకు నష్టం వస్తుంది అన్నారు . నేను అడుగుతున్నాను యాంకరేజ్ పోర్ట్ ఒరిజినల్ కన్సెషన్ ఎగ్రిమెంట్‌కు, బిడ్ డాక్యుమెంట్‌లో యాంకరేజ్ పోర్టు ఈ విధమైన సరుకు రవాణా చేస్తుంది దీనిని ఎగ్జంప్ట్ చేస్తూ, టెండరు బిడ్ పిలిచిన మాట వాస్తవం అవునా కాదా ? I would like to quote a letter written from Sri Ramakrishnaiah, IAS., Joint Collector, Kakinada to the Principal Secretary to Government, dt. 02-04-1997. బిడ్ డాక్యుమెంట్ ఫ్రేం అయేప్పుడే క్లియర్‌గా ఈ మాట అనుకోవడం జరిగింది . Recently the Government of Andhra Pradesh invited proposals from private parties for operation and management of the deep cargo port. It was indicated in the invitation document that the deep cargo comprising mainly of cargo like oil extraction, fertilizer and fertiliser raw materials and food-grains are expected to be continued to be handled through anchorage port. ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్స్, ఫెర్టిలై జర్స్, ఫెర్టిలైజర్ రా మెటీరియల్స్, ఫుడ్‌గ్రెయిన్స్ ఈ నాలుగు తప్పనిసరిగా యాంకరేజ్ పోర్టు కంటిన్యూ చేయాలనే పద్ధతి మొదటినుండి ఉంది . ఇది తెలిసే డాక్యుమెంట్ కోట్ చేశారు . ఇప్పుడు గ్యాస్ వచ్చింది కాబట్టి నాఫ్టా ఇంపోర్టు తగ్గింది కాబట్టి మేలు చేయాలి . ఎక్కడయినా, ఒక బిడ్ ఇచ్చినపుడు రేటు కోట్ చేసినపుడు ఇటువంటి ఆలోచన చేస్తారా లేదా ? వాళ్లంతా చాలా పెద్ద ఎక్స్‌పీరియన్స్ పీపుల్ . చాలా పెద్ద పారిశ్రామిక వేత్తలు . అన్నిరకాలుగా తెలుసు అంటారు . ఒకసారి బిడ్ కోట్ చేసినపుడు వాళ్ల లెక్క ప్రకారం మినిమం గ్యారంటీ ఎమౌంట్ రు 968 కోట్లు ఉంటే రు 1160 కోట్లు మరొక లెక్క అంటున్నారు . రు 1160 కోట్లు మినిమం గ్యారంటీ ఇవ్వాల్సి వచ్చినపుడు ప్రెజెంట్ హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం రు 570 కోట్లు ఇస్తాము అంటే దాదాపు రు 600 కోట్లు వీరికి కన్సెషన్ ఇచ్చే కార్యక్రమం జరిగితే ఇది న్యాయమా అనేది సమస్య . మంత్రిగారు చెబుతూ అన్నారు . చాలా క్యాటగరికల్‌గా ఆ రోజు 8 శాతం హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 8 శాతం ఉంటే మీరు ఆ 8 శాతం నిర్ణయించారా లేదా ? 1999 మార్చి నెలలో కన్సెషన్ ఎగ్రిమెంట్‌కు ఎంటర్ అయ్యారు . 97-98 కి సంబంధించి హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ వచ్చింది . ఆ రోజు హోల్‌సేల్ ఇండెక్స్ ప్రైస్ శాతం 4 . 4 ఉంది . I am quoting a Reserve Bank document - Select Macro Economics and Financial Indicators. This is a Reserve bank of India Search Result. We have got it down-loaded. అధ్యక్షా 97-98 లో 4 . 5% ఉంది . యావరేజ్ హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 4 . 47% ఉంది . దానిప్రకారంగానే కాదు . ఈ రోజు వారికి మేలు చేయాలనే ఒకే ఉద్దేశ్యంతో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ తేవడం తప్ప ఇంకొకటి కాదు . ఎవరు అధికారం ఇచ్చారు ? రు 600 కోట్లు కన్సెషన్ ఇవ్వడానికి ఎవడబ్బసొమ్ము అంటే హార్ష్‌గా ఉంటుంది, పరుషంగా ఉంటుంది . ఎవడబ్బ సొమ్ము అనే మాట ఎవరు చెప్పారు ? రాజకీయాలలో ఇంటువంటి పదం ఇంట్రడ్యూస్ చేసింది ఎవరో చెప్పాలా ? మీ నాయకుడి పేరు చెప్పాలంటే మీకు ఇబ్బందిగా ఉంటుంది . వద్దులెండి . వదిలేద్దాం మీ పార్టీ పెట్టిన వాడిని పూర్తిగా, మీ నాయకుడిని పూర్తిగా మర్చిపోయారు . అది చాలా అన్యాయం అవునా కాదా ? రు 600 కోట్లు కన్సెషన్ ఎలా ఇస్తున్నారు . ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చాలా గట్టిగా అందర్ని దబాయిస్తు, మీ ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడారు . గవర్నమెంట్ రు 300 కోట్లు అప్పు తెచ్చింది, అది వడ్డీతో సహా డాలర్ ఫ్లక్చుయేషన్ తో కలిపి రు 800 కోట్లు కట్టాలి అని ఈరోజు అది కాస్తా రు 590 కోట్లు చేస్తే ఈ బ్యాలెన్స్ రు 210 కోట్లు ఎవరు ఇస్తారు ?

మ.1.20

ఈ బ్యాలెన్స్ రు.210 కోట్లూ ఎవడిస్తాడని అడుగుతున్నాను. తుమ్మల నాగేశ్వర రావు గారు ఇస్తారా, లేకపోతే చంద్రగిరిలో మాన్యాలు అమ్మి వారేమైనా ఇస్తారా ? వీరికి కట్టే రు.800 కోట్లూ కాకుండా మరో రు.800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి మిగులుతుందని అన్నారా లేదా మీరు ? అసలు రు.800 కోట్లు కాకుండా రు.590 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు కదా, అది ఏమేరకు న్యాయమని అడుగుతున్నాను. ఫ్రెష్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ తెచ్చే ఓపిక రాష్ట్ర ప్రభుత్వానికి లేదు కాబట్టి వారికి

ఇస్తున్నామని అంటున్నారు. ఆ ఫ్రెష్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ తెచ్చే కార్యక్రమాన్ని, ఇప్పటికి 4 సంవత్సరాలు గడచిపోయినా, ఇప్పటికీ తేకపోతే, వారి మీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారు ? ఈ మూడింటికీ మీరు ప్రత్యేకంగా క్లారిఫై చేయవలసిన అవసరం వుంది.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు(కడియం) : అధ్యక్షా, నేను తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శాసన సభ్యుడిని. మా లీడర్‌గారు రెండు పత్రికలు చూపించి చెప్పారు. అక్కడ రెగ్యులర్‌గా లోకల్ ఎడిషన్స్‌లోను, ఇంకా అనేక పత్రికలలో పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. బహిరంగ దోపిడీ జరిగిందనే విషయాలు పత్రికలు వ్రాస్తూ వుంటే, ఏదైనా మంచిగా వ్రాస్తే, ఆ పత్రికలలో ప్రచురితమైన వాటిని కోట్ చేస్తారు వీరంతా. ఎక్కడైనా ఇటువంటి కుంభకోణాలు బయటకు తెచ్చి పత్రికలు వ్రాస్తే, వాటిని లెక్కలోకి తీసుకోమని చెబుతూ వుంటారు.

పైగా బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ ఎంత సానుభూతిని వ్యక్తం చేశారంటే, ఒక పేద కార్మికుడి మీదో, ఒక పేద రైతు మీదో చూపించి వుంటే బాగుండేది ఈ సానుభూతిని. మీనమేషాలు లెక్కపెట్టారు అధికారులు అన్నారు. ఏమండీ, వారేమైనా తమిళనాడు అధికారులా లేక కర్నాటక అధికారులా ? ఈ రాష్ట్ర అధికారులే కదా. నేను ఆయన చెప్పిన విధానం గురించి చెబుతున్నాను. దిగ్బంధం చేసి, బలవంతంగా కండిషన్స్ పెట్టి అగ్రిమెంట్ చేయించినట్లు చెప్పారు. ఏమిటండీ ? బహిరంగంగా ఇంత పెద్ద దోపిడీ జరిగితే, వారిపట్లనే చాలా సానుభూతి వ్యక్తం చేశారు. వారేమైనా నిన్న, మొన్న మిమ్మల్ని కలిసారా అనేది నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు డైరక్ట్‌గా చెప్పారు. అఖిలపక్షాలతో మాట్లాడి, అలాగే సభ దృష్టిలో పెట్టి మాట్లాడాలని అనుకున్నాము కాని వారు చాలా నష్టపోయి వున్నారని కొన్ని విషయాలను చెప్పకనే చెబుతూ ఒప్పుకుంటున్నారు మంత్రిగారు. అటువంటి విషయాలను కన్‌సిడరేషన్‌లోకి తీసుకోకుండా యాంకరేజ్ పోర్ట్‌లో వున్న కార్మికుల గురించి సానుభూతితో మాట్లాడినట్లుగా మా బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడితే నాకు బాధ కలిగి మాట్లాడాలని అనిపించింది.

వరుసపెట్టి కాకినాడ పోర్ట్‌లో రు.400 కోట్లకు ఉపకారం జరిగేటట్లు, ఇండియా సిమెంట్స్‌లో రు.200 కోట్లకు, పవర్ పర్చేజ్‌కు ఒక్కొక్క యూనిట్‌కు రు.200 కోట్ల చొప్పున ఇచ్చుకుంటూ పోతే, మేము రైతులకు ఏమైనా కాస్త వడ్డీ రాయితీ ఇవ్వండి, ఇన్‌స్టాల్‌మెంట్స్ అలా చేయండి, కరెంట్ ఉచితంగా ఇవ్వండి అంటే, వాటిని ప్రక్కన పెట్టారు. చాలా బహిరంగంగా జరిగిన ఈ రు.400 కోట్ల వ్యవహారంలో కనీసం రు.100 కోట్ల మేరకు పెద్ద కరప్షన్ జరిగింది ఈ గవర్నమెంట్‌లో, అందులో అనుమానమేమీ లేదు. మీరు హైకోర్ట్ సిటింగ్ జడ్జ్‌చేత విచారణ చేయిస్తారో, లేక సభాసంఘాన్ని నియమిస్తారో నాకు తెలియదు కాని, ఇది తప్పు కాదని రుజువు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. పెద్ద కుంభకోణం జరిగింది.

కాంగ్రెస్ గవర్నమెంట్ చాలా కాలం నుంచి, లేక ఎన్.టి.రామారావు గారి గవర్నమెంట్ నుంచీ కాని అంచెలంచెలుగా ఆ పోర్ట్‌ను డవలప్ చేసుకుంటూ, చేసుకుంటూ వస్తే, ఒక్కసారిగా ఎవరో విదేశాలకు చెందిన వారు – వీరు అస్తమానూ జాగీరు చేసేవారు, మలేసియా తదితర దేశాలకు చెందిన వారు – అందరినీ తీసుకొచ్చి కాకినాడలో మా కళ్లెదుట వున్న ప్రజల ఆస్థిని ధారాదత్తం చేస్తూ వున్నారు, జిల్లాలో ప్రజల సెంటిమెంట్స్‌ను దెబ్బ తీస్తున్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

మేము రుజువు చేస్తాము, మీరు సరియైన ఎంక్వైరీ చేయించండి. మినిమమ్ రు.100 కోట్ల మేరకు ముఖ్యమంత్రిగారి స్థాయిలోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ దోపిడీ జరిగింది, జరిగింది, జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఎట్టకేలకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అటువైపు, ఇటువైపు సంవాదంతో కాదు కాని, 2, 3 విషయాలను మంత్రిగారు క్లారిఫై చేయాల్సిన అవసరం వుంది. మౌలిక సదుపాయాలు, విద్యుత్ ఛార్జీల మినహాయింపు వంటి అనేక రకాల రాయితీలను మనం ఏ రకమైన ఎస్టాబ్లిష్‌మెంట్ పెట్టినా ఇస్తున్న మాట నిజం. కాని, " మిన్నంటిన నిరసన లెక్కలు, ఆశ్రిత పక్షాలకు అడ్డు లేదు", "ఇది స్కామ్ ఎకనామిక్ జోన్, కాకినాడ పోర్ట్‌లో సర్కార్ అవినీతి లంగరు " అని పత్రికలలో వచ్చాయి.

ఒక్క విషయం, మీరేమీ చేయలేదని అంటున్నారు, నిజమే. బాగా అన్ని రకాలుగా ప్రజలకు మేలు చేసిన కాకినాడ పోర్ట్ యాజమాన్యానికి కాకుండా అన్ని రకాలుగా విఫలం అయిన వారికి ఏ ఒకరికో ఎకనామిక్ జోన్‌ను కట్టబెట్టవలసిన అవసరం ఏమొచ్చింది. ఇంకెవరూ రాలేదా ? ఎందుకంటే నామినేషన్ పద్ధతి మీద ఏ చిన్న పని ఇచ్చినా, అందులో ఎంతో కొంత అవినీతి జరిగిందని అనుకుంటాము. ఇంత కోట్లాది రూపాయల వ్యవహారంలో, ఆ విధంగా చేయడం వల్ల ప్రభుత్వం సరియైన పద్ధతులలో చేసినట్లు కాదు కదా ?

ఇకపోతే, రు.400 కోట్ల డిఫర్‌మెంట్ గురించి పత్రికలలో వచ్చిన వార్త. డిఫర్‌మెంట్ అంటే తప్పేమీ కాదు, నష్టమూ లేదు. డిఫర్‌మెంట్ అంటే, 12 సంవత్సరాల దాకా లాక్కుని పోవచ్చు, ఆ తరువాత ఆయన గారు ఇంకొకరికి అమ్మి పోతే, అది సంవత్సరాల తరబడి పోతుంది. నేను కోరేది, ఒక పేదవాడికి డెఫర్‌మెంట్ ఇమ్మంటే, వారు సోమరిపోతులు అవుతారు, పనిచేయని వారవుతారని అంటారు. మరి వారికి ఇస్తే, వారు తిండిపోతులవుతారా ? మీకు అన్ని విషయాలూ బాగా తెలుసు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి " ఏ రకమైన ఆశ్రిత పక్షపాతానికీ తావు లేకుండా పరిపాలిస్తామని " చెప్పారు. మరి ఈ రకమైనవి వస్తున్నపుడు, వీటి మీద క్లారిటీ తెచ్చుకోవలసిన బాధ్యత, వారికి సంబంధం వుందా లేదా అన్నది ప్రభుత్వం మీద వుందే తప్ప అరుపులు, కేకలు, పెడ బొబ్బలతో కాదు కదా?

వాస్తవాన్ని పరిశీలించి, జరిగిందా లేదా అనేది చెప్పాలి. సంక్షేమ రాజ్యంలో వున్నాము మనం. నేను చివరిగా చెప్పేది, మీరు ఇచ్చే వాడి దగ్గర నుంచి, రావలసిన వాడి దగ్గర నుంచి సొమ్ము వసూలు చేసి, ఆ సొమ్మును సంక్షేమ రాజ్యంలో పేద వాడికి, బాధలలో వున్న వాడికి ఇవ్వవలసిన అవసరం వుంది, కొంత మినహాయింపు ఇవ్వాలి. రామారావు గారి వారసత్వం అయితే అట్లాగే వుండాలి. ఈ ప్రభుత్వంలో మాత్రం ఇక్కడ నుంచి దోచి అటు వైపున పెడదామని, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముకుందామని అంటే, అదెట్లా సాధ్యమవుతుంది ?

స్పెషల్ ఎకనామిక్ జోన్ కోసం స్కామ్ జరిగిందని అంటున్నారు. ఎవరో ఒక వ్యక్తి కోసం స్పెషల్ ఎకనామిక్ జోన్ అని, సి.ఎం. గారిది ఎంత పెద్ద పరపతి అంటే, అంత పెద్ద పరపతిని వాడుకున్నారు. బాగానే వుంది. ఎందుకంటే, వారికి వెయిట్ వుంది, తెచ్చుకున్నారు. అటువంటప్పుడు ఎవరో ఒక్కరికి ఎందుకు ఇవ్వాలి ? అంత కంటే ఆదాయం వచ్చేవారు, ఎబిలిటీ వున్న వారూ లేకపోయారా ఈ విషయంలో అనేది మంత్రిగారు చెప్పాలి.

CHAIRMAN: I am to announce to the House that I have received a communication from the Superintendent of Police, Anantapur inorming that Sri R. Sainath Goud, MLA was arrested at 03.15 AM on 09-03-2003 in Crime No.25'2003 under section 151 Cr.PC. while he was stopping along with others KK Express as a part of Railway Roko Programme at Guntakal Railway station.

శ్రీ వి. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, కాకినాడ పోర్ట్‌ను ప్రైవేటీకరణ చేసిన తరువాత ప్రతిపక్ష నాయకులు 24-11-1998 నాడు 304 నిబంధనలో దీనిని రెయిజ్ చేయడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు సుమారు 4 గంటల పాటు సమాధానం చెప్పడం జరిగింది. తరువాత మళ్లీ 24-12-2001 నాడు రూల్ 74 క్రింద రెయిజ్ చేసినపుడు కూడా సమాధానం చెప్పడం

జరిగింది.  అనేకసార్లు ముఖ్యమంత్రిగారు దీని మీద సమాధానం చెప్పడం, అదే విధంగా మంత్రిగారూ సమాధానం చెప్పడం, మళ్లీ ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు రెయిజ్ చేయడం జరిగింది.  అయితే నేను కోరేది, ఈ కాకినాడ పోర్ట్ గురించి అనేకసార్లు రాజశేఖర రెడ్డిగారికి ముఖ్యమంత్రి గారు, మంత్రిగారూ సమాధానం చెప్పినప్పటికీ కూడా ఇది టెక్నికల్ సబ్జక్ట్ కాబట్టి, రాజశేఖర రెడ్డిగారు డాక్టర్ కాబట్టి ఆయనకు అర్థం కావడం  లేదని నేను అనుకుంటున్నాను.  కాకినాడ పోర్ట్‌ను చూస్తే, వారు వ్యాపారం చేయడానికి వచ్చి, ఈ రోజున వుండాలా వెళ్లిపోవాలా అనే పరిస్థితి వారికి వుంది.  ఈ రోజున కాకినాడ పోర్ట్ మీద, నా కాకినాడ ప్రజలు 10000 మంది కార్మికులు ఆధారపడి బ్రతుకుతున్నారు.   కాకినాడ పోర్ట్‌ను ప్రైవేటీకరణ చేసినప్పటికీ కూడా ఆ 10000 మంది కార్మికులూ సుఖంగా యాంకరేజ్ పోర్ట్‌లో బ్రతుకున్నారు.
మ.1.30

అదే విధంగా డీప్ వాటర్ పోర్ట్  సక్రమంగా నడుస్తోంది కాబట్టి, ప్రభుత్వం దాని మీద చర్యలు తీసుకొని రెండూ కొనసాగేటట్లు ఈనాడు ప్రభుత్వం సరయిన చర్యలు తీసుకొన్నది.  దానికి కూడా ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు అనేకసార్లు సమాధానం చెబుతున్నప్పటికి మళ్లీ అదే విషయాన్ని డిస్కస్ చేసి రాజకీయాలు చేయకూడదని కోరుతున్నాను.  రాజకీయాలు చేసి కాకినాడ ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా ఈ కాకినాడ ప్రయోజనాలను కాపాడాలని ఇక్కడ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష నాయకులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:  యంజిఏ  క్రింద నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది.  డబ్లుపిఐ  గురించి రాజశేఖరరెడ్డిగారు ఆజ్ పర్ ది మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీకి సంబంధించి వివరాలు వారి దగ్గర ఉన్నాయి.  ఇది ప్రైవేట్ చేయాలనుకున్నారు.  1995-96లో 8.1 శాతం ఉంది.  1996-97లో 4.6 శాతం, 97-98లో 4.4 శాతం, 98-99లో 5.9 శాతం ఉంది.  20 సంవత్సరాలది నా దగ్గర ఉంది.  సేమ్ ఫిగర్స్.  మొదటి సంవత్సరం 8.1 శాతం ఉందో దానికే ఫిక్సయి 8 శాతం పెట్టుకొన్నారు కాబట్టి అది న్యాయం కాదని హోల్‌సేల్ ప్రైజ్ ఇండెక్స్ ఏ సంవత్సరానికి ఇన్‌ఫ్లేషన్‌బట్టి మారుతుందో దానిని తీసుకోవాలని పెట్టాము.  దానివల్ల నెట్ ప్రెజెంట్ వాల్యూలో ఏ మాత్రం తేడా రాదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.యంజిఏ మనం ఎప్పుడు వసూలు చేస్తామంటే...

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  మంత్రిగారు ఏమంటున్నారంటే, యంజిఏ ఎప్పుడు వసూలు చేస్తాము.  ఎప్పుడయితే రెగ్యులర్ బిజినెస్ ద్వారా  వచ్చే 21.5 శాతం తక్కువయితే ఇది అన్నారు.  అంతకన్నా ఎక్కువ వస్తే మాకు అభ్యంతరం లేదు. మేము కాదనడం లేదు.  రెగ్యులర్ బిజినెస్ తక్కువ వచ్చినా కూడా మినిమం గ్యారెంటి అమౌంట్ ఒక్కటే ఉండాలి  కాబట్టి మినిమం గ్యారెంటి ఎక్కువ వస్తే ఎవరు వద్దన్నారు.  కోడలు కొడుకును కంటే అత్త వద్దంటుందా.  అది ఏమీ కాదు కదా. అప్పుడు ఏ సంవత్సరం తక్కువ వచ్చినా దాని కోసం ఈ యంజిఏ పెట్టుకొన్నప్పుడు అది 8 శాతంగా కాంపౌండింగ్ కావాలన్నప్పుడు  ఆ 8 శాతం కాంపౌండింగ్ ఒక కాన్షియస్ డిసీషన్ అయినప్పుడు అటువంటి డిసీషన్‌ను సర్‌కంవెంట్ చేయడానికి వీరికి అధికారం  ఎవరు ఇచ్చారు.  యంజిఏ ఒక్కటి కానే కాదు.  ఈ విధంగా ప్రతి సంవత్సరం 8 శాతం కాంపౌండింగ్ ప్రకారంగా రావలసిన డబ్బు మినిమం గ్యారెంటి అమౌంట్ రావాలి.  ఆ విధంగా రాకపోతే దానికి బాధ్యులు ఎవరు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు  :  గౌరవసభ్యులు చెప్పినట్లు మినిమం గ్యారెంటి అమౌంట్ ఏ సంవత్సరం వ్యాపారం చేయడానికి అవకాశం లేక మనం రెవెన్యూ షేర్‌లో మనం అనుకున్న దానికన్నా మినిమంగ్యారెంటి అమౌంట్‌కన్నా తక్కువ వచ్చే పరిస్థితి ఉన్నా మినిమం గ్యారెంటి అమౌంట్ తీసుకుంటాము.  20 సంవత్సరాలు మినిమం గ్యారెంటి అమౌంట్ ఇవ్వడం అంటే వ్యాపారం చేయలేకపోయినట్లు కదా.  20 సంవత్సరాలు కంటిన్యూగా వ్యాపారం చేయకపోతే వారు 20 సంవత్సరాలు ఇచ్చే పరిస్థితి రాదుకదా.

వారు చెప్పినట్లు ఏదయినా ఒక సంవత్సరం ఏదయినా కారణాలతో మనకు రావలసిన రెవెన్యూ షేర్ మినిమం గ్యారెంటి అమౌంట్‌కన్నా తక్కువ ఉంటే, we are collecting this money. ఆ డబ్ల్యుపిఏ మాత్రం ఇన్‌ఫ్లేషన్‌ని పెట్టి ఏ సంవత్సరానికి ఆక్చ్యుల్ డబ్లుపిఐ ఉందో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ఆ సంవత్సరం ఇండికేషన్‌లో ఎస్‌కలేట్ చేసి తీసుకుంటమని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా ఒరిజినల్ యంజిఏ మొదటి సంవత్సరం రు.11 కోట్లు, 16 కోట్లు, 20 కోట్లు అలా పెట్టి రు.25 కోట్లకు పెంచుకుంటూ పోయాము. రివైజ్ చేసిన దానిలో మొదటి సంవత్సరం కొద్దిగా తగ్గించి ఆఖరు సంవత్సరంలో రు.41 కోట్ల వరకూ పోయాము. ఈ అమౌంట్ రు.462 కోట్లు . దాని నెట్ ప్రెజెంట్ వాల్యూ రు.157 కోట్లు. ఈ రివైజ్డ్ వచ్చి రు.566 కోట్లు. దానికి వచ్చి రు.157 కోట్లు నెట్ ప్రెజెంట్ వాల్యూ. నెట్ ప్రెజెంట్ వాల్యూ మార్చకుండా రివైజ్ చేసి రీషెడ్యూల్ చేశాము తప్ప ఇందులో ఎవరూ, ఎవరికి ధారాదత్తం చేసిన విషయం వాస్తవం కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఆ విధంగా లెక్కల ప్రకారంగా ఆ సంవత్సరం ఎంత యంజిఏ షేర్, రెవెన్యూ షేర్ అనేది గౌరవ సభ్యులకు పంపిస్తాను. మైసూరా రెడ్డి గారు కూడా అడిగారు. అమౌంట్‌కి సంబంధించి రు.197 కోట్లు డీప్ వాటర్ పోర్ట్ మీద ఖర్చు పెట్టవలసి ఉందో అది ఫైనాన్షియల్ క్లోజర్ కావడానికి ఈ మాడిఫికేషన్ అడిగారు. ఈ మాడిఫికేషన్స్‌కి సంబంధించి రాష్ట్రానికి కావలసిన రాబడిలో స్థూలాదాయానికి ఏ మాత్రమూ భిన్నం కాకుండా ఆమోదించడం జరిగింది. ఆ యెక్క సప్లిమెంటరీ అగ్రిమెంట్ సంతకం పెడితే ఫైనాన్షియల్ క్లోజర్ అవుతుంది. బ్యాంక్ డబ్బులు వస్తాయి. నిర్ణీత సమయంలో ఖర్చుపెట్టడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు రు.30 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకో రు.160 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ మాడిఫికేషన్స్‌కి ప్రభుత్వం ఇచ్చిన రిలాక్సేషన్ డీవియేషన్ కాని ,నికరమయిన అమౌంట్ త గ్గకుండా పెట్టిన వాటికి వారు ముందుకు రావడం లేదు. వాటికి వస్తే, రు.167కోట్లు ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది. అదే విధంగా పోర్ట్ బకాయిలకు సంబంధించి అది కంపెనీవారు ఖర్చు పెట్టుకునే అధికారం ఉంది. మా దగ్గర అమౌంట్ ఉంటుంది. కాని పర్మిషన్ తీసుకొని ఖర్చు పెట్టాలి.

ఇప్పుడు రు.1 కోటి 68 లక్షలు పర్మిషన్ తీసుకొని ఖర్చు పెట్టారు. మిగతా అమౌంట్ వారి దగ్గర ఉంది. నెట్ ప్రెజెంట్ వాల్యూలో ఏ మాత్రమూ భేదం లేకుండా యంజిఏ రద్దు చేయాలంటే రద్దు చేయకుండా ఉన్న రాబడికి రాబోయే రోజులలో రీషెడ్యూల్ మాత్రమే చేశామని చెప్పాము. ఎక్కడా కూడా అమౌంట్‌లో రాయితీ ఇవ్వలేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇంతకరెక్ట్‌గా పర్‌ఫెక్ట్‌గా చెప్పినప్పటికీ వచ్చే ఆదాయంలో ఏ మాత్రమూ రాయితీ ఇవ్వలేదని చెప్పినా అనవసరమయిన అపవాదులు వేస్తున్నారు. వ్యాపారం జరిగితే డివియేషన్స్ అడగవలసిన పని లేదు. డీవియేషన్స్ ప్రభుత్వం ఇవ్వవలసిన పని లేదు. వ్యాపారం జరిగే రోజువస్తే, తప్పకుండా ఈ పోర్ట్ మంచిగా ముందుకు రావాలని, ఆ పోర్ట్ ఆ ప్రాంతంలో అభివృద్ధి చెందాలని రేపు వచ్చే అభివృద్ధికి అది మూల స్తంభం కావాలనే ఆశతో ప్రభుత్వం ఉంది. అది ఆపాలనేది, జరగకూడదనేది వీరి ఆలోచన. రాంమోహనరావుగారు అపవాదు వేశారు. ఇటువంటి క్వశ్చన్స్ వేయడానికి కూడా డబ్బులు తీసుకున్నారంటే అది వాస్తవమా? ఇటువంటి అగ్రిమెంట్‌లో అనేకసార్లు అది చెప్పినప్పటికి నేను మొదటిసారి సమాధానం నెట్ ప్రైజ్ వాల్యూ ఏమీ మార్చకుండా యంపిఆర్ తీసివేయమన్నా తీసివేయకుండా ఇటువంటి కరెక్ట్‌అయిన వాస్తవ పరిస్థితులు యంపిఏని ఆక్చ్యుల్ ఇయర్స్‌కి ఇండికేట్ చేస్తూ, ప్రభుత్వం ఒప్పుకుంది సబ్ కమిటికి.

అందులో మేజర్ డీవియేషన్ లేదు కాబట్టి సభ ముందు పెట్టలేదు. డబ్బులలో ఏదయినా తేడావస్తే మనకు వచ్చే ఆదాయం తగ్గించవలసివస్తే తప్పకుండా పెడతామని చెప్పాను. కుంభకోణం జరిగాయని, చేతులు మారాయనిచెబుతూ దీనికి క్వశ్చన్ వేయడానికి వీరు తీసుకున్నారని చెప్పడం సమంజసంగా ఉండదు. ఆ విధంగా నేను అనను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఎవరిని మోసం చేస్తున్నారు? నెట్ ప్రెజెంట్ వాల్యూ ఏమాత్రం తగ్గడం లేదని మంత్రిగారు పదే పదే చెబుతున్నారు. అన్‌ఎస్కలేటెడ్ అమౌంట్‌లో ఒకవేళ ఈ సంవత్సరం చేయవలసినది వచ్చే సంవత్సరం మళ్లీ సంవత్సరం చేయమన్నాము. ఈ సంవత్సరం ఇంత తగ్గించాము. యంపిఏ తగ్గలేదని అంటున్నారు. అన్‌ఎస్కలేటెడ్ అమౌంట్‌కి ఎన్‌పిఏ తగ్గడం లేదు. ఎస్కలేటెడ్ అమౌంట్ వారి లెక్కల ప్రకారంగా రు.1,150 కోట్లు రావలసి ఉంటే వచ్చే 20 సంవత్సరాలు కేవలం రు.590 కోట్లు వస్తే రు.560 కోట్లు తక్కువ వస్తుందనన విషయం ఎన్‌పిఏ ప్రకారంగా అవాస్తవమా? మాటి మాటికి ఎన్‌పిఏ తగ్గలేదంటున్నారు. ఏమిటి? ఎన్‌పిఏ ఆన్ అన్‌ఎస్కలేటెడ్ తగ్గలేదు. కాని ఎస్కలేషన్ అనే క్లాజ్ ఉందికదా. ఎస్కలేషన్‌ని 8 శాతం అనే ఫిక్స్‌డ్ ఎస్కలేషన్ మార్చి హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ అని 3,4 శాతం పెట్టడానికి వీరికి ఎవరు అధికారం ఇచ్చారు. ఇవి కావాలని కాన్షియస్‌గా వారికి వందల కోట్లాది రూపాయలు కన్‌సైన్ ఇచ్చే కార్యక్రమానికి చేశారని చాలా క్లియర్‌గా అర్థమవుతుంది. ఇందులో ఏ మాత్రము తేడా లేదు. ఇప్పటికి వారికి తేవలసిన న్యూ ఇన్వెస్ట్‌మెంట్ తేకపోతే వారికి వ్యాపారం జరగకపోతే దానికి ప్రభుత్వం ఏ విధంగా బాధ్యత వహిస్తుంది?

మ.1.40

వ్యాపారం బాగా సాగితే కన్‌సెషన్ అడగరుట. వ్యాపారాలు జరుగుతాయో, లేదో అన్న గ్యారెంటి గవర్నమెంట్ ఇస్తుందా? అది మీ బాధ్యతా? మీరు ఓపెన్ టెండర్లను పిలిచారు. వాటిని ఫలానా వారికి ఇవ్వాలని డిసైడ్ చేశారు. కన్‌సెషనల్ ఎగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు. అగ్రిమెంట్ యింప్లిమెంట్ చేయాల్సిన బాధ్యత మీదైతే, ఒకసారి అగ్రిమెంట్ యింప్లిమెంటైన తరువాత మీ ఇష్టం వచ్చినట్లు వంద కోట్ల రూపాయల కన్‌సెషన్ తీసుకొంటే, ఆ కన్‌సెషన్ తీసుకొన్న దానికి మా రామ్మోహనరావు గారు ఎదో అంటే, వంద కోట్ల రూపాయలు తీసుకొన్న విషయం మేమైతే చూడలేదు, ఆయనా చూడలేదు. నీవేమైనా చూశావా సూట్‌కేస్‌లు మారాయని ప్రజలు అంటున్నారు. మా అజ్ఞానం అపారం. మాకు తెలియదు. మొత్తం మీద నాలుగు వందల కోట్ల రూపాయలో, ఆరు వందల కోట్ల రూపాయలో spread over next 20 years మేలు వచ్చేట్లు చేశారని తేటతెల్లమౌతోంది. వారికి ఈ మేలు రావడానికి మీరు ఏమి చేసుకొన్నారో ఏమి సంగతులో మాకు తెలియదు. చేసుకొన్నారని ప్రజలు అంటున్నారని అన్నారు. పుంఖాను పుంఖాలుగా పేపర్స్‌లో వస్తున్నాయని అన్నారు. పారదర్శకత, పారదర్శకత అని ప్రతి రోజు మాట్లాడే వీరు వంద కోట్ల రూపాయల కన్‌సెషన్ ఇచ్చే కార్యక్రమం చేసి గవర్నమెంట్‌కి నష్టం లేదు NPA ఒకటి ఉందంటే, NPA on un escalated amount is correct. NPA on escalated amount 100కోట్ల రూపాయల తేడా ఉంది. ఎందుకు చేస్తున్నారు. పోర్టు డ్యూస్ ఏ బ్యాంక్‌లో ఉన్నాయో చెప్పాలి. డ్రెడ్జింగ్‌కి సంబంధించి ఏమాత్రం క్లియర్‌గా ఆన్సర్ చెప్పలేదు. ఇంత ఓపెన్‌గా డే లైట్ రాబరీకి పాల్పడితే ఎట్లా ? రైతులు చిన్న చిన్న కన్‌సెషన్ ఇవ్వమంటే ఇవ్వరు. మా ఇష్టం వచ్చిన పద్ధతిలో మేము చేస్తాము, మీరు ఏ ఏవిధంగా నవ్విపోయినా మాకు లెఖ్ఖ లేదు అన్న పద్ధతి న్యాయం కాదు. మంత్రిగారు జవాబు చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, డ్రెడ్జింగ్ కి సంబంధించి స్పష్టంగా చెప్పాను. 1996లో మొదలు పెట్టినప్పుడు 10.5 మీటర్లు ఉంది. అదే ఉద్దేశ్యంతో వారు క్లాజ్ లో పెట్టుకొన్నారు. రెండు సంవత్సరాలు డిలే ఉంది. మొత్తం డ్రెడ్జింగ్ చేయలేదు. చేస్తే కూడా అదే కాస్ట్ రైతో ఇది చేయించి ఎంత కాస్ట్ ఔతుందో వారు అడిగారు. వారు ఇవ్వకుండా ఆ కన్‌సల్టెన్సీతో ఆ రెండుం సంవత్సరాలకు ఎంత ఔతుందో 9.72 క్రోర్స్ మనం చయాల్సిన రెండు సంవత్సరాలు మనం వ్యాపరారం చేసుకొన్నప్పుడు మనం హ్యాండిల్ చేసినప్పుడు డీ సిల్ట్ ఎదైతే అయిందో, ఆ ఒక మీటర్ డ్రెడ్జింగ్ అయ్యిందే తప్ప ఒక్క పైసా వారికి ధారాదత్తం చేయలేదని మనవి చేస్తున్నాను. డబ్ల్యు.పి.ఐ., హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ రాబోయే సంవత్సరంలో ఎంత ఉంటుందో తెలియదు. గత సంవత్సరం 3.5 ఉంది. కాబట్టి, రాబోయే 20 సంవత్సరాలకు అదే ఉంటుందని అకౌంట్ వేసుకొని ఇన్ని వందల కోట్లని చెపుతున్నారు. 8శాతం అంటే రు.1150 కోట్లు వస్తుంది. ఇప్పుడు మనం అనుకొన్న దాని ప్రకారం రూ.946 కోట్లు రావాలి. ఎస్కలేటెడ్ అమౌంట్ రూ.946 కోట్లు రీ షెడ్యూల్ చేయక ముందే రావాలి. రీ షెడ్యూల్ చేస్తే అదే అమౌంట్ రు.1150 కోట్లు అవుతుంది తప్ప మనకు రావాల్సిన అమౌంట్‌లో Net present value లో రావాల్సిన అమౌంట్‌లో

మేము తగ్గించలేదు. రాబోయె రోజుల్లో ఆరుశాతం ఉండవచ్చు, ఏడు శాతం ఇంకా 8శాతం ఉండవచ్చు. whole sale price index inflation ప్రకారం ఏదైనా ఉండవచ్చు. ఆరు శాతం ఉంటే రూ.963 కోట్లు వస్తుంది. 7శాతం ఉంటే రూ.1049 కోట్లు వస్తుంది. అప్పుడు రావాల్సింది రూ.946 కోట్లు ఉంటే ఆవరేజీగా చేసుకొన్న WPI 5,6, 7 శాతం ఉన్నా రీ షెడ్యూల్ అమౌంట్ వల్ల మీకు వచ్చే అమౌంట్ తగ్గదని తెలియజేస్తున్నాను. రాబోయ నాలుగు సంవత్సరాల్లో కొంత తగ్గిన మాటా వాస్తవం. వారికి ఇబ్బందులు ఉన్నాయి. వ్యాపారం జరగడం లేదు. రాబోయే మూడు సంవత్సరాల్లో కొంత వెసలుబాటు ఇచ్చాము. ఆ అమౌంట్‌ని లాస్ట్ ఇయర్‌లో పెట్టాము. Original MGA వచ్చి, un escalated amount వచ్చి రు.11 కోట్లు మొదలు పెట్టి లాస్ట్‌కి వచ్చే సరికి రూ.92 కోట్లకి వెళ్లింది. దాని అమౌంట్ రూ.946 కోట్లు మనకు రావాలి. రీ షెడ్యూల్ చేయడం వల్ల 11 కోట్ల నుండి గత సంవత్సరానికి వచ్చే సరికి రూ.131 కోట్లు ఇవ్వాల్సిన పరిస్థితి రాబోతోంది. దాని అమౌంట్ 1150 కోట్లు. రీ షెడ్యూల్ చేశామే తప్ప వారికి ఏమాత్రం ఒక్క పైసా రాయితీ ఇవ్వలేదని చెప్పినా ఆయనకు అర్థం కావడం లేదు. అమౌంట్ తగ్గించలేదు. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో కొంత అమౌంట్ తగ్గించి లాస్ట్ ఇయర్ పెంచాము. గత సంవత్సరంలో రు.131 కోట్లు ఇవ్వాలని చెప్పాము. రీ షెడ్యూల్ చేశాము. దాని వల్ల మనకు రావాల్సిన ఆదాయంలో ఏమాత్రం తేడా రాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నా ను. ఇది అర్థం చేసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఎన్నో సార్లు చెప్పాను. Major concession that has been given is whole sale price index కి కాంపౌండింగ్ compounding rating of escalation link up చేయడం 8 శాతం ఉంది. wholesale price index linkup చేసే పరిస్థితి 3.6 శాతం ఉంది. 5 శాతమో, ఆరు శాతమో ఉండవచ్చని అంటున్నారు. conscious decision 8 percent అని చెప్పి wholesale price కి సంబంధం లేకుండా ఒక conscious decision గా 8 percent per annum అని పెట్టుకొంటే ఎదో మసిపూసి మారేడు కాయలా చేసి, ఏ మాత్రం చూసినా, చేసిన తప్పు ఒప్పుకోకుండా ఇప్పటికి ఇచ్చిన జి.ఓ. క్యాన్సిల్ చేయమనే ప్రభుత్వం యొక్క ధోరణికి నిరసనగా కాంగ్రెస్ శాసనసభాపక్షం వాకౌట్ చేస్తోంది.

(కాంగ్రెస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు రాయితీ ఇవ్వలేదన్నా నష్టం జరిగింది. దానికి కొంత వెసలు బాటు గా నాలుగు సంవత్సరాలు నష్టం జరిగిందని చెపుతున్నారు. ఈయనపై ఇంత ప్రేమ ఉండాల్సిన అవసరం లేదు. పేద ప్రజలపై లేని ప్రేమ ఇక్కడ ఉందంటే, ఏ విధమైన పక్షపాత వైఖరి ఉన్నట్లో స్పష్టమౌతోంది. ఈ విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేనందుకు మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.ఎం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 4.00 p.m. to-day i.e. on 12th March, 2003.

(The House then adjourned at 1.47 p.m. to meet again at 4.00 p.m. on the same day.)

( సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైంది.)
(శ్రీ ఎమ్. వి. కృష్ణా రావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)
## అభ్యర్థనలపై చర్చ

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు
అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్న తరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. XXXIII (33) – భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. XXXV (35)– ఇంధనం

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్):- అధ్యక్షా, ఎట్టకేలకు రాత్రి 10.30 గంటల తర్వాత తిరిగి ఈరోజు గుర్తు పెట్టుకుని నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా మీకు నా ధన్యవాదాలు . ఈ రోజు భారీ నీటి పారుదుల శాఖా మంత్రి గారు రూ. 3,722 కోట్ల తో బడ్జెటును ఏర్పాటు చేశారు. మైనర్ ఇరిగేషన్‌కు రూ. 3,200 కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి కూడా అన్నపూర్ణగా పిలువబడుతూ, ఈ ప్రాముఖ్యతను కలిగి వుండటమే కాదు, ధాన్యాగారంగా పిలువబడే ఆంధ్ర రాష్ట్ర రైతాంగాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో మూడు విభాగాలుగా ఉన్న తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలను సమతుల్యం చేసే భావంతో , అదే విధంగా వెనుకబడ్డ ప్రాంతాలున అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో ఆర్థికపరిపుష్టిని కలిగినటువంటి ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా ఇంతవరకూ రాష్ట్రంలో ఎన్నో కరువులు వస్తున్నాయి, ఇబ్బందులు కలుగుతున్నాయి. కరువు పీడిత ప్రాంతాలలో రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కారణాలు మనందరికీ తెలుసు. రాష్ట్రంలో ప్రవహించే అనేక నదుల ద్వారా మనకు ప్రాప్తించే నీరు దాదాపు 2,764 టిఎమ్‌సిలు. అందులో కేవలం 1800 టిఎమ్‌సిలనే మనం వాడుకుంటున్నాము. మిగిలినటువంటి నీటి ఉపయోగంతో లక్షలాది ఎకరాలు సాగయ్యే అవకాశం వుంది. కానీ అవి నిరుపయోగంగా సముద్రంలో కలిసి పోతున్నాయి. వ్యవసాయదారులకు సరైన సమయంలో ప్రతి ఒక్కరికీ అందకపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని మిగిలినటువంటి 964 టిఎమ్‌సిల నీటిని వేయి టిఎమ్‌సిల నీరూ వాడుకొనడానికి ఇంకా గౌరవ మంత్రి గారు ప్రవేశపెట్టిన దానిలో రూ. 45 వేల కోట్ల పైచిలుకు అవసరం వుంటుందని, 2005 లోపు అదనంగా ఇంకో 15 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తేవాలని భారీ నీటి పారుదల శాఖా మంత్రి గారు స్పష్టంగా తెలియజేశారు. కానీ బడ్జెటులో పెట్టిన విషయాలకు ప్రాధాన్యం ఇచ్చేవి, అదే విధంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను , వెనుకబడిన ప్రాంతాలను బాగా గుర్తించినట్లు ఈ బడ్జెటులో స్పష్టంగా తెలుస్తున్నది. అంతే కాకుండా ఈ రోజు మైనర్ ఇరిగేషన్‌లో దాదాపు 11,205 చెరువులకు గాను స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా పట్టున ఒక నాథుడు లేక చెరువులు ఎన్నో శిథిలావస్థలోకి వచ్చాయి. తర్వాత ఈ రోజు విప్లవాత్మకంగా టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు నీటి తీరువ పద్ధతిని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామానికి ఎకరానికి మనకు కళ్లం ఎంత ముఖ్యమో కాలువకు, చెరువుకు ఒక జవాబుదారీ అంత ముఖ్యం . ఆ విధంగా ఈ నాడు ఈ రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్‌లో నీటి తీరువ అధ్యక్షుల ద్వారా ఈ రోజు రైతాంగానికి ఈ ప్రభుత్వం స్వర్ణయుగాన్ని ఇచ్చింది. అందుకు చాలా ధన్యవాదాలు. దీని వల్ల 4,900 చెరువులు మాత్రం పూర్తిగా రిపేర్ చేయడం జరిగింది. దీని వల్ల ఈ రోజు వరకు దాదాపు 30 ,22,000 ఎకరాలు స్థిరీకరించారు. శాశ్వతంగా నీళ్లు ఇవ్వడం, రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. అదే విధంగా ఈ రోజు 11,205 చెరువులకుగాను 6,300 చెరువులు ఇంకా రిపేరు చేయవలసి వుంది. దీనిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని చేయవలసి వుంది. అదే విధంగా చిన్న నీటి పారుదల వల్ల జరిగే ఉపయోగం, భారీ నీటి పారుదల శాఖ వల్ల ఉపయోగం, చిన్న నీటి పారుదల శాఖ గణాంకాలు పరిశీలిస్తే దాదాపు ఒక టిఎమ్‌సి కి ఈ రోజు రూ. 18 కోట్లు ఖర్చు పెట్టి 7 లేక 8 ప్రాజెక్టులను మీడియంలో గానీ, భారీ లో గానీ తీసుకు పోయే పరిస్థితి వుంది. అదే విధంగా చిన్న నీటి పారుదల శాఖ ఒక టిఎమ్‌సి కి రూ. 5 కోట్లు ఖర్చుతో ఎక్కువ ప్రాంతాలను అభివృద్ధి చేసి, ఎక్కువ రైతాంగాన్ని తృప్తి పరచే విధంగా ఉంటున్నాయి. అలాగే ప్రాధాన్యం మాత్రం ఈ రోజు ఏదైతే దాదాపు రూ. 3,722 కోట్లతో మేజర్ ఇరిగేషన్ మీడియం ఇరిగేషన్ కు పెట్టినపుడు కనీసం దానిలో 7 లేక 8 శాతం కూడా మైనర్ ఇరిగేషన్ శాఖకు కేటాయించడం కొంచెం అసంతృప్తిగా వుంది. ఎందుకంటే మైనర్ ఇరిగేషన్‌లో చాలా చోట్ల వరదలు వచ్చాయి. అక్కడ కంట్రోలు కావాలి. అంటే కంట్రోలు కావాలంటే మైనర్ ఇరిగేషన్‌లో ఉండే 11,205 చెరువులను కంట్రోలు చేసే సామర్థ్యం వుంది. ఈ రోజు రాష్ట్రంలో ఫ్లడ్ కంట్రోల్ కాకుండా టాస్క్‌లోకి తీసుకు వస్తే మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్‌కు తీసుకుంటే అన్నమయ్య ప్రాజెక్టు, బుగ్గవంక ప్రాజెక్టు గానీ తీసుకు వస్తే ఎకరానికి రూ. 41 వేల నుంచి రూ. 49 వేల వరకు ఖర్చు అయ్యే పరిస్థితి వుంది. అదే మైనర్ ఇరిగేషన్ కొంత తీసుకున్నట్లైతే, శ్రీకాకుళం జిల్లాలో ఉండే రేకులగడ్డ ప్రాంతంలో నుంచి దామోదర సాగర్ ఎస్టిమేషన్ తీసుకుంటే ఇది కేవలం ఎకరాకు రూ. 25 మాత్రమే మనం ఖర్చు పెట్టినా కూడా రైతాంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి చేయడానికి, ఎక్కువ ప్రదేశానికి ఇరిగేషన్ చేయడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒక గ్రామంలో మైనర్ ఇరిగేషన్‌కు ఒక చెరువు పెడితే

**అక్కడ భూగర్భజలాలే గాక త్రాగు నీరు, పశుపక్ష్యాదులకు కావలసినంత వసతి , అలాగే పర్యావరణ అభివృద్ధి కోసం ఉపయోగం వుంటుంది. ఇవి మైనర్ ఇరిగేషన్‌లోనే జరుగుతాయి. కాబట్టి దీని ప్రాధాన్యాన్ని గుర్తుపెట్టుకోవాలని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అలాగే మైనర్, మేజర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన వాటిలో రాయలసీమ ప్రాంతం వుంది. ముఖ్యంగా ఆ ప్రాంతం వెనుకబడి వుంది . రాయలసీమ నుంచి వచ్చిన వారే ప్రతిపక్ష నాయకులు, అలాగే ముఖ్యమంత్రి గారు కూడా. అయితే వాళ్లు ఇద్దరూ కూడా ఇక్కడ అసెంబ్లీలో కడప గురించి చెప్పాలంటే ప్రతిపక్షనాయకులు మొహమాటపడుతూ ఉన్నారు. అందువల్ల ఆయనా పెద్దగా పట్టించుకోరు. అసెంబ్లీలో అడగడానికి రాష్ట్ర స్థాయిలో వున్నాను కాబట్టి జిల్లా స్థాయివి అడిగితే ఎలా అని ఆయన అనుకుని వుండవచ్చు. అలాగే రాయలసీమకు చెందిన ముఖ్యమంత్రి గారు కూడా మొహమాటంగా దానిని గురించి మాట్లాడరు. వారికి కూడా మొహమాటంగా వుంది. నేను విమర్శించడం కాదు. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి. రాయలసీమ ఇంకా వెనుకబడి వుంది. రాయలసీమ రాళ్లసీమ. అక్కడ రాళ్లేగానీ, రాళ్లు చేసే వాళ్లూ, రాళ్ల ఉత్పత్తి చేసే వారు అభివృద్ధి చెందారు తప్ప , ఇంకా నూటికి 90 శాతం పైబడా ప్రజలు కడు కరువుతో దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు.**

సా.4.10

నూటికి 90కి పైగా కడుదరిద్రంతో సేద్యపు నీరు లేకుండా అనుభవిస్తున్నారు. రాగిసంకటి కావాలంటే రాయలసీమలో దొరుకుతుందని నానుడి. అంటే వరి పండదని రాగి, జొన్న, సజ్జ మాత్రమే పండుతాయి. ఈ విషయాన్ని 1984-85లో స్వయంగా ఆ నాటి ముఖ్యమంత్రిగారు మా నాయకుడు ఎన్.టి. రామారావుగారు పులివెందల పర్యటించే సందర్భంలోనే తెలియచేశారు. తెల్ల అన్నం కావాలంటే ఆ గ్రామంలో పనిచేసే టీచరు దగ్గరకు పోయి ఆ గ్రామ రైతులు తనకి బాగాలేని రోజో, జ్వరం వచ్చిన రోజో పత్యానికి కావలసినటువంటి అన్నాన్ని తెప్పించుకొనే పరిస్థితులు ఒకసారి గుర్తు చేసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఆ నాడు ఎన్.టి. రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడంవల్ల దాదాపు 68 శాతం ఎక్కువగా పేదరికంలో ఉన్నటువంటి వాళ్లు గుర్తు చేసుకున్నారు. ఆయన వేసిన పునాది రాళ్లలో తెలుగుగంగా ప్రాజెక్టు ఒకటి. ఎంతో ప్రాముఖ్యత అయినది. 1984 సంవత్సరంలో మీ అందరికి తెలుసు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం .జి. రామచంద్రన్‌గారు, ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఎన్.టి. రామారావుగారు, ఇద్దరు పవిత్రమైన యాత్రాస్థలం అయినటువంటి వీరబ్రహ్మేంద్రస్వామి జలాశయానికి శంఖుస్థాపన చేయడం తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ సమక్షంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం .జి. రామచంద్రన్‌గారు, ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారికి , మొదటిసారి 30 కోట్ల రూపాయల చెక్ ఇందిరాగాంధీ సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఆ రోజున 600 కోట్ల రూపాయలతో అంచనాలతో మొదలైన తెలుగుగంగ ప్రాజెక్టు ఈ రోజు 1560 కోట్ల రూపాయలకు చేరుకొంది. ఈ రోజువరకు 1400, 1500 కోట్ల రూపాయలు జీతాలకు, మిగతా పనులకు ఖర్చు పెట్టినా కొంతవరకు అభివృద్ధి కాలేదు. రాయలసీమ ప్రజలు తెలుగుగంగ ప్రాజెక్టు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు రాయలసీమపైన తెలుగుగంగ ప్రవాహం పారి రైతులయొక్క కన్నీళ్లు తుడుస్తుందా అని ఆతురతతో ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఈ బడ్జెటులో 100 కోట్ల రూపాయలు కేటాయించారు. కడప జిల్లాలో 25 కోట్ల రూపాయలకు కేటాయించడం జరిగిందని తెలుస్తావుంది. దీంట్లో 6 కోట్ల రూపాయల ల్యాండ్ ఎక్విజిషన్‌కు పోతే , 5 కోట్ల రూపాయలు జీతబత్యాలకు పోతే మిగిలిన 25, 26 కోట్ల రూపాయలతో ఎంత పని జరుగుతుందని చెప్పి తమరి ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈ తెలుగుగంగ ప్రాజెక్టుకు మరికొన్ని నిధుల కేటాయించి వీరబ్రమ్మహేంద్రస్వామి జలాశంలోకి నీరు చేరేటట్లు చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఈ నాడు సోమశిల ప్రాజెక్టు పెద్ద బర్నింగ్ ప్రాబ్లమ్ అయిపోయింది. మూడు నదుల అనుసందానం వల్ల నాలుగు మండలాలు

సస్యశ్యామలమౌతాయి. ఈ ప్రాంతం అంతా మునక ప్రాంతంలో పెట్టి సోమశిల ప్రాజెక్టును తీసుకున్నారు చాలా సంతోషం . ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ లేకుండా ఉంటే, ప్రభుత్వం పెట్టేటటువంటి వేలాది కోట్ల రూపాయలతో , ప్రాజెక్టులన్నీ కూడా పూర్తై, రైతాంగానికి మంచి ఊరట నిచ్చే విధంగా వాళ్లకి ఉపయోగపడేది. అందుకనే ల్యాండ్ అక్విజిషన్ దయ్యం అనుకోవాలనో ఏమనుకోవాలనో అర్థం కాక సతమతం అవుతున్నారు. రైతులను, ప్రభుత్వాన్ని ఇబ్బందులు పట్టి పీడిస్తుంది. 78 టిఎంసిల సామర్థ్యంతో పూర్తి అయినది. పూర్తి ఇల్లు కట్టుకొని ఇంట్లో చేరకుండా ఏ విధంగా వృధాగా పెట్టుబడిదారుడు ఇబ్బంది పడుతున్నాడో సోమశిల ప్రాజెక్టుకి 78 టిఎంసి కెపాసిటి ఉంచుకొని 5,6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసుకున్నాము. కేవలం 310 ఎఫ్ఆర్ఎల్ వరకు నీటిని ఏర్పాటు చేసుకొని మిగిలిన నీటిని మనం సముద్రం పాలు చేసుకొనే పరిస్థితి వుంది. ఇంతవరకు 60,80 గ్రామాల్లో పేమెంటు కూడా ఇవ్వడం జరిగింది. 32 గ్రామాల్లో అతి పేద వాళ్లు 11 దళిత వాడలోని దళితులు అందరు వచ్చి మంత్రిగారి పరిరక్షణలో అక్కడ వీరబ్రహ్మేంద్రస్వామి రిజర్వాయర్ గెస్టు హౌస్‌లో కలసి వాళ్లయొక్క బాధలను చెప్పుకున్నారు. దీని విషయంలో బోగస్ స్ట్రక్చర్సు అని పేపర్లో వస్తున్నాయి, సెంటిమెంటు మనందరికి తెలుసు. పుట్టిన ప్రదేశాన్ని తల్లిదండ్రుల చిరాస్థులను కల్గిన భూములను ఎంతో మంది రైతాంగం ఆ గ్రామాలను వదలి బోలె, బొచ్చె పెట్టుకొని సుదీర ప్రాంతాలకు వెళ్లిపోయే పరిస్థితులు ఉన్నాయి. జాప్యం చేయడం, వారిని ఎన్నో రకాలుగా అడ్డగించడం, ఆటంకాలు చేయడం ఎవరైనా సబబుకాదు. ఒక్క టిఎంసివల్ల 10 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చి మిగిలినటువంటి నీటిని సోమశిల ప్రాజెక్టులో నిలుపుకొంటే నెల్లూరు జిల్లా ఇంకా సమతల్యంగా సస్యశ్యామలంగా వుంటుంది. ప్రభుత్వం డైలమాలో లేకుండా రైతుసోదరలకు, బడుగు బలహీన వర్గాల వారికి ఎక్కువగా నా నియోజకవర్గంలో 60 శాతం దళితులకు ఇంతవరకు గ్రామాల్లో నష్ట పరిహారం రాలేదు. దీనిని జిల్లా కలెక్టరుకు ఇస్తారా? స్పెషల్ కలెక్టరుకు ఇస్తారా? ఎవరి ద్వారా తీసుకుంటారో అది మాత్రం మీకే వదిలి వేస్తున్నాను, పరిష్కార మార్గం కావాలి. పరిష్కార మార్గం చేయగల్గినప్పుడే నిజం అయిన సోమశిల ప్రాజెక్టు పూర్తి అవుతుంది. నెల్లూరు వాళ్ల యొక్క కలలు నిజమవుతాయి. మద్రాసు వాళ్లకు మంచి నీరుపోయే పరిస్థితి వుంటుంది. ఇంత ప్రాధాన్యతగల విషయాలను ఉపయోగించుకోవాలని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. గాలేరు నగరి కూడా ఆ మహనుబావుడు ఎన్.టి. రామారావు శంఖుస్థాపన చేసి తెలుగుదేశం ప్రభుత్వానికి రాయలసీమ ప్రజలు మర్చిపోలేని విధంగా అందరియొక్క గుండెల్లో నిల్చుకొని పొయారు. ఆయన ఆశయాలుగా ఉన్న గాలేరు నగరి మూడు ప్లాన్లు అన్నారు. శివరామకృష్ణరావుగారు వేసిన ప్రణాళిక ప్రకారం ఒకటి, ఇంకా అనేక రకాలుగా వున్నాయి, రాయలసీమ ప్రజలలో అనుమాలు రేకెత్తిస్తున్నాయి మొన్నమొన్నటివరకు, మా సోదరుడు మైసూరారెడ్డిగారు నియోజకవర్గంలో గండికోట రిజర్వాయర్‌కు శంఖుస్థాపన చేశారు. అట్లాగే అది లిమిట్ అవుతుందా లేక ఇంతకుముందే శివరామకృష్ణరావు అన్నీ జలాశాయల్లో బాలాజీసాగర్, సర్వరాయసాగర్, శ్రీనివాససాగర్, పద్మావతిసాగర్, తిరుపతి కళ్యాణి డామ్ వరకు తెచ్చిన యాక్షన్ ప్లాన్ వుంది. ఇది ఒకటవ భాగమా, రెండవ భాగమా చెప్పాలి ఈ రాష్ట్ర బడ్జెటులో కూడా ల్యాండ్ ఎక్విజిషన్, గాలేరు-నగిరికి అతి తక్కువగాబడ్జెటు కేటాయించారు. ఇవి దృష్టిలో పెట్టుకొని రాయలసీమ రైతులను ఆదుకొనేందుకు అత్యధికంగా బడ్జెటు కేటాయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాయలసీమ ప్రజలయొక్క మనోభావాలను దెబ్బతీయకుండా చూడాలి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు కూడా రాయలసీమ మీద మంచి ప్రేమ, అభిమానాన్ని చూపిస్తుంది అనుకునేలా అనుసరిస్తారని కోరుకుంటున్నాను. కొన్ని చోట్ల నాయకులు ప్రాజెక్టులకి శంఖుస్థాపన చేశారు మీ అందరి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

సా.4.20

తెలుగుదేశం సి.ఎం.గారు ఎస్యూరెన్స్ ఇచ్చిన వాటన్నింటివద్ద ఒక చెట్టు దిగ్విజయంగా నాటారు. 1961లో ఫిబ్రవరి 22వ తేదీనాడు దామోదరం సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు గౌరవ మంత్రులు అల్లూరి సత్యనారాయణరాజుగారు నీటిపారుదల మరియు విద్యుత్‌శాఖామంత్రిగా ఉన్నారు. వారు బాదనగడ్డ ఆనకట్ట అనే ఈనాటి అన్నమయ్య ప్రాజెక్ట్‌కు అప్పట్లో బాదనగడ్డ గ్రామంలో శంఖుస్థాపన చేశారు. తిరిగి 1977-78లో ఏప్రెల్ 24వ తేదీన జలగం

వెంగళరావుగారు ఈ పేరును మార్చి దానికి 2 కిలోమీటర్ల పైభాగాన చెయ్యేరు ప్రాజెక్ట్‌గా శంఖుస్థాపన చేశారు. 1977-78 అయినది 1995-96లో గౌరవ ముఖ్యమంత్రిగారియొక్క ఆశీస్సులతో సుమారు రూ.70 కోట్లు ఒక్క సంవత్సరమే ఏర్పాటుచేసుకుని, అన్నమయ్య ప్రాజెక్ట్‌గా పేరు మర్చుకుని, ఆ ప్రాజెక్ట్‌ను సఫలీకృతం చేసుకుని ఈనాడు 25,000 ఎకరాలకు నీరందించే కార్యక్రమం చేపట్టటం జరిగింది. నాకు తెలియక అడుగుతున్నాను. ఈ విషయంలో గతంలో వేసిన శిలాఫలకాలవద్ద ఎవరు చెట్లు నాటాలని ప్రశ్నిస్తున్నాను. ఏదో నాటటం అనేది కాకుండా మంచి అభివృద్ధి పథకాలు చేసుకోవాలి.

మైనర్ ఇరిగేషన్ విషయంలో మీ అందరి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచాను. ఇరిగేషన్ బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు ఖర్చుకాలేదని అంటున్నారు. ఇన్‌వెస్టిగేషన్ విషయంలో కూడా కొన్ని జిల్లాల్లో జీపు లేదని, కొన్నిచోట్ల స్టాఫ్ లేరని ఇబ్బందులుపడుతున్నారు. ఇంజనీర్లను నియామకం చేసుకుని ఇన్‌వెస్టిగేషన్‌పై ఎక్కువగా ప్రయత్నిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. మొన్న 7వ జన్మభూమిలో ఒంటిమెట్ట ఎత్తిపోతల పథకాన్ని మంత్రిగారిద్వారా ఏర్పాటుచేసుకున్నాము. పనిచేసేదాంట్లో కొన్నిచోట్ల పొరపాట్లు జరుగుతున్నాయి. పనులు చేసినవాటికి బిల్లులు చెల్లించటంలేదు. జన్మభూమి అనే ఒక మహత్తరమైన కాన్‌సెప్ట్‌లో వాటిని తీసుకున్నాము. ఈనాడు రూ.1.84 కోట్ల పని అయినది. 30% కాంపోనెంట్ క్రింద ఇవ్వవలసిన సుమారు రూ.1.20 లక్షల బిల్లు ఈనాడు పెండింగ్‌లో ఉన్నది. ఆయకట్టుదారులు కూడా ఇబ్బందులుపడుతున్నారు. ఆ విషయం మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 2001 అక్టోబర్ 15, 16, 17 తేదీలలో రాయలసీమలోని కడప జిల్లాలో కనీవినీ ఎరుగని వరదలు వచ్చాయి. 650 మిల్లీమీటర్ల వర్షం ఈ మూడు రోజులలో పడింది. అన్నమయ్యసాగర్ వరద గేట్లు తెరచినదానివల్ల 25,000 క్యూసెక్కులు, బుగ్గవంక గేట్లు తెరచినదానివల్ల 32,000 క్యూసెక్కుల నీరు వచ్చినందున ఆ పరీవాహకప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాలను ఖాళీచేయించటం జరిగింది. కొన్ని గ్రామాల్లో గట్లు తెగిపోయాయి. ఇంకా పునరావాస కార్యక్రమాలు కొంతవరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌గారు స్వయంగా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి దాఖలుపరిచారు. బ్రిటీష్‌వారి కాలంలో నిర్మించిన చెరువు గట్లు తెగినందున వాటిని ఆనుకుని ఉన్న దళితవాడల్లో నివాసం ఉంటున్నవారి ఇళ్లలోకి నీరు చొచ్చుకునిపోయింది. వాటి పునరుద్ధరణ కోసం వెంటనే ఏర్పాట్లుచేయాలి. కొన్నిచోట్ల ప్రాజెక్ట్‌లు కట్టటంలొ కొన్ని పొరపాట్లు దొర్లుతున్నాయి. లోయర్ రైపేరియన్స్ రైట్స్ కూడా కాపాడాలనే పద్ధతి కూడా ఈరోజు తీసుకురావాలి. ఇప్పుడు మా అన్నమయ్య ప్రాజెక్ట్ తీసుకుంటే క్రింద 20,000 ఎకరాల ఊటకాలువతో వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కట్టినందువల్ల కొన్ని చోట్ల నష్టం కూడా జరుగుతోంది. స్లూయిజ్‌లు, రివెట్ల్స్ లేనందువల్ల కూడా కొంత నష్టం జరగవచ్చు. ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దటానికి అన్నిచోట్ల భూగర్భజలాలను అభివృద్ధిచేయాలి. సువర్ణముఖి మీద ఈనాడు నిర్మించారు. చాలా చక్కగా పనిచేస్తున్నాయి. అటువంటివి చేయటంవల్ల క్రిందవారికి కూడా ఇబ్బంది ఉండదు. నదీపరీవాహక ప్రాంతాల్లో శాండ్‌కాస్ట్ రివర్స్ ఉన్నాయి. ఆ ప్రాంతాల్లో ఉన్న భూగర్భజలాలను అభివృద్ధిచేస్తే లక్షలాదిమందికి త్రాగునీటికి ఉపయోగపడతాయని మీకు తెలియచేస్తున్నాను.

ఆర్ అండ్ బి శాఖగురించి కొన్ని విషయాలు చెప్పదలచాను. పాతకాలంలో జీపుల్లో ప్రయాణించేవారు. రక్తకన్నీరు నాగభూషణంగారని మీరు వినే ఉంటారు. ఈనాడు మనవద్దనుండి తమిళనాడుకు వెహికిల్‌లో వెళితే బోర్డర్ వస్తూనే నిద్రలో ఉన్న మనిషి ఉలిక్కిపడి లేచి నుదురుకు తగిలిన దెబ్బ చూసుకుని 'ఓహో తమిళనాడు వచ్చిందా' అని అనుకునే పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో రోడ్ల విధానాన్ని అభివృద్ధిచేశారు. ఇంతకుముందు రివర్స్‌లో ఉండేది. ఆంధ్రరాష్ట్రం దాటగానే అవి మన రాష్ట్రం రోడ్లు అవునో, కాదో గుర్తుపట్టే పరిస్థితి వచ్చింది. ఎక్స్‌ప్రెస్ హైవేస్ వచ్చాయి. రాయలసీమనుండి అరక్కోణం రోడ్డులో లక్షలాది వెహికిల్స్ వెళుతున్నాయి. మైసూరారెడ్డిగారికి కూడా తెలుసు. సిమెంట్ లారీలు కూడా వెళుతున్నాయి. మద్రాసుకుగాని, తిరువూరుకుగాని, బళ్లారికిగాని ఈరోజు మంచి రోడ్లు పడ్డాయి. తెలంగాణాలో ఉండే 75% మంది ప్రయాణికులు ఈనాడు ఈ రోడ్ల మీద తక్కువ సమయంలో తిరుపతికి చేరే పరిస్థితి వచ్చింది.

గౌరవ మంత్రివర్యులు మొన్ననే మా నియోజకవర్గం వచ్చారు. వరదల్లో దెబ్బతిన్న ప్రాంతాన్ని చూపించాము. ఆయన కూడా చూశారు. రోడ్డు బాగానే ఉంది, బ్రిడ్జ్ పోయింది. ఆయనకు విన్నవించుకున్నాము, ఆయన కూడా స్పందించారు. ఆర్ అండ్ బిలో కొన్ని సమస్యలు ఉన్నాయి. కొన్ని మేజర్ టౌన్స్‌లో ఇంటర్నల్ డ్రెయిన్స్, రోడ్స్ విషయమై కొన్ని సమస్యలు ఉన్నాయి. పంచాయితీరాజ్‌వారు ఇంటర్నల్ డ్రెయిన్స్, రోడ్స్ మాత్రమే మేము చేస్తాము, ఆర్ అండ్ బి రోడ్లు మేము చేయమనే పరిస్థితి వచ్చింది. అటువంటి కొన్ని డ్రెయిన్స్ ఉన్నాయి. మెయిన్ డ్రెయిన్స్ ఆర్ అండ్ బి వారు చేయాలి, మేము ఇంటర్నల్ డ్రెయిన్స్ చేస్తామని ఇబ్బందులుపెడుతున్నారు. దానికి గౌరవమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. తాళ్లపాక అన్నమయ్యగ్రామంలో మురికినీరు ప్రవహించే సదుపాయమే లేదు. అది ఆర్ అండ్ బి రోడ్డు. ముఖ్యమంత్రిగారు స్వయంగా పరిశీలించారు. ఆ గ్రామంలో డ్రెయిన్స్, రోడ్లు మంజూరుచేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు): అధ్యక్షా, ఈనాడు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పోర్ట్స్ డిమాండ్స్‌పై మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నదీరాష్ట్రంగా పేరుగాంచిన ఆంధ్రరాష్ట్రంలో ఎన్నో నదీపరీవాహక ప్రాంతాలు ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. ఇవన్నీ ఉన్నప్పటికీ అత్యంత దారుణమైన కరువు పరిస్థితిని మన రాష్ట్రం ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులు రావటానికి కేవలం ఏ ఒక్కరో కారణమని నేను మాట్లాడటంలేదు. నదీపరీవాహకప్రాంతాల్లో నదీజలాలను సక్రమమైన రీతిలో ఒక పథకం ప్రకారం ఉపయోగించుకున్నట్లయితే మన రాష్ట్రం ఇటువంటి దుర్భిక్ష పరిస్థితికి వచ్చి ఉండేది కాదనే భావన నాకు ఉన్నది. నదీ రాష్ట్రంగా పేరుగాంచిన ఆంధ్రరాష్ట్రంలో ఈనాడు మనకు ఉన్నటువంటి జలవనరులను చూస్తే గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార మొదలగు నదులద్వారా 2,746 టి.ఎం.సి.ల నీటి ఎవైలబిలిటి మనకు ఉంటే ఈనాడు 1800 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే మనం వాడుకుంటున్నాము. 946 టి.ఎం.సి.ల నీటిని ఈనాడు మనం ఉపయోగించుకోవటానికి అవకాశం ఉన్నప్పటికీ ఉపయోగించుకోలేకపోతున్నాము. దానికి ప్రధానమైన అడ్డంకి నిధుల కొరతేనని నేను విశ్వసిస్తున్నాను. ప్రస్తుతం అదీ మన ముందున్న సమస్య. మనం సరైన ఆలోచనా విధానంతో సక్రమమైన నీటి విధానం అమలుచేసుకున్నట్లయితే ఆంధ్రప్రదేశ్‌కు ఈ పరిస్థితులనుండి గట్టెక్కడానికి పెద్దగా ఇబ్బందిపడవలసిన అవసరంలేదు.

గత కొన్ని సంవత్సరాలుగా పడుతున్న వర్షపాతాన్ని ఈసందర్భంగా గమనించవలసిన అవసరమున్నది. నైరుతి ఋతుపవనాలద్వారా 624 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదుకావలసి ఉండగా కేవలం 417 మిల్లీమీటర్ల వర్షపాతమే గత సంవత్సరం మన రాష్ట్రంలో నమోదైనది. –33% తక్కువ వర్షపాతం నమోదైనది. ఈశాన్య ఋతుపవనాలద్వారా 224.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావలసి ఉండగా మనకు ఈనాడు నమోదైన వర్షపాతం 156 మిల్లీమీటర్లు మాత్రమే. అంటే –31% వర్షపాతం తక్కువగా నమోదైనది. నెల్లూరు జిల్లాకు సంబంధించి పరిశీలిస్తే 992 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావలసి ఉండగా కేవలం 776 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైనది. –26% నెల్లూరు జిల్లాలో తక్కువగా వర్షపాతం నమోదైనదని చెప్పటానికి బాధపడుతున్నాను.

సా.4.30

ఈ విధంగా వున్న పరిస్థితిలో సాగునీటి వినియోగంలో గడచిన సంవత్సరాలలో ఎంత నిర్లక్ష్యం వహించారో చెప్పడానికి సందేహం అక్కర లేదు . బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తున్నాము . మేజర్ ఇరిగేషన్‌లో 3 లక్షల 75 వేలు ఆయకట్టును కొత్తగా అభివృద్ధిలోకి తేవాలి . అందుకు దాదాపు రు. 804 కోట్లు కేటాయించడం జరిగింది . ఈనాడు ఇది మన బడ్జెట్ ప్రతిపాదనలో వుంది . 15 లక్షల ఎకరాలు ఆయకట్టు తేవడానికి మీరు నిధులను కేటాయిపు చేసి , సాగునీరు అందిస్తామని చెప్పారు . కాని ఆ కేటాయింపులు 3 లక్షల 75 ఎకరాలకు మాత్రమే సరిపోతుంది . ఈనాడు శ్రీరామ్‌సాగర్

స్టేజి వన్, ఎస్ఆర్బిసి, నాగార్జునసాగర్, తెలుగుగంగ, సోమశిల ఇలాంటి ప్రాజెక్టులకు ఏమాత్రం కూడా పొంతన లేని అంకెలతో 3 లక్షల 75 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామంటున్నారు. గత పంచవర్ష ప్రాణికలో చూస్తే, మొదటి నుంచి ఈనాటికి, 9వ పంచవర్ష ప్రణాళికలో చూస్తే, 51.537 లక్షల హెక్టార్ల భూమికి మీరు సాగునీరు అందించడానికి ప్రతిపాదించారు . 6వ ప్లాను వరకు చాలా బాగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిధులను వెచ్చించడం జరిగింది . 7వ ప్లాను , 8వ ప్లాను వచ్చేటప్పటికి చాలావరకు ఈ వ్యవసాయ భూమిని అభివృద్ధి చేయడం తగ్గిపోయింది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు . ఎనగ్జరు 7-1లో ఎకనమక్ సర్వేలో ఇవ్వడం జరిగింది . 51 లక్ష లు హెక్టార్లు లో , 5.7 లక్షలు హెక్టార్లు అభివృద్ధి చేశామనుకుంటె, ఈ మధ్య కాలంలో మనం అభివృద్ధి చేసింది కేవలం 4.54 లక్షల హెక్టార్లు మాత్రమే . అంటె, 51 లక్షలలో సాధించిన అభివృద్ధి కేవలం 4.54హెక్టార్లు అంటె, ఏమాత్రం అభివృద్ధి సాధించాము అధ్యక్షా . గత 20 సంవత్సరాల నుంచి అధికారంలో వున్న మీరు ఏవిధంగా దీనిని అభివృద్ధి అనుకోవాలా, మీరు ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం వుంది . ఈవిధంగా మీరు ఇచ్చిన గణాంకాలలో ఇంత తేడా వుంటే, ఈనాడు 3 లక్షల 75 వేల ఎకరాలకు నీరు అందించే పథకం రూపొందించి, రు . 804 కోట్లు కేటాయించడం అంటె, మీ లక్ష్యాన్ని సాధించడానికి ఈ కేటాయింపులు సరిపోతాయా ఒకసారి ఆలోచన చేసుకోవాలి . చాలా ప్రాజెక్టుల గురించి, అన్ని పక్షాల శాసనసభ్యులు, చాలా మంది సోదర సభ్యులు మాట్లాడడం జరిగింది . చర్వితచరణం కాకుండా ఉదాహరణకు మాత్రం రెండు చెబుతాను . ఎస్ఆర్బిసికి సంబంధించి రు.1970 కోట్లు ఖర్చు చేయాల్సి వుంటే, ఈనాడు రు.1098 కోట్లు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం రు.139 కోట్లు మాత్రమే పెట్టింది . అందులో భూసేకరణకు, సిబ్బంధి జీతభత్యాలకు, ప్రపంచబ్యాంకు వడ్డీకి పోయిన తరువాత ఎస్ఆర్బిసి పనులకు కేటాయించింది మాత్రం కేవలం 80 కోట్లు వుంటే, అందులో కోత లేకుండా పని చేస్తే , దానిని పూర్తి చేయడానికి 10 సంవత్సరాల కాలం పడుతుంది . ఎస్ఎల్బిసి, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఇటువంటి పరిస్థితిలో ఈ సంవత్సరంలో 40 వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఇవ్వడానికి రు. 80 కోట్లు కేటాయించడం జరిగింది . రు.80 కోట్లలో ఎస్టాబ్లిష్మెంటు ఖర్చులు వగైరా పోతే దీని మీద ఖర్చు చేసేది ఎంత? ఇంత తక్కువ నిధులతో ఏ విధంగా ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను . ఈనాడు అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ – నెల్లూరు,ప్రకాశం జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టుల గురించి ఒకసారి చూస్తే, 1996 నుంచి సోమశిల ప్రాజెక్టును ఎఐబిపి పథకం కింద తీసుకొచ్చారు . కొన్ని సంవత్సరాలు 1:1 అన్నారు . తరువాత 2:1 అన్నారు . నిధులు వచ్చాయి అన్నారు . ఆఖరుకు ఏ ప్రయత్నం చేయకపోయినా తయవాత కేంద్రప్రభుత్వం ఫాస్టు ట్రాక్ కింద సోమశిల ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది . కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తూవుంది . 2002-2003లో రు.130 కోట్లు ఖర్చు చేయాల్సి వుంటె 1996 నుంచి ఈ ప్రాజెక్టుకు మీరు రిపెడ్యూలు చేస్తూనే వున్నారు . నిర్లక్ష్యం చేస్తున్నారు తప్ప ఏమాత్రం కూడా ఒక్క అడుగు కూడా ముందుకు వేసిన పరిస్థితి లేదు . 38 టిఎంసిలు నుంచి 40 టిఎంసిలు పెంచే అవకాశం వుంది . లాండు ఎక్విజిషన్కు కెటాయింపులు జరగాలి . మా ప్రాంతంలో భూసేకరణ పూర్తి చేయండని అడుగుతుంటే, నిధులు ఇక్కడ కూడా వెచ్చించలేని పరిస్థితిలో వున్నారు . ఏ విధంగా సోమశిల ప్రాజెక్టును పూర్తి చేస్తారు . 2003 జూన్ మాసాంతానికి పూర్తి చేయడానికి మీరు ఏమి చేస్తారు? ఇప్పుడే మార్చి మాసంలో వున్నాం . 2 మాసాల్లో రు . 130 కోట్లు ఖర్చు చేసి, పూర్తి చేయాలి . ఇది వీలుపడుతుందాలని మనవిచేస్తున్నాను . సోమశిల ప్రాజెక్టులో అత్యంత ప్రధానమైన కాలువలు వున్నాయి . పెన్నార్, డెల్లా వుంది . కావలి కాలువ, ఉత్తర, దక్షిణ కాలువలు వున్నాయి . కాని ఇవన్ని సోమశిల ప్రాజెక్టు కింద వున్నాయి . 240 వేల ఎకరాలకు సోమశిల ప్రాజెక్టులో నెల్లూరు, పెన్నార్, డెల్టా వుంటె, ఒక్క ఉత్తర, దక్షిణ కాలువలు నుంచి దాదాపు కావలి లో 23 వేల ఎకరాలు, ఉత్తర, దక్షిణ కాలువల కింద 16 వేల ఎకరాలు వుంది . ఇప్పటికే అభివృద్ధి చేసింది 7 వేల ఎకరాలు ఇంకా మనం చేయాల్సింది 21 వేల ఎకరాలు వుంది . రబిలో డ్రై క్రాప్స్కు ఇవ్వవలసిన అవసరం వుంది . కావలి కింద 50 వేల ఎకరాలు సాగునీరు ఇవ్వవలసి వుంటె, ఇప్పటికే పూర్తి చేసింది 14 వేలు . ఇంకా 36 వేల కావలి కాలువ కింద ఇవ్వాలి . ఉత్తర,దక్షిణ కాలువల కింద 12 వెల ఎకరాలు చేసినా 25 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలి . కేవలం 5 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నారు . ఇంకా 20 వేల ఎకరాలకు ఇవ్వవలసిన అవసరం వుంది .

సా. 4.40

అదే విధంగా కనుపూరు కాలువ 44 వేల ఎకరాలకు ఐ.డి క్రాప్స్‌కు నీరు ఇవ్వవలసి ఉండగా, కనీసం ఇప్పటికి ఒక ఎకరానికి కూడా నీరు ఇచ్చిన పరిస్థితి లేదు. ఎ.ఐ.బి.పి కింద కనుపూరు కాలువకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చింది. కానీ దానిని ప్రారంభించే పరిస్థితులలో కొన్ని ఇబ్బందులున్నాయి. దాని గురించి తరువాత చెబుతాను. సోమశిల ప్రాజెక్టు ఉంటే, దానికి సంబంధించి ఒక విషయం చెప్పవలసిన అవసరం ఉంది. సోమశిల ప్రాజెక్టులో కర్టెన్ గ్రేజింగ్ అని డ్యామ్‌సేఫ్టీకి జరపాలి. గత మూడు సంవత్సరాల నుంచీ మేము అడుగుతున్నా పట్టించుకోలేదు. ఫాస్ట్ ట్రాక్ కింద తీసుకున్న సోమశిల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులున్నా, వాటిని ఖర్చు చెయ్యడానికి ఎందుకు వెనుకాడుతున్నారో చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ పెన్నా నది మీద నిర్మించే సోమశిల ప్రాజెక్టు, పెన్నా నది కృష్ణా, గోదావరి మాదిరిగా జీవనది కాదు. ఒకటి, రెండు రోజులు పడే వర్షాలతో వందల టి.ఎం.సిల నీరు సముద్రానికి వృథాగా పోతుంది. పెన్నా నది మీద సర్ ఆర్థర్ కాటన్ పెన్నార్ డెల్టా సిస్టమ్‌లో సంగం-నెల్లూరు ఆనకట్టను నిర్మించారు. సోమశిల ప్రాజెక్టు జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా తీసుకున్న ప్రాజెక్టు. ఆ తరువాత అది తెలుగుగంగలో అంతర్భాగం అయింది. పెన్నా నది కి చాలా ఉపనదులున్నాయి. జయమంగళి, కుందేరు, చెయ్యేరు, సకిలేరు వంటి ఉప నదులు పెన్నగా నెల్లూరుకు రావడం మొదలయింది. కానీ కర్నాటక ప్రభుత్వం ఉపనదుల మీద చెక్‌డ్యామ్‌లు, బ్యారేజిలు నిర్మిస్తూ పోతే, ఆందోళనగా మారే పరిస్థితి వస్తుంది. దీని గురించి కర్నాటక ప్రభుత్వంతో మనం చర్చించ వలసిన అవసరం ఉంది. గత వారం చూశాము. పాపాగ్ని మీద 50 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే బ్యారేజిని కడతామని కర్నాటక శాసన సభలో కర్నాటక ఇరిగేషన్ మంత్రి ప్రకటించారు. పాపాగ్ని పెన్నలో కలిసి, కడప నుంచి నెల్లూరు జిల్లాకు ఉపయోగంలోని వచ్చే కొద్ది నీరు నిలిపే ప్రయత్నం ఉంది. మనం దానిని పరిశీలించి, ఏ విధంగా వారికీ, మనకీ ఉపయోగించే విధంగా సరిచేసుకునే ఆలోచన చెయ్యాలని ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. పత్రికలలో వచ్చింది. సోమశిల ప్రాజెక్టు కింద మరొక అత్యంత ప్రధానమైన కాలువ ఉత్తరపు కాలువ. ఈ నాడు ఆత్మకూరు వద్ద గల బుగ్గేరు దాటి కనిగిరి, కొండాపురం మండలాల వరకూ దానిని పొడిగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. దాని మీద సర్వే ప్రకటించలేదు ప్రభుత్వం ఆలోచన ఏమిటో చెప్పే పరిస్థితి లేదు. ఉత్తరపు కాలువ పొడిగించే విషయంలో తప్పకుండా ప్రకటన ఇవ్వాలని కోరుతున్నాను. దక్షిణపు కాలువ పొదలకూరు, చేజెర్ల మండలాల మీదుగా నెల్లూరు వరకూ వచ్చే కాలువ పూర్తిగా ఎండిపోయింది. 24 వేల ఎకరాలకు సాగు నీరు ఇచ్చే కాలువ 4 వేల ఎకరాలకు కూడా ఇచ్చే పరిస్థితి లేకపోతే ఎప్పటికి ఈ దక్షిణపు కాలువ పూర్తి చేస్తారు? చెప్పవలసిన అవసరం ఉంది. సోమశిల ప్రాజెక్టుకి రు. 119 కోట్లతో మాసాంతానికి ఖర్చు చెయ్యాలి.దీనికి ప్రభుత్వం వారి యాక్షన్ ప్లాన్ ఏమిటి? నాకయితే, ఆ ప్రాంతంలో గల శాసన సభ్యుడిగా తెలిసింది, అక్కడ ఏ పనులూ లేవు. పనులే కనిపించడం లేదు. ఉత్తరపు కాలువ, దక్షిణపు కాలువల పని కనిపించడం లేదు. కడప ప్రాంతం లో ల్యాండ్ ఎక్విజిషన్ ఏ మాత్రం ఉందో అర్థం కావడం లేదు. ఈ విధంగా సోమశిల ప్రాజెక్టు వెనకబడుతూ ఉంటే, ఏ విధంగా ఈ ప్రాంతానికి న్యాయం చెయ్యగలము? తెలుగుగంగ ప్రాజెక్టు అత్యంత ప్రధానమైనది. మెట్ట ప్రాంతాలకు ఉపయోగించేది. నెల్లూరు జిల్లాలో ఉంది. నా నియోజక వర్గంలో కండలేరు రిజర్వాయరు ఉంది. దానికి బ్రాంచి కాలువ తీస్తే, మొత్తం కాలువ 9,300 ఎకరాలకు సాగునీరు ఇవ్వవలసి ఉంటే ప్రస్తుతం 1000 ఎకరాలకు కూడా అందించలేని పరిస్థితి ఉంది. 2-ఎ బ్రాంచ్ కెనాల్ 23,700 ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలి. ఈ యాక్షన్ ప్లాన్‌లో మూడు సంవత్సరాల తరువాత కూడా 476 ఎకరాలకు నీరు ఇస్తామని పెడితే, ఎప్పటికి బ్రాంచ్ కెనాల్స్‌ను పూర్తి చెయ్యాలని అనుకుంటున్నారు? 2-బి కెనాల్ 16,436 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే కాలువ.ఇంకా ప్రారంభ దశలోనే లేకపోతే ఎట్లా? రు. 1 కోటి కేటాయింపు చేస్తే, 2-బి కెనాల్ రాపూరు, సైదాపురం, మనుగోలు, పొదలకూరు మండలాలలో అదే విధంగా కండలేరు లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ 20,700 ఎకరాలకు సాగునీరు ఇచ్చే కాలువ. కండలేరులో 16 టి.ఎం.సిల నుంచి 30 టి.ఎం.సిలు నిలువ చేస్తామని మంత్రిగారు ప్రకటించారు. 30 టి.ఎం.సిలు రిజర్వాయరులో పెడితే, మెడ్రాస్‌కు కేవలం 7 టి.ఎం.సిలు ఈ సంవత్సరం ఇస్తే, మిగతా 23 టి.ఎం.సిలు ఎవరికి ఇవ్వాలని అనుకుంటున్నారు? బ్రాంచి కాలువలు పూర్తి చెయ్యకపోతే నిలువ చేసిన నీరు ఎవరికి ఉపయోగం ఉంటుంది? ఆ ప్రాంత రైతాంగానికి ఉపయోగించాలి అంటే 1వ బ్రాంచ్ కెనాల్, 2-ఎ, 2-బి కెనాల్స్‌కు రు. 10 కోట్లు కేటాయిస్తేనే పూర్తి చేసే అవకాశం

ఉంటుంది. లేకపోతే రాబోయే రెండు సంవత్సరాలలో కూడా నీలు కాని పరిస్థితి. కండలేరు లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు ఒక్క రూపాయి కూడా పెట్టకుండా ఉన్న పరిస్థితి ఉంటే, ఏ విధంగా 23 టి.ఎం.సిల నీరు ఎక్కడ ఖర్చు చెయ్యడానికి కండలేరులో నిలువ చేస్తున్నామనేది ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ కండలేరు రిజర్వాయరు, కె.ఆర్ లెఫ్ట్ కెనాల్, 2-బి బ్రాంచ్ కెనాల్‌అన్నీ చెప్పారు. ఇంకా ప్రధానమైన మెట్ట తాలూకాలకు, మెట్ట మండలాలయిన రాపూరు, డక్కిలి, వెంకటగిరి, ఏర్పేడు, తొండమనాడు, శ్రీ కాళహస్తి మండలాలలో, మూడు నియోజక వర్గాలయిన రాపూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తిలకు పనికి వచ్చిది సోమశిల-స్వర్ణముఖి కాలువ. ఇది అత్యంత ప్రధానమైనది. రెండు జిల్లాలలో, మూడు నియోజక వర్గాలలో, ఆరు మండలాలలో ప్రవహిస్తూ, 76 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు సాగు నీరు ఇవ్వడమే కాకుండా రెండున్నర లక్షల మంది జనాభాకు మంచినీరు అందించే ఈ కాలువ ఏ దశలో ఉంది? రెండు సంవత్సరాల క్రితం బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాము, సర్వే చేస్తున్నాము, మూడున్నర కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. ఏ దశలో ఉంది? ఈ సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టు రు. 240 కోట్లు అంచనా అన్నారు. ఈ సంవత్సరం బడ్జెటులో రు. 288 కోట్లు అంచనాగా పెట్టారు. అంకెలు సవరించారు, మిగతాదంతా అక్షరం మార్పు లేదు. అంకెలు మారుతున్నాయి తప్ప ఫలితాలు లేవు. సర్వే కావాలి. హైడ్రాలిక్ పర్టిక్యులర్స్ కావాలి.ఇంకా ప్రారంభం చెయ్యకపోతే,ర్య సోమశిల-స్వర్ణముఖి పని ఎప్పుడు మొదలు పెట్టి, పూర్తి చేస్తారో చెప్పాలి. ఈ సోమశిల-స్వర్ణముఖి ఆల్తూరుపాడు, ఎల్లంపల్లి వద్ద కానీ తొండమనాడు వద్ద కానీ మూడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు కట్టి, మంచి నీరు, సాగునీరుకు ఉపయోగించే ఈ కాలువకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్ చూస్తే కేవలం రు. 50 లక్షలే దీనికి కేటాయించారు. సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టకు రు. 288 కోట్లు ఎస్టిమేషన్ వేస్తే, ఈ సంవత్సరం రు. 50 లక్షలు కేటాయిస్తే, ఎప్పటికి అవుతుందో తెలియదు కనుక ప్రశ్నించవలసిన అవసరం తప్పనిసరిగా ఉంది. కాబట్టి దీనికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. పనులు పూర్తి చెయ్యాలి. రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో ఈ కాలువ పూర్తి చేసి, మెట్ట ప్రాంతాలయిన నెల్లూరు, రాపూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి మండలాలకు సాగునీరు, తాగునీరు అందించాలని, ఆ ప్రాంత ప్రజలకు మేలు చెయ్యాలని మనవి చేస్తున్నాను. పెన్నార్ డెల్టా సిస్టమ్ ఉంది. దీనిని చూస్తే, నెల్లూరు ఆనకట్ట నిర్మాణం చేసి 145 సంవత్సరాలు దాటింది. సంగం ఆనకట్ట నిర్మించి 116 సంవత్సరాలు దాటింది. 8 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం పెన్నలో పడేది -సర్ ఆర్థర్ కాటన్ గారు గోదావరి, కృష్ణా బ్యారేజిలతోపాటు, పెన్నార్‌డెల్టా సిస్టమ్ కూడా డెవలప్ చేసిన విషయం గుర్తు చేసుకోవాలి. గోదావరి మీద కట్టిన బ్యారేజ్ రిపైజ్ ,రీకన్‌స్ట్రక్షన్ చేశారు. చాలా సంతోషం. కృష్ణా బ్యారేజి రిపైజ్, రీకన్‌స్ట్రక్షన్ చేశారు. పునఃనిర్మాణం చేశారు. చాలా సంతోషం. ఆయకట్టును పెంచారు. కాదనం. పెన్నార్-డెల్టా, సంగం-నెల్లూరు ఆనకట్టుకు ఎందుకు పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టలేదు?

సా 4.50

గతంలో పెన్నారు డెల్టా రీమోడ్రనైజేషన్ డివిజన్‌లో నెల్లూరు వుండి, దానికి కావలసినటువంటి అంచనాలు తయారుచేస్తూ వుంటే, ఆ డివిజన్‌నే ఎత్తివేసిన సందర్భాలు వున్నాయి.

ఛైర్మన్ : రామనారాయణ రెడ్డి గారూ, క్లోజ్ చెయ్యండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అలాగే సర్, ఒక్క 10 నిముషాలు. ఈ విధంగా మళ్లీ ఈ పెన్నారు డెల్టా సిస్టమ్‌ను నెల్లూరు సంగం ఆనకట్టలు పునర్నిర్మాణం చేసే కార్యక్రమం అందరి ఆలోచనలో వుంది. సోదర శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిగారు నెల్లూరు నుంచి పాదయాత్ర కూడా ప్రారంభించారు. మధ్యలోనే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశానుసారం, వారు ఇచ్చినటువంటి హామీతో వారు పాదయాత్రను కూడా విరమించుకున్నారు. కాని ఇంతవరకు సంగం బ్యారేజి విషయం కాని, నెల్లూరు ఆనకట్ట విషయం కాని ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనలో ఎక్కడా లేకుంటే, సంగం, నెల్లూరు ఆనకట్టల పునర్నిర్మాణం ఏ విధంగా చేయబోతున్నారో ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా నెల్లూరు జిల్లా రైతాంగానికి సమాధానం

చెప్పుకోవలసిన అవసరం వుందని మాత్రం నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అదే విధంగా కణుపూరు కాలువ. ఇది సంగం ఆనకట్ట దగ్గర ప్రారంభమై దాదాపు 90 శాతం రాపూరు నియోజకవర్గంలో నెల్లూరు రూరల్, వెంకటాచలం, మనుబోలు మండలాలలో 88 కిలోమీటర్లు పోయే ఈ కాలువ 18,865 ఎకరాలకు సప్లిమెంటేషన్ చేస్తూ, 44 వేల ఎకరాలకు ఐ.డి. క్రాప్‌కు రెండవ ఫేజ్‌లో నీళ్లు యివ్వవలసినటువంటి ఈ ప్రాజెక్టు 35 సంవత్సరముల క్రింద ప్రారంభిస్తే, ఇప్పటికి కేవలం 17,000 ఎకరాలకే నీళ్లు అందిస్తున్నామంటే మిగతావాటికి ఏ విధంగా ఖర్చు చేయవలసి వుందనే ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కొమ్మలపూడి, మందుపూడి, బండేపల్లి, తిక్కనరప్పాడు బ్రాంచ్ కాలువలు సమృద్ధిగా వుండాలంటే వీటిని రిపేరు చెయ్యాలి. అందుకుగాను దాదాపు 28 కోట్ల రూపాయల అంచనాలతో, మీ శాఖలో వున్నటువంటి అధికారులు మీకు లెక్కలు, అంచనాలు తయారుచేసి ఇస్తే, ఈనాడు ఏ.ఐ.బి.పిలో మీరు 9 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ 9 కోట్ల రూపాయలతో కణుపూరు కాలువలో పనులు ప్రారంభించడానికి టెండర్లు పిలిచారు, కాని పనులు ప్రారంభించలేదు. ఆ టెండర్ల విషయం కూడా ఆఖరుకు చెప్పే వాటిలో చెబుతాను. వాటిలో వున్న లొసుగులను కూడా మీముందు చెప్పవలసిన అవసరం వుంది. నెల్లూరు జిల్లాలో అత్యంత ప్రధానమైనటువంటిది, మెట్ట ప్రాంతాలకు ఉపయోగపడేటటువంటిది వెలుగొండ ప్రాజెక్టు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ప్రాంతంలోను ఈ ప్రాజెక్టు అవసరం వుంది. నెల్లూరు జిల్లాలో తెలుగుగంగ, సోమశిలల వల్ల 10 నియోజక వర్గాలకు ఉపయోగపడేటటువంటి పరిస్థితి వున్నా, ఉదయగిరి నియోజకవర్గం మాత్రం ఏ పరిస్థితులలో కూడా ఈ ప్రాజెక్టులోకి రావడం లేదు. ఉదయగిరి నియోజకవర్గానికి ఈనాడు వున్న ఇమీడియట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు అయినటువంటి గండిపాలెం ప్రాజెక్టు మరియు వెలుగొండ ప్రాజెక్టులే శరణ్యం . గండిపాలెం ప్రాజెక్టు పూర్తి అయింది. గ్యాప్ ఆయకట్టు క్రింద ఇంకా రు.5 వేల కోట్లు యివ్వవలసివుంటే, మీరు కేవలం ఒక కోటి రూపాయలు కేటాయిస్తే, ఎప్పటికి ఈ గండిపాలెం ప్రాజెక్టులో వున్న గ్యాప్ ఆయకట్టును పూర్తిచేస్తారో చెప్పవలసిన అవసరం వుంది. దీనికి కనీసం మీరు రు.2,3 కోట్లు అధికంగా కేటాయింపులు చేసి, ఈ గ్యాప్ ఆయకట్టు క్రింద వున్న 5 వేల ఎకరాలకు సాగునీరు అందించండి అని నేను మనవి చేస్తున్నాను. దాదాపు 15 లక్షల ప్రజలకు దాహార్తిని తీర్చి 29 మండలాలలో 4.38 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే వెలుగొండ ప్రాజెక్టు 1,664 కోట్ల రూపాయలతో ఎస్టిమేట్ చేయడం జరిగింది. గత సంవత్సరము 5 కోట్ల రూపాయలు కేటాయించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరము కూడా 5 కోట్ల రూపాయలు కేటాయించారు. ఖర్చు చేస్తారో, లేదో నమ్మకం లేదు. మెట్ట ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంత నియోజకవర్గాలకు ఏవిధంగా మీరు సహాయం చేయబోతున్నారు? దీనికి 18 కిలోమీటర్ల టన్నెల్ తీసుకోవలసిన అవసరం వుంది. వెలుగొండ ప్రాజెక్టు విషయంలో మీయొక్క పూర్తి ఆలోచన చెప్పవలసిన అవసరం వుంది. మైనర్ ఇర్రిగేషన్‌కి సంబంధించి, 2001 అక్టోబరు మాసంలో నెల్లూరు జిల్లాలో భారీ వరదలు వచ్చినప్పుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, సీనియర్ మంత్రులందరూ ఈ జిల్లాలో కాంప్‌లు వేసి పర్యటనలు చేశారు. వారిలో మైనర్ ఇర్రిగేషన్ శాఖామాత్యులు కూడా దాదాపు 15 రోజులు జిల్లాలోనే వుండి, దెబ్బతిన్న ప్రాంతాలన్నిటినీ పరిశీలించి, రైతాంగానికి అండగా నిలవడం జరిగింది. ఈ జిల్లాలో వున్నటువంటి తెగిపోయిన చెరువులు, ఆనకట్టలు అన్నింటినీ పునరుద్దరిస్తారని అప్పుడు మేము అనుకున్నాము. వెంటనే నిధులు వచ్చి, వరద పరిస్థితి నుంచి మా రైతాంగానికి ఊరట కలుగుతుందని ఆశించాము. ముఖ్యమంత్రిగారు కూడా మా నియోజకవర్గానికి వచ్చి, తెగిపోయిన ఆనకట్టల దగ్గరే హెలికాప్టర్ దిగి, వీటన్నింటినీ పునరుద్దరించండని అధికారులకు చెప్పడం జరిగింది. పోయిన సమావేశాలలో ఈ పరిస్థితిని గురించి చెప్పినప్పుడు, ముఖ్యమంత్రిగారు 23 కోట్ల రూపాయలు నెల్లూరు జిల్లాకు ఎఫ్.డి.ఆర్. గ్రాంట్‌ను యివ్వడం జరిగింది. 217 చెరువులు చేపట్టడానికి అనుమతించారు. 72 చెరువులకు అనుమతి యివ్వవలసిన అవసరం వుంది. అందుకు అదనంగా 3 కోట్లరూపాయలు అవుతాయని, ఇదే సభలో నేను ఇక్కడినుండే కోరితే అప్పటికప్పుడు రు.3 కోట్లు యిస్తున్నాను, 72 చెరువులకు అవసరమైన మేరకు ఖర్చు చేయండని మంత్రిగారికి చెప్పడం జరిగింది.

చైర్మన్ : ప్లీజ్, కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : క్లోజ్ చేస్తున్నాను. 2 సంవత్సరములు దాటింది. ఈ రోజుకు నీటి ఆమోదానికి సంబంధించి ఇర్రిగేషన్ కార్యదర్శి కార్యాలయానికి రావడం లేదు. నేను స్వయంగా మంత్రిగారిని, ఇర్రిగేషన్ సెక్రటరీని, చీఫ్ ఇంజనీరుని కలిశాం . మాకు మాత్రం మోక్షం లేదా? మంత్రిగారికి జాబులు రాశాం . జిల్లా కలెక్టరుగారిని కలిసి, ముఖ్యమంత్రిగారు సందర్శించి చెప్పినటువంటి ఆనకట్టలను పునరుద్దరించడానికి మీరు చేసినటువంటి కార్యక్రమం ఏమిటని అడిగితే, మాకు లిస్ట్‌లు యివ్వండి అన్నారు. 3 సార్లు రిప్రెజెంటేషన్లు యిచ్చాం . మీ ఉత్తరం మాకు అందింది. దీనికి సరైనటువంటి జవాబు మేము యిస్తున్నాం అనే రిప్లయ్ తప్ప ఇంతవరకు నా నియోజకవర్గం, రాపూరు మండలంలో 3 ఆనకట్టలు తెగిపోతే ఒక్క ఆనకట్టకు కూడా మీరు ప్రతిపాదనలు తీసుకోకపోతే, ఏ విధంగా ఆ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా మీరు రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారని అడగవలసిన అవసరం వుంది. అందుకనే అధ్యక్షా, ఈ సందర్భంగా మైనర్ ఇర్రిగేషన్ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, అందుకేనేమో ఆర్ అండ్ బి మంత్రిగారు, ఆయన సబ్జెక్టు ఏమైనా అడుగుతానని ముందే క్లోజ్ చెయ్యమంటున్నారు. ఇప్పటికైనా నెల్లూరు జిల్లా నుంచి మేము యిచ్చిన రిప్రెజెంటేషన్‌ను మైనర్ ఇర్రిగేషన్ మంత్రిగారిని చూడమని మనవి చేస్తున్నాను. ఈ 72 చెరువులలో మీరు 2,3 సార్లు ఇన్‌స్పెక్షన్ చేయించి, పునరుద్ధరణ చేయాలన్నారు. రాపూరు నియోజకవర్గంలోని ఆనకట్టలన్నిటిని పునరుద్ధరణ చేయాలని రిపోర్టు ఇచ్చారు. కాని ఇంతవరకు మీ సెక్రటరీగారు ఆలోచించకపోతే, ఏ విధంగా ఆ ప్రాంతంలో వున్నటువంటి రైతాంగానికి ఉపయోగం జరుగుతుందో ఒకసారి ఆలోచన చేయాలి.

ఛైర్మన్ : ప్లీజ్, ప్లీజ్

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సార్, 2 నిముషాలు, క్లోజ్ చేస్తున్నాను.

ఛైర్మన్ : నో, నో, ప్లీజ్.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సార్, చేస్తున్నాను. అదే విధంగా మైనర్ ఇర్రిగేషన్ మంత్రిగారికి లోయర్ కండలేరు సిస్టం గురించి రిప్రజెంటేషన్ యిచ్చాము. ఏ.పి.ఆర్.పి. ప్రాజెక్టు గురించి దీనిని తీసుకోమని కోరితే క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు కూడా ఆ ఫైలు అంతా క్లియర్ అయ్యి, సెక్రటరీకి వచ్చింది. కాని సెక్రటరీగారు, మంత్రిగారు యివ్వవలసినటువంటి ఆమోదం కోసం ఒకటిన్నర సంవత్సరము నుంచి అట్లాగే వుంచారు. మంత్రిగారికి 3 జాబులు రాస్తే, నాకు ఒక జాబు మీద, దీనిమీద వెంటనే యాక్షన్ తీసుకుంటున్నాము అని జవాబు రాశారు. కాని ఇంతవరకు ఫలితం ఏమీ దక్కలేదు. కాబట్టి నేను మైనర్ ఇర్రిగేషన్ మంత్రిగారిని కోరేదేమిటంటే తప్పనిసరిగా ఈ మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులు లోయర్ కండలేరు సిస్టమ్ మీదగాని, ముఖ్యమంత్రిగారు స్వయంగా హామీ యిచ్చి పరిశీలించినటువంటి వర్క్స్ ఏవైతే వున్నాయో, వాటన్నింటినీ ఇప్పించమని కోరుతున్నాను.

సా. 5.00

అధ్యక్షా, ఇరిగేషన్‌కి సంబంధించి కాన్పూర్ కాలువ విషయం ప్రస్తావిస్తాను. కాన్పూర్ కాలువకు టెండర్లను పిలిస్తే ఈ టెండర్లలలో తప్పు జరిగిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే, దాని మీద విజిలెన్స్ ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చింది. ఆ రిపోర్టు వచ్చి ఒక్క మాసము అయినా కూడా చర్యలు తీసుకోలేదంటే ఏమనుకోవాలి? నేను ఏమి అనను, మంత్రి గారు వేరే రకంగా సైగా చేస్తున్నారు. నేను ఆ మాట అనలేను. ఎందుకంటే మంత్రి గారి మీద నాకు చాలా నమ్మకం వుంది. 1987 నుండి వారితో వున్నటువంటి సంబంధాలతో అటువంటి పనులకు ఆయన పాల్పడ్డారంటే నేను ఏమి అనుకోను, కాని సహవాస దోషం ఏమైనా వుందేమో అని నాకు అనుమానంగా వుంది. విజిలెన్స్ రిపోర్ట్ నెం . 24 989/ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇ1, 2002 22.2.2003లో రిపోర్ట్ వచ్చింది. దీనిలో చాలా కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. నేను అంతా చెప్పదలచుకోలేదు కాని ఒక్క విషయం మాత్రం చెప్పాలి.

The contractor should be blacklisted for submitting a false experience certificate along with the tender in support of his claim అని చెప్పి వాళ్లు చాలా కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. అటువంటి కాంట్రాక్టర్లకు మీరు పనులు అప్పజెప్పితే ఏ మాత్రం నాణ్యతను పాటిస్తారో మీరు ఒకసారి ఆలోచించండి. మీకు వున్నటువంటి అధికారాలు మీకు వున్నాయి. G.O.Ms.No.22 ప్రకారంగా అధికారుల మీద యాక్షన్ తీసుకోమని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ వారు రిపోర్టు ఇచ్చారు. అధికారుల పేర్లు నేను చెప్పను కాని 8 మంది అధికారులు సీ.ఇ దగ్గర నుండి ఇరిగేషన్ ఎ.ఇ వరకు వారి మీద చర్య తీసుకోమని డిపార్టుమెంటు మీకు నివేదిక ఇస్తే ఇంతవరకు దాని మీద చర్య తీసుకోకపోతే ఏమి అనుకోవాలి. నేను మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తూ ఇప్పటివరకు ఎలాంటి కల్మషం లేని, మచ్చలు గాని లేనటువంటి మీరు ఇటువంటి కార్యక్రమాల ద్వారా లేనిపోనిది కొని తెచ్చుకోవద్దు , సహవాస దోషాలతో పొరపాట్లు చేయవద్దని కోరుతున్నాను. చివరిగా, జోన్ 3లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో డి.ఇ ల ప్రమోషన్స్‌లలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. గత సంవత్సరం కూడా మీకు చెప్పాను. మా ప్రాంతం జోన్ 3 లో వుంది. మాకు రావలసిన జోన్ 3 డి.ఇ పోస్టులను కుదించి మీరు ఇతర ప్రాంతాలకు దానిని మార్చి, మాకు అన్యాయం చేస్తున్నారు. మా జోన్ 3 డి.ఇ పోస్టులను క్రియేట్ చేయండి. వాటిని అలాగే వుంచి అక్కడ వున్నటువంటి క్రింది స్థాయి అధికారులకు సక్రమమైన విధానంలో మీరు ప్రమోషన్లు ఇవ్వండి అని ఈ సంధర్భంలో కోరుతున్నాను. చివరిగా రోడ్లు భవనాల శాఖకు సంబంధించినది. ఇది నా నియోజక వర్గానికి సంబంధించిన విషయం . మన ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు వారికి నెల్లూరు, రాపూరు రోడ్డుకి నిధులు కేటాయించారు, పనులు కూడా ప్రారంభించారు. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రి గారు నెల్లూరు జిల్లాలో కలువాయి మండలానికి 1993లో మద్రాసు, కలకత్తా రోడ్డు నుండి సోమశిల ప్రాజెక్టు వరకు కూడా కొదనపూడి, ఆదురుపల్లి మీద ఈ రోడ్డును రెండు లైన్ల రోడ్డు గా చేస్తామని ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు. దానిని కూడా వెంటనే చేపట్టండి. అదే విధంగా గూడూరు, రాజంపేట, రాపూరు మీద నిధులు కోరడం వల్ల కొంతవరకూ చేసి నిలిపివేశారు. ఆ రోడ్డుకు నిధులు కేటాయించి, పునరుద్ధరించాలని ఈ సంధర్భంగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారిని కోరుతూ, ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని , మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని, మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని నెల్లూరు జిల్లాలో ఈ ప్రాజెక్టుల పై సరైన దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా కోరుకుంటూ, ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకట రావు: అధ్యక్షా, ఇక్కడ వున్నటువంటి రఘువీరా రెడ్డి గారు, అందరూ కూడా వైండ్ పప్ స్పీచ్ తరువాత అక్కడితో మంత్రి గారు రిప్లై చెప్పాలని నిన్న అనుకున్నాము, ఇవాళ కూడా అనుకున్నాము. ఈరోజు బిల్స్ కూడా పోస్ట్‌పోన్ చేసి రిప్లై చెప్పించాలని అనుకున్నాము. అడిగిన వాళ్లకల్లా ఇచ్చుకుంటూ పోతే ఈ రోజు రిప్లై జరగదు. రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వండి. అన్ని పార్టీల వారికీ ఇవ్వండి. ఇప్పుడు వాళ్లు మాట్లాడితే మళ్లీ మేము మాట్లాడవలసి వస్తుంది. అందరికీ సబ్జెక్ట్ మీద ఇంట్రస్ట్ వుంది. సబ్జెక్ట్ మీద ఇంట్రస్ట్ లేని వారు లేరు. దయచేసి క్లారిఫికేషన్స్ మంత్రులు రిప్లై చెప్పిన తరువాత కావలసిన విధంగా మీరు పర్మిషన్ ఇవ్వండి, వాళ్లు అడుగుతారు. మీకు ఏ విధంగా చెప్పాలి దయచేసి అర్థం చేసుకోండి. నిన్న ఇవ్వవలసిన రిప్లై ఇవాళ ఇవ్వాలి అనుకున్నాము. చిన్నారెడ్డి గారు మీ పార్టీ వాళ్లను అడగండి. అందరూ ( ఉభయ పార్టీలు) నిర్ణయం తీసుకున్న తరువాత అనుకున్నాము. నిన్న అనుకున్నాము, ఇవాళ అనుకున్నాము.

( అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: In the Speaker's Chamber there is a common understanding among the political parties. ఈ డిమాండ్స్‌లో కూడా వైండ్ అప్ వుండదు. కాని రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతుంటే సరే మాట్లాడుదురు గాని అని రిప్లై చెప్పారు. స్పీకర్ గారు చెప్పారు, వాళ్ల మెంబర్ సురేష్‌రెడ్డి గారు కూడా చెప్పారు. There is a common understanding. మళ్లీ మొదలు పెడితే రిప్లై ఎప్పుడు వస్తుంది? నలుగురు ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోకి

సంబంధించిన మంత్రులు రిప్లై ఇవ్వాలి కదా. Atleast ఏదైతే కన్‌సెస్‌కి వచ్చారో, all political parties దానికి స్టికాన్ అయి వుండాలి. మేము అపోస్ చేయడం లేదు కదా?

శ్రీ జె.సి.దివాకర రెడ్డి ః- 10 నిముషాలు ఇవ్వండి.

శ్రీ వై.రామకృష్ణుడుః-ఏమి పది నిమిషాలు దివాకర రెడ్డి గారు . Your party people have agreed to it. మళ్లీ కొత్తగా అడిగితే ఏలాగండి? మీరు ఎవరు మాట్లాడాలి అనేది మీ పార్టీ తరపున ఇప్పటికే నిర్ణయించుకొని వుండాలి.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: అధ్యక్షా, నేను మీతో మాట్లాడాను, మీరు లాస్ట్‌కి మాట్లాడండని చెప్పారు. దాని ప్రకారంగా నేను మాట్లాడతాను. Therefore, you are requested to allow me to express my views. ఈ సంవత్సరం ఇరిగేషన్‌కి సంబంధించి పెద్ద పీట వేశామన్నారు. చాలా ఎక్కువ గ్రాంట్లు అలాట్‌మెంట్ చేశామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ ఇరిగేషన్‌కి మొత్తం ప్లాన్‌లో పోయిన సంవత్సరం 15.87% అంటే 15 వందల 92 కోట్లు ఖర్చు పెడితే ఈ సంవత్సరం 16.5 అంటే 2,178 కోట్లు మాత్రమే దీనికి కేటాయించారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీ హయాములో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి పెద్ద పీట వేసి 25%-30% ప్రతి సంవత్సరం దీనిలో ఖర్చు పెడుతూ వచ్చారు. దాని వల్లే ఈ రోజు ఈ రాష్ట్రంలో వున్నటువంటి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కానివ్వండి, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కానివ్వండి మనకు లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇస్తున్న విషయం మీకు తెలుసు. అంతేకాకుండా, మొత్తం స్టేట్ రీ ఆర్గనైజేషన్ వల్ల కృష్ణా జలాలలో 25 లక్షల గ్రామాలకు మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో తీవ్రమైన నష్టం జరిగింది. అదే విధంగా గోదావరిలో 50 వేల ఎకరాలకు తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్ నష్టం జరిగింది. మీకు తెలుసు. పోచంపాడు ప్రాజెక్టుల వల్ల 36 లక్షల ఎకరాలకు నీరు లభించవలసి వుంది, అటువంటిది 14 లక్షల ఎకరాలకు మాత్రమే ఒక ప్రాజెక్టును కుదించి మొదలు పెడితే దాదాపు ఇప్పటికే 30 సంవత్సరాలు అయినది. అయిదు లక్షల ఎకరాలకు కూడా నీరు లభించడం లేదు. ఇటువంటి ధారుణమైన పరిస్థితి తెలంగాణాలో వుంది. కాబట్టే, మేము ఎక్కువ నిధులు కేటాయించి, ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. ఈ మొత్తం డబ్బులు 700 కోట్ల రూపాయలు తెలంగాణాకు కేటాయించి పెద్ద పీట వేశామన్నారు. జనరల్‌గా బై జెంటిల్‌మాన్ అగ్రిమెంట్ ప్రకారంగా మనకు 42% రావలసి వుంటుంది. ఈరోజు 700 కోట్లు అంటే 30% మాత్రమే డబ్బు కేటాయించి తెలంగాణాలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఇచ్చారు. నేను ఒకటి అడుగుతున్నాను. ఈ విధంగా కేటాయింపులు చేస్తూ పోతే, మనం మెన్షన్ చేసినటువంటి ప్రాజెక్టుల విషయం 50 సంవత్సరాలలో కూడా పూర్తి కావు.
సా.5.10

కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలపై శ్రద్ధ వహించి ప్రతి సంవత్సరం కనీసం రు.2500 కోట్లు కేటాయిస్తే కనీసం పది సంవత్సరాల్లో కొంతవరకైనా ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి అవకాశముంటుంది. కాబట్టి మంత్రి గారు ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసే ఆలోచన చేయకుండా దానికి బదులుగా ఈమధ్యన గంగా కావేరీ లింక్ అనేమాటను కొత్తగా ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇదివరకు మన ముఖ్యమంత్రి గారు గంగా కావేరీ లింక్ అవసరం లేదు కాని మన రాష్ట్రంలో వున్న నదులల్లోని నీటిని వీలైనంత తొందరగా వాడుకోవాలని చెప్పేవారు. కాని ఈ మధ్య ముఖ్య మంత్రి గారికి ఏవిధంగా ఆలోచన వచ్చిందో కాని గంగా కావేరీ లింక్ అనే మాట చెబుతున్నారు. చెప్పిన ప్రాజెక్టులను పూర్తి చేస్తే చాలని మేము ఒక వంక కోరుతుంటే ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారు ఆల్ పార్టీ మీటింగ్ పిలిచి ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి దుమ్ముగూడ ఈ ప్రాజెక్టులను చేపట్టడం గురించి మీటింగ్‌కు పిలిచారు. ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించి మళ్లీ ఏమైందో ఏమో గాని దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదలుపెట్టి రెండు సంవత్సరాల్లో ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం

జరుగుతుందని చెప్పారు.దానికి ఫౌండేషన్ కూడా వేశారు. ఆ తరువాత మళ్లీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీద ఇంకొక మీటింగ్‌కు పిలిచారు. ఆ మీటింగ్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిని పవర్ జనరేషన్‌కు వాడు కొని ఇరిగేషన్‌కు ఇవ్వడం లేదని కంప్లెయింట్ చేసిన తరువాత మళ్లీ ఆల్ పార్టీ మీటింగ్ పిలిచి నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఏవిధంగా మెయిన్‌టైన్ చేయాలో మాట్లాడదామని చెప్పారు. కాని ఇంతవరకు ఆ మీటింగ్ జరగలేదు. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ మీద రెండు సార్లు ఒకటి ముఖ్యమంత్రి గారితోనూ, మరొకటి ఇరిగేషన్ మంత్రి గారితోనూ మీటింగులు పెట్టారు. ఆ తరువాత మేము కూడా ఒక నిర్ణయం తీసుకున్నాము. అదేమంటే ట్రిబ్యునల్‌కు పోయేముందు షేరింగ్ వాటర్ విషయంలో మహారాష్ట్ర, కర్నాటకలతో మాట్లాడాలని, వారితో మాట్లాడకుండా ట్రిబ్యునల్‌కు పోకూడదని. భీమా, జూరాల ప్రాజెక్టుల కాంపెన్సేషన్ పూర్తిగా చెల్లించి ఆ ప్రాజెక్టులను నిర్మించాలని కూడా ఒక నిర్ణయం తీసుకున్నాము. కాని ఇంతలో ఏమైందో ఏమో తెలియదు కానిగవర్నమెంటు పులిచింతల ప్రాజెక్టు మీద ఆల్ పార్టీ మీటింగ్ పిలిచారు. పులిచింతల ప్రాజెక్టు గురించి ఆల్ పార్టీ మీటింగ్ జరిగితే అందులో తెలుగుదేశం, బీజేపీ, టీ ఆర్ ఎస్ అందరూ కలిసి కృష్ణా మీద వున్న అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసిన తరువాతనే ఈ ప్రాజెక్టుకు లాస్ట్ ప్రయారిటీ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కాని ప్రభుత్వం ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ ప్రాజెక్టును కట్టడానికి ఏదైతే ప్రయత్నం చేస్తున్నదో అది తెలంగాణా ప్రాంత ప్రజలకు ఆమోదయోగ్యం కాదని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1956లో మొదలుపెట్టడం జరిగింది. ఆ ప్రాజెక్టు డిజైన్ ప్రకారం 22.5 లక్షల ఎకరాలకు నీరివ్వవలసివుంటే అందులో 11.5 లక్షల ఎకరాలు లెఫ్ట్ కెనాల్‌కు, 9 లక్షల ఎకరాలు తెలంగాణా ప్రాంతానికి ఇవ్వాలని ఉన్నప్పటికీ ఈనాటి వరకు తెలంగాణా ఏరియాలో కేవలం 5.3 లక్షల ఎకరాలు మాత్రమే ఆయకట్టు డెవలప్ అయ్యింది. అదే ఆంధ్ర ఏరియాలో 6.2 లక్షల ఎకరాలు డెవలప్ అయ్యింది. ఈ విధంగా మొత్తం 22.5 లక్షల ఎకరాల్లో 17.5 లక్షల ఎకరాలు ఆంధ్ర ఏరియాలో డెవలప్ కాగా తెలంగాణాలో కేవలం 5.3 లక్షల ఎకరాలు మాత్రమే డెవలప్ అయ్యింది. కాబట్టి దీనిని బట్టి చూస్తే Nagarjuna Sagar Project, ultimately, has become the project of Andhra area. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. సాగర్‌లో వాటర్ లెవెల్ మెయింటైన్ చేయకుండా దాని నీటిని మొత్తం పవర్ జనరేషన్‌కే వాడి తెలంగాణా ప్రాంతంలోని పంటభూములను లాస్టియర్ పూర్తిగా ఎండబెట్టారన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే మేము ఒక టెయిల్ పాండ్ నిర్మాణానికి ప్రపోజల్ చేశాము.ఆ ప్రపోజల్1989లోనే వుంది. దానికి సెంట్రల్ వాటర్ బోర్డు కూడా 2001లో పర్మిషన్ ఇచ్చింది. మరి ఎందుకు ఈ టెయిల్ పాండ్ నిర్మాణం చేపట్టడం లేదు? ఈ టెయిల్ పాండ్ నిర్మాణం చేయకుండా సాగర్‌లో 530 అడుగుల లెవెల్ మెయింటైన్ చేయకుండా మీరు ఏవిధంగా పవర్ జనరేషన్ చేయాలనుకుంటున్నారు? తెలంగాణా ప్రాంతంలోని 4.5 లక్షల గ్యాప్ ఆయకట్టును పూర్తి చేయడం కోసం శ్రీశైలం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ చేపట్టాలని దానికి ఫస్ట్ ఫేజ్ క్రింద 30 టీ ఎమ్‌సీలు, సెకండ్ ఫేజ్ క్రింద 20 టీఎమ్‌సీలు వాడుకోవాలని ఆల్ పార్టీ మీటింగ్‌లో ఒక డెసిషన్ కూడా తీసుకున్నారు. మూడు సార్లు ఆల్ పార్టీ మీటింగ్ జరిగింది. దానిలో టన్నెల్ ద్వారా మాత్రమే నీరు తీసుకురావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాన్ని కాదని లిఫ్ట్ ద్వారా అయితే మూడేళ్లు పడుతుందని, టన్నెల్ ద్వారా అయితే ఐదేళ్లు పడుతుందని చెప్పి లిఫ్ట్ ఇరిగేషన్ మొదలుపెట్టారు. 20 సంవత్సరాలైనా ఇంతవరకు ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు. మేము దాని కోసం లో లెవెల్ కెనాల్ చేపట్టి దాని ద్వారా 50 వేల ఎకరాలకు ఫ్లో ద్వారా ఇచ్చి చివరి రెండు నెలలు లిఫ్ట్ ద్వారా ఇవ్వాలని చెప్పాము. తరువాత హైలెవెల్ కెనాల్ అని ఒకటి పెట్టారు. 2.3 లక్షల ఎకరాలకు ఈ రోజు వరకు నీరివ్వవలసిన ఈ లో లెవెల్ కెనాల్‌ను ఈ రోజు వరకు ఐదు కిలో మీటర్లు కూడా తవ్వ లేదు. దానికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల ఈ లో లెవెల్ కెనాల్ కింద 50 వేల ఎకరాలకు నీరివ్వడానికి అవకాశముంది. దీనిని ప్రభుత్వం ఒప్పుకోవాలి. టన్నెల్ లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాత్రమే ఇది సాధ్యమని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ప్రపంచంలో ఫ్లో ద్వారా ఇరిగేషన్ వున్నా ఆ ప్రాంతాన్ని లిఫ్ట్ ఇరిగేషన్‌కు మార్చిన ఘనత ఈ ప్రపంచంలో తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ప్రతి సారి మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు, ఈ తెలుగుదేశం శాసనసభ్యులు మీ 20 ఏళ్ల పాలనలో మీ ప్రభుత్వం ఏం చేసిందని అంటున్నారు. మా ప్రభుత్వం ఎప్పుడో లిఫ్ట్ ద్వారా నీరు తీసుకురావాలని, దాని కోసం సర్వే కూడా చేయించి గ్లోబల్ టెండర్స్ కూడా కాల్‌ఫర్ చేయడం జరిగింది. ఆ విధంగా చేసిన తరువాత ఈ ప్రభుత్వం వచ్చింది. టన్నెల్ ద్వారా తీసుకురావాలన్న ఆల్ పార్టీ నిర్ణయాన్ని కాదని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాత్రమే నీరు తీసుకురావాలని ఈ ప్రభుత్వం ఏదైతే

చెబుతున్నదో అది ఈ ప్రభుత్వానికి మంచిది కాదు. ఇప్పటికి కూడా టన్నెల్ త్రవ్వదలచుకుంటే నాలుగైదు సంవత్సరాల్లో ఆ టన్నెల్ త్రవ్వడానికిఅవకాశముంది. తరువాత నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ యొక్క నాలుగున్నర లక్షల ఎకరాల కింద చేసిన వాటర్ సేవింగ్‌ను దీనికి అలొకేట్ చేసి నట్లయితే వరల్డ్ బ్యాంకు లోన్ కూడా రావడానికి అవకాశముంది. కాబట్టి SLBCని టన్నెల్ ద్వారానే చేపట్టాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇక ప్రియదర్శిని-జూరాల ప్రాజెక్టుకు సంబంధించి 17.4 TMC లు మహబూబ్ నగర్ జిల్లాలోనే వాడుకోవాలని ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చింది. కాని దీనిని 11TMC లకే కుదించడం వల్ల కేవలం 30వేల ఎకరాలు మాత్రమే డెవలప్ అయ్యింది. అయితే మంత్రి గారు 50వేల ఎకరాల ఆయకట్టు డెవలప్ అయ్యిందని చూపించారు. అది ఫాల్స్. ఈ విషయాన్ని మంత్రి గారు ఒప్పుకోవాలి. RDS కెనాల్ కింద 17.10 TMCల నీటిని 85 వేల ఎకరాలకు ఇవ్వవలసివుండగా ఈరోజు కేవలం 35 వేల ఎకరాలకు కూడా నీరు రావడం లేదు. కాబట్టి ప్రభుత్వం దయచేసి దీన్ని మాడర్నయిజేషన్ చేసి మొత్తం 85 వేల ఎకరాలకుఅలంపూర్ ప్రాంతంలోకూడా నీరివ్వాలని కోరుతున్నాను. దీనికి రు.4.28 కోట్లు ఎలాట్‌మెంట్ చేశారు. కాబట్టి దీనిని వెంటనే మాడర్నయిజ్ చేయాలి. తరువాత కోయిల్ సాగర్ ప్రాజెక్టు 15 సంవత్సరాల నుండి ఎటువంటి ప్రగతి లేకుండా అలాగే పడివుంది. దీని వల్ల ఆరు వేల ఎకరాలు మాత్రమే కల్టివేట్ అవుతుంది. అది కూడా నాలుగైదు సంవత్సరాలకు ఒక సారి నీరిస్తున్నారు. ఈ లెక్కన 12 వేల ఎకరాలకు నీరివ్వడానికి once in three years ప్రకారం ఆరు సంవత్సరాలు పడుతుంది. దీనికి 3.26 TMC వాటర్‌ను అలొకేట్ చేశారు. దాని ప్రకారం గవర్నమెంట్ ఈ రోజు వరకు 2.06 TMC వాటర్‌ను లిఫ్ట్ చేయాలనుకున్నది. కాని ప్రభుత్వం ఆ కోయిల్ సాగర్ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టింది. రు.134 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవసరమవుతుండగా కేవలం ఒక కోటి రూపాయల మాత్రమే శాంక్షన్ చేసింది.

సా.5.20

భీమా ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం 20 టిఎంసిల నీటిని ఎలాట్ చేసింది. ఇది ఎప్పుడో కట్టవలసి వుండె. 2.3 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని దీన్ని ప్రతిపాదించడం జరిగింది. స్టెబిలైజేషన్ చేస్తే నాలుగువేల ఎకరాలకు నీరు అందాలి. దీని కాస్ట్ రూ. 1549 కోట్లు . దీనికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా దొరికింది. ఈ ప్రాజెక్టుకు రూ. 2.5కోట్లు మాత్రమే ప్రొవైడ్ చేశారు. రూ. 1549 కోట్లకు రూ. 2.50 కోట్లు మాత్రమే దానికి ఎలాట్‌మెంట్ చేశారు, ఇక పరిస్థితిని మీరే అర్థం చేసుకోవాలి. ఈ ప్రాజెక్టుకు బదులు 12వేల ఎకరాలకు నీరు ఇవ్వడానికి సంగంబండ ప్రాజెక్టును మొదలు పెట్టారు, ఇది part and parcel of Bhima అంటున్నారు. దీనికి ఏవిధమైన ఎలాట్‌మెంటు లేదు.

అధ్యక్షా, ఇక కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చూస్తే, దీనికి ఏడేళ్ల క్రితం ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేశారు. ఈరోజు వరకు దీన్ని మొదలు పెట్టలేదు. 2.5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి, 25 టిఎంసిలు లిఫ్ట్ చేయడానికి రూ. 1766కోట్లు కావాలి. కాని ఎలాట్ చేసింది మాత్రం కేవలం రూ. 40కోట్లు . ఈ 40 కోట్లు కూడా ఖర్చు చేస్తారా లేదా అన్నది అనుమానమే. కేవలం రూ. 40 కోట్లు ఎలాట్ చేస్తే రూ. 1766 కోట్ల ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి కావాలి? ఇంకొక ప్రాజెక్టు నెట్టెంపాడు . 13.4 టిఎంసిల నీటితో రెండు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి రూ. 145 కోట్ల ప్రాజెక్టు తయారుచేస్తే, రూ. 45 కోట్లు మాత్రమే ఎలాట్‌మెంటు చేశారు. ఈరోజువరకు మొదలు పెట్టలేదు. ఈ స్కీములన్నీ కూడా ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేసినవే.

సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి 29.91 టిఎంసిలలో నాలుగు టిఎంసిలను హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ క్రింద ఇవ్వాలని ,మెదక్‌లో 50వేల ఎకరాలకు, నిజాంసాగర్ ఘన్‌పూర్ ఆనకట్ట క్రింద 1.50 లక్షల గ్యాప్ ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఈ ప్రాజెక్టును కట్టారు. కాని ఘన్‌పూర్ ఆనకట్టలో నీళ్లు లేవు, నిజాంసాగర్‌లో నీళ్లు లేవు. మెదక్‌లో 50వేల ఎకరాలకు నీరు లేదు. కేవలం హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ సప్లై చే యడం వరకే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడం దురదృష్టకరం .

ప్రాణహిత, పెనుగంగ ఈ రెండు ప్రాజెకులు వెనుకబడిన ప్రాంతమైన ఆదిలాబాదు జిల్లాకు నీటిని సప్లై చేయడానికి ఉద్దేశింపబడ్డాయి. ఇక్కడ ప్రాణహితకు సంబంధించి ఖాళీ మెన్షన్ చేశారు, పెనుగంగను దీంట్లో చూపించనే చూపించలేదు. ఇక లెండి ప్రాజెక్టు నిజామాబాదు జిల్లాలో నీటిని సప్లై చేయడానికి ఉద్దేశింపబడింది. పెనుగంగ, లెండి, ప్రాణహిత ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం మూలన పడేసి ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న విషయాన్ని గమనించాలి.

ఇకపోతే శ్రీరాంసాగర్ వరద కాలువ. 20 టిఎంసిలతో 20 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని రూ. 3వేల కోట్లతో ఒక ప్రాజెక్టును ప్రభుత్వం తలపెట్టింది. దీనికి పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నపుడే ఫౌండేషన్ వేశారు. కాని దురదృష్టవశాత్తు ఈరోజు వరకు ఒక్క కిలోమీటరు కాలువ కూడా త్రవ్వలేదు. దానికి రూ. 65కోట్లు ఎలాట్‌మెంటు చేశారు. రూ. 3వేల కోట్ల ప్రాజెక్టుకు కేవలం రూ. 65కోట్లు ఎలాట్‌చేస్తే అది ఎప్పుడు పూర్తి కావాలి? కాబట్టి దయచేసి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. పరిస్థితులు ఈవిధంగా వుంటే మరొక వైపు పులిచింతల కట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణా, రాయలసీమ ప్రజలు ఈ ప్రాజెక్టుకు సంబంధించి they are not going to agree unless until you complete all pending projects in Mahaboobnagar, Nalgonda districts and Rayalaseema area. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

తారకరామ కృష్ణవేణి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము అంటున్నారు, దేనికి ఇది? నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఆల్‌రెడీ నీరు అందుతోంది. దాన్ని సప్లిమెంట్ చేయడానికట ఇది. లేని వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు కాని వున్న వాళ్లకు మాత్రం రెండు, మూడు పంటలకు నీళ్లు ఇస్తున్నారు. 56వేల ఎకరాలకు నీరు ఇవ్వడానికి రూ. 13.38కోట్లు ఎలాట్‌మెంట్ చేశారు. ఇది అన్యాయం . అధ్యక్షా, పుచ్చలపల్లి సుందరయ్యగారు సిపిఎం పార్టీకి చెందిన గొప్ప నాయకుడు. ఆయన ఒక ప్రణాళిక ఇచ్చారు. అదేమంటే రాష్ట్రంలో అన్ని భూములకు ఒక్క పంటకు గ్యారంటీగా నీరు ఇవ్వాలని. నీరు అవైలబుల్‌గా వుంటే రెండవ పంటకు ఇవ్వాలన్నారు. కాని ప్రభుత్వం ఈ విషయాన్ని ఎందుకు ప్రక్కదోవ పట్టిస్తోందో అర్థం కావడం లేదు.

అధ్యక్షా, మరొక ముఖ్యమైన విషయం ఏమంటే హైదరాబాదు సిటీ, దాని చుట్టుప్రక్కల దాదాపు 15వందల మెగావాట్ల పవర్ వినియోగం అవుతోంది. ఈ దేశంలో అన్ని కేపిటల్ సిటీలలో మెట్రో పవర్ స్టేషన్స్ వున్నాయి. అదే విధంగా హైదరాబాదులో కూడా 12 వందల మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచి చెబుతున్నాం . కోల్ హైదరాబాదుకు దగ్గరలో వుంది. కాని ఈ పవర్ ప్లాంటును హైదరాబాదులో పెట్టకుండా కోల్‌ను తీసుకెళ్లి వైజాగ్, విజయవాడ, నెల్లూరులలో థర్మల్ పవర్‌ప్లాంట్లను పెట్టి ప్రభుత్వం ఎంత దుబారా చేస్తోందో అర్థం చేసుకోవాలి. 18 గంటలపాటు కరెంటును అగ్రికల్చర్‌కు ఇవ్వాలని, 9గంటల పేరుతో ఆరేడు గంటలు మాత్రమే పవర్ సప్లై చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని కోరుతూ, తెలంగాణా, రాయలసీమ, సర్కారు ప్రాంతాలలో వున్న మెట్ట ప్రాంతాలకు ఫ్రీ కరెంటును సప్లై చేయాలని కోరుతున్నాను. పవర్ జనరేషన్‌ను కేవలం జెన్‌కో ద్వారానే చేయాలి, ఆవిధంగా చేస్తేనే చౌకగా వుంటుంది. ప్రైవేటు పార్టీస్‌కు పవర్ జనరేషన్ ను ఇవ్వకూడదని కోరుతున్నాను. ఎందుకంటే ప్రపంచ బ్యాంకు కోట్ల రూపాయలు అప్పు ఇచ్చే అవకాశం వుంది. ఇప్పటికే ఈ ప్రభుత్వం రూ. 56వేల కోట్ల అప్పులు తీసుకొచ్చి పవర్‌ప్లాంట్లు, ఇరిగేషన్ ప్రాజక్టులు కట్టకుండా రాష్ట్రాన్ని తీవ్రంగా దివాలా తీయించింది. వ్యవసాయానికి మార్చి చివరి వరకే కరెంటు ఇస్తామంటున్నారు. ఆ తర్వాత ఇవ్వకుంటే పండ్ల తోటలు ఏమి కావాలి? నీటి సప్లై ప్రాజక్టులు ఏమి కావాలి? వీటన్నింటి దృష్ట్యా ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మార్చి 31 తర్వాత కూడా రోజూ 9 గంటలు వ్యవసాయానికి కరెంటు ఇవ్వాలని నేను కోరుతున్నాను. లేకుంటే మేము ఆవిధంగా ఇవ్వలేము, మీరేదైనా చూసుకోండని చెప్పి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ కోరాలి. ఖచ్చితంగా 31 మార్చి తర్వాత కూడా వ్యవసాయానికి కరెంటు ఇవ్వాలి, లేకపోతే తీవ్ర ఆందోళన వస్తుందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్, జై తెలంగాణా.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల శాఖకు సంబంధించిన పద్దులపై మాట్లాడుతూ గౌరవ సభ్యులు చాలామంది చాలా సూచనలు చేయడం జరిగింది. ప్రధానంగా గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు, సత్యనారాయణగారు, చంద్రశేఖర్ రావుగారు, నరసింహయ్యగారు, వెంకటేశ్వరరావుగారు, జీవన్‌రెడ్డిగారు, ఎల్లారెడ్డిగారు, బుద్ధప్రసాద్‌గారు, బ్రహ్మయ్యగారు, ఆనం రామనారాయణ రెడ్డిగారు, పెద్దలు గోవర్థన్‌రెడ్డి గారు తదితరులు చాలా మంది నీటిపారుదల శాఖల పద్దులపై చాలా వివరంగా మాట్లాడారు.

సా.5.30

ప్రాజెక్టుల యొక్క వివరాలలోకి వెళ్లారు. ప్రాంతాలవారీగా, జిల్లాలవారీగా సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని , వాటిని పూర్తి చేయవలసిన ఆవశ్యకతను వారు వివరించి చెప్పడం జరిగింది. ఈసంవత్సరం దేశ వ్యాప్తంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొని వున్నాయి. మన రాష్ట్రంలో వర్షపాతం చాలా తక్కువగా నమోదయింది. దాదాపు మైనస్34 శాతం రెయిన్‌ఫాల్ డీవియేషన్ వుంది. అందుకే ఆశించిన మేరకు మన రాష్ట్రంలో వున్న రిజర్వాయర్స్‌కు నీరు రాలేదు. మనకున్న గోదావరి బేసిన్, కృష్ణా బేసిన్, పెన్నార్ బేసిన్స్ అండ్ అదర్ బేసిన్స్ అన్నీ కలుపుకొని మనకు 2764 టియంసి వాటర్ యిరిగేషన్ కొరకు వాడుకోవడానికి గాను మన రాష్ట్రంలో లభ్యం అవుతోంది. ఇప్పటివరకు పూర్తి చేసిన ప్రాజెక్టులలో 1800 టియంసి నీటిని మనం వాడుతున్నాము. 292 టియంసి నీటిని ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల కొరకు ఎలకేట్ చేశాము. ఇంకా 653 టియంసి వాటర్ యుటిలైజేషన్ కొరకు అవసరమైన ప్రాజెక్టులను మనం కాన్‌టెంప్లేట్ చేసుకోవడం జరిగింది. ఆరకంగా రాష్ట్రంలో వున్న వివిధ బేసిన్స్‌లోని నీటిని ఉపయోగించుకొని, మన రాష్ట్రంలోని నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేయాలని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని, వ్యవసాయ రంగంపైన ఆధారపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడానికి గాను అన్ని రకాల చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో మొట్టమొదటిసారిగా రాష్ట్రం ఏర్పడిన తరువాత నీటిపారుదల రంగానికి ప్లాన్ బడ్జెట్‌లో ఎక్కువ నిధులను ఈ సంవత్సరం కేటాయించడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు సవినయంగా తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, 2003-04 సంవత్సరానికి గాను ప్లాన్ బడ్జెట్‌లో రు. 2178 కోట్లు మనం ఎలకేట్ చేశాము. అంటే టోటల్ ప్లాన్ బడ్జెట్‌లో 20 .5 శాతం కేటాయించామని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల రంగానికి అత్యధిక ప్రాధాన్యత యివ్వాలి. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కాన్‌టెంప్లేట్ చేసిన వాటికి సంబంధించి ఈ సంవత్సరం పనులు ప్రారంభించాలనే వుద్దేశంతో పెద్ద ఎత్తున ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో యిరిగేషన్‌కు పెద్ద పీట వేయడం జరిగిందని ఈ సందర్భంగా సవినయంగా మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో మేజర్, మైనర్, మీడియం యిరిగేషన్‌కు కలిపి 1 కోటి 10 లక్షల ఆయకట్ వుందని అంచనా వేయడం జరిగింది. వాస్తవంగా మన రాష్ట్రంలో కల్టివబుల్ ఏరియా 3 కోట్ల 69 లక్షల ఎకరాలు కాగా ఈనాడు ఇరిగేషన్ పొటెన్షియల్ (ఐపి) క్రియేట్ చేసింది 1 కోటి 10 లక్షల ఎకరాలకు అనే విషయం గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం రెయిన్ ఫాల్‌లో డీవియేషన్ వుండడం వల్ల , మన రిజర్వాయర్స్‌లోకి సరియగు యిన్‌ఫ్లోస్ రాకపోవడం వల్ల , మేజర్, మైనర్ యిరిగేషన్ సిస్టం ఖరీఫ్, రబీ సీజన్స్‌లో అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. అయితే కురిసిన కొద్దిపాటి వర్షానికి యస్ఆర్‌యస్‌పి క్రింద 5 లక్షల ఎకరాలలో, గోదావరి డెల్టాలో 10 లక్షల 13 వేల ఎకరాలలో , కృష్ణా డెల్టాలో 10 లక్షల 30 వేల ఎకరాలలో , జూరాల క్రింద 60 వేల ఎకరాలలో, ఖరీఫ్‌లో సాగుచేయడానికి అవకాశం వచ్చింది. యస్ఆర్‌యస్‌పి క్రింద ఐడి క్రాప్స్‌ను రబీలో కాపాడుకోవడానికి ప్రయత్నం చేశాము. గోదావరి డెల్టాలో 5 లక్షల ఎకరాలను రబీలో సాగులోకి తీసుకురావడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. రిజర్వాయర్‌లో వున్న కొద్ది నీటిని తుంగభద్ర సిస్టమ్, కృష్ణ సిస్టమ్, గోదావరి సిస్టం మీద ఆధారపడి ఏవయితే డ్రింకింగ్ వాటర్ సిస్టమ్స్ వున్నాయో, ఏ గ్రామాలు, పట్టణాలు

వున్నాయో వాటియొక్క త్రాగునీటి అవసరాల కోసం జాగ్రత్తగా ఉపయోగిస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చాలామంది సభ్యులు మాట్లాడుతూ ఎకనమిక్ సర్వేలో ఐపి క్రియేషన్ క్రింద చూపిన దానికి, మీరు చెబుతున్న దానికి తేడా వుందని అడిగారు. అది వాస్తవమే. చాలా యిరిగేషన్ ప్రాజెక్టులలో మనం కాన్‌టెంప్లేట్ చేసిన ఆయకట్, టెయిల్ ఎండ్ ఆయకట్, ప్రతి సంవత్సరం రెయిన్ ఫాల్ తక్కువగా వుండడం వల్ల , వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల , ఎటిక్ రెయిన్ ఫాల్ వల్ల టెయిల్ ఎండ్ వరకు వాటర్ యివ్వలేకపోయినాము. చాలా సప్లిమెంటేషన్ స్కీమ్స్ కూడా వున్నాయి. కమేండ్ ఏరియాలో బోర్‌వెల్స్, ఓపెన్ వెల్స్ మొదలైన సప్లిమెంటరీ స్కీమ్స్ వున్నాయి. ఆ స్కీమ్స్ క్రింద ఈ ఆయకట్‌ను మైనస్ చేయడం వల్ల ఆ ఫిగర్‌కు, ఈ ఫిగర్‌కు తేడా వుందనే విషయం గుర్తు చేస్తున్నాను. అందుకే రాష్ట్ర ప్రభుత్వం యిరిగేషన్, ఎగ్రికల్చర్, రెవిన్యూ , ఈ మూడు శాఖలను కలిపి , వాస్తవంగా యిరిగేషన్ సిస్టం క్రింద ఎంత ఆయకట్ వుందనేది తెలుసుకోవడానికి జాయింట్ అజమాయిషీ చేస్తున్నాము. ఆ వివరాలు సభ ముందుకు తెస్తామని తెలియజేస్తున్నాను. '' ఇన్ని వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఎక్కడ అదనంగా ఐపి కల్పించారు? ఎంత సాగులోకి తెచ్చారు'' అని ప్రశ్నిస్తున్నారు. చాలా వున్నాయని తెలియజేస్తున్నాను. ఈనాడు యస్ఆర్‌యస్‌పి స్టేజ్ వన్ క్రింద యిప్పటికే వరంగల్ జిల్లాలో 2 లక్షల 20 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చింది. జూరాల క్రింద 80 వేల ఎకరాల ఆయకట్ సాగులోకి వచ్చింది. అదే విధంగా తెలుగుగంగ, యితరత్రా మీడియం యిరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా చాలా ఆయకట్‌ను సాగులోకి తీసుకురాగలిగామని సవినయంగా మనవి చేస్తున్నాను. ఉదాహరణకు మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులను తీసుకుంటే 1995 తరువాత వెంగళరాయసాగర్, ఆంధ్ర రిజర్వాయర్, ఎర్ర కాల్వ, యోగి వేమన, బుగ్గవంక కాల్వ, వరదరాజస్వామి గుడి, చెలిమల వాగు, పట్టివాగు, సాత్నాల, తాలిపేరు, కౌత్నాల, ఈ మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడం జరిగింది. ఈ మీడియం యిరిగేషన్ ప్రాజెక్టుల క్రింద 2 లక్షల ఎకరాల ఆయకట్ అదనంగా సాగులోకి వచ్చిందనే విషయం తెలియజేస్తున్నాను. అడిషనల్ ఐపి క్రియేట్ అయింది. 1995 నుండి 2002 వరకు , ఈ ఏడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా రు. 8,899 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 10 లక్షల ఎకరాల అదనపు ఆయకట్‌ను క్రియేట్ చేయడం జరిగింది. అంతే కాకుండా మోడ్రనైజేషన్ ద్వారా ఎపిఆర్‌పి ద్వారా 18 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్‌ను స్టెబిలైజ్ చేసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అడిషనల్ ఆయకట్ రావడం గాని, గ్యాప్ ఆయకట్ బ్రిడ్జ్ చేయడం గాని ఈ ఏడు సంవత్సరాల్లో గణనీయంగా జరిగిందని గుర్తు చేస్తున్నాను. ఒకసారి 2002-03 బడ్జెట్‌ను చూసినట్లయితే 4 లక్షల ఎకరాల అడిషనల్ ఆయకట్ తీసుకురావాలని ఆలోచన చేయగా, 2 లక్షల 55 వేల ఎకరాల ఆయకట్‌ను అడిషనల్‌గా తీసుకురాగలిగాము. యస్ఆర్‌యస్‌పి స్టేజ్ వన్ ద్వారా 901 ఎకరాలు, యస్ఆర్‌యస్‌బి క్రింద 90 వేల ఎకరాలకు అవసరమైన యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేశాము. నీరు లేక ఆ ఏరియాకు నీరు యివ్వలేకపోయినామని సవినయంగా మనవి చేస్తున్నాను. 2003-04కి సంబంధించి , ఈ సంవత్సరం వివిధ ప్రాజెక్టుల ద్వారా 4 లక్షల 84 వేల ఎకరాల ఆయకట్‌ను సాగులోనికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని గుర్తు చేస్తున్నాను. ప్రాజెక్ట్‌వైజ్ బ్రేకప్ కూడా నేను పొందుపరచడం జరిగింది. ఏ ప్రాజెక్టుపైన ఎంత ఖర్చు చేస్తున్నామనేది , ఏ ప్రాజెక్టు ద్వారా ఎంత అదనపు ఆయకట్ వస్తుందనే వివరాలు డాక్యుమెంట్‌లో పొందుపర్చడం జరిగింది. ఆ విధంగా మేము ఫిజికల్ అండ్ ఫైనాన్షియల్ టార్గెట్స్ ఎఛీవ్ కావడానికి ఒక ప్రణాళికను రూపొందించుకొని ముందుకు పోతున్నామని సవినయంగా తెలియజేస్తున్నాను. ఒక విషయం మీరు గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఏ రకంగా ఫండ్స్ మొబిలైజ్ చేశామో, ఏ విధంగా అడిషనల్ ఆయక ట్ తీసుకురాగలిగామో ఆలోచించినప్పుడు కొన్ని వివరాలు తెలుపదలచాను. 1989- 94 మధ్య కాలంలో వివరాలు, 1995- 2002 వివరాలు నా దగ్గర వున్నాయి. వాస్తవంగా 1989 - 94 మధ్య కాలంలో రు. 2400 కోట్లు ఖర్చు చేసి 1 లక్షా 52 వేల ఎకరాల అదనపు ఆయకట్‌ను మాత్రమే తీసుకురాగలిగారు. తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుండి యిప్పటివరకు రు. 8899 కోట్లు ఖర్చు చేసి 10 లక్షల ఎకరాల అదనపు ఆయకట్‌ను తీసుకురాగలిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్ష ధ్వానాలు )

ఇవన్నీ కాకి లెక్కలని , సరియైనవి కావని మాట్లాడుతున్నారు. ప్రాజెక్టులవారీగా వివరాలు యివ్వడం జరిగింది. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు కంప్లీట్ చేయాలని, కాంటెంప్లేటెడ్ ప్రాజెక్టులు టేకప్ చేయాలని, వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించడం కోసం గడచిన ఏడు సంవత్సరాల్లో వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ , ఎఐబిపి, ఎపిఆర్‌పి ద్వారా యిప్పటివరకు రు. 7129 కోట్లు యిరిగేషన్ సెక్టార్‌కు మొబిలైజ్ చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రు. 7129 కోట్లతో మొత్తం ప్రాజెక్టుల మోడ్రనైజేషన్ వర్క్ , స్టెబిలైజేషన్ వర్క్స్ తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కంపేరిటివ్ ఎక్స్‌పెండిచర్ ఒకసారి చూడండి. 1989-94 మధ్య కాలంలో ఏ రకంగా ఖర్చు చేశారనేది, 1995 - 2002 మధ్య కాలంలో ఏ రకంగా ఖర్చు చేశామనేది రీజియన్‌వైజ్, ప్రాజెక్ట్ వైజ్ చూడవలసిందిగా కోరుతున్నాను.గౌరవసభ్యులు మైసూరారెడ్డి కానీయండి, చంద్రశేఖర రావు కానీయండి, యితర సభ్యులు మాట్లాడుతూ చాలా క్రిటిసిజం చేశారు. విమర్శలు చేశారు. అన్‌ఛారిటబుల్ కామెంట్స్ చేశారు. ఉదాహరణకు యస్ఆర్‌బిసి విషయం తీసుకుందాము. యస్ఆర్‌బిసి, శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు. యస్ఆర్‌బిసి కి, యస్ఆర్‌యస్‌పికి ఎపి -II ద్వారా ఒకసారి, ఎపి -III ద్వారా మరొకసారి వరల్డ్ బ్యాంక్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ తెచ్చాము. ఎపి iiలో వరల్డ్ బ్యాంక్ ద్వారా రు. 1660 కోట్ల ఆర్థిక సహాయం మనం తీసుకుంటే, 1989- 94 మధ్య కాలంలో రు. 541 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు. అంటే 33 శాతం మాత్రమే లోన్ కాంపొనెంట్ ఖర్చు చేశారు. మిగతా ఫండ్స్ అన్నీ ల్యాప్స్ అయినాయి. అంటే ఆనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై ఏ రకంగా దృష్టి సారించిందో ఒకసారి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

సా.5.40

అదే విధంగా ఎపి-III లో దాదాపు రు. 2125 కోట్లు మొబిలైజ్ చేశాము. ఇప్పటివరకు రు. 1626 కోట్లు ఖర్చు చేశాము. యస్ఆర్‌యస్‌పి పైన రు. 1179 కోట్లు, యస్ఆర్‌యస్ఆర్‌బిసి పైన రు. 946 కోట్లు ఖర్చు చేశాము. అంటే 77 శాతం ఖర్చు చేశాము. వచ్చే ఒక సంవత్సరంలో ఎపి-III ద్వారా లభ్యమయ్యే నిధులను ఉపయోగించి యస్ఆర్‌యస్‌పి స్టేజ్ -I, యస్ఆర్‌బిసి ప్రాజెక్టులను యిన్ ఆల్ రెస్పెక్ట్స్ కంప్లీట్ చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈనాడు వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి , తెలంగాణాకు సంబంధించి యస్ఆర్‌యస్‌పి వుంది. యస్ఆర్‌యస్‌పి స్టేజ్ - i క్రింద అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో 9 లక్షల 68 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు. యస్ఆర్‌యస్‌పి పైన ఎపి-iii ద్వారా దాదాపు రు. 1000 కోట్లు, ఎఐబిపి ద్వారా రు. 500 కోట్లు, మొత్తం రు. 1500 కోట్లు ఖర్చు చేసి యస్ఆర్‌యస్‌పి స్టేజ్-i ద్వారా రాబోయే జూలై 2003 నాటికి అన్ని విధాల పూర్తి చేసి 9 లక్షల 68 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

( శ్రీ కె. జయరాం అధ్యక్ష స్థానంలో వున్నారు)

వాస్తవంగా యస్ఆర్‌యస్‌పిని 1964లో ప్రారంభించారు. కానీ దీన్ని 2003 నాటికి కాని పూర్తిచేయలేక పోతున్నాము. ప్రతిసారి '' ప్రాజెక్టులు మేము కట్టాము. శ్రీశైలం మేమే కట్టాము. నాగార్జునసాగర్ మేమే కట్టాము. పోచంపాడు మేమే కట్టాము'' అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టారు కాని ఆయకట్ విస్తరణ, యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేషన్ ఎప్పుడు వచ్చిందో గమనించవలసిందిగా కోరుతున్నాము. ఆ ఫలితాలు ఏమేరకు ఆయా జిల్లావాసులకు అందాయనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఈనాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మోడ్రనైజేషన్ ద్వారా కాకతీయ కెనాల్ క్యారియింగ్ కెపాసిటీని పెంచాము. గతంలో 6500 క్యూసెక్స్ కూడా కాకతీయ ద్వారా రిలీజ్ చేసే వారం కాదు. ఈనాడు కాకతీయ క్యారియింగ్ కెపాసిటీ 9000 క్యూసెక్స్‌కు పెంచాము. ఎపి -iii ఈరోజు రాలేదు. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ తాము ఆందోళన చేసినందువల్ల కాకతీయ

క్యారియింగ్ కెపాసిటీ పెంచినట్లుగా చెప్పారు. కానీ మూడు సంవత్సరాల క్రితమే ఆ పనులు జరిగాయని, కాకతీయ కెనాల్ క్యారియింగ్ కెపాసిటీ పెంచామని, ఆమేరకు పనులు జరిగాయని, చంద్రశేఖర్ గారి ఆందోళన వల్ల కాదని తమ ద్వారా గౌరవసభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం తెలంగాణాలోని యస్ఆర్యస్పి ప్రాజెక్టును పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఈ సందర్భంగా మీ అందరికీ నేను సవినయంగా తెలియజేస్తున్నాను. జూరాల ప్రాజెక్టును చాలా సంవత్సరాల క్రితం కట్టారు. కానీ ఆయకట్ మాత్రం 1996 నుండే ప్రారంభమైంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే జూరాల ప్రాజెక్టుకు ఎఐబిపి నిధులు తెచ్చి, ఆయకట్ నిధులు ఏర్పాటు చేశాము. 1996 నుండి యిప్పటివరకు , అంటే 2004 మార్చ్ 31 వరకు, జూరాల క్రింద ఎఐబిపి నిధుల ద్వారా మహబూబ్నగర్ జిల్లాలో లక్షా 2 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమాలు రూపొందించుకున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.ఈనాడు వరంగల్ జిల్లాలో సాగునీరు యిచ్చినా, మహబూబ్నగర్ జిల్లాలో జూాల ద్వారా సాగునీరు యిచ్చినా తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యమైందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. జూరాలలో వాస్తవంగా 11 టియంసి నీరు స్టోర్ చేసుకునే అవకాశం వుంది. కానీ 6 టియంసి మాత్రమే స్టోర్ చేస్తున్నాము. కర్నాటకకు, ఆంధ్రప్రదేశ్కు మధ్య వున్న డిస్ప్యూట్ వల్ల, ల్యాండ్ అక్విజిషన్ విధానంలో, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ విషయంలో, కర్నాటక ప్రతిపాదనలు , ప్యాకేజ్ హై సైడ్ వుండడం వల్ల ఇరు పక్షాలు ఫిజికల్ సర్వే చేసి ఒక ఎగ్రీమెంట్కు వస్తే పేమెంట్ చేస్తామని, అడ్వాన్స్గా రు. 15 కోట్లు యిస్తామని చెప్పాము. రేపు జూన్, జూలైలో వచ్చే ఖరీఫ్లో 11 టియంసి స్టోర్ చేసే విధరగా ఒప్పుకోవాలని కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా రు. 15 కోట్లు వారికి చెల్లించడానికి జీవో విడుదల చేసి డబ్బు పంపిస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అ రకంగా రాబోయే ఖరీఫ్కు ఉపయోగపడే విధంగా జూరాల ద్వారా మహబూబ్నగర్ జిల్లాలోని లక్షా రెండు వేల ఎకరాలకు నీరు అందే విధరగా కెనాల్స్ను మోడ్రనైజ్ చేస్తున్నాము. స్టోరేజ్ కెపాసిటీని కూడా పెంచుతున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా తెలంగాణా ప్రాంతానికి వచ్చిన అనేక ప్రాజెక్టులు వున్నాయి. నిజాం సాగర్ ప్రాజెక్టు వుంది, ఆర్డియస్ వుంది. నైజాం నవాబు కట్టించిన ప్రాజెక్టులు అవి. వాటిని మోడ్రనైజ్ చేయవలసిన అవసరం వుంది. వాస్తవంగా నిజాంసాగర్ క్రింద ఆయకట్ తగ్గింది. నిజాంసాగర్కు యిన్ఫ్లోస్ లేవు. ఆర్డియస్ సమస్య వేరు, నిజాంసాగర్ సమస్య వేరు. నిజాంసాగర్ టెయిల్ ఎండ్లో వున్న నిజామాబాద్ జిల్లా రైతాంగానికి ఊరట కలిగించడం కోసం , వారికి యిరిగేషన్ అవసరాల కోసం నీటిని యివ్వడంకోసం అలీసాగర్, గుత్పా ప్రాజెక్టులను కంటెంప్లేట్ చేయడం జరిగింది. వాటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యిచ్చాము. ఈ బడ్జెట్లో డబ్బు పెట్టుకున్నాము. రేపు ఏప్రెల్ మాసంలో అలీసాగర్, గుత్పా ప్రాజెక్టులను నిజామాబాద్ జిల్లాలోప్రారంభించబోతున్నాము. అదే విధంగా లెండి ప్రాజెక్టుకు సంబంధించి అక్కడున్న ఎంఎల్ఏ ధర్నా చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా చెల్లిస్తే దాన్ని డిలింక్ చేసి ప్రాజెక్టును టేకప్ చేయండని మహరాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే , మహరాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటుందని కొందరు సభ్యులు చెప్పారు . కానీ ఇప్పటికే మహరాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంది. మహరాష్ట్రతో ఎగ్రిమెంట్ ఫైనలైజ్ చేశాము. వారే మన దగ్గరకు వచ్చి ఎగ్రిమెంట్పై సంతకం చేసి పోతామని అన్నారు. వారు ఖర్చు చేసిన దానిలో రు. 8 కోట్లు యిప్పటికే మన షేర్ పే చేయవలసిన అవసరం వుంది. రు. 8 కోట్లు పే చేయడానికి సిద్ధంగా వున్నాము. ఏప్రిల్ మాసంలో ఎగ్రిమెంట్ ఫైనలైజ్ చేయబోతున్నాము. ఆరకంగా లెండి ప్రాజెక్టుకు సంబంధించి మహరాష్ట్ర , ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా టేకప్ చేయాలనే ఆలోచన వుందని తమ ద్వారా గౌరవసభ్యులకు సవినయంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆర్డియస్ విషయంలో 87 వేల ఎకరాలు సాగులోకి రావలసి వున్నది. ఆ డేటా నా దగ్గరుంది. కానీ ఏనాడు ఆర్డియస్ క్రింద 87 వేల ఎకరాలు సాగులోకి రాలేదు. అదే విధంగా ఆర్డియస్కు తుంగభద్ర డ్యామ్ నుండి, రివర్ నుండి ఏదయితే వాటర్ ఎలకేషన్ వుందో దాన్ని ఆర్డియస్ ఎన్నడు పూర్తిగా ఉపయోగించుకోలేదు. నేను స్వయంగా వెళ్లి కెనాల్స్ చూశాను. అక్కడి

రైతులతో మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌డియస్ టెయిల్ ఎండ్‌లో వున్న 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే వుద్దేశంతో, జూరాల ద్వారా లింక్ కెనాల్‌ను ఆర్‌డియస్‌కు కలిపే పనులు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ లోపల టెయిల్ ఎండ్‌లో వున్న 30 వేల ఎకరాలకు ,జూరాల నుండి నీరు యిచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా పైనున్న 50 వేల ఎకరాలు కూడా మోడ్రనైజ్ చేయాలనే ఆలోచన చేస్తున్నామని తెలియజేస్తున్నాను. కానీ మనకు, కర్నాటకకు మధ్య వున్న షేర్ సార్టవుట్ చేయకుండా అది సాధ్యం కాదు. ఆర్‌డియస్‌కు సంబంధించినంతవరకు కర్నాటక తనయొక్క పరిధిలో ఎక్కువ వాటర్ డ్రా చేసి, ఎక్కువ ఆయకట్ తీసుకువస్తున్నది. దానివల్ల మనకు యిబ్బంది కలుగుతోంది. ఆర్‌డియస్‌కు సంబంధించి వాటర్ యుటిలైజేషన్ విషయంలో వారు వారికున్న రేషియోకు మించి వాడుతున్నారు.దానికొరకు రివైజ్డ్ ఎగ్రిమెంట్ చేయవలసిన అవసరం వుంది. దానితోబాటు మనం ఆర్‌డియస్ కెనాల్‌ను కూడా మోడ్రనైజ్ చేయవలసిన అవసరం వుంది. ఆర్‌డియస్ మోడ్రనైజేషన్ కొరకు ఎస్టిమేట్స్ తయారు చేయండని చెప్పాము. ఈ ఫైనాన్షియల్ యియర్‌లో ఆడ్‌డియస్ మోడ్రనైజేషన్ వర్క్స్ టేకప్ చేస్తాము. ఇప్పటివరకు రు. 4.50 కోట్లు ప్లాన్‌లో పెట్టాము. చిన్న వర్క్స్ వుంటే వెంటనే టేకప్ చేసి , 2003లో రాబోయే ఖరీఫ్ నాటికి ఆర్‌డియస్ క్రింద లింక్ కెనాల్ ద్వారా కానీ, మోడ్రనైజేషన్ ద్వారా గాని మొత్తం 87 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్లాన్ చేస్తున్నామని కూడా తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

సా.5.50

ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన జిల్లా . అందుకనే మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా ప్రాజెక్టులన్నీ కూడ కృష్ణా పైన మనం కాంటమ్‌ప్లేట్ చేస్తున్నాం . అవన్నీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు. ప్రధానంగా కల్వకుర్తిని ఈ సంవత్సరమే టేకప్ చేయాలని ముందుగా ఇన్‌వెస్టిగేషన్ చేశాం . మొదటి ఇన్‌వెస్టిగేషన్‌లో 13 స్టేజీల్లో వాటర్‌ను లిఫ్ట్ చేయాలని కాంటమ్‌ప్లేట్ చేశారు. అయితే అది వయబుల్ కాదని మళ్లీ ఇన్‌వెస్టిగేషన్ చేశాం . మూడు స్టేజీల్లోనే లిఫ్ట్‌చేసి, 2 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా, ఏ రకంగా అయితే ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టును కాంటమ్‌ప్లేట్ చేశామో, ఆ విధంగా కల్వకుర్తిని మూడు స్టేజీల్లో లిఫ్టింగ్ పెట్టుకొని 2 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా కూడ రూపొందించడం జరిగింది. ఇప్పుడు ఉన్న అంచనాల ప్రకారం దీనికి 1766 కోట్లు ఖర్చు అవుతుందని ఎస్టిమేట్ వేసయడం జరిగింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఈ సంవత్సరం 40 కోట్ల రూ.లు పెట్టుకున్నాం . ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఈ సంవత్సరమే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ వర్క్స్ వెంటనే చేపడతామని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

అయితే మైసూరా రెడ్డిగారు ఒక విషయం అడిగారు. వారి యొక్క ఓపెనింగ్ రిమార్క్స్‌ల్లోనే చెప్పారు, క్లియరెన్స్ లేని ప్రాజెక్టులనే ఎఐబిపి క్రింద పెట్టుకున్నారు, మరి ఎవరిని మోసం చేయడానికి అని ప్రశ్నించారు. అయితే క్లియరెన్స్ లేని ప్రాజెక్టులు ప్రధానంగా ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ 2, వంశధార ఫేజ్ 2, కల్వకుర్తి కాని మరికొన్ని ప్రాజెక్టులు కాని ఎఐబిపి కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మనకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ వస్తుందనే నమ్మకం ఉంది . అందుకనే ఆ కాంపొనెంట్‌లో చూపించడం జరిగింది. అదే విధంగా భీమా లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి దీనికి 20 టిఎంసిల నాటర్ అలొకేషన్ ఉంది. దాదాపు 2 లక్షల 3 వేల ఎకరాలను సాగులోకి తీసుకొని రావలసిన అవసరం ఉంది. అయితే భీమాను మీడియం ఇరిగేషన్‌లో పెట్టారు, మేజర్ ఇరిగేషన్ నుండి తప్పించారని చంద్రశేఖర్‌రావుగారు మాట్లాడుతూ చెప్పారు. వాస్తవంగా, భీమా ప్రాజెక్టు ఇప్పటికీ మేజర్ ఇరిగేషన్ లోనే ఉంచాం, అయితే for the sake of convenience, సంగంబండ ప్రాజెక్టును మీడియం ఇరిగేషన్ సి.ఇ. చూస్తున్నారు కాబట్టి ఆ సర్కిల్‌ను మాత్రం సి.ఇ., మీడియం ఇరిగేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాం కాని, ప్రాజెక్టు మాత్రం ట్రాన్స్‌ఫర్ చేయలేదని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈనాడు సంగంబండ రిజర్వాయర్‌లో ఫేజ్ 1 కింద తీసుకొన్న పనులను వేగంగా చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఈ ప్రాజెక్టు యొక్క పనులు చాల చురుకుగా సాగుతున్నాయి. నిన్ననే ఆ ప్రాంత

శాసనసభ్యులు ఎల్లారెడ్డిగారు కూడ మాట్లాడుతూ సంగంబండ రిజర్వాయర్‌కుం తక్కువ నిధులు ఇచ్చారని చెప్పారు. వాస్తవానికి ఈ సంవత్సరం భీమాను కలుపుకొని సంగంబండ రిజర్వాయరుకు దాదాపు 12 కోట్ల రూ.లు అలొకేషన్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా సంగంబండ రిజర్వాయర్‌కు నాబార్డు నుండి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నాం . బహుశా త్వరలోనే ఈ జూన్, జూలై నెలల్లోనే నాబార్డు నుండి క్లియరెన్స్ వచ్చే అవకాశాలున్నాయి. ఆ ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌తో సంగంబండ పనులను వేగవంతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పి మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

భీమా లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ప్రాథమిక పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాం . భీమా లిఫ్ట్ ఇరిగేషన్ లో లిఫ్ట్ 1అండ్ 2 అని రెండు ఉన్నాయి. ఈ రెండు లిఫ్ట్‌ల దగ్గర హెడ్ వర్క్స్‌కు సంబంధించి పనులు చేపట్టడానికి మేము ప్రోగ్రామ్ చేశాం . అదే విధంగా నెట్టంపాడుకు సంబంధించి ఈ సంవత్సరం 5 కోట్ల రూపాయాలను బడ్జెట్‌లో పెట్టుకున్నాం . దానికి సంబంధించి సర్వే పనులు, హెడ్ వర్క్స్ పనులు చేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు గుర్తు చేస్తున్నాను. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాకు తాగునీరు కూడ అందించవలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాకు తాగునీరు, సాగునీరు గురించి, నీటిపారుదల రంగం గురించి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో నేనూ ఏకీభవిస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాను ప్రత్యేకంగా చూడనవలసిన అవసరం ఉంది. ఆ ప్రత్యేకతతోనే ఈ సంవత్సరం బడ్జెట్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకు ఎక్కువ కేటాయింపులు చేయడం జరిగింది.

అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాలో మేజర్ ఇరిగేషన్ ప్రాజెకులు లేవు. అందుకని ఆ జిల్లాలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున టేకప్ చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా, సుద్దవాగు 1 అండ్ 2, పెద్దవాగు, సాత్నాల ప్రాజెక్టులను టేకప్ చేయడం జరుగుతున్నది. ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపైన కూడ కాన్‌సన్‌ట్రేషన్ చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గౌరవ సభ్యులందరూ గుర్తించాలి. రాజకీయాలకు అతీతంగా , రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులు చంద్రశేఖర్‌రావుగారు ఒక ప్రతిపాదన తెచ్చారు. పోయిన బడ్జెట్‌లో కూడ అదే ప్రతిపాదన చేశారు. తిరిగి ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడ అదే ప్రతిపాదన చేశారు. ఆల్మట్టి హైట్ పెంచడం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వవచ్చు కదా అని అన్నారు. కాని ఆల్మట్టి హైట్ పెంచడం ద్వారా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని ప్రాజెక్టుల పైన ఏ రకంగా ప్రభావం ఉంటుందో మరొక్కసారి మనమంతా చాల ప్రశాంతంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. జిల్లాల వారీగా గాని, ప్రాంతాల వారీగా గాని, వ్యక్తుల వారీగా గాని, రాజకీయ పార్టీల వారీగా గాని ఆలోచించకుండా, ఓవరాల్‌గా ఒక కాంప్రహెన్సివ్‌గా as a statesman గా ఒకవేళ ఆల్మట్టి హైట్ పెంచినట్లయితే, దాని యొక్క ఇంప్యాక్ట్ ఈ రాష్ట్రం మీద ఏ విధంగా ఉంటుందో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. వాస్తవంగా, ఆల్మట్టి హైట్‌ను 524.26 మీటర్లుకు పెంచడం వల్ల వాళ్లు దాదాపుగా 227 టిఎంసిల వాటర్‌ను స్టోర్ చేసుకొనే అవకాశం ఉంది, సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ద్వారా 302 టిఎంసిల వాటర్‌ను ఉపయోగించుకొనే అవకాశం కల్పించండి అని కర్ణాటక ప్రభుత్వం కోరడం జరిగింది. ఆ విధంగా జరిగినట్లయితే మన యొక్క పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ఈ వర్షాభావ పరిస్థితుల్లో, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లోకి నీరు రాలేదు. దాని వల్ల మనం ఏ రకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నామో మనం గమనిస్తూనే ఉన్నాం. ఒకవేళ 227 టిఎంసి ల నీటిని స్టోరేజ్ చేసుకున్నట్లయితే ఖరీఫ్, రబీకి ........

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (సిద్ధిపేట): అధ్యక్షా, ఆల్మట్టి ప్రాజెక్టు హైట్ పెంచాలని చెప్పి కర్ణాటక ప్రభుత్వం ప్రయిత్నించినపుడు, ఆ యొక్క ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభ తీర్మానం చేసినపుడు నేను కూడ ఈ శాసనసభలోనే

ఉన్నాను, నేను కూడ ఆ తీర్మానాన్ని బలపరిచాను. ఇక్కడ ఇష్యూ ఏమిటంటే మంత్రిగారు , నేను చెప్పిన దాంట్లో మొదటి భాగాన్నే మాత్రమే చెపుతున్నారు, రెండవ భాగం చెప్పడం లేదు. లాస్ట్ సెషన్‌లో కూడ నేను చాల క్లియర్‌గా చెప్పాను. నేను చెప్పింది ఏమిటంటే , ఈ సభ ద్వారా సభ్యులు తెలుసుకోవాలి, సభ ద్వారా ప్రజలూ తెలుసుకోవాలి, ఏది నిజమో ప్రజలే నిర్ణయిస్తారు. బచావత్ ట్రిబ్యునల్ మనకు అవార్డు ఇచ్చినపుడు కృష్ణా జలాల వినియోగం ఏ మరియు బి రెండూ ఇచ్చింది. All the while we have been opposing for the implementation of the Scheme B. నేను ఇంకొక మాట మనవి చేస్తున్నాను. ఈ రోజు ఈ రాష్ట్రంలో కృష్ణా డెల్టా గాని, నాగార్జునసాగర్ ఆయకట్టు కాని శ్రీశైలం జల విద్యుత్ ఉత్పాదన గాని మనం ఏ విధంగా సఫర్ అవుతున్నామో ప్రత్యక్షంగా right now we are experiencing. అదే సిట్యుయేషన్ రేపు కూడ కొనసాగబోతున్నది. బచావత్ అవార్డు ప్రకారం గతంలో మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కృష్ణా మీద ప్రాజెక్టులు కట్టుకోలేదు కాబట్టి మనకు పుష్కలంగా నీళ్లు వచ్చాయి. మనకు ఇబ్బందులు తెలియరాలేదు. కాని ఈనాడు అక్కడ వేల కోట్ల రూపాయాలు ఖర్చుతో గత దశాబ్ద కాలం నుండి విపరీతమైన ప్రాజెక్టులు కట్టారు. ఇవన్నీ వాస్తవాలు. మనకు నిజంగా రేపు కృష్ణా డెల్టా రైతాంగానికి కరవు వచ్చినపుడు, షార్టేజ్ వచ్చినపుడు కూడ నీరు రావాలంటే స్కీమ్ బి ను ఆపరేషనలైజ్ చేయాలి. దాని కోసం మేము చాల స్పష్టంగా చెప్పాం . ఆల్మట్టి హైట్ ఒక్కటే పెంచాలని మేము చెప్పలేదు. కృష్ణా రివర్ వ్యాలీ అథారిటీ అనే అటానమస్ బాడీని ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినపుడే, ఆంధ్రప్రదేశ్ రైతాంగం యొక్క హక్కులను కాపాడుకోగల్గుతాం, ఏదో భ్రమలో ఉండి గోతి కాడి నక్కలా కూర్చొని మిగులు జలాలు వస్తాయని ఆశ పడితే అసలికే మోసం వచ్చి, రావలసిన నికర జలాలు కూడ కర్ణాటక ప్రభుత్వం దాదాగిరి చేసి ఉపయోగించుకొనే పరిస్థితి వస్తుంది, దానిని ఆలోచించమని చెప్పాం, తప్ప, మంత్రిగారు చెప్పినట్లుగా మేము అట్లా బాధ్యతారాహిత్యంగా చెప్పలేదు.

శ్రీ కడియం శ్రీహరి : థ్యాంకూ యు చంద్రశేఖర్‌రావుగారు. మీరు రికార్డ్సు తీసి చూడండి. నిన్న మీరు ఏమి మాట్లాడారో . ఆల్మట్టి హైట్ కు సంబంధించి వారు ఏమి మాట్లాడారో రికార్డుల్లో ఉంది అధ్యక్షా .

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఆల్మట్టి హైట్ విషయంలో నేను మాట్లాడి ఉంటే, ఇప్పుడే ఇక్కడే నేను శాసనసభ్యత్వానికి రాజీనామ ఇచ్చి వెళ్లిపోతాను. ఆల్మట్టి నుండి నీరు తెచ్చే ప్రతిపాదనను ఎందుకు పరిశీలించరు అనే మంత్రిగారిని అడిగాను.

శ్రీ కడియం శ్రీహరి : హైట్ పెంచకపోతే గ్రావిటీ కింద నీళ్లు ఎట్లా వస్తాయి? అధ్యక్షా, ఆల్మట్టి హైట్ పెంచడం వల్ల మనం అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్ గాని, నాగార్జునసాగర్ రిజర్వాయర్ గాని, దాని కింద ఉన్న ఆయకట్టు విషయంలో గాని తీవ్రమైన ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంటుంది .
సా.6.00

రెండవది, ఈనాడు శ్రీశైలం ద్వారా పవర్ జనరేట్ చేసుకుంటున్నాం. నాగార్జునసాగరు ద్వారా పవర్ జనరేట్ చేసుకుంటున్నాం. ఆల్మట్టి డ్యాంలోగాని 220 టిఎంసి నీరు స్టోర్ చేసుకునే అవకాశం ఉంటే మన పవర్ జనరేషను పరిస్థితి ఏమిటి? తెలంగాణాలో ఈ రోజున 12 లక్షల పంపుసెట్సు ఉన్నాయి. ఒకవైపు పంపుసెట్సుకు ఫ్రీగా పవర్ ఇవ్వమంటున్నారు. రెండవ వైపు ఆల్మట్టి హైట్ పెంచుకోమని చెబుతున్నారు. ఇది ఏ రకమైన రాజకీయం? ఒకదాని కొకటి పొంతన లేని ప్రకటనలు కావా ఇవి?

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, మంత్రి గారు బాగా చెప్పారు. ఈ సంవత్సరం మీరేం చేశారు? ఆల్మట్టి నీళ్లు ఇవ్వకపోతే అసహాయంగా ఉండిపోయారు. ఏం చేయగలిగారు? చేతులు ముడుచుకుని కూర్చున్నారు. మీరు ఎవరిని మోసం చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, చంద్రశేఖరరావు గారు మాట్లాడినపుడు అన్ని పాయింట్సు నేను నోట్ చేసుకున్నాను. Kindly verify the records. వారు మాట్లాడుతూ Almatti height can be increased. Mahabubnagar can be given water through gravity అన్నారు. నేను గౌరవ సభ్యులను రాజీనామా చేయమని అనను, ఆ విధంగా పంతాలు పట్టింపులు నాకు లేవు. దయచేసి వారు అన్నారో లేదో రికార్డులు వెరిఫై చేయాలని కోరుతున్నాను. నిన్న అన్నారో లేదో దయచేసి, వెరిఫై చేయమంటున్నాను. వారు అనలేదంటే చాలా సంతోషకరమైన విషయం. ఆల్మట్టి హైట్ పెంచాలనే ప్రతిపాదన ప్రస్తుతం లేదని చంద్రశేఖరరావు గారు చెప్పినందుకు రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారు మాట్లాడినందుకు రాష్ట్ర ప్రజలందరి తరపున నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇదే స్టాండు మీద ఉండండి.

SRI K.CHANDRASEKHARA RAO: He is trying to misuse. He is quoting my name. Sir he is misquoting me. Right now, I am present in the House. The Hon'ble Minister is trying to misquote me. Kindly, you have to keep in mind. He cannot misquote me like that.

ఛైర్మన్ :- మినిస్టరు గారి రిప్లయి అయినాక మీకు అవకాశం ఇస్తాను. ఫస్టు ఛాన్సు మీకే ఇస్తాను. కూర్చోండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, సభలో ఏ సభ్యుడి మీదనైనా ఆరోపణ చేయడానికి నోటీసు ఇవ్వాలి. Right now, he is misquoting me. He has no right. I have to clarify my stand. I am on a Point of Order? Give me mike.

శ్రీ కడియం శ్రీహరి :- నేను ఆరోపణ చేయలేదు. వారు చెప్పిన మాటే చెప్పాను. It is on record.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా. సభ్యుల మీద ఏదైనా ఒక అపవాదు గాని, ఆరోపణ గాని చేయదలచుకుంటే ముందు నోటీసివ్వాలి. వారు నేను చెప్పకుండానే ఆల్మట్టి ప్రతిపాదన విరమించుకున్నానని నేను అనని దానిని అంటున్నారు. మేము మా స్టాండు క్లారిఫై చేసుకోవాలి. క్లియర్ చేయాల్సిన అవసరం ఉంది. వారు ఆ విధంగా మిస్‌కోట్ చేయడం కరెక్టు కాదు. మేమనేది, కృష్ణా రివర్‌వ్యాలీ అథారిటీ ఏర్పాటు చేయకపోతే, మనం ఆల్మట్టిని అంతరరాష్ట్రప్రాజెక్టు గా మార్చకపోతే, స్కీము బి ఆపరేషనలైజ్ చేయకపోతే, ఆల్మట్టి పెంచినా, పెంచకపోయినా రాష్ట్ర రైతాంగం ప్రయోజనాలను కాపాడలేరు. This can be verified.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, దయచేసి ఆ రికార్డ్సు మీరు వెరిఫై చేయండి. వివరాలలోకి నేను వెళ్లను. పోయిన సభలో వారు ఏం మాట్లాడేరు? ఈ సారి బడ్జెటు సెషనులో ఏం మాట్లాడేరు? ఈ రెండు సమాచారాలు తెప్పించి సభ ముందు పెట్టండి. నేను తప్పు మాట్లాడేనో వారు తప్పు మాట్లాడేరో, ఎవరు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారో, ఎవరు రాష్ట్రానికి నష్టం కలిగించే విధంగా మాట్లాడుతున్నారో రెండు రికార్డ్సు తెప్పించి సభ ముందు పెట్టాల్సిందిగా నేను కోరుతున్నాను.

DR.M.V.MYSURA REDDY: When the Member himself present is confessing, then where is the question of verifying the records? Minister can continue his speech basing on hisexplanation.

శ్రీ కడియం శ్రీహరి :- రెండవది, కృష్ణా రివర్ సిస్టమ్ము కింద శ్రీశైలం, నాగార్జునసాగరు కింద తెలంగాణాలో నల్గొండ, ఖమ్మం జిల్లాలున్నాయి. ఆ జిల్లాల ఇంట్రెస్టు, అవసరాలు చూడాలి. క్రింది జిల్లాల ఇంట్రెస్టు చూడాలి. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం గాని, ఈ ప్రభుత్వం గాని, ఆల్మట్టి హైట్ పెంచాలనే విషయంలో కర్ణాటక ప్రభుత్వంతో చట్టసభలో గాని, న్యాయ స్థానంలో గాని పోరాడి, ఆ ప్రోగ్రెస్‌ను ఆపిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకురాకూడదు. కృష్ణా కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. మన రాష్ట్రంలోనే అనేక విధాలుగా భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్న సమాచారం బయటకు వెళ్లడం మంచిది కాదు. ముందు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకుందాం. ఆ తర్వాత మన రాజకీయ పార్టీల ఆలోచనలు, జిల్లాల వారీగా అవసరాలు తర్వాత మాట్లాడుకోవచ్చును. ఈనాడు తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టుల విషయంలో ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 కి సంబంధించిన ఆ పనులను గత సంవత్సరమే ప్రారంభించడం జరిగింది. ఈనాడు ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. రూ.43 కోట్లు ఈ బడ్జెటులో పెట్టాం. ఎఐబిపి కి ఫిటిన్ అయ్యే ప్రాజెక్టు ఇది. ఎఐబిపి నిధులను తీసుకోవచ్చు. ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 పనులను వేగంగా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నాం. ఈనాడు ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు సంబంధించి మొదటి 2 కిమీ పనుల టెండర్సును పిలిచాము. అగ్రిమెంట్సు ఫైన లైజు అయ్యాయి. ఈ నెలలోనే వరద కాల్వల పనులను ప్రారంభించబోతున్నామని తెలియజేస్తున్నాను. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో 2003-04 లో ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు రూ.65 కోట్లు బడ్జెటులో పెట్టాం. వరద కాల్వ పనులు వాస్తవంగా గతంలో నిర్లక్ష్యానికి గురి అయ్యాయి. నత్తనడక నడిచాయి. వీటిని ముందుకు తీసుకుపోవాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. ఈనాడు వరద కాల్వ ద్వారా కరీంనగరు, వరంగల్, నల్గొండ జిల్లాలలో ప్రతి సంవత్సరం దుర్భిక్షానికి గురి అవుతున్న ప్రాంతాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. దీనిని తప్పకుండా చేపట్టి, ఎక్కువ నిధులు కేటాయించి, ఫండ్సు మొబిలైజు చేసి, సిడబ్ల్యుసి క్లియరెన్సు కూడా ఉంది కాబట్టి ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సుతో టైఅప్ చేసుకుని, ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వరద కాల్వకు సంబంధించి ఇప్పుడున్న ప్రతిపాదనలలో వరంగల్ జిల్లాలో ఎత్తయిన ప్రాంతాలైన చేర్యాల, జనగాం, నల్గొండలలో కొన్ని ప్రాంతాలు మొదటి ప్రతిపాదనలో ఉన్న ఆలోచన రెండవ ప్రతిపాదనకు వచ్చేసరికి మారింది. ఇప్పుడు తిరిగి as it is గా మొదటి ప్రతిపాదన ప్రకారం చేర్యాల, జనగాంను ఇన్‌క్లూడ్ చేసి ఈ ప్రాజెక్టును టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వరద కాల్వ విషయంలో అనేక రకాలైన ఆలోచనలతో ప్రశ్నిస్తున్నారు. మిడ్ మానేరు డ్యాం అవసరం లేదని, నేరుగా ఎల్ఎండి కి వరద కాల్వ తీసుకువెడితే సరిపోతుందనే ఆలోచన చేస్తున్నారు.

సా 6 .10

ఇది ప్రభుత్వం యొక్క ఆలోచన కాదు . మిడ్ మానేరు డ్యాం కట్టకపోతే అది ఏ రకంగాను కరీంనగర్, వరంగల్ జిల్లాలకు ఉపయోగపడదు . దీనివలన వరంగల్, కరీంనగర్, నల్గొండ, జిల్లాల్లో ఉన్న మెరక ప్రాంతాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నందున ప్రభుత్వం మిడ్ మానేరు నిర్మాణం చేసి అక్కడ నుండి లిఫ్ట్ చేసి గౌరవెల్లి నుండి తెచ్చే ప్రతిపాదన యధావిధిగా ముందుకు తీసుకుని పోతున్నాము తప్ప కొందరు చెబుతున్నవిధంగా, ఆలోచిస్తున్న విధంగా చేయడానికి మేము సిద్ధంగా లేము . ఈ ప్రతిపాదనలో మార్పు లేదని తెలియజేస్తున్నాను . లిఫ్ట్ ఇరిగేషన్ ఇస్తున్నాము . దేవాదుల ప్రాజెక్టు వచ్చింది

.    గోదావరి ద్వారా తెలంగాణా జిల్లాలు సస్యశ్యామలం చేయాల్సిన అవసరం ఉంది . ఇక్కడ వ్యవసాయం తక్కువగా ఉంది . దీనిని లిఫ్ట్ ద్వారా ఉపయోగించుకునే అవకాశం ఉంది . గోదావరి కాంటూర్ లెవెల్ తగ్గితే ప్రాణహిత, శబరి, ఇంద్రావతి కలిసిన తరువాత అవకాశం ఉంది . ఇది ఉపయోగించాలంటే తప్పకుండా వాటర్ లిఫ్ట్ చేయాలి . వాస్తవంగా గోదావరిపై ఇచ్చింపల్లి చేశాము . రెండవ ప్రాజెక్టు ఇంటర్‌స్టేట్ సమస్య వలన, ఫారెస్ట్ ఎన్విరానమెంట్ సమస్య వలన వీటిని క్లియరెన్స్ చేయలేక ముందుకు పోలేకపోతున్నాము . ఈనాడు తెలంగాణాలో కరీంనగర్, వరంగల్, మెడక్, నల్గొండ జిల్లాలకు లిఫ్ట్ ద్వారా నీళ్లు తెచ్చి కనీసం 5 ఎకరాలకు సాగునీరు అందించే ఆలోచన చేస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . దీనికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ , సర్వే పనులు వాప్కాల్ కంపెనికి అపపగించి డబ్బు రిలీజ్ చేయడం జరిగింది . వారు ఈ నెలాఖరు వరకు రిపోర్టు ఇస్తారు . రిపోర్టు రాగానే దేవాదుల పనులు , గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడతామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . తెలంగాణాలో దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి , గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ఒక వేళ చేయగలుగుతాము అంటే తెలుగుదేశం మాత్రమే చేయగలుగుతుంది అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . గోదావరి పైన మాత్రమే ప్రాజెక్టు చేస్తున్నారు ఎస్ ఆర్ ఎస్ పి స్టేజి రెండు గానీ, ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఎల్లంపల్లి బ్యారేజి, ఇచ్చంపల్లి చేయడం జరుగుతుంది . ఇవన్నీ పూర్తిచేస్తే కనీసం 15 లక్షల ఎకరాలకు ........

శ్రీ ఎం ధర్మారావు ః బడ్జెట్ ఎంత పెట్టారు ?

శ్రీ కడియం శ్రీహరి ః రు 83 కోట్లు గోదావర వాటర్ రిలీజ్‌కు పెట్టాము . ప్రత్యేకంగా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు రు 50 కోట్లు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను . ఎస్ఆర్ఎస్పి స్టేజి రెండు, ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఎల్లంపల్లి బ్యారేజి, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము టేకప్ చేస్తే తెలంగాణా ప్రాంతానికి 15 లక్షల ఎకరాలు అదనపు ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది . గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 4 స్కీములు కాంప్రహెన్సివ్‌గా టేకప్ చేస్తే ఎట్లా ఉంటుంది అని ఆలోచిస్తున్నాము . ఈ నాలుగు స్కీములు తీసుకున్నా ఓవర్‌ల్యాప్ కాకుండా ఉండడానికి జాగ్రత్తలు తీసుకుంటున్నాము అని తెలియజేస్తున్నాను . ఎ ఎం ఆర్ ప్రాజెక్టు, గోవర్ధన రెడ్డిగారు ఎస్ ఎల్ బిసి టన్నెల్ ద్వారా తేవాలని చెబుతుంటారు . ఏ ఎం ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన విషయాన్ని తమద్వారా గౌరవసభ్యుల దృష్టికి తేవాలి . దీనిని 1983-84 లో కంటెంప్లేట్ చేశారు . 1994-95 వరకు దీనిపై రు 65 కోట్లు ఖర్చుచేశారు . అంటే సుమారు 12 సంవత్సరాల కాలంలో రు 65 కోట్లు ఎ ఎం ఆర్ ప్రాజెక్టుపై ఖర్చుచేశారు . ఆ తరువాత నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులతో వారందరి అభిప్రాయం విన్న తరువాత పుట్టంగండి వద్ద వాటర్ లిఫ్ట్ చేసి ఎ ఎం ఆర్ ప్రాజెక్టు దారా సాగునీరు నల్గొండ జిల్లాకు అందించే ప్రయత్నం ప్రభుత్వం చేయడమే కాకుండా ఈ 7 సంవత్సరాల కాలంలో రు . 500 కోట్లు ఖర్చుచేశాము . మెయిన్ కెనాల్ చాలావరకు పూర్తి కావచ్చింది . అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు పూర్తి కావచ్చింది . గేటు వర్కు చేయాలి . ఉదయ సముద్రం ట్యాంకు కు స్ట్రిక్ట్‌గా మానిటరింగ్ జరుగుతుంది . వీటికి ఈ వర్కింగ్ సీజన్‌లో కంప్లీట్ చేసుకుని ఈ సంవత్సరంలో చెరువులు నింపుతూనే సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నాము . గోవర్ధన రెడ్డిగారికి అధికారంలో వున్నప్పుడు ఎఎంఆర్ ప్రాజెక్టు గుర్తుకు రాదు . అధికారం లేనప్పుడు ఎ ఎం ఆర్ ప్రాజెక్టు గుర్తుకు వస్తుంది . పెద్దాయన . వారికి వాస్తవాలు తెలిసి కూడా ఆవేశం, ఆవేదన చెందుతున్నారు, అధికారంలో వున్నప్పుడు ఆవేశం ఉండదు, ఆవేదన ఉండదు, నల్గొండ జిల్లా ప్రజల ఆర్తనాదాలు గుర్తుకు రావు . అధికారంలో లేనప్పుడు ఇంకొక ప్రభుత్వాన్ని నిందించడానికి ప్రయత్నం చేస్తూవుంటారు . అది సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను . ఈనాడు ఎఎంఆర్ ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి నల్గొండ జిల్లాకు సాగునీరుతో పాటు, త్రాగునీరు అందించే ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని ప్రభుత్వం మాత్రమే అని మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలియజేస్తున్నాను . అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుండి నీటిని తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు . తద్వారా నల్గొండ జిల్లా త్రాగునీరు, సాగునీరు అటంకం అవుతుంది అని చెబుతున్నారు . నేను మీద్వారా ఈ సభకు స్పష్టమైన క్లారిఫికేషన్ ఇవ్వాలి . హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు కు ఎస్ ఎల్ బిసి ఇరిగేషన్ ప్రాజెక్టుకు వెళ్లి మొదటిదశలో అక్కంపల్లి బ్యాలెన్సింగ్

రిజర్వాయరు ద్వారా 40 ఎంజిడి నీటిని మాత్రమే వాడడానికి ఉపయోగించుకోవాలని చూస్తున్నాము . హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్‌ను సుంకిశాల నుండి తీసుకోవాలని డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు చాలా స్పష్టంగా చెప్పారు . అందులో ఎవరికీ ఏ రకమైన అనుమానం రావలసిన అవసరం లేదు . ఇరిగేషన్ ప్రాజెక్టు పుట్టంగండి నుండి తెస్తున్నాము అంతే కానీ దానిని దీనిని లింకప్ చేసే అవకాశం లేదు . నల్గొండ జిల్లా రైతాంగం సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి సాగునీరు అందించాలని ఇన్నివందల కోట్లు ఖర్చుచేసి రాజకీయంగా చిన్నదానికోసం నష్టం కావాలని ఎందుకు అనుకుంటాము ? నల్గొండ జిల్లా ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని ఇండిపెండెంట్ ప్రాజెక్టు తీసుకుంటాము .

రాయలసీమ ప్రాజెక్టుల విషయానికి వస్తే తెలుగు గంగ ప్రాజెక్టు ఎన్ టి రామారావుగారు వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించి, మద్రాసు పట్టణానికి డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలని ప్రయత్నించిన ప్రాజెక్టు తెలుగుగంగ . దీనికి ఈ సంవత్సరం రు . 100 కోట్లు కేటాయించడం జరిగింది . ఈ సంవత్సరం దాదాపు 4 జిల్లాల్లో కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో 1 లక్ష ఎకరాల అదనపు ఆయకట్టు తీసుకుని వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగింది . దీనిని తప్పకుండా ముందుకు తీసుకుని పోతామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . రాయలసీమ కెసి కెనాల్ మోడరనైజేషన్ టేకప్ చేస్తాము . తద్వారా 2 లక్షల 20 వేల ఎకరాలు స్టెబిలైజ్ చేసుకోడానికి అవకాశం ఉంది . వెలుగొండ, అన్నమయ్య, మద్దిలేరు, వెలిగల్లు ఈ ప్రాజెక్టులు కొన్ని పూర్తిచేశాము . వెలిగల్లు ఈ సంవత్సరం ప్రారంభించి రు 10 కోట్లు పెట్టాము . చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కు గత సంవత్సరం రు 10 కోట్లు ఖర్చుచేశాము . రు 6 కోట్లు కేటాయించి ఖర్చుచేశాము . ఈ సంవత్సరం మళ్లీ రు 10 కోట్లు ఖర్చుచేశాము . ఇవన్నీ ముందుకు తీసుకుని పోవడానికి ప్రయత్నం చేస్తున్నాము . తెలంగాణా, రాయలసీమలలో వున్న ప్రాజెక్టులకు ఈ సంవత్సరం బడ్జెటులో అధిక నిధులు కేటాయించి పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నాము . ఉత్తరాంధ్ర లో వంశధార రెండవ ఫేజు జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టులు టేకప్‌చేయాలనే ఆలోచన చేస్తున్నాము . వీటికి కూడా బడ్జెట్ కేటాయించడం జరిగింది . సోమశిల గురించి చెప్పారు . వాస్తవంగా సోమశిల ప్రాజెక్టు పూర్తయింది . ల్యాండ్ ఎక్విజిషన్ చేయలేక కోర్టులలో కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితి రావడం వలన రాజంపేట సబ్‌కోర్టు, కడప జిల్లా కోర్టు లలో వారు ముందు ఇచ్చిన అవార్డు ఎన్‌హ్యాన్స్ చేయడం వలన ల్యాండ్ ఎక్విజిషన్‌లో సరైన అండర్‌స్టాండింగ్ కుదరక పూర్తిచేయలేక పోతున్నాము . కడప జిల్లాలో 14 గ్రామాలలో ఎట్టి పరిస్థితిలో కూడా ఈ ఖరీఫ్‌లో ల్యాండ్ ఎక్వయిర్ చేసి ఈ సంవత్సరం 50 టిఎంసి నీటిని సోమశిలలో స్టోర్ చేసుకునే విధంగా ప్రోగ్రాం చేసుకుంటున్నాము . అందుకే కడప జిల్లా జాయింట్ కలక్టరును తెలుగుగంగ ప్రాజెక్టుకు స్పెషల్ కలక్టరుగా చేసి అన్ని అధికారాలు ఇచ్చి ఈ 14 గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి ఒక టీం ఎంఆర్‌వో నేతృత్వంలో ఏర్పాటుచేసి పనిచేయించడం జరుగుతున్నది . నెలరోజులలో కాంపెన్సేషన్ ఇవ్వడం జరుగుతుంది . ఖరీఫ్‌లో 50 టిఎంసి సోమశిలలో స్టోర్ చేసి నెల్లూరులో పెన్నా డెల్టా, సంగం ఆనకట్ట నార్త్‌ఫీడర్ ద్వారా తెచ్చి సౌత్‌ఫీడర్ ద్వారా సాగునీరు అందించే ప్రయత్నం చేయబోతున్నామని గౌరవసభ్యు లకు తెలియజేస్తున్నాను .
సా. 6.20

అదే విధంగా పెద్దలు మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ, ఒక కామెంట్ చేసారు. నా మటుకు నాకు అది అన్‌ఛారిటబుల్ కామెంట్ అనిపించింది. వారు చేసిన కామెంట్ ఏ విషయంలో అంటే, ఆల్‌మట్టి నుంచి మనం వాటర్ తెచ్చుకోలేకపోయామని, కొత్త ట్రిబ్యునల్ విషయంలో అన్ని రాజకీయ పార్టీల యొక్క అభిప్రాయాలు తీసుకోవడంలో కాని, కర్ణాటకతో దౌత్యం నెరపడంలో కాని, మనం సరిగ్గా వ్యవహరించలేదని, రీజినల్ పార్టీ కాబట్టి నేషనల్ ప్రాస్పెక్టివ్‌లో ఆలోచించలేదని చెప్పారు. ఆ విషయాన్ని నేను స్పోర్టివ్‌గా తీసుకున్నాను, ఇప్పుడు నేను చెప్పే విషయాలను వారు కూడా స్పోర్టివ్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ 125 సంవత్సరాల చరిత్ర కలిగిన జాతీయ పార్టీ. అనేక విషయాలపై ఆ పార్టీకి జాతీయ విధానాలు వుంటాయి. రీజినల్ పార్టీగా మా తెలుగుదేశం పార్టీకి సంబంధించి రాష్ట్ర ప్రయోజనాలు మా విధానాలుగా వుంటాయి. దాని

విషయంలో మేము మీతో డిఫర్ కావడం లేదు. మీకు నేషనల్ ప్రాస్పెక్టివ్ వుండవచ్చు. మా వరకూ మాకు రాష్ట్ర ప్రయోజనాలే విధానాలుగా వుంటాయి. మీ జాతీయ విధానాలు ఎట్లా వున్నాయి అంటే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారు చెబుతారు, ఉచిత విద్యుత్ సాధ్యం కాదని. .....

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మంత్రిగారిని ఈ రాష్ట్రం వరకూ కన్‌ఫైన్ అయి, నీటి విధానాల గురించి మాట్లాడమనండి, నాకు అభ్యంతరం లేదు. ఉచిత విద్యుత్‌ను గురించి, ఇతర విధానాల గురించి, ఈ సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడడం సబబైంది కాదు. నేను చెప్పింది ఏమిటంటే, మీరు ఇతర రాష్ట్రాల నుంచి ఈ రాష్ట్రానికి సంబంధించిన సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజక్ట్స్ క్లియరెన్స్ విషయంలో మీరు స్టేట్స్‌మన్‌గా ఎదిగి, ఈ రాష్ట్రానికి మేలు జరిగేటట్లు ఇతర రాష్ట్రాలతో సంప్రతింపులు చేస్తే, నష్టం ఏమీ లేదని చెప్పాను. అయితే మంత్రిగారు రిటార్డ్ చేసుకుంటున్నారు, రిటార్డ్ చేసుకోవడంలో ఆయనకు శక్తిసామర్థ్యాలు వుంటే, నాకు అభ్యంతరం లేదు కాని, ఈ సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడితే నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటుంది.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి నేషనల్ ప్రాస్పెక్టివ్ ఏ విధంగా వుంది అంటే, జాతీయ స్థాయిలో విద్యుత్ విధానం ఒక రకంగా వుంటుంది, రాష్ట్రంలో విద్యుత్ విధానం ఒక రకంగా వుంటుంది, అదే వారి నేషనల్ ప్రాస్పెక్టివ్. స్థానిక సంస్థల యొక్క స్వరూపం ఏ విధంగా వుండాలి అనేది జాతీయ స్థాయిలో ఒక రకంగా వుంటుంది, ఇక్కడ ఒక రకమైన అభిప్రాయం వుంటుంది. అదే వారి నేషనల్ ప్రాస్పెక్టివ్.

కృష్ణా వాటర్ ట్రిబ్యునల్‌కు సంబంధించి రెండు సార్లు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతినిధులు వచ్చారు. మా ముందు గొడవ పడ్డారు, ప్రెస్ వారి ముందూ గొడవపడ్డారు. అదే వారి నేషనల్ ప్రాస్పెక్టివ్. ఈ సభలో ఇక్కడే నిన్న పిన్నమనేని వెంకటేశ్వరరావు గారు పులిచింతల ప్రాజక్ట్ కట్టి తీరాలని అన్నారు. ఇప్పటికిప్పుడు అర్ధ గంట క్రితం గోవర్ధన రెడ్డిగారు పులిచింతల ప్రాజక్ట్ కట్టవలసిన అవసరం లేదని అన్నారు. ఇది వారి నేషనల్ ప్రాస్పెక్టివ్. కాబట్టి కాంగ్రెస్ పార్టీ విధానాలు ఎట్లా వుంటాయంటే, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తారు, వచ్చిన తరువాత అభివృద్ధిని గురించి మరచిపోతారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడడం, అవినీతికి పాల్పడడం, ముఖ్యమంత్రులను మార్చుకోవడం వారి విధానం. కాని రాష్ట్ర ప్రగతి, రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడం తెలుగుదేశం పార్టీ విధానం. కాబట్టి మీరు ఒక రీజినల్ పార్టీగా తెలుగుదేశం పార్టీకి నేషనల్ ప్రాస్పెక్టివ్ లేదని మాట్లాడడం సరియైంది కాదు.

కృష్ణా జలాలకు సంబంధించి ఆంధ్ర రాష్ట్రానికి త్రాగునీరు కావాలని అడిగిన విషయంలో మాతోపాటు మీరూ వున్నారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమిల్లి జనార్ధన రెడ్డి గారు, జైపాల్ రెడ్డి గారూ, ప్రధాన మంత్రి వాజ్‌పాయ్ గారు కూడా ఆంధ్ర ప్రదేశ్‌కు కొంత నీరు ఇవ్వమని అడిగారు. కాని కర్నాటక ప్రభుత్వంతో మనం ఎన్నిసార్లు మాట్లాడినా, సంప్రతించినా, ముఖ్యమంత్రి గారు స్వయంగా 10 సార్లు టెలిఫోన్ చేసి మాట్లాడినా, ఢిల్లీలో కృష్ణగారు కలిసినపుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడినా, దావోస్‌లో కృష్ణగారు కలిసినపుడు మాట్లాడినా, ఏనాడూ ఈ విషయంలో ఈ రోజు వరకూ, ఆ ప్రభుత్వం సానుకూలంగా స్పందించ లేదు. మనకు తెలుసు కర్నాటక ప్రభుత్వం కృష్ణా జలాల విషయంలో ఏ విధమైన వైఖరి ప్రదర్శించినదీ, ఏ విధంగా మన రాష్ట్రంతో వ్యవహరించినది.

తుంగభద్ర హై లెవెల్ కెనాల్ విషయంలో కాని, పారలల్ కెనాల్‌కు పర్మిషన్ ఇవ్వాలి అంటే కర్నాటక ప్రభుత్వం అప్రోచ్ ఏ రకంగా వుంటుంది అనేది మనకు తెలుసు. ఆర్.డి.ఎస్. కెనాల్‌కు సంబంధించి మా నీరు మీరు ఎక్కువగా వాడుతున్నారు, మీరు ఎక్కువ ఆయకట్టు ఇరిగేషన్‌లోకి తీసుకువస్తున్నారు అంటే ఏ విధంగా వారి అప్రోచ్ వుంటుంది అనే విషయం కూడా మనకు తెలుసు. కృష్ణా జలాల నుంచి మన వాటా నీరు సరిగా తీసుకురాలేకపోయారు, దౌత్యం సరిగా చేయలేకపోయారని, కర్నాటక

ప్రభుత్వం అప్రోచ్ బాగానే వుంది, మన ప్రభుత్వం అప్రోచ్ బాగా లేదని చెప్పే ప్రయత్నం చేసారు మైసూరా రెడ్డి గారు. ఆయన సీనియర్ మెంబర్, అన్ని విషయాలూ బాగా తెలిసిన వ్యక్తి, ఆ రకంగా మాట్లాడడం మంచిది కాదు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకూ కూడా జాతీయ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. ప్రధాన మంత్రి ఎలక్షన్స్‌లో కాని, రాష్ట్రపతి పదవికి అభ్యర్థి ఎంపిక విషయంలో కాని, ఇతర విషయాలలో కాని తెలుగుదేశం పార్టీ ఒక స్పష్టమైన వైఖరితో ముందుకు పోతోంది. ఈనాడు రాష్ట్ర రాజకీయాలనే కాదు, దేశ రాజకీయాలను కూడా ప్రభావితం చేసే స్థాయికి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఎదిగింది కాబట్టి దయచేసి మాది రీజినల్ పార్టీ, అందుచేత నేషనల్ ప్రాస్పెక్టివ్ లేదని మాట్లాడడం సరియైంది కాదు.

మీరు నేషనల్ పార్టీగా వుంటూ రీజినల్ ఇంబాలెన్సెస్, రీజినల్ డిఫరెన్సెస్ డవలప్ చేసే విధంగా తయారై, జిల్లాకు ఒక రకంగా, రాష్ట్రానికి ఒక రకంగా ప్రాంతాలకు ఒక రకంగా విధానాలను పెట్టుకుని, గల్లీ నుంచి ఢిల్లీ వరకూ నాయకులకు అనేక అభిప్రాయాలు వుంటాయి కానీ పార్టీ విధానం వుండదు. ఆ చరిత్ర మీది, మా పార్టీది కాదు. మా పార్టీకి ఖచ్చితమైన విధానం వుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మేము కట్టుబడి వున్నాము. ఈనాడు ప్రధానంగా ప్రాజక్ట్‌లను అన్నీ కూడా ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకువెళ్లాలని బడ్జెట్‌లో పొందుపరచిన మేరకు నిధులను ఖర్చు చేయాలని దృఢ సంకల్పంతో వుంది ఈ ప్రభుత్వం.

చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. ప్రాజక్ట్‌లకు బడ్జెట్‌లో ఎలొకేషన్ చేస్తున్నారు కాని ఖర్చు పెట్టడం లేదని అన్నారు. ఐ డు అగ్రీ. కొన్ని విషయాలలో క్లియరెన్స్ లేకుండా వున్నాయి, కొన్నిటికి పొలిటికల్ కంపల్షన్స్ వస్తున్నాయి. అటువంటి చోట్ల ఖర్చు పెట్టడం వీలు కావడంలేదు. ఖర్చు పెట్టని వాటిని ఎత్తిచూపుతున్నారు కాని ఎక్కువ ఖర్చు పెట్టి పూర్తి చేస్తున్న వాటి గురించి, స్పీడ్‌గా ముందుకు వెళుతున్న వాటి గురించి ఏమీ మాట్లాడడం లేదు. ఈ సంవత్సరం రు.2178 లను మనం ప్లాన్ బడ్జెట్‌లో చూపించుకున్నాము. ఆ మొత్తాన్ని ప్రణాళికా బద్ధంగా ఖర్చు చేసి, కాంటెంప్లేటెడ్ ప్రాజక్ట్‌లను, ఇంకా ఇతర ప్రాజక్ట్‌లను ఈ సంవత్సరం కంప్లీట్ చేయాలని కూడా ఆలోచన చేస్తున్నాము.

అంతే కాకుండా ఇంకొక విషయం, ఈనాడు నీటి వినియోగదారుల సంఘాల గురించి మాట్లాడుకోవలసిన అవసరం కూడా వుంది. 1997-98లో ఎ.పి.మేనేజ్‌మెంట్ ఆఫ్ ఫార్మర్స్ యాక్ట్‌ను తెచ్చుకున్నాము. దాని ద్వారా మన రాష్ట్రంలోని మైనర్, మీడియం ఇరిగేషన్ సిస్టమ్స్‌లో కొంత గ్యాప్ ఆయకట్టను బ్రిడ్జ్ చేసుకోగలిగాము. ఆ ఫార్మర్స్ బాడీస్‌ను మరింత స్ట్రెంగ్దెన్ చేయాలనే ఆలోచనతో ఆ యాక్ట్‌లో సవరణలను తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నాము. వాటికి ఏప్రిల్ మాసంలో ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తున్నాము. ఈనాడు మన ముందు అనేక ఆలోచనలు వున్నాయి. 30, 40 సంవత్సరాలకు ముందువ ఏ రకంగా నీరు వుండేది, వర్షాలు పడితే ఏ విధమైన పరిస్థితులు వుండేవి, ఈనాడు ఏ రకమైన పరిస్థితులు వున్నాయి, ఎందుకు ఈ రకమైన పరిస్థితి వచ్చిందని ఆలోచిస్తే, ఈనాడు నీటిని ఎక్కువగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాము, అది రెయిన్ వాటర్ కాని, గ్రౌండ్ వాటర్ కాని.

అయితే రాష్ట్ర ప్రజలు కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. ఈనాడు వాటర్ రిసోర్సెస్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేయడమే కాకుండా వాటర్ రిసోర్సెస్‌ను ఏ విధంగా కన్‌జర్వ్ చేయగ లుగుతాము, ఏ విధంగా వాటర్ బాడీస్‌ను మెయిన్‌టెయిన్ చేయగలుగుతామని సీరియస్‌గా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

సా.6.30

అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏప్రెలు మాసంలో వాటర్ కన్‌జర్వేషన్ క్యాంపేన్‌ని పెద్ద ఎత్తున టేకప్ చేయాలనే ఆలోచన చేస్తున్నది. ఈనాడు వరల్డ్ వాటర్ పాలసి ,నేషనల్ వాటర్ పాలసి ఉన్నాయి. ఈ సంవత్సరాన్ని ఫ్రెష్ వాటర్ ఇయర్‌గా డిక్లేర్

చేశాము. అదీ కాకుండా ఫ్రెష్ వాటర్‌పైన పెద్ద ఎత్తున క్యాంపేన్ టేకప్ చేస్తున్నాము. దానికి అనుగుణంగా స్టేట్ వాటర్ పాలసీని తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో కూడా కన్‌జర్వేషన్ క్యాంపేన్ టేకప్ చేయాలని ఆప్టిమమ్ యుటిలైజేషన్ ఆఫ్ వాటర్‌ని ఏ రకంగా చేయాలి, వాటిని ఏ విధంగా కన్‌జర్వ్ చేయాలి, గ్రౌండ్ వాటర్‌ని ఏ విధంగా కన్‌జర్వ్ చేయాలనే ఆలోచనతో వాటర్ కన్‌జర్వేషన్ క్యాంపేన్ ఏప్రెల్‌లో టేకప్ చేయడానికి ముందుకు పోతున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఈ ఇరిగేషన్ సిస్టమ్స్ అన్నీ పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్స్ పూర్తి చేసుకోవడానికి ఫైనాన్షియల్ ఇన్‌స్ట్యూషన్స్‌తో టైఅప్ చేసుకొని ఈ ప్రాజెక్ట్స్ వేగంగా తీసుకొనివెళ్లి వెనకబడిన ప్రాంతాలలో సాగునీటి వనరులు కల్పించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందు భాగంలో ఉంటుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావుః అధ్యక్షా, ..

ఛైర్మన్ః మిగతా ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారు రిప్లయి ఇచ్చిన తరువాత మాట్లాడండి...

శ్రీ కాగిత వెంకటరావుః అధ్యక్షా, నిన్న కూడా మాట్లాడుకున్నప్పుడు ఈనాడు డిమాండ్స్ మీద రిప్లయి చెప్పుకుందామని అనుకోవడం జరిగింది. రాత్రి కాంగ్రెస్ పార్టీవారితో కూడా మాట్లాడడం జరిగింది. ఈనాడు నలుగురు మంత్రులు రిప్లయి చెబితే దాని మీద క్లారిఫికేషన్ అడిగితే మంత్రులు తరువాత చెబుతారు. ఒకదాని మీద అయితే మిగిలినవి ఆగిపోతాయి. కాబట్టి తరువాత అడిగితే సరిపోతుంది. అనుకొన్న విధంగా సభను నడిపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావుః అధ్యక్షా, భగవంతుని దయవల్ల నేను 20 సంవత్సరాల నుండి ఇక్కడ ఉన్నాను. డెప్యూటీ స్పీకర్‌గా పని చేశాను. ఎప్పుడయినా సాంప్రదాయం ఏమంటే, ఒక మంత్రిగారి పద్దు సెపరేట్‌గా ఉంటుంది. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పవర్ ఇలా విడివిడిగా ఉంటాయి. అనేకసార్లు సభలో పెట్టాము. పాస్ చేశాము. అన్నీ ఒక తాటిన కట్టడం మంచిది కాదు. క్వాలిటి కూడా దెబ్బ తింటుంది. ఏ పద్దుకు ఆ పద్దు పాస్ చేస్తె బాగుంటుంది.

ఛైర్మన్ః డిస్‌కషన్ అంతా కలిపి చేశారు. ముగ్గురు మంత్రులు రిప్లయి ఇచ్చిన తరువాత అందరూ క్లారిఫికేషన్ అడిగితే బాగుంటుంది. అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని చెబుతున్నారు. ఆ విధాంగా చేస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః బిఏసికి సంబంధించినంత వరకూ చెబుతాను. దేవేందర్‌గౌడ్‌గారు ఇక్కడే ఉన్నారు. దివాకరరెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. మేము అందరమూ ఉన్నాము. మా ప్రక్కన ఉన్న చంద్రశేఖరరావుగారు ఉన్నారు. గ్రూపులు ఇస్తే చేయడం బాగుంటుంది. ఆ గ్రూపులవారీగా డిస్‌కస్ చేద్దాము. ఒక డిమాండ్‌కి సంబంధించి క్లారిఫికేషన్ దీని తరువాత అన్నింటికి కలిపి క్లారిఫికేషన్ అంటే పూర్తిగా తప్పు. అన్నింటిని కలిపి ఒకటే అయితే ప్రయోజనం ఉండదు. వెంకటేశ్వరరావుగారికి తెలుసు. ఆయన ఆ విధంగా ఇవ్వవలసిన పని లేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః డిస్‌కషన్ చేసేప్పుడు అన్నీ కలిపి చేయాలనుకున్నారు, వాస్తవం. పద్దులు ఆమోదించినప్పుడు ఏ డిపార్ట్‌మెంట్‌కి ఆ డిపార్ట్‌మెంట్ రావలసిన అవసరం ఉంది. అటు వైపునుండి కూడా తుమ్మల నాగేశ్వరరావుగారు కూడా సానుకూలంగా స్పందిస్తున్నారు. అలాగే కానివ్వండని అంటున్నారు. కాబట్టి తమరు మొదట ఇరిగేన్, ఆర్ అండ్ బి తరువాత ఎలక్ట్రిసిటి తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం): ఏ పద్దుకు సంబంధించింది ఆ పద్దుకు తగిన క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇవ్వమనండి, మాకు కూడా అడగడానికి క్లారిటీ ఉంటుంది.

డా.యం.వి. మైసూరారెడ్డి: ఇరిగేషన్ శాఖామాత్యులు ఇంతకుముందు లెక్చరర్ కాబట్టి, ఇరిగేషన్ మీద మంచి లెక్చర్ ఇచ్చారు...

ఛైర్మన్: రెండవ పద్దును కూడా కలిపి మాట్లాడవచ్చు. కాబట్టి మినిస్టర్ ఫర్ మైనర్ ఇరిగేషన్.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, 100 ఎకరాల నుండి 5,000 ఎకరాల వరకూ ఆయకట్టు వనరులను చిన్నతరహా వనరులుగా వర్గీకరించడం జరిగింది. ఎన్నో వేల కోట్లు ఖర్చు చేసి దశాబ్దాల పాటు నిర్మాణం కొనసాగించి ఏదో కొద్ది మాత్రము మేలు జరిగే భారీ ప్రాజెక్టులకన్నా , ఈ చిన్నత రహా ప్రాజెక్టులు సత్వర ప్రయోజనాలు కల్పించే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అవసరాలను ప్రజలందరూ గుర్తించారు. అదేకాకుండా, ఈ చిన్న తరహా నీటి ప్రాజెక్టుల గురించి ఎక్కువగా నిపుణులు అవసరం లేదు. లబ్ధిదారుల్లో ఎక్కువ పరిజ్ఞానం అవసరం లేకుండా అవి కట్టుకోవడానికి వీలుంటుంది. లోకల్ లేబర్‌తో కట్టుకోవచ్చు. ఈ విధంగా పూర్తి స్థాయిలో ఈ రాష్ట్రంలో ఉన్న కొద్ది బేసిన్‌లలో ఉన్న నీటి సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలో తేవాలంటే చిన్న నీటి పారుదలకి అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రజలందరూ దీనిని గుర్తించవలసిన అవసరం ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు దేశంలోనే మొట్టమొదటి సారిగా పూర్తిగా రైతుల భాగస్వామ్యంతో 4,948 చెరువులపై కనీస పునరుద్ధరణ పనులు చేపట్టి 3,10,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే లక్ష్యంగా పెట్టుకొన్నది. అదేకాకుండా, నాబార్డ్‌వారు ఆర్ఐడిఎఫ్ 1 నుండి 7 వరకూ దాదాపు 202 ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది.

అదేవిధంగా, ఆర్ఐడిఎఫ్ 8లో 58 ప్రాజెక్టులను తీసుకోవడానికి సిద్ధంగా ఉందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అదేవిధంగా, ఇప్పటివరకూ 4,948 చెరువులపై కనీస పునరుద్ధరణ పనులు చేపట్టి 3,657 చెరువుల పనులు పూర్తి చేయడం జరిగింది. తద్వారా రాష్ట్రంలో 2,50,064 ఎకరాలను స్థిరీకరించడం జరిగింది. కొత్త ప్రాజెక్టుల క్రింద 112 నూతన పథకాలను పూర్తి చేసి 63,000 ఎకరాలను తీసుకోవడం జరిగింది. చాలా మంది సభ్యులు మైనర్ ఇరిగేషన్ గురించి మాట్లాడలేదు. రాంనారాయణ, సత్యనారాయణ, నోముల నర్సింహయ్య, బ్రహ్మయ్యగార్లు మాత్రం మాట్లాడడం జరిగింది. మెదక్ జిల్లాకు ప్రత్యేకమయిన ప్యాకేజ్‌ను ఇస్తున్నారాఅని సత్యనారాయణగారు మాట్లాడారు. ఈసారి బడ్జెట్‌లో ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని ఈ రాష్ట్రంలో ఎక్కడయితే పెద్ద ప్రాజెక్టులురావో అక్కడ చిన్న తరహా నీటిప్రాజెక్టులను తీసుకురావాలని ఆరు జిల్లాలను ప్రత్యేక ప్యాకేజ్‌లోకి తీసుకురావడం జరిగింది.

అందులోమెదక్ జిల్లా కూడా ఒకటిగా ఉందని సత్యనారాయణగారికి తమద్వారా తెలియచేస్తున్నాను. బ్రహ్మయ్యగారు కూడా చెప్పారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఏ విధంగా ఇస్తున్నారో ,మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఏ విధంగా వనరులు ఉన్నాయనేది వారుచెప్పారు. ఇది అందరికి తెలిసిన విషయమే. అక్కడ లభించే వనరులతో, శ్రామికులతో ఈనాడు ఈ ప్రాజెక్ట్ అతి తక్కువ కాలంలో చేపట్టడానికి వీలుంటుంది. రాంనారాయణ రెడ్డిగారుకూడా చెప్పడం జరిగింది. గత 2001 అక్టోబరులో వరదలు సంభవించినప్పుడు నెల్లూరు జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు రావడం, చెరువులు గండ్లు పడడం జరిగింది. నేను అక్కడికి వెళ్లినప్పుడు దాదాపు 217 గండ్లుపడిన చెరువులు నా దృష్టికి వచ్చినప్పుడు నేను హైదరాబాదుకు వచ్చిన తరువాత పూర్తి వివరాలను పంపించమన్నాను. నెల్లూరు జిల్లా ఒక్కటే కాదు. అక్కడున్న రైతాంగాన్ని ఆ రోజు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మొత్తం రాష్ట్రంలో ఎక్కడయితే చెరువులు గండ్లు పడ్డాయో వాటి నిర్మాణాలను తీసుకోవాలనే ఉద్దేశ్యంతో లెక్కలు చెప్పించుకోవడం జరిగింది.

సా.6.40

217 చెరువులు నేను విజిట్ చేసినప్పుడు ఉంటే, మాకు ప్రపోజల్స్ 277 వచ్చాయి. నెల్లురు జల్లాలో ఎందుకంత వ్యత్యాసం వచ్చిందో చూడడానికిఒక హై లెవల్ కమిటిని పంపించడం జరిగింది. గత అసెంబ్లీ సమావేశాల్లో మన ముఖ్యమంత్రి గారు రు.23కోట్ల ఉంటే మరో మూడు కోట్లు ఎక్కువగా చేయాలని చెప్పడం జరిగింది. ఆ ప్రపోజల్‌ని బడ్జెటులో పెట్టుకోవడం జరిగింది. రాష్ట్రంలో 2001వ సంవత్సరం అక్టోబర్‌లో వచ్చిన వరదల వల్ల గండ్లు పడిన చెరువులే కాకుండా, రెండు వేల సంవత్సరం, అంతకు ముందు సంవత్సరాల్లో గండ్లు పడిన చెరువులను కూడా పూర్తి స్థాయిలో శాశ్వత పద్ధతిలో రిపేర్స్ చేయించాలనే ఉద్ధేశ్యంతో తెప్పించుకోవడం జరిగింది. ఇప్పటికి 453 చెరువుల నిర్మాణం చేపట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నెల్లూరు జిల్లాకి హై లెవల్ కమిటిపంపగా వారు జిల్లా మొత్తం పర్యటించడం జరిగింది. కొన్ని చెరువులకు మాత్రమే వారు ప్రపోజల్స్ పంపించారు. అవి బడ్జెటులో పెట్టుకోవడం జరిగింది.

గ్రౌండ్ వాటర్ శాఖ కూడా నా పరిధిలోకే వస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా, ప్రప్రధమంగా గ్రామీణ స్థాయి వరకు భూ గర్భ జలాల అంచనా వేసింది మన రాష్ట్రమే అని తెలియజేయడానికి గర్విస్తున్నాను. మనకు ఉన్న నదుల క్రింద 40 బేసిన్స్ ఉన్నాయి. సబ్ బేసిన్స్ 81 ఉంటే, గ్రౌండ్ వాటర్ బేసిన్‌గా 1195 ని విభజించడం జరిగింది. ఆ విధంగా 1195 గ్రౌండ్ బేసిన్స్‌తోనే గ్రామీణ స్థాయి వరకు అంచనాలు వేసింది. దేశంలోనే మన రాష్ట్రం మొట్ట మొదటి గ్రామీణ స్థాయిలో భుగర్భ జలాలను అంచనా వేసిందని తెలియజేస్తున్నాను. నీటి సామర్థ్యం ఎంత ఉందో అంచనా వేసి 625 మండలాలకు సంబంధించి ఇప్పటికే తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పుస్తకాలు ప్రింట్ చేసి ఆయా జిల్లాలకు, ఎమ్.ఎల్.ఏ. లకు పంపించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. గ్రౌండ్ వాటర్ నిమిత్తం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, నీరు-మీరు కార్యక్రమం తీసుకొన్నారని సభ్యులు అన్నారు. రాజకీయ నాయకుల వత్తిళ్ల వల్ల, అవసరం లేని అనేక చోట్ల కూడా నిర్మాణాలు చేపట్టిన సంగతి మీ దృష్టికి తెస్తున్నాను. ఆ పద్ధతి ఇకపై ఉండకూడదని, ఎక్కడైతే గ్రౌండ్ వాటర్ పొటెన్షియల్ తక్కువ ఉందో, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ వారు రికమండ్ చేసిన చోట RIDF 8 పనులు చేపట్టాలని అంచనాలు తయారు చేసి, ఈ పుస్తకం తయారు చేసి, గ్రామీణ ప్రజలకు తెలియజేసే విధంగా గ్రౌండ్ వాటర్ పరిస్థితిని రాష్ట్ర ప్రజలకు వివరించాలని ఈ శాఖ వారు చేశారు. వచ్చే 22వ తేదీన వరల్డ్ వాటర్ డే జరుపుకొంటున్నాము. జల జాగృతి ప్రోగ్రామ్‌ని ముఖ్యమంత్రి గారు ప్రకటించబోతున్నారు. ఆ నాడు అందరికి పుస్తకాలు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. అధికారులు ఎవరి వత్తిళ్లకు లోను కాకుండా, ఎక్కడ గ్రౌండ్ వాటర్ తక్కువగా ఉందో అక్కడ పనులు చేసే విధంగా, గ్రౌండ్ వాటర్ శాఖ తరపున గౌరవ సభ్యులందరిని కోరుతున్నాను.

సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య, రాజశేఖరరెడ్డి గారు, పార్ధసారధి గారు, కట్ మోషన్స్ ఇచ్చారు. ఒంటిమిట్ట చెరువు గురించి అడిగారు. ఎల్.ఓ.సి. మళ్లీ లిఫ్ట్ ఇరిగేషన్‌లో పొల్గొనప్పుడు జన్మభూమిలో పొల్గొనప్పుడు, ఎల్ఓసి రు.90 లక్షల వరకు బకాయిలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఈసారి బడ్జెటులో అవి పెట్టుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, తమరు రాయలసీమ నుంచి వచ్చి అధ్యక్షా స్థానంలో ఉన్నారు. రికార్డులు మా దగ్గర ఉంటాయి. భారీ నీటిపారుదల శాఖ మంత్రి గారు గంటసేపు ప్రసంగించారు. అందులో కేవలం 5 నిమిషాలు మాత్రమే కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ గురించి చెప్పారు. నేను నేషనల్ పర్‌స్పెక్టీవ్ నుండి సబ్ రీజియన్‌లోకి వెళ్లాను. మంత్రి గారు మాట్లాడిన విధానం వల్ల ప్రజలలోకి రాంగ్ మెస్సేజ్ వెళ్లే ప్రమాదం ఉంది. ఇతర రాష్ట్రాలతో , పొరుగు రాష్ట్రాలతో తగాదాలు ఉందంటే, మీరు లౌక్యం ప్రదర్శించి, చాణక్య నీతిని ప్రదర్శించి రాష్ట్రాన్ని కాపాడాలని అన్నానే కానీ నేషనల్ పర్‌స్పెక్టీవ్‌లో వెళ్లి మన రాష్ట్ర ప్రయోజనాలు ఇతరులకు దానం చేయమని చెప్పలేదు. ఆ సెన్స్‌లో తీసుకోవాలని మంత్రి గార్ని కోరుతున్నాను. మంత్రి

గారు 50నిమిషాల పాటు లెక్చర్ బాగా ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో నీరు వరద పారినట్లు పారింపజేశారు. కాబట్టి తెలంగాణా మిత్రులు ఆందోళనను విరమించుకొంటే మంచిందని కోరుతున్నాను. మంత్రి గారు చెప్పినదాన్ని బట్టి చూస్తే, అంతా తెలంగాణా నిధులు, తెలంగాణాలో నీరే ఉన్నట్లు కనిపించింది. ఆంధ్ర ప్రదేశ్ కనిపించలేదు. ప్రకాశం జిల్లా వెలిగొండ రిజర్వాయర్ కానీ, రాయలసీమ ప్రాంతంలో హంద్రీ-నీవా, గండికోట ప్రాజక్టుల కేటాయింపులు అధికంగా కేటాయించి పుష్కలంగా ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి, వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. స్పీచ్ బాగానే ఉంది. కానీ అందరూ శ్రీవైష్ణవులే కానీ బుట్టలో చేపలు గల్లంతైన చందంగా ఉంది. గాలేరు-నగరి ప్రాజక్టులో అంతర్భాగమైన గండికోట ప్రాజక్టు జలాశయం ముంపులో ఇళ్లు పోతే హోం శాఖ మంత్రి గారు, గృహనిర్మాణ శాఖ మంత్రి గారు వచ్చి శంకుస్థాపనలు చేశారు. దీనికి రూ.17 కోట్లు గత బడ్జెటులో పెట్టి నేడు రెండు కోట్లకి ఎందుకు తగ్గించారు. అత్యంత ప్రాధాన్యత గల ప్రాజక్టు ఇది. గతంలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి గా ఉండి మూడు పర్యాయాలు శంకుస్థాపన చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు కూడా శంకుస్థాపన చేశారు. సేద్యం, నీటిపారుదల రంగాలలో భారీగా నిధుల కేటాయించినప్పుడు ఈ ఒక్క ప్రాజక్టు చేసుకొన్న పాపం ఏమిటని అడుగుతున్నాను.

మైనర్ ఇరిగేషన్ మంత్రి గారి రిప్లయ్ మైనర్‌గానే ఉంది. మేజర్‌గా ఎదగడం లేదు. ఎదగాలని కోరుకొంటున్నా ఎదగడం లేదు. నేను డిమాండ్స్‌పై ప్రసంగించే సమయంలో ఈ డిమాండ్స్ వచ్చాయి. ఎక్కడైతే డార్క్ ఏరియాస్ ఉన్నాయో అక్కడ టాప్ ప్రయారిటీ ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి గారు జల జాగృతి ప్రోగ్రామ్ పెడతామన్నారు. మంచిది. అనంతపూర్, మహబుబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో డార్క్ ఏరియాస్ ఉన్నాయి. నీరు మీరు క్రింద ఎన్ని నిధులు కెటాయించారు? రాష్ట్రం మొత్తం మీద కేటాయించారా? లేదా. ఈ ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారా. తప్పు చెపితే మా దగ్గర రికార్డ్స్ ఉన్నాయి సరిగా సమాధానం చెప్పమనండి.

(అంతరాయం)

మేము ప్రతిపక్షంలో ఉన్నాము. సమాధానాలు అడుగుతాము. సరైన సమాధానాలు వారు చెపితే సంతృప్తి చెందుతాము. గొడవపడాలని మాకు లేదు. డ్రిప్ ఇరిగేషన్‌క్రింద అనంతపూర్‌లో ఒక రకమైన సబ్సిడీ, కడపలో మరో రకమైన సబ్సిడీ మరో ప్రాంతంలో మరో రకమైన సబ్సిడి ఇస్తున్నారు. దీనికి గాను రాబోయే సంవత్సరంలో రూ.1200కోట్లు కేటాయిస్తామని అన్నారు. అనామకంగా ఈ పద్దు వదలదలచుకోలేదు. కాబట్టి రైతులకు ఇచ్చే సబ్సిడీ రాష్ట్రం అంతా ఒకే రకంగా ఉందా? ఒక్కో జిల్లాకి ఒక్కో రకంగా ఉందా? తెలియజేయాలి.

సా.6.50

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, మినిష్టర్ గారు చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి వచ్చినపుడు కరీంనగర్, వరంగల్ రెండు జిల్లాల మధ్యలో తీవ్రమైన అగాథం ఏర్పడుతోంది. అక్కడ వరద కాలువ పైన నిర్మాణం జరగాలి. దాని నిర్మాణానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. కానీ కేటాయింపులు రూ. 65 కోట్లు మాత్రమే కేటాయించామని చెబుతున్నారు. ఈ విధంగా రూ. 65 కోట్లతో ఎన్ని సంవత్సరాలలోపు వరద కాలువ నిర్మాణం చేయడం జరుగుతుంది? అది జరుగకపోతే మా విద్ద వున్న పరిస్థితులలో మంత్రి గారు మా కరీంనగర్ కు రావలసినటువంటి వాటర్‌ను అంతా కూడా వరంగల్ జిల్లాకు తీసుకుపోవాలనే ప్రయత్నంలో వున్నారు. మరి ఈ రెండు జిల్లాల మధ్య అగాధం నుంచి బయట పడాలంటే వరద కాలువ నిర్మాణం చేయడానికి ఎంతైనా ప్రాధాన్యత వుంది ఆ ప్రాముఖ్యతను మంత్రి గారు స్వయంగా వరంగల్ జిల్లాకు చెందిన వాస్తవ్యులు కాబట్టి ఆ తెలంగాణాకు ఈ వరద కాలువ నిర్మాణం చేపట్టకుండా మిగతా గోదావరి జలాల గురించి ఏ విషయాలు మాట్లాడినా అది అత్యంత యోగ్యం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి వరద కాలువ

నిర్మాణం చేపట్టాలి . ఎల్లంపల్లి ప్రాజెక్టులో 39 టిఎమ్‌సిల నీరు వుంది అయినప్పటికీ వాటిని అక్కడ వున్నటువంటి ఎటిపికి 5 టిఎమ్‌సిల నీరు ఇచ్చి, మిగతా ఎల్ఎమ్‌డిలో ఉన్న రిజర్వాయరుకు 25 టిఎమ్‌సిల నీటిని లిఫ్ట్ ద్వారా తీసుకురావాలని , ఆ ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దాని వల్ల వరంగల్, కరీంనగర్, నల్గొండ , ఖమ్మం జిల్లాలలో అనేక రకాలుగా ప్రాధాన్యం చేకూరే అవకాశం వుందని, ఆ అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి మన మంత్రిని అడుగుతన్నాము. వారు ఎన్ని కేటాయింపులు చేశారన్నది డిమాండ్స్‌లో చెప్పాలి. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి స్పష్టంగా చెప్పాలి దాని నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పోతే నీరూ మీరూ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ కుంటలు, చెరువులు అన్నీ అనేక సంవత్సరాల నుంచి 1983 నుంచి వరద కాలవ వచ్చినప్పటి నుంచి 1986లో వరదలు వచ్చినపుడు చెరువులు కుంటలు తెగిపోయాయి. వాటిని నీరు మీరు కార్యక్రమం ద్వారా రిపేర్ చేయకుండా జాప్యం చేస్తున్నారు. దానికి ప్రత్యేకమైన కేటాయింపులు వున్నాయని మైనర్ ఇరిగేషన్ మంత్రి గారు చెప్పారు. అనేక చెరువులు కుంటలు గట్లు తెగిపోయాయి. ప్రత్యేకంగా నా నియోజక వర్గంలో వున్న కొన్ని చెరువుల విషయంలో , నక్కవాగు ప్రాజెక్టు, శ్రీరాంపూర్ మండలంలో విన్న దాని గురించి మంత్రి గారికి చెప్పాము. మా జిల్లాలో ఉద్యమాలు చేశారు. దాని మీద మా మిత్రులు పాద యాత్రలు చేసి ఉద్యమం చేశారు. అందులో చెరువులకు కుంటలకు రిపేర్స్ చేయాలని అన్నారు. నిధులు కేటాయించాలని కోరుతున్నాను. మీరు డిమాండ్స్ చదువుతూ కట్‌మోషన్స్ విరమించుకుని డిమాండును పాస్ చేయవలసిందిగా అన్నారు తప్ప , నీరు మీరు కార్యక్రమంలో కుంటలు , చెరువులు ఏ మేరకు రిపేర్ చేస్తున్నారో చెప్పలేదు. కేటాయించిన నిధులు ఏమిటి? ఏ పథకాలు తీసుకుని అభివృద్ధి చేస్తారన్న విషయం ఇక్కడ స్పష్టంగా చెప్పలేదు. దానిని స్పష్టం చేయాలి. పోతే నాబార్డ్‌లో గ్రౌండ్ వాటర్ వారు సూచించిన మేరకు ప్రతిపాదన చేస్తామని అన్నారు. చాలా సంతోషం . చెక్ డ్యామ్స్, మిగతా పేర్లతో అనేక రకాలుగా చెక్ డ్యామ్స్ నిర్మాణం చేశారు. అది కేవలం రాజకీయమైనటువంటి ఒత్తిడులకు లోనై రాజకీయాలకు దేనికి అది ఎంత ఉపయోగపడిందో తప్ప ఎక్కడా నీరు ఆగి ప్రజలకు, రైతుకు ఉపయోగంగా లేదు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని గ్రౌండ్ వాటర్‌ను పెంచే విధంగా , అవసరాన్ని బట్టి ప్రయత్నం చేసి వాటికి మాత్రమే నిధులు కేటాయించాలని, వాటిని ప్రతిపాదించాలని కోరుతున్నాను. ముఖ్యంగా కుంటలు, చెరువులు రిపేర్స్ కొరకు ప్రత్యేకంగా నిధులను తీసుకు రావాలని, కనీసం ఫుడ్ ఫర్ వర్క్ దీనిలో తీసుకు వచ్చి పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారిని మీ ద్వారా ఒకటి రెండు విషయాలు స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. ఒకటి ఎకనామికల్ సర్వేలో చెప్పిన దానికీ ఇప్పుడు ఇంకో రూ. 10 లక్షల హెక్టార్స్ పెరిగిందని చెబుతున్న దానికి ఏరకమైన పొంతనా లేదు. అది వర్షాల మీద , వర్షాభావ పరిస్థితుల మీద ఆధారపడి వుంటుందని అన్నట్లుగా వారు సమాధానం చెప్పారు. నేను ఏ విధంగా అనుకుంటున్నానంటే ఇది పెరిగింది అంటే కారణం వర్షాభావ పరిస్థితులు. అవి మనకు ఎక్కువ. అలాంటపుడు మీరు రేటు అప్పుడు పెరిగింది అనడం ఏమిటో అర్థం కావడం లేదు. దానికి దాఖలాలు ఏవి? ఏ విధంగా పెరిగిందంటున్నారు. ఎలా పెరిగింది? మీరు చూపేది ఎండమావుల లాంటి సేద్యమా? మీరు రైతాంగానికి చూపేది అదా? మీకు అగుపడేది దేవతా వస్త్రాలా? ఈ రెండింటిలో మీరు ఏదో ఒక దానిలో స్పష్టత రావాలి. రెండవ విషయం జి.ఓ. 70 కి సంబంధించిన దాని గురించి. అక్కంపల్లి నుంచి నీరు తెచ్చేది లేదు. సుంకిశాల నుంచి తీసుకు వస్తామని అంటున్నారు. ఆ విధంగా అక్కంపల్లి నుంచి నీరు తీసుకు వచ్చే అవసరం లేదంటున్నారు. నేను నిన్ననే స్పష్టంగా చెప్పాను. గతంలో జరిగినటువంటి దాని గురించి చెప్పాను. హైదరాబాదుకు నీరు తీసుకు రావాలని చెప్పి ఆనాడు విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు చేసిన ప్రయత్నంలో ఏమి జరిగింది? అక్కడ ప్రజలు ఏ విధమైన వర్షం కురిపించారో ఒకసారి అర్థం చేసుకోండి. మీరు ఇప్పుడు తాత్కాలికంగా అంటున్నారు. మరి సింగూరు ఏమిటండీ? మెదక్‌కు సంబంధించినటువంటిది సింగూరు ప్రాజెక్టు . అది 30 టిఎమ్‌సి ల నీటిని కలిగి వుంది. అక్కడ వారికి అది త్రాగు నీరు, సాగు నీటికి ఉపయోగ పడుతుంది. అయితే వారికి ఏర్పాటు చేయబడినటువంటి ప్రాజెక్టు అది . వారికి నీరు ఇవ్వకుండా హైదరాబాదుకు ఒక సంవత్సరం నీరు ఇవ్వడం కోసం అంటూ ప్రారంభించారు. నీటిని ఇచ్చారు. ఇప్పుడు అది

హైదరాబాదు వారికి త్రాగు నీటికి  అంకితమై పోయింది.   అసలు వారిని వదలి వేసింది.  మీరు తయారు చేసింది నల్గొండకు. అన్ని రకాలుగా నిన్నటి దాకా ఉదయ సముద్రం దాకా వచ్చిన నీళ్లు, ఆ ఉదయ సముద్రం దాటనివి. సూర్యాపేటలో స్టేట్‌మెంట్ చేసినప్పటి నుంచి ఈ జిఓ. 70 వచ్చిన తర్వాత మారిపోయింది. నల్గొండ జిల్లాలో ప్రజలు ఆందోళనలో ఉన్నారు.  ఈ విషయంలో స్పష్టత రాకుండా అక్కంపల్లి సింగూరు ప్రాజెక్టు చేస్తారా?  లేకపోతే మీరు దీనికి సంబంధించి మరొక అంశాన్ని ఆలోచించి చక్కగా సుంకిశాల నుంచి తెస్తారో చెప్పవలసిన అవసరం వుంది. వారు బయట రాష్ట్రాల గురించి చెబుతున్నారు. నేషనల్ కాన్సెప్ట్ రావాలి అంటున్నారు. ఆ విధమైన స్పిరిట్‌తో వుండాలి అంటున్నారు.  నిన్న నేను చాలా విషయాలు చెప్పాను. నేను వాటి జోలికి పోను. కర్ణాటక మనతోబాటు వ్యవసాయక దేశం .  చిన్న రాష్ట్రం అయినప్పటికీ వ్యవసాయం విస్తారంగా చేసుకుంది. ఇరిగేటెడ్ సోర్స్‌ను పెంచుకోగలిగింది. ప్రత్యేకంగా నదీ జలాల మీద కాన్సన్ట్రేట్ చేసింది.  మనం చేసుకొనడానికి మీకు ఏ రాజకీయ పార్టీ అభ్యంతర పెట్టింది? ఈ 3 విషయాలూ మీరు స్పష్టం చేయాలి. ఇక పోతే ఎలకేషన్ ఏరకమైంది? క్లియరెన్స్ లని దానికి డబ్బులు కేటాయించారా? క్లియరెన్స్ వున్న వాటికి నామినల్‌గా కొన్నిటికి, కొన్నిటికి అసలే లేదు.  ఈ విధంగా మీరు ఏది ఏమైనా చూపించడం కోసమా చేసింది?  ఇదెలా వుందంటే, ఏనుగు దంతం బయటకు అవుపడేదొకటి, లోపల మేసేదొకటిట .  మరి ఇది ఏ విధంగా సరైనదో మీరు చెప్పాలు. ఇకపోతే చిన్న నీటి పారుదలకు సంబంధించిన ఒకటి రెండు విషయాలు. వారంటున్నారు మీకు చెక్ డ్యామ్స్ ద్వారా అన్ని రకాలుగా వాటర్ లెవెల్ పెరుగుతుంది. మరి మంత్రి గారి దృష్టికి ఈ విషయం వచ్చిందా?

రా.7.00

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, రెండు విషయాలలో మంత్రిగారికి శ్రీహరిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒకటి భీమా ప్రాజెక్ట్ మేజర్ మేజర్ ఇరిగేషన్‌లో ఉంది. దానిలో కొంత పార్టు మీడియంలో చూపి మేము డబ్బులు తెప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. దానికి కూడా మంత్రి గారికి కృతజ్ఞతలు చెప్పాలి. ఏమిటంటే 5 సంవత్సరాలు బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఖర్చు పెట్టిన మాట వాస్తవమా? ఐ డూ అగ్రి కొన్ని పొలిటికల్ కంపల్షన్స్ వల్ల రీజనల్ ఇంబ్యాలెన్స్‌ను దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు చేశాము అన్నారు. నేను మంత్రిగారితో మేము మొత్తుకొన్నట్లు అదే నెత్తీ, నోరు కొట్టుకొన్న రీజనల్ ఇంబ్యాలెన్స్ అంటూ పేపర్లలో మీరు కేటాయింపులు చేస్తే కాదు. నీటి కేటయింపులు చేయండి. ఈ పద్ధతి పనికి రాదు, ఈ పద్ధతిని విరమించుకోవాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను.  గంగా కావేరి అనుసంధానం గురించి ఈ మధ్య ప్రభుత్వం ప్రచారం బాగా చేస్తుంది. దాని వల్ల కలిగే లాభం ఏమిటి? ఎంత తెస్తున్నారు, అని నేను నిన్న అడిగాను మంత్రిగారు సమాధానం చెప్పలేదు. దాని మీద క్లారిఫై చేయాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను.  సింగూర్ ప్రాజెక్టు నిజాంసాగర్ ఆయకట్టుకు సప్లిమెంటు చేయడానికి మెదక్ జిల్లాకు నీరు ఇవ్వడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు, అందించింది కేవలం గతంలో 4 టిఎంసిలు హైద్రాబాదుకు ప్రతిపాదించారు. నిజామాబాదు, మెదక్ జిల్లాల ప్రజలయొక్క దురుదృష్టం . కృష్ణానది నీరు తెస్తామని దశాబ్దాలు గడిచిపోయింది. అక్కడ ప్రజలు బాధలు పడుతున్నారు. మొత్తం హైద్రాబాదుకు అంకితమైపోయింది. సింగూర్ ప్రాజెక్టు నీరు ఎప్పటివరకు నిజామాబాదు, మెదక్ జిల్లాలకు అందచేస్తారు? ఇప్పటివరకు హైద్రాబాదులో కృష్ణానది నీటిని తీసుకొచ్చే దాని మీద ప్రభుత్వం యొక్క స్ట్రేటజీ ఏమిటి అని అడుగుతున్నాను.  నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్టు ఇరిగేషన్ మీద 1968లో లక్ష ఎకరాలకు సంబందించి జి.ఒ. ఇవ్వడం, దీనికి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు అవసరం లేదు. దీనికి కేటాయింపులు ఉన్నాయి. కొత్తగా యాలకేషన్సు అవసరం లేదు. ఏ రకమైన ఇబ్బంది లేదు. నిజంగా గవర్నమెంటు చేయదల్చుకొంటే 4 నెలలో పూర్తిగా చేయగలిగిన పని. కాలువు గట్లపైన లిఫ్టులు పెట్టడమే కాని ఉద్దేశ్యపూర్వకంగానే మీరు చేయడం లేదని నేను ఆరోపించాను.  మంత్రిగారు సమాధానంలో చెబుతారని అనుకున్నాము, చెప్పలేదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మీద లిఫ్టు ఇరిగేషన్ చేపట్టి లక్ష ఎకరాలకు నీరు ఇస్తారా? ఇవ్వరా? దాని మీద ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి? శ్రీశైలం టన్నల్ గురించి లాస్టు సెషన్‌లో అడిగితే ' it is under active consideration ' అన్నారు. నిన్న కూడా నేను అడిగాను నా ఉపన్యాసంలో, శ్రీశైలం టన్నల్‌ను మీరు చేపడతారా? లేదా? ఫైల్ క్లోజ్ చేశారా? ఓపెన్ వుందా? ఉంటే కనుక అప్రాప్రియేషన్ బిల్లు పాస్ అయ్యే లోపల ప్రత్యేకంగా టన్నల్‌కు నిధులు

కేటాయించమని కోరుతున్నాను. అసలు కేటాయించే ఉద్దేశ్యం ఉందా ? లేదా? ఆర్‌డిఎస్‌కు 13 కోట్ల రూపాయలు బకాయిలు గత సంవత్సరం కర్నాటకు చెల్లించవలసిన అవసరం ఉండే అది చెల్లించామని చెప్పారు, సభకు హామీ కూడా ఇచ్చారు. బకాయిలు చెలిస్తే ఎంతవరకు చెల్లించారు? చెల్లించకపోతే ఎప్పుడు చెల్లిస్తారు? దయచేసి మంత్రిగారిని క్లారిఫై చేయమని కోరుతున్నాను.

శ్రీ కె.దయాకరరెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు నెట్టింపాడు, కల్వకుర్తి, కోయన్‌సాగర్, భీమా ప్రాజెక్టులకు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాము ఫిక్స్ చేసి ఎలిమినేటి మాధవరెడి ప్రాజెక్టు మాధిరిగా ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులతో సూపర్‌విజన్ వుంటే తొందరగా పూర్తి చేసే చర్య తీసుకోమని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. చాలా సార్లు ఈ విషయాన్ని మంత్రిగారికి చెప్పాము. అన్నిటికంటే బాధకరమైన విషయం ఏమంటే ఈ అసెంబ్లీలోకి నేను వచ్చి 8 సంవత్సరాల నుంచి చూస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లా పేరు ఎత్తందే అసలు ఈ అసెంబ్లీలో పొద్దేపొడవదు, గడవదు. శాసనసభలో మేము ఎవ్వరం మాట్లాడడం లేదు ఎందుకు మాట్లాడలేదు అంటే , ప్రతిపక్షనాయకులు, శాసనసభ్యులు చాలామంది మహబూబ్‌నగర్ జిల్లా మీద ప్రేమ చూపిస్తున్నారు, కేటాయింపులు అక్కడ తగ్గించి ఈ ప్రాంతానికి ఇవ్వమని ఏమైనా సజెస్టె చేస్తారని గత 10 రోజుల నుంచి చూస్తున్నాము. ఎవ్వరు ఆ మాట ఎత్తలేదు. పేరుకు మాత్రమే మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిందని చెబుతున్నారు. మంత్రిగారికి థ్యాంక్సు చెబుతున్నాను. శ్రీహరిగారు, మేజర్‌ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ మంత్రిగా వచ్చినప్పుడు నుంచి మా జిల్లా మీద ప్రత్యేక శ్రద్ధ చూపించడం ఆ ప్రాంతంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్నీటిని ఏదో కొంత ముందుకు పోవడం జరుగుతోంది. నా నియోజకవర్గంలో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నైజాం పరిపాలనలో నియమించారు. దానిని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 6 అడుగులు ఎత్తుకు పెంచాము, పెంచిన తరువాత కూడా వాటర్ సరిపోకపోతే 17 సార్లు మాత్రమే ఈ 50 సంవత్సరాలలో దానిలోకి వాటర్ వస్తే 7 సార్లు మాత్రమే కొంతవరకు 4,5 వేల ఎకరాలకు నీటిని ఉపయోగించుకోగలిగాము. మిగతా 10 సార్లు స్టాగ్‌నేట్ వాటర్‌గా పెట్టాము. గత మూడు సంవత్సరాల నుంచి 10 అడుగుల వాటర్ స్టాగ్‌నేషన్ వుంది. దానికి నీటి కేటాయింపు 3.26 టిఎంసిలు వాటర్ వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో కె.డబ్లు.డి. నుంచి వాటర్ కేటాయింపు ఉన్నటువంటి ఏకైక ప్రాజెక్టు. మాట్లాడిన వాళ్లు ఎవరు దాని పేరు ఎత్తలేదు. నీటి కేటాయింపులు లేవని కాని, కొత్త ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ వున్నారు. వారు సజెషన్ చేయడం లేదు. మంత్రిగారు దీని విషయంలో పూర్తి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. గత సంవత్సరం సర్వే చేయించారు, కొన్ని నిధులు కేటాయించారు ఇంకా కొన్ని నిధులు పెంచి తొందరగా పూర్తి చేసేందుకు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఇవ్వాలి. లిఫ్టు ఇరిగేషన్స్ మూతపడ్డాయి వాటికి కొన్ని నిధులు కేటాయించవలసిన అవసరం వున్నది. రిపేర్సు అవి చేయకుండా గతంలో ఐడిసి వారు ప్రజలకు హ్యాండ్‌ఓవర్ చేశారు. కొన్నిచోట్ల వాటికి సపరేట్‌గా నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. దీనితోబాటు నా నియోజకవర్గంలో గురుమూర్తిరాయి లిఫ్టు ఇరిగేషన్ , కొండదొడ్డి, గత కొన్ని సంవత్సరాలుగా 25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. దాంట్లో అమరచింత లిఫ్టు ఇరిగేషన్ సక్సెస్‌ఫుల్‌గా 4,500 ఎకరాలకు ఆయకట్టు సాధించడానికి ప్రారంబోత్సవం కాకుండా మొదలు అయినాయి. గురుమూర్తిరాయ లిఫ్టు ఇరిగేషన్ 2 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చింది. అది 3 వేల ఎకరాలకు ఇవ్వవలసిన అవసరం వుంది. మధ్యలో కెనాల్ మర్చిపోయారు, దానికి అగ్రిమెంటులో లేనందువల్ల ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది అవుతుంది. చాలా రోజులుగా పెండింగ్‌లో వుంది. జ్యూరాల కాలవుల లైనింగ్‌వల్ల నీరు అంతా ఆపివేశారు. కాబట్టి క్రాప్ హోల్డే వుంది. 2,3 నెలల్లో అది చేయకపోతే ఆ స్కీమ్ మొత్తం 12 కోట్లరూపాయలు వృధా అయ్యే పరిస్థితి వుంటుంది. కొండదొడ్డి లిఫ్టు ఇరిగేషన్ పైపులు పగిలిపోయాయి, 10, 12 లక్షల రూపాయలతో ఈ పనులు పూర్తి చేస్తే కాని పూర్తి స్థాయికి నీరు ఇచ్చేటటువంటి పరిస్థితి రాదు. కాబట్టి ఇటువంటి వాటి గురించి ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించిన ఇగిరేషన్ ప్రాజెక్టుల గురించి చాలా సార్లుచెప్పడం జరిగింది. తోటపల్లి రిజర్వాయర్ రిగ్యులేటర్ కు 100 సంవత్సరాలు పూర్తి అయినది. అది శిధిలావస్తలో ఉన్నది, తీసివేయాలని ఉన్నది. ప్రస్తుతం ఉన్న రెగ్యులేటర్ 64 వేల ఎకరాలకు మాత్రమే ఆయకట్టు అందిస్తావుంది. దీనిని తీసివేసి బ్యారేజ్

కమ్ రిజర్వాయర్‌గా కడితే లక్షా 84 వేల ఎకరాలకు నీరు వస్తుంది . విజయనగరం జిల్లాలో 12 మండలాలలో 150 గ్రామాలకు, శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాల్లో 132 గ్రామాలకు త్రాగు నీరు, సాగు నీరు వస్తుంది. ఇది నాగావళి నదిపైన నిర్మించాలి, దీనికి ఏ అడ్డంకులు లేవు , ఎప్పుడో 15.12.1978 రోజున భువనేశ్వర్లో మన ముఖ్యమంత్రిగారు, ఒరిస్సా ముఖ్యమంత్రిగారు ఒప్పందం చేసుకోవడం జరిగింది. దాని గురించి సమస్యే లేదు. ఈ బ్యారేజి కట్టినందువల్ల ఇప్పుడు ఉన్న 64 వేల ఎకరాలే కాకుండా లక్షా 20వేల ఎకరాలు ఆయకట్టు రావడం , లిఫ్టు ఇరిగేషన్‌కు కూడా అవకాశం వుంది. చాలాసార్లు మంత్రిగారి దృష్టికి ముఖ్యమంత్రిగారికి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇపుడు 12.50 టిఎంసిలు మాత్రం ముంపు ఎక్కువ లేకుండా తగ్గించడం కోసం వాడుకుంటున్నాము. దీనిని రైట్ సైడ్ కెనాల్ 162 కిలోమీటర్లు పొడవున నెర్లమల్లి దగ్గర చంపావతి నదిలో కలుస్తునందువల్ల అక్కడ ఎక్సెస్‌గా 1 1/2టిఎంసి టైలెండ్‌లో కూడా మిగులు నీరు వెళ్తోంది. సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు కూడా అయిపోయింది, ఇది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కొంతైనా ఆ రెండు జిల్లాలో కరవు శాశ్వతంగా నివారణ చేయడం కోసం తోటపల్లి రిజర్వాయర్ అతి చౌకగా రాష్ట్రంలో ఇప్పుడు కట్టవలసిన వాటి అన్నిటి కంటే చౌకగా చేయించగల్గిన ప్రాజెక్టు ఇది. దయచేసి మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

రా.7.10

ఎప్పుడు దీనిని మొదలుపెడతారో, ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాగురించి ప్రత్యేకంగా చెప్పవలసినది ఏమీలేదు. మా జిల్లాలో హెచ్.ఎల్.సి. ఒకటే ఉన్నది. ఈ హెచ్.ఎల్.సి.కి ఆంధ్రవాటాగా రావలసిన 26 టి.ఎం.సి.లు ఏనాడు రాలేదు. వచ్చేటువంటి 22 టి.ఎం.సి.లు కూడా రాకుండా కర్ణాటక ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నాయి. మా వాటా మాకు రానీయకుండా కాలువలు తెగ్గొట్టి దొంగతనంగా వాటర్ తీసుకుంటున్నారు. దానిని నివారించటానికి మీ ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? వచ్చే వాటా ఎంతైనా సరే, అది 10 టి.ఎం.సి.లు అయినా, 15 టి.ఎం.సి.లు అయినా వాటిని సేఫ్‌గా తీసుకురావటానికి ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? హంద్రీ–నీవా రెండవ విషయం. మాకు హంద్రీ–నీవా తప్ప మరొక మార్గం లేనే లేదు. ఈ ప్రభుత్వం మమ్మల్ని రెండుమార్లు మోసం చేసింది. ఎలక్షన్స్ వచ్చినప్పుడల్లా పునాదిరాళ్లు వేయటానికే ఈ ప్రభుత్వం పరిమితం అయినది. అట్లాకాకుండా దానిని పూర్తిస్థాయిలో నిర్మించేవిధంగా ఈ సంవత్సరం ఏమైనా టెండర్స్ పిలుస్తారా? వర్క్స్ మొదలుపెడతారా? హెచ్.ఎల్.సి. ప్యానల్ హై లెవెల్ కెనాల్ లేకపోతే ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పరిస్థితి ఏమిటి? మేము మాట్లాడుకుంటూ ఉండటానికే అది ఉపయోగపడుతుందా లేక ఆచరణలో ఏమైనా మీరు ప్రయత్నం చేస్తారా? అన్నింటికంటే మరీ ముఖ్యమైన విషయం ఏమంటే గోదావరిని తెచ్చి కృష్ణలో కలపటానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? ఆ ఆలోచన ఉందా? అది కూడా చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సాయికల్పన(గిద్దలూరు): అధ్యక్షా, ఈసారి వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ఉద్దేశ్యంతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలవారికి ఉపయోగపడే వెలుగొండ ప్రాజెక్ట్‌పై చిన్న ఆశ ఉంది. కనీసం ఈసారైనా గుర్తించి ఈ వెలుగొండ ప్రాజెక్ట్‌కు కొంచెం ఎక్కువ నిధులు ఇస్తారని అనుకున్నప్పటికీ ఈసారి కూడా రూ.5 కోట్లు మాత్రమే కేటాయించటం చాలా బాధాకరం. సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ కోసం 1995లో పంపించినప్పటికీ ఈరోజువరకు క్లియరెన్స్ రాలేదు. దాని తరువాత ఇది పెండింగ్ ప్రాజెక్ట్‌లలో కూడా ఇప్పుడు లేకపోయింది. సి.ఎం.గారు ప్రత్యేకమైన దృష్టి సారించి ఒక కమిటి ఫామ్ చేసి టన్నెల్ క్లియరెన్స్ చేయించగలిగారు. ఆ టన్నెల్ పని ఇప్పుడు మొదలుపెట్టాలన్నా డబ్బు కావాలి. దాని అంచనాలు రూ.40 కోట్లకు చేరాయి. కనీసం రూ.40 కోట్లు అయినా కేటాయిస్తే ఈసారైనా దానిని మొదలుపెట్టే అవకాశం ఉంటుంది. కమిషన్‌నుండి అనుమతి వచ్చే లోపు కొంతవరకైనా పనులు చేయకపోతే అసలు ఇది మొదలుపెట్టటానికే అవకాశం ఉండదు. మార్కాపురం డివిజన్ ప్రజలకు ఇది చెబితే నమ్మటంలేదు. వారి నమ్మకం పోగొట్టుకుంటున్నాము. వెనుకబడిన ప్రాంతమైన వెలుగొండ

ప్రాజెక్ట్‌కు ఈసారైనా అవకాశం ఉంటుందని అనుకున్నాము. కాని అది ఈసారి కూడా రాకపోవటం బాధాకరం. సుమారు 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షలమందికి త్రాగునీరు దీనిద్వారా ఇచ్చే అవకాశం ఉన్నది. ఇప్పుడైనా సరే ఆ రూ.40 లక్షలు కేటాయిస్తారా? రూ.1200 కోట్లనుండి రూ.2000 కోట్ల అంచనాలకు ఇది పెరిగింది. మున్ముందు ఇంకొంత పెరిగే అవకాశం ఉంది కాబట్టి ఇప్పటినుండే కొంత కేటాయింపులు జరపకపోతే నష్టం జరుగుతుంది.

మైనర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు లేనిచోట్ల అక్కడ ఉన్న ప్రజల సౌకర్యార్థం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ఇవ్వటానికి అవకాశం ఉందని చెప్పటం జరిగింది. గిద్దలూరు నియోజకవర్గంలోని ముండ్లమోడు ప్రాజెక్ట్, దేచానిపేటలో ఉన్న కోనపల్లె, సింగసపల్లె చెరువులగురించి పోయిన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడటం జరిగింది. ఆ తరువాత ముండ్లమోటుకు ఒక స్పెషల్ టీమ్‌ను పంపించి ఇన్‌వెస్టిగేషన్ జరిపించటం జరిగింది. కనీసం ఈసారైనా ముండ్లమోటుకు, కోనపల్లికి నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నాను. ట్రైస్ మండలాలు నాలుగు ఉండటం మూలంగా గ్రౌండ్‌వాటర్ లెవల్ పడిపోయింది. ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద అక్కడ ఎక్కువ నిధులు ఇచ్చి చెక్‌డ్యామ్స్ ఇవ్వాలి. చెక్‌డ్యామ్స్ కట్టించినచోట తప్పకుండా గ్రౌంట్‌వాటర్ లెవెల్ పెరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. చిన్న కుంటలు, నీటి కట్టడాలవంటి వి వర్షంపడినప్పుడు నిండి తరువాత ఉపయోగపడతాయి కాబట్టి మైనర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు ట్రైస్ మండలాలకు ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద ఎక్కువ నిధులు ఇవ్వాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు: అధ్యక్షా, ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, వరదవాగు కాలువలగురించి సభ్యులు మాట్లాడారు. మావద్ద ఎస్.ఆర్.ఎస్.పి. ఆయకట్టు లైనింగ్ అవుతోంది. సప్లిమెంటరీ స్కీమ్ కొరకు దాదాపు 10 సంవత్సరాలనుండి ప్రయత్నం చేస్తున్నాను. మావద్ద సారంగాపూర్ మండలంలో రాళ్లవాగు అనే ఒక ప్రాజెక్ట్ ఉన్నది. అది నిజాం పరిపాలనా కాలంలో పోసిన కట్ట. ఆ కట్ట మరమ్మత్తులు చేయాలి. అందులో 15, 20 రోజులకంటే ఎక్కువ రోజులు నీరు ఉండటంలేదు. ప్రతిసారి నీరు తెచ్చి నింపటంవల్ల రైతులకు ఇబ్బంది అవుతోంది. అక్కడ అరగుండాల అనే మరొక ప్రాజెక్ట్ ఉన్నది. 8, 10 సంవత్సరాలనుండి దానిగురించి తిరుగుతున్నాను. అరగుండాలలో బలహీనవర్గాలవారు ఉన్నారు. వారందరికీ ఎకరం, ఎకరంన్నరకంటే ఎక్కువ భూమి లేదు. చాలాసార్లు ప్రయత్నించాము. చివరి దశలో ఉంది. మంత్రిగారు దానికి ఇమ్మీడియెట్‌గా శాంక్షన్ ఇస్తామని చెబుతున్నారు. నాబార్డ్‌నుండో, ఎ.ఐ.బి.పి. నుండో లేక సొంత నిధులనుండో ఇచ్చి వారిని కాపాడాలని కోరుతున్నాను. అంతేకాకుండా మావద్ద యశుంధరరావుపేట ప్రాజెక్ట్ ఉంది. నిజాం పరిపాలనా కాలంలో రూ.100 కోట్లు పెట్టినప్పటికీ కానటువంటి ప్రాజెక్ట్ అది. ఈనాడు దానిద్వారా 5, 6 చెరువులేకాకుండా మావద్ద ఆర్.పి. మెయిన్‌ద్వారా వెళ్లి అది 15,000 నుండి 20,000 ఎకరాలకు నీరందిస్తోంది. ఒక కోటి రూపాయలు ఖర్చుపెడితే అది పూర్తవుతుంది. అన్ని చెరువులూ నిండుతాయి. 10, 15 గ్రామాలకు లాభమయ్యే కార్యక్రమంవ ఇది. నేను 1984-89లో ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నప్పుడు రూ.10 లక్షలు విలువైన పనులు చేసి విడిచిపెట్టారు. అది ఈనాడు పూర్తిచేస్తే 15, 20 గ్రామాలకు లాభం అయ్యే అవకాశం ఉన్నది. మంత్రిగారిని సప్లిమెంటరీ స్కీమ్స్‌గురించి ఆలోచించమని కోరుతున్నాను. అదనంగా వేరే నీరు ఇవ్వవలసిన అవసరం లేదు. గోదావరీ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి చేస్తే దానివల్ల ఎక్కువ లాభం అవుతుంది కాబట్టి మంత్రిగారిని తమరిద్వారా సప్లిమెంటరీ స్కీమ్స్ వెంటనే శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే 3, 4 సంవత్సరాల టైమ్ అయిపోయింది. ఈ టైమ్ కూడా దాటిపోతే ఈ ప్రాజెక్ట్‌లు పూర్తికావు. అవి వెంటనే పూర్తిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి హైమావతీదేవి, శోభ(శృంగవరపుకోట): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. మా ప్రాంతానికి సంబంధించి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్ట్‌ల కోసం ఎంత కేటాయించారో వివరాలు తెలియచేయలేదు. ఈనాడు విశాఖపట్టణానికి గోదావరీజలాలను తీసుకురావటానికి ఒక నిర్ణయం తీసుకుని రూ.534 కోట్లు ఖర్చుచేసి నవంబర్ నాటికల్లా విశాఖపట్టణానికి గోదావరీజలాలను అందిస్తానని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. అందుకుగాను

వారికి మరొక్కసారి నా కృత జ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. దీనిపైనే మాకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు డిపెండ్ అయి ఉన్నాయి. నా నియోజకవర్గానికి సంబంధించి రైవాడ ఒకటి ఉంది. వేపాడ మండలానికి సంబంధించిన 4,000 ఎకరాల అదనపు ఆయకట్టు కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నాము. వైజాగ్‌కు ఏలేరునుండి డ్రింకింగ్ వాటర్ వస్తే రైవాడకు, వేపాడ మండలంలోని 4,000 ఎకరాలకు కూడా 14 ఎమ్.జి.డి.ల వాటర్ ఇస్తామని చెప్పటం జరిగింది. కనీసం గోదావరి జలాలు వచ్చిన తరువాత అయినా ఇక్కడ వాటర్ ఇస్తారనే ఆశ అక్కడ ఉన్న ప్రాంత ప్రజల్లో కలుగుతోంది. నేను ఎమ్.ఎల్.ఎ.గా ఎలక్ట్ అయినప్పటినుండి నా ప్రాంతానికి మినీ రిజర్వాయర్స్ అడుగుతున్నాను. బాబూరావుగారు ఇప్పుడే చెప్పారు. పాతపల్లి రిజర్వాయర్‌వంటివి కాకుండా కోటిరూపాయలలో లేక రూ.50 లక్షల్లో పెట్టి మినీ రిజర్వాయర్స్ కడితే వెయ్యినుండి 1500 ఎకరాలు సాగయ్యే అవకాశం మా ప్రాంతంలో ఉంది. వాటిల్లో ముఖ్యంగా విజయరామసాగర్, చిలకలగడ్డలు నా నియోజకవర్గంలోనే ఉన్నాయి. వాటిగురించి నేను ఎలక్ట్ అయినప్పటినుండి అడుగుతున్నాను. విజయరామసాగర్ కోసం కోటి రూపాయలు ఎస్టిమేట్ వేసి ఇన్‌వెస్టిగేషన్ ఇవ్వటం జరిగింది. వందలు, వేల కోట్ల రూపాయలు అక్కడ అవసరం లేదు. కోటి రూపాయలు ఇస్తే వెయ్యి ఎకరాలు సాగవుతుంది. దానిపై దృష్టి పెట్టమని గౌరవమంత్రివర్యులను కోరుతున్నాను. అదేవిధంగా చిలకలగడ్డ కూడా ఉన్నది. ఒక కోటిరూపాయలు ఖర్చుచేసి అక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటుచేసినట్లయితే ఇప్పుడు సాగవుతున్న 2,225 ఎకరాలకు అదనంగా మరొక 1000 ఎకరాలు సాగులోకి వస్తాయి. కాబట్టి దానిని దయచేసి ఇవ్వవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. మాదిగడ్డవద్ద ఒక మినీ రిజర్వాయర్ ఏర్పాటుచేయటానికి అవకాశం ఉంది. దానికి కూడా ఇన్‌వెస్టిగేషన్ చేపించమని కోరుతున్నాను. అదేవిధంగా గిరిజన ప్రాంతాలకు సంబంధించిన చెక్‌డ్యామ్‌లకు మైనర్ ఇరిగేషన్‌లో ప్రత్యేకమైన గ్రాంట్స్‌పెట్టి ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఇది పెద్ద ప్రాజెక్ట్‌లు కాదు. చిన్నచిన్న రిజర్వాయర్స్ కాబట్టి మంత్రిగారు వాటికి డబ్బు కేటాయించి వెంటనే ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్ట్ వస్తే 3, 4 జిల్లాలు సస్యశ్యామలమౌతాయి. దానిని నేషనల్ ప్రాజెక్ట్‌గా డిక్లేర్‌చేయటానికి కేంద్రంపై ఇక్కడనుండి గట్టిగా ప్రెజర్ తీసుకురావాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి): అధ్యక్షా, ఎస్.ఆర్.ఎస్.పి. వాటర్ విషయంలో మా సోదరుడు రామకృష్ణారెడ్డిగారు చెప్పినట్లు వరంగల్‌కు ఎక్కువ నీరు తీసుకుపోతున్నామనే అనుమానం ఉంది. ప్రత్యేకించి నేను కోరేదేమంటే ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు రూ.65 కోట్లు కేటాయించామన్నారు. ఎన్ని సంవత్సరాల్లో ఈ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పూర్తవుతుంది? ఇంకా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. గతంలో లైనింగ్ చేపించేప్పుడు మావద్ద మల్లాపూర్ మండలంలోని తటినేల్, పాటినేట్‌లకు రూ.3.50 కోట్ల ఎస్టిమేట్ చేపించి మరచిపోయారు, దాంట్లో ఇన్‌క్లూడ్ చేయలేదు. ఇప్పటికి కూడా ఆ పనులు చేపట్టలేదు. ఎప్పుడు చేపడతారని అడుగుతున్నాను.

రా.7.20

అదేవిధంగా గంగనాల చెరువు కోసం రు.35 లక్షలు ప్రతిపాదించడం జరిగింది. దాని గురించి ఎన్నోసార్లు మైనర్ ఇరిగేషన్ సెక్రటరి గారికి, మంత్రి గారికి ఎన్నోసార్లు విన్నవించడం జరిగింది. ఇదే సభలో ఎన్నో సార్లు ప్రస్తావించినప్పటికీ మంత్రి గారు హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆ హామీ నెరవేరలేదు. ఆ చెరువు పని చేపట్టినట్లయితే సాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. కాబట్టి ఆ విషయం కూడా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా మేడిపల్లి మండలం పెద్ద చెరువు నుండి వూర చెరువుకు లిఫ్ట్ చేసినట్లయితే అక్కడ కూడా సాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. అదేవిధంగా కథలాపూర్‌లోని రాళ్లవాగు చెరువు గురించి మంత్రి గారు అక్కడికి వచ్చి ఎన్నో సార్లు హామీ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు దాని గురించి పట్టించుకోలేదు. అసలే అది డార్క్ ఏరియా. మంత్రి గారు హామీ ఇచ్చినందువల్ల అక్కడి ప్రజలు ఎంతో ఒత్తిడి తెస్తున్నారు. కాబట్టి ఈ రాళ్లవాగు ప్రాజెక్టును తక్షణమే చేపట్టాలని కోరుతున్నాను. ఈనాడు చెరువుల మరమ్మతుల్త గురించి ప్రభుత్వం ఎంతోగొప్పగా, గర్వంగా చెప్పుకుంటున్నది. అది తప్పు.దానితో పాటు ఫీడర్ ఛానల్స్ కూడా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. ఎందుకంటే చెరువుల మరమ్మతుల కంటే ముఖ్యంగా ఫీడర్ చానల్స్ ఏర్పాటు చేసినట్లయితే మరిన్ని ఎక్కువ

ఎకరాలకు నీరు అందించడానికి వీలుంటుంది. నా నియోజకవర్గంలోని కథలాపూర్ మండలంలోని కలిగొట్ల చెరువు అతి పెద్ద చెరువు. దానికి ఫీడర్ చానల్ ఏర్పాటు చేసినట్లయితే ఐదు గ్రామాలకు నీరు వచ్చే అవకాశముంది. ఈనాడు మనం ఇంట ర్నెట్ అంటున్నాము, ఐ టీ అంటున్నాము, హైటెక్‌అంట్నాము. ఈ విధంగా ఎన్నోరకాలుగా మన అడ్మిని స్ట్రేషన్‌లో మార్పులు తీసుకువస్తున్నాము. అదేవిధంగా ఈ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి కూడా మనం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాము. కాబట్టి మనం చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన అన్ని వివరాలను ఇంటర్నెట్‌లో పొందుపరచవలసిన అవసరమున్నది. అంతే కాకుండా ఈనాడు మనకు మైనర్ ఇరిగేషన్ క్రింద మరియు పంచాయతిరాజ్ కింద వున్న అన్ని చెరువుల, కుంటలు మొదలైన వాటినన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావలసిన అవసరం కూడా వుందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ జూన్ నెల వచ్చే లోపల భూగర్భజలాల పెరుగుదల కోసం మనం తీసుకోవలసిన చర్యలలో భాగంగా ఈ చెరువులు, కుంటలను అన్నింటినీ కూడా ఒకే గొడుగు క్రిందకి తీసుకు రావలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు గోదావరి నది మీద కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్టుల గురించి ఎంతో బాగా వివరించారు. కాని ఏవిధంగా నీరు ఇవ్వబోతున్నారన్న విషయాలు మాత్రం చెప్పలేదు. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు మూడు వేల కోట్ల రూపాయల నిర్మాణ వ్యయం అవుతుంది. అయితే మీరు కేటాయించింది కేవలం రు.65 కోట్లు మాత్రమే. ఎల్లంపల్లికి కేవలం పది కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఎందుకు అంటే ఇన్‌వెస్టిగేషన్ కోసం అని చెబుతున్నారు. స్టేజ్ వన్ స్టేజ్ టు కాలువలు త్రవ్వుతామని చెబుతున్నారు. ఎస్.ఆర్.ఎస్.పి క్రింద వున్న 112 టి.యం .సి లతో ఈ యల్లంపల్లి ప్రాజెక్టు క్రింద సాగునీరు, త్రాగునీరు ఏ విధంగా ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి ఫ్లడ్ ఫ్లో కెనాల్ మరియు ఇచ్చంపల్లి ప్రాజెక్టులను చేపట్టడానికి నిధులను ఏవిధంగా సమకూరుస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. వీటిని ఎ.ఐ.బి.పి క్రింద ఇంక్లూడ్ చేస్తున్నారా? లేకపోతే వాటి కోసం ఎక్స్‌టర్నల్ ఫండింగ్ కోసం ప్రయత్నం చేస్తున్నారా, దానిని క్లియర్‌గా చెప్పండి. ఏదో ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని ఈ కాలువలు త్రవ్వాలని ప్రయత్నం చేస్తే బాగుండదు. ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను మా ప్రాంతం నుండి ప్రతిపాదించారు. కాని, ఇది దిగువ ప్రాంతం నుండి పోవడం వల్ల మాకెవరికీ ఎటువంటి ఉపయోగం లేదు. అలా కాకుండా కోరుట్ల ప్రాంతం నుండి లిఫ్ట్ చేసి కొడిమ్యాల మండలం పోతారం పెద చెరువులోనికి నీరు మళ్లించినట్లయితే మల్యాల, కొడిమ్యాల, గంగాధర, రామడుగు, బోయిన్‌పల్లి, వేములవాడ లాంటి ఆరు మండలాలకు నీరు అందించే అవకాశం వుంది. కాబట్టి మంత్రి గారు దయచేసి ఇన్‌వెస్టిగేషన్ చేయించిన తరువాత ఫీజిబిలిటీ వుంటే దీనిని చేపట్టండి. అదేవిధంగా దిగువ ప్రాంతానికి నీరు అందించడానికి ఎస్.ఆర్.ఎస్.పి కి కెనాల్ లైనింగ్ చేపట్టాలని అన్నారు. ఆ విధంగా లైనింగ్ పనులు చేపట్టడం వలన చివరి వంద ఎకరాలకు కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లయితే టేలెండ్ ప్రాంతంలోని రైతాంగాన్ని ఆదుకున్నట్లు అవుతుంది. కాబట్టి మంత్రి గారు దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పల నాయుడు: అధ్యక్షా, తరచుగా మాట్లాడం నాకు అలవాటు లేదు. కేవలం మంత్రులతోను, అధికారుల తోనూ పనులు చేయించుకోవడమే నాకు అలవాటు. అయితే ఈ రోజు మాట్లాడ వలసిన అవసరం ఏర్పడింది. ఇది ఈనాటిది కాదు. ఈ రాష్ట్రంలో సంజీవ రెడ్డి గారు, బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా వున్న కాలంలో ఒక జటిలమైన సమస్య ఉత్పన్నం అయినది. అది ఏమిటంటే గోదావరి మీద పోలవరం ప్రాజెక్టు తరువాత అవతల వైపు జంఝావతి, చంపావతి, వేగావతి, గోస్తని నదుల అనుసంధానం చేసి తాటిపూడిలో ప్రవేశపెట్టి ఇవతల విశాఖపట్టణానికి తక్కిన ప్రాంతాలకు పంట భూములకు నీరు ఇవ్వడం కోసం, తరువాత పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, విజయనగరం మున్సిపాలిటీ లకు త్రాగు నీరు సప్లై చేయాలనే ఉద్దేశంతో ఒక ప్రయత్నం చేయడం జరిగింది. తరువాత జంఝావతి పై చిన్నచిన్న తగవులు వచ్చి ఆ స్కీము ఆగిపోయిన సంధర్భంలో విజయనగరం జిల్లా మంత్రిగా వున్న నేను అన్న రామారావు గారికి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. దానిపై ఆయన ఇన్‌వెస్టిగేషనుకు ఆర్డర్ వేయడం జరిగింది. అయినప్పటికీ అది ఈనాటి వరకు పరిష్కారం కాకుండా ఉండిపోయింది. కాని ఇది చేసి వుంటే ఇవతల పోలవరం వరకు నీటిని సరఫరా చేసే మహత్తరమైన పథకం ఇది. కాబట్టి ఈ పథకాన్ని

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడైనా ఆచరణలోకితీసుకురావడం జరుగుతుందని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.
రా.7.30

శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్): అధ్యక్షా, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఇచ్చిన వివరణ సరిగా లేదు. గుత్ప, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు 1999 లో గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా శంఖుస్థాపన చేసిన పథకాలు . వీటికయ్యే ఖర్చు ఒకదానికి రూ. 107కోట్లు, మరొక దానికి రూ. 145కోట్లు, రెండింటికీ దాదాపు రూ. 252 కోట్లు అవుతుంది. వీటిని 1999 నుంచి లాక్కుంటూ వచ్చారు. ప్రతి సంవత్సరం రూ. 20కో ట్ల చొప్పున కేటాయిస్తున్నారు గాని రూ. 20లు కూడా ఖర్చు కావడం లేదు. చివరికి రైతులందరూ ఆందోళన చేసి మిమ్ములను ఆహ్వానిస్తే సెప్టెంబర్ 14 నాడు మీరు ఆర్మూరుకు అవగాహనా సదుస్సుకు వచ్చి డిసెంబర్,2002 కు వీటిని ప్రారంభోత్సవం చేస్తామన్నారు. మళ్లీ ఈరోజు ఏప్రిల్‌లో తప్పకుండా ప్రారంభోత్సవం చేస్తామని అంటున్నారు. నేను ఎంఎల్ఏ గా చాలా జూనియర్‌ను. ఈ శాసనసభలో నిజానికి ప్రజలకు అక్కరకు వచ్చే ఫండ్స్ గురించి అడిగితే ప్రభుత్వం తప్పకుండా స్పందించి కేటాయిస్తారని నేను భావించాను. కాని రూ. 252 కోట్ల పథకాలకు మీరు కేవలం రూ. 20కోట్లు మాత్రమే కేటాయిస్తూ మళ్లీ దాంట్లో లెండి ప్రాజక్టును కూడా కలపడం జరిగింది. లెండి ప్రాజెక్టుకు రూ. 105కోట్లు ఖర్చు అవుతుంది. దాదాపు రూ. 335 కోట్ల పథకాలకు మీరు కేవలం రూ. 20కోట్లు కేటాయించి వీటిని మేము పూర్తి చేస్తామంటే ఎవరు నమ్మాలి? దయచేసి ఆలోచించండి. కనీసం ఈ ఆరు నెలల కాలంలో గుత్ప, అలీసాగర్ కు సంబంధించి కంటిన్యూగా పనులు నడవాలంటే కనీసం రూ. 40కోట్లు ఖర్చు చేయాలి. అలా కాకుండా కేవలం రూ. 20కోట్లు మాత్రమే కేటాయిస్తే, వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనులు జరుగుతున్నాయని చూపించి ఓట్లు దండుకోవడానికి చేసే ప్రయత్నమా లేక చిత్తశుద్ధితో ప్రభుత్వం చేస్తున్న పథకాలనుకోవాలో అర్థం కావడం లేదు.

అధ్యక్షా, గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి వర్షాలు లేక మన రాష్ట్రమే గాకుండా ఇతర రాష్ట్రాలు కూడా కరువుకు గురై ఇబ్బందుల పడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం . ప్రపంచంలో దాదాపు 45 దేశాలలో కృత్రిమ వర్షాలు కురిపించడానికి ప్రయత్నాలు చేసి సక్సెస్ అయినట్లు మనకు కనబడుతోంది. గతంలో రామారావుగారు వున్నపుడు కూడా కృత్రిమ వర్షాలు కురిపించడానికి ప్రయత్నం చేశారు. మరి ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని కరువు బారినుంచి రక్షించడానికి కృత్రిమ వర్షాలు కురిపించే పథకమేమైనా ఆలోచన చేస్తుందా? అని అడుగుతూ సెలవు తీసుకుంటున్నాను.

కుమారి అరుణతార(జక్కాల్): అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు . మంత్రిగారు తన వివరణలో లెండి ప్రాజెక్టుకు సంబంధించి వచ్చే ఏప్రిల్‌లో అగ్రిమెంటు చేస్తామన్నారు. గత 19 ఏళ్ల నుంచి ఈ ప్రాజెక్టును నిర్మాణం చేస్తామని చెప్పడం జరుగుతోంది. అయితే మహారాష్ట్ర గవర్నమెంటు గత ఐదు సంవత్సరాల నుంచి ఇంట్రెస్ట్ తీసుకుని అక్కడ కొన్ని పనులు చేసి నిర్మాణం చేపట్టడం జరిగింది. మన రాష్ట్రంలో వున్నటువంటి పేద ప్రాంతాలలో నా ప్రాంతం కూడా ఒకటి. దీనివల్ల నా ప్రాంతంలో మదునూరు, బిచ్చుకొండ ఈ రెండు మండలాలలో దాదాపు 22 వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశం వుంది. మన రాష్ట్రంలో దాదాపు 38 శాతం నా ప్రాంతంలో ఇరిగేట్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డెగ్లూరు వద్ద అక్విడక్ట్ ఎవరు నిర్మాణం చేయాలనే కొంత కన్ఫ్యూజన్ వచ్చి అక్కడ ఆపడం జరిగింది. డెగ్లూరులో వున్న శాసనసభ్యుడు నిన్నటి నుంచి నిరాహారదీక్ష ప్రారంభం చేశారు. ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నీటిని వాళ్ల ప్రాంతానికి మళ్లించి లిఫ్ట్ ద్వారా తీసుకపోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటూ ఎటువంటి అవకాశాన్ని వాళ్లకు ఇవ్వకుండా నా ప్రాంతానికే నీళ్లు వచ్చేలా తొందరగా అగ్రిమెంటు చేసి ఇరిగేషన్ అవకాశాలు కల్పించడానికి పనులు చేపట్టాలి.

ఇక రెండవ విషయమేమంటే, దాదాపు రూ. 40కోట్లతో కౌలసనాల ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగింది. అయితే కెనాల్స్ సరిగా లేనందున కేవలం ఐదు వేల ఎకరాలు మాత్రమే సాగవుతోంది. ఇంకా నాలుగువేల ఎకరాలు సాగు కావలసిన అవసరం వుంది. కాబట్టి కెనాల్స్‌ను సరి చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లిః అధ్యక్షా, ధన్యవాదాలు . మా నియోజకవర్గంలోని కోనసీమ ప్రాంతంలో వున్నటువంటి స్లూయిస్‌కు సంబంధించి గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. మా ప్రాంతంలో వున్నటువంటి కె.ముంజవరం, గోగనమట్టం, గొంది, నవ్వా, శంకరగుప్తం, రామేశ్వరం, వాడబండి లలో స్లూయిస్ సరిగా లేవు. ఈమధ్య కాలంలో గోగనమట్టం స్లూయిస్‌లో ట్రాక్టర్‌తోబాటు ఒక ఎద్దు పడడం, అదే విధంగా ఒక వ్యక్తి కూడా మరణించడం జరిగింది. గత నాలుగు మాసాల క్రితం ఉప్పలగుప్త మండలంలో కూనవరం అవుట్‌పోస్ట్ స్లూయిస్ కూడా కూలిపోయింది. ఈ స్లూయిస్‌ను తొందరగా రిపేర్ చేయడానికి లేదా కొత్తవి నిర్మాణం చేయడానికి మంత్రిగారు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో చెప్పాలి. వీటికి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పని చేయడం లేదనే ఆరోపణ వుంది. కాబట్టి ప్రభుత్వమే డిపార్టుమెంటు ద్వారా ఈ స్లూయిస్‌ను నిర్మాణం చేసే పనులను చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో వున్న 13 నియోజకవర్గాలలో పది నియోజకవర్గాలకు ఎస్ఆర్ఎస్‌పి నీరు వస్తుంది. కేవలం సిరిసిల్ల డివిజనుకు సంబంధించి సిరిసిల్ల నియోజకవర్గం, నేరెళ్ల, ఇందుర్తి నియోజకవర్గాలకు మాత్రం నీరు లేదు. మా నాయకులు మాట్లాడినపుడు అప్పర్ మానేరు గురించి మాట్లాడారు. దాని గురించి మంత్రిగారు తన జవాబులో ఏమీ చెప్పలేదు. నర్మాల్ ప్రాజెక్టు సప్లిమెంటేషన్‌కు శ్రీరామ్‌సాగర్ బ్యాక్ వాటర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము తీసుకుని నర్మాల్ చెరువు నింపితే సిరిసిల్ల, నేరెళ్ల నియోజకవర్గాలలో 170 గ్రామాలకు పది టిఎంసిల నీటితో ఒక లక్ష ఎకరాలు సాగు అవుతుంది. ఎడారిగా వున్న ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చు . ఆ విషయంలో ఐదు వందల కోట్లు గాని, వెయ్యి కోట్లు గాని ఖర్చు చేసైనా సరే లిఫ్ట్ స్కీమును చేయాలి. గత సమావేశంలో కూడా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును వరద కాలువ ఎస్టిమేషన్‌లో చేర్చమని గౌరవ మంత్రిగారిని కోరడం జరిగింది. దయచేసి వారి సమాధానంలో దీని గురించి చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. విజయమ్మః అధ్యక్షా, తెలుగు గంగకు రూ. 100 కోట్లు బడ్జెటులో కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగార్కి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కడప జిల్లాలో 1.67 లక్షల ఆయకట్టు వుంది. చిత్తూరు, కర్నూలు జిల్లాలల కంటె కడప జిల్లాలోనే ఈ తెలుగు గంగ క్రింద ఎక్కువ ఆయకట్టు వుంది. కాబట్టి తెలుగు గంగ ప్రాజెక్టులో ఎక్కువ నిధులను కడప జిల్లాకు కేటాయించాలని కోరుకుంటున్నాను. ఈసారి కేవలం ఐదువేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నారు. ఈ సంవత్సరం ఆగస్టుకల్లా బ్రహ్మంగారిమఠం రిజర్వాయర్‌లోకి నీరు ఇచ్చేందుకు అవసరమైన నిధులు బడ్జెటులో పెట్టి బ్యాలెన్స్ పనులు పూర్తి చేసి నీరు ఇవ్వాలని కోరుకుంటున్నాను. అదే విధంగా నా నియోజకవర్గంలో దాదాపు 1.5లక్షల ఆయకట్టు వుంది. ఇంతకు ముందు ఈ ప్రాంతాన్ని నాన్ ప్రయారిటీ ఏరియా క్రింద పెట్టి ఎక్కువ పనులు ఇవ్వలేదు కాబట్టి ఈసారి ఎక్కువ పనులు ఇవ్వాలని కోరుతున్నాను. ల్యాండ్ అక్విజిషన్ పనులు కూడా జరుగలేదు. ఈరెండు కూడా జరగాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో జోగిరెడ్డిపల్లె కోనసముద్రం దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ వుంది. లాస్ట్ టైము జన్మభూమి కార్యక్రమంలో సిఎం గారు ప్రామిస్ చేశారు, దీనికి సంబంధించి రూ. 42కోట్ల బడ్జెట్ అంచనా వుంది. కాబట్టి దీనికి కూడా నిధులు కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రా. 7.40

అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ మినిస్టరు గారిని కోరుతున్నదేమంటే నా నియోజక వర్గంలో నాలుగు మండలాలలో గ్రౌండ్ వాటర్ డెప్త్ ఏరియాకి వెళ్లింది. ఈ ఏరియాలో ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద ఎక్కువ చెక్ డామ్‌లు కావాలని కోరుతున్నాను. ఆ విధంగా గ్రౌండ్‌వాటర్ కూడా పెరుగుతుంది, నీరు నిలుస్తుంది కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా లాస్ట్ టైం ఫ్లడ్స్‌లో ఈ చెక్‌డామ్స్ చిన్న చిన్న కుంటలుగా తొలగిపోతున్నాయి. వాటికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాజ లింగం(చేర్యాల): అధ్యక్షా, శాశ్వత కరవు ప్రాంతంగా మా చేర్యాల గుర్తించబడినది. అది చాలా దురదృష్టకరం . మన తెలంగాణాలో ఒక సామెత వుంది. పుట్టెడు ఆముదంలో మునిగినా అంటిందే అంటుతుంది. మన చంద్రబాబు నాయుడు గారు చాలా కార్యక్రమాలు చేపట్టారు. మా కరవు పీడిత ప్రాంతాలలో పుట్టెడు ఆముదం గురించి సగం చెప్పాను. మేము అంగడికి వెళ్లి అవ్వా అని అడిగితే మమ్మల్ని పట్టించకోవడం లేదు. గత ఇరవై ఏళ్లుగా తెలుగుదేశానికి ప్రాతినిధ్యం ఇచ్చిన చేర్యాల సరి కాలేదు. పోచమ్మ కూడబెడితే మైసమ్మ మాయం చేసినట్లు గా ఏదో నాకు అధికారం వస్తే నేను చేద్దామనుకుంటే అన్ని కార్యక్రమాలు భగ్నం అవుతున్నాయి. క్షుద్ర దేవత మా వెంబడి పడింది. మీ ద్వారా మా గ్రామానికి ఆవరించిన క్షుద్ర దేవతను తొలగించమని కోరుతున్నాను. మా ప్రాంతంలో వున్న బచ్చన్నపేట, ఇరవై గ్రామాలు డార్క్ ఏరియా క్రింద డిక్లేర్ చేశారు. ఆర్.ఐ.డి.ఫ్ కార్యక్రమంలో ఎనిమిద ఫేజ్ 2 పెడితే కేటగిరి 2 క్రింద ప్రకటించారు. డబ్బులు ఈ ప్రాంతానికి వద్దని చెప్పారు. మైనర్ ఇరిగేషన్ మంత్రి గారిని నేను కోరుతున్నదేమంటే డార్క్ ఏరియా క్రింద కంప్లీట్ మండలం వుండగా దానికి క్యాటగిరీ 2 క్రింద పెట్టవచ్చా? కాన్స్‌టిట్యూయెన్సీ లెవల్ మీటింగ్‌లో ఈ ప్రపోజల్స్ పంపడానికి అధ్యక్షులు ఎం .ఎల్.ఎ అన్నారు, అది నిజమేనా, ఒక వేళ అలా అయితే గైడ్‌లైన్స్ ప్రకారం ఎం .ఎల్.ఎ పంపిన ప్రపోజల్స్ సెంట్ పర్సెంట్ మాయం చేసే అధికారం మంత్రి గారికి వుంటుందా, ఒక వేళ వారికి అధికారం వుంటే మాకెందుకు చేయాలి. మా నియోజక వర్గానికి ప్రక్కనే గండి మలన్న ప్రాజెక్టు వుంది. మా జిల్లా మంత్రి కడియం శ్రీ హరి గారి నియోజక వర్గంలోకి వస్తుంది. మా ఏరియా భూములన్నీ మునుగుతున్నాయి కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరిగింది. మా ఏరియా జనం నాకు తెలియకుండా వారు పంచుకోవడం జరిగింది. అది మైనర్ ఇరిగేషన్‌దా? లేక మేజర్ ఇరిగేషన్‌దా? తెలుపమని కోరుతున్నాను. పక్కనే వున్నా కూడా నాకు తెలియదు. మా దగ్గర 84 సమితి అధ్యక్షులుగా ఉద్యమం చేపట్టినా ఫ్లడ్ ఫ్లో కనాల్ గత 10 సంవత్సరాలుగా శంకుస్థాపన చేసినా కూడా ఆగిపోయింది. దీనికి మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మా చేర్యాల ప్రాంతం అందులో నెగ్లెక్ట్ చేశారు. అది మూడు వేల కోట్ల బాపతు అరవై అయిదు కోట్లు పెట్టడం వల్ల ఎక్కువ ప్రాంతానికి బెనిఫిట్ అయ్యేది కదా. దానికి రిమైండ్ కోరుతున్నాను.

శ్రీ డి. బాలవర్ధన రావు(గన్నవరం): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు కృష్ణా డెల్టా ప్రాంతం స్థిరీకరణ చేయడానికి పులిచింతల నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఈ నాలుగు జిల్లాలలో వున్నటువంటి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల రైతాంగం అంతా కూడా ఈ పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. దాదాపు నలభై ఆరు టి.ఎం .సిల నీటిని నిలువ చేసుకునే అవకాశం వుంది. దాని వల్ల రాయలసీమ, తెలంగాణ ప్రాంతానికి కూడా ఉపయోగం వుంది మేము నాగార్జునసాగర్ నీరు వాటుకునేటప్పటికి ఈ పులిచింతల ప్రాజెక్టు నీరు వృధాగా సముద్రం పాలయ్యేనీటిని నిలువ చేసుకుంటే తెలంగాణా వారు, రాయలసీమ వారు వాడుకునే అవకాశం వుంటుంది. ముఖ్యంగా మాకు తారక రామ ఎత్తిపోతల పథకాన్ని కూడా కృష్ణా జిల్లాలో వున్నటువంటి మధ్య ప్రాంతానికి ఉపయోగపడే ఈ పథకాన్ని ఆరోజున అన్నగారు శంఖుస్థాపన చేయడం జరిగింది. కాని ఇప్పటి వరకు కొంచెం కూడా ముందుకు వెళ్లడం జరగలేదు. దానిని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్): అధ్యక్షా, మెదక్ జిల్లాలో చాలా ముంపు వుంది, తమకు తెలుసు. దీంట్లో ముప్పై రెండు వేల ఎకరాలు ముంపుకు గురయ్యాయి. 69 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలైనా కూడా

70 కోట్ల రూపాయలు ప్రజలకు లాండ్ కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. మా మంత్రి గారు కూడా గత సమావేశంలో అసూరెన్స్ ఇచ్చారు. ఈ డబ్బు ఎప్పుడు ఇవ్వబోతున్నారు? ఎందుకంటే చాలా మంది ఆడపిల్లల పెళ్ళిళ్లు ఆగిపోతున్నాయి. చాలా మంది నిరుద్యోగులుగా రోడ్ల మీద తిరుగుతున్నారు. మా భూములు పోయాయి. డబ్బు లేనటువంటి పరిస్థితి వుంది. ఎప్పుడు ఈ ప్రభుత్వం క్లియర్ చెస్తుంది. రెండవది నలభై వేల ఎకరాకు సాగునీరు ఇస్తామని చెప్పారు. 1980 లో జి.వో ఇష్యూ చేశారు. ఇంతవరకు ఒక బొట్టు కూడా ఇవ్వలేదు. మీరు కూడా మెదక్ జిల్లా విజిట్ చేసినప్పుడు విచారించారు కదా. ఎప్పుడిస్తారని అడుగుతున్నాను. మూడవది చాలా కేసెస్ పెండింగ్ వున్నాయి. పన్నెండు వేల కంటే ఎక్కువ లేవు, పర్ ఎకర్‌కి 13 వేలు ఏమో సింగిల్ పెడ్ క్రాప్‌కి ఇచ్చారు. సుప్రీం కోర్టులో వున్న పెండింగ్ కేసెస్ అప్లికబుల్ చేసి లోక్ అదాలత్‌లో పెట్టి చేస్తామని గత సమావేశంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాని ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. అటువంటి కేసులన్నీ లోక్‌అదాలత్‌లో పెట్టి దానికి ఏదైతే ఇంతవరకు సుప్రీం కోర్టు ఇచ్చిందో దానికి అనుగుణంగా కాంపెన్‌సేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన వుందా? మా దగ్గర నల్లవాగు ప్రాజెక్టు మీడియం ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించినది. ఆరు వేల ఎకరాలు దీనిలో సాగు అవుతుంది. కాని లైనింగ్ లేనందు వల్ల లీకేజ్ ఆఫ్ వాటర్ వల్ల సంవత్సరానికి రెండు వేల ఆయకట్టు తగ్గుతుంది. ప్రభుత్వం చేస్తానని చెప్పింది. కాని ఇంతవరకు దీని గురించి ఆలోచన చేయలేదు. మెదక్‌లో సింగూర్ ప్రాజెక్ట్ చేపట్టబడింది. మనకి కర్నాటక గవర్నమెంట్‌కి మ్యూచ్‌వల్ అగ్రిమెంట్ 1978లో జరిగింది. రెండు ఇంటర్ స్టేట్ బ్రిడ్జెస్ కట్టడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు ఆ రోజు అగ్రిమెంట్ చేశారు. ఈ శాసనసభలో క్వశ్చన్‌చేస్తే కడియం శ్రీ హరి గారు కర్నాటక వెళ్లి మొన్న అడిగారు. డబ్బులేమో మనవి, ఎక్సిబిషన్ వాళ్లు చేయాలి. రూఫ్ లెవల్ వారీగా బ్రిడ్జ్‌స్ అయ్యాయి. మూడు సార్లు నేను అడిగాను. ఇక్కడ కూడా ఎన్నోసార్లు ప్రయత్నం చేసినప్పటికీ మన ప్రభుత్వం నుంచి పర్‌శ్యూయేషన్ లేదు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ గారిని అడిగారు. పదకొండు వేల కోట్ల రూపాయలు మనవి. ఇది కర్నాటక గవర్నమెంటుకి ఇచ్చినప్పటికీ చలనం లేదు. ఆ డబ్బులు ఎట్లా విడిచిపెడతారు? ఎప్పుడు కంప్లీట్ చేస్తారని చెబుతున్నాను. తమరి ద్వారా నేను కోరుతున్నదేమిటంటే ఎన్ని రోజులలో ఇస్తారు, బ్రిడ్జిలు ఎప్పటికి కంప్లీట్ చేస్తారు? నలభై వేల ఎకరాలకు ఎప్పుడు నీరు ఇస్తారు?
రా.7.50

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, మనం వెనకబడిన ప్రాంతాల గురించి ఆలోచిస్తే, కోస్తా ఆంధ్రలో శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్టణం ఇవి బాగా నెగ్లెక్ట్ అయినాయి. ప్రకృతిపరంగా చూసనట్లయితే, వంశధారలో విపరీతంగా నీరు ఉంది. నాగావళిలో నీరు విపరీతంగా ఉంది. అనుసంధానం కూడా చేయవచ్చు. గంగా, కావేరి కలుపుతామంటున్నారు. లేకపోతె ఇంకేమో కలుపుతామంటారు. కానీ మా జిల్లాను ఒక్కసారి చూసినట్లయితే నాగావళి, వంశధార అనుసంధానం చేసే పరిస్థితి ఉంది. అదే విధంగా, ప్రకృతి పరంగా ఈనాడు నీరుంది. వాటర్ ఎక్కడుంటే అక్కడ రిచ్‌నెస్. మొన్న ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మేము వారిని స్వర్ణాంధ్ర శ్రీకాకుళం చేసుకుందామని అడిగాము. అలా కావాలన్నప్పుడు ఇరిగేషన్ మీద కాన్‌సంట్రేషన్ చేయాలి. రైట్ మెయిన్ కెనాల్ కావాలంటే ఇవ్వడం జరిగింది. అయితే బడ్జట్‌లో రు.20 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ రు.20 కోట్ల వల్ల శ్రీకాకుళం స్వర్ణాంధ్ర శ్రీకాకుళం కాలేదు. Because it is neglected area. అందుకుగాను నేను ఒక్కటే కోరుతున్నాను.

( " షేమ్, షేమ్"అని గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి )

Nothing is wrong, 'Shame " అనేది ఎందుకు వచ్చిందో హిస్టారికల్‌గా చెబుతాను. దీనికి కారకులెవరో చెబుతాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత లచ్చన్నగారు యాంటి కాంగ్రెస్ తీసుకురావడం వల్ల మా ఏరియా నెగ్లెక్ట్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండింది. ఆ నాడు కాంగ్రెస్‌ని సపోర్ట్ చేయలేదు కాబట్టి యాంటి కాంగ్రెస్ కాబట్టి దెబ్బతిన్నాము. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మేమంతా వచ్చాము. ఈనాడు ఆ జిల్లాను అభివృద్ధి చేద్దామనే ఉద్దేశ్యంతో

వెళుతున్నాము. రైట్ మెయిన్ కెనాల్ నుండి ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ స్కీమ్ ద్వారా వంశధారను డెవలప్ చేయాలని ఉంది. ఈ ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్స్ అందరికి తెలుసు. ముఖ్యమంత్రులు రావడం చూడడం జరుగుతోంది. కేవలం 107 ఎకరాలు అయినప్పటికీ ఆ డిస్ప్యూట్స్ సెటిల్ అవ్వడం లేదు. అవసరమయితే ఇంటర్‌స్టేట్ డిస్ప్యూట్‌లో రెజల్యూషన్స్ తీసుకొని కేవలం 100 ఎకరాలు, 50 ఎకరాలు పోయినప్పుడు, సెంట్రల్ గవర్నమెంట్ ఇందులో ఇంటర్‌ఫేర్‌అయి డిసీషన్ తీసుకునే విధానం తీసుకోకపోతే ఈ రోజు చిన్న చిన్న విషయాల వల్ల అంటే ఈ 100 ఎకరాలు, 50 ఎకరాల వల్ల స్టేట్ ఇంట్రస్ట్ దెబ్బతినకుండా ఇటువంటి ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్‌లో Somoto action should be taken by the Central Government అని చెబుతున్నాను. కడియం శ్రీహరిగారికి తెలుసు. ప్రిన్సిపల్ శెక్రటరి హరినారాయణగారు మాకు కలెక్టర్‌గా చేశారు. వారికి తెలుసు. కాబట్టి మంచి నీరు ఇచ్చి అందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.యం.ఎస్. పార్థసారథి(కదిరి): రాయలసిమలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు ప్రయోజనమయినటువంటి హంద్రీనీవ ఎప్పుడు ప్రారంభిస్తారు. అలాగే పిఏబిఆర్‌కి 10 టియంసి నికర జలాలను కేటాయించే విషయం ప్రభుత్వంవద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నికర జలాలను కేటాయిస్తేతప్ప ఆ పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ఉపయోగంలోకి రాదు. దాని వల్ల ప్రయోజనం ఉంటుంది. కాబట్టి నికర జలాలు ఎప్పుడు కేటాయిస్తారు. సమాంతం కాలువ కూడా ప్రారంభించే విషయంలో ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా జిల్లేడుకొండ ప్రాజెక్ట్ మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించింది. మంత్రి ప్రభాకర్‌గారు చూశారు. ఆ ప్రాజెక్ట్ వెంటనే ఎప్పుడు ప్రారంబిస్తారో తెలియచేయాలని కోరుతున్నాను. రోడ్ డ్యామ్ విషయంలో రు.5 లక్షల నుండి రు.10 లక్షల వరకూ ఆ ప్రాజెక్ట్ కాస్ట్ పెంచాలని కోరుతున్నాను. దీని ద్వారా అనేక మంది లబ్ధి పొందుతారని తమద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ జె. వెంకట అప్పారావు(జగ్గంపేట): ఈనాడు ఇరిగేషన్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లా ఈ సభ దృష్టిలో చాలా అభివృద్ధి చెందిన జిల్లాగా ఉంది. అయితే జిల్లాలో అన్ని రకాలుగా వెనకబడిన మెట్టప్రాంత ప్రజాప్రతినిధిగా కొన్ని విషయాలు చెప్పదలచాను. మాకు మా మెట్ట ప్రాంతానికి ఉన్న ఒకే ఒక ఆధారం ఏలేరు రిజర్వాయరు. ఈఆయకట్టు ఆధునికీకరణ కాక ఈనాడు ఆ ప్రాంతంలొ పొలాలు కరువు బారిన పడిన పరిస్థితులు ఉన్నాయి. ఏలేరుఆయకట్టు ఆధునికీకరణ టిబిసి ఆధునికీకరణకు ఈ ఏలేరు ప్రాజెక్ట్ ఆధునికీకరణకు రైట్, లెఫ్ట్ కెనాల్ ఆధునికీకరణకు రు.5 కోట్లు బడ్జట్‌లో పెట్టినందుకుగాను మంత్రిగారికి తమద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పని ఎక్కువగా ఉంది. ఒక ఏలేరు ఆయకట్టు ఆధునికీకరణకు రు.37 కోట్లు నిధులు అవసరమని అంచనాలు తయారుచేయడం జరిగింది.

ఫేజ్డ్ మ్యానర్‌లో సగమయినా అక్కడిస్తే ఈనాడు ఈ సమయంలోఎదుర్కొంటున్న కరువు పరిస్థితుల నుండి బయటకు పడడానికి అవకాశం ఉంటుంది. 67,000 ఎకరాలకు పూర్తిగా మనం నీటిని ఇవ్వాలంటే, 600 క్యూసెక్కులు ఖర్చవుతుంది. ఈనాడు ఏలేరు ఆయకట్టు ఆధునికీకరణ చేస్తే కేవలం 250 క్యూసెక్కులతో ఆయకట్టు అంతా పండించడానికి అవకాశం ఉంది. విశాఖపట్టణ నీటి అవసరాన్ని కూడా తీర్చడానికి ఈ మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంది. మెట్ట ప్రాంతాల్లో ఉన్న 7 నియోజకవర్గాలు బురుగుపూడు, తుని, జగ్గంపేట, ఎల్లవరం, పెద్దాపురం, పిఠాపురం,విశాఖపట్టణాలకు సంబంధించి మెట్ట ప్రాంతాల ఆయకట్టు ప్రాంతాలకు నీరు ఇవ్వాలనే అవకాశం ఉండింది. ఈ ఏలేరు ఆయకట్టు నుండి నీరు ఇవ్వడానికి మరొక అవకాశం ఉంది. మారేడుమిల్లి వద్ద పామిలేరు నది నుండి 70 కి.మీ కాలువ త్రవ్వి ఏలేరుకి అనుసంధానం చేస్తే, 7 నియోజకవర్గాల్లో ఉన్న మెట్ట ప్రాంతాలకు అతి తక్కువ ఖర్చుతో నీరు ఇవ్వడమే కాకుండా విశాఖపట్టణానికి నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దీని విషయంలో ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా దీనికి సంబంధించి సాంకేతిక నిపుణులు ఈ 70 కి.మీ కాలువ త్రవ్వడానికి, పాములేరు నది నీరు సముద్రానికి వృధాగా పోతున్నదని 7 టియంసి నీటిని పాములేరు నదికి డైవర్ట్ చేస్తే రు.176 కోట్లు అవుతుందని అంచనాలు తెలుపుతున్నాయి. ఈ రకమయిన నిర్ణయం తీసుకోవడంవల్ల మా జిల్లాల్లో ఉన్న మెట్ట ప్రాంతాలకు వ్యవసాయానికి సాగునీరు అవసరం తీర్చడమే కాకుండా రమారమి 200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ రావడానికి అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. దీని మీద ప్రత్యేకంగా దృష్టిని పెట్టి ప్రభుత్వం ఇన్వెస్ట్ చేసి ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. దివాకరరావు(లక్సెట్టిపేట్)ః అధ్యక్షా, ఎక్కువ వనరులున్న జిల్లా ఆదిలాబాద్. అయితే ఇరిగేషన్ శాతం చూసినట్లయితే 22 శాతం, అంటే చాలా తక్కువ ఇరిగేషన్ అవుతుంది. స్టేట్ యావరేజ్ చూసినట్లయితే, 40 శాతంపైబడి ఇరిగేషన్ అవుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. మా జిల్లాలో గోదావరి, ప్రాణహిత, పెనుగంగ ప్రవహిస్తున్నాయి. ఏలేరు, యల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 79,000 ఎకరాలు సాగయ్యే ప్రాజెక్ట్‌కి రు.10 కోట్లు కేటాయించడం వల్ల ఆ ప్రాజెక్ట్ మీద ఎంత శ్రద్ధ ఉందో అర్ధం అవుతుంది. యల్లంపల్లి ప్రాజెక్ట్ విషయంలో 1988 డిసెంబరు 20వ తేదీన మందాకిని కాలువకి స్వర్గీయ రామారావుగారు ఫౌండేషన్ వేశారు. అప్పటి నుండి ఇప్పటివరకూ శ్రద్ధ చూపలేదు. ఎన్‌టిపిసివారు ఆరున్నర టియంసి నీటిని వాడుకుంటున్న దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ విషయంలో నిధులు ఇవ్వడానికి వారు ముందుకు వస్తున్నారు. కాబట్టి మంత్రిగారు అది దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను.

పెనుగంగకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవడం జరిగింది. దాదాపు ఆదిలాబాద్ ప్రాంతంలో 40,000 ఎకరాలు మనకు ఇరిగేషన్ అయ్యే అవకాశం ఉంది. దానికి ప్రభుత్వం ప్రత్యేకమయిన శ్రద్ధ చూపడం లేదు. మాకు కడియం ప్రాజెక్ట్ ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి రెండు సంధర్భాలలో చెల్లమిడ ప్రాజెక్ట్ సప్లిమెంటరీ స్కీమ్ చేయాలనే ఆలోచన ఉండింది. మేము జనవరి 16న అడవి ప్రాంతంలో నిరసన దీక్ష 6,000 మందితో చేశాము. దానిని దృష్టిలో పెట్టుకొని 15 ఫిబ్రవరిన ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఆ ప్రాజెక్ట్ చేస్తామన్నారు. గౌరవ మంత్రిగారు ఎన్నో సంధర్భాలలో చెప్పడం జరిగింది. అతి తక్కువతో ఆ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. దానితో క్రింద ప్రాంతమంతా 20,000 ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. అది చేపట్టమని చెప్పడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి ఒక చిన్న సూచన. మా దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ దాదాపు 36 ఉన్నాయి. అందులో 27 ఫంక్షన్ కావడం లేదు. ఈ 36 స్కీముల క్రింద దాదాపు 21,569 ఎకరాలు సాగవుతూ ఉంటే 27 ఫంక్షన్ కావడం లేదు. దానికి దాదాపు ఎలక్ట్రిసిటి పోల్స్ రిపేరుకి రు.2 కోట్ల 18 లక్షలు ఖర్చు చేసినట్లయితే 16,000 ఎకరాలకు ఇరిగేషన్‌అయ్యే అవకాశం ఉంటుంది.

రా.8.00

ఈ పదహారు వేల ఎకరాలు ఇరిగేట్ కావాలంటే దాదాపు రూ. 2.18కోట్లు మనం ఖర్చు చేయాలి. ఆదిలాబాదులో పరిస్థితులు ఈవిధంగా వుంటే ఆంధ్రరాష్ట్రం మొత్తంలో ఇంకా దారుణంగా వున్నాయి. కాబట్టి ఈ 2.18కోట్లు కేటాయించి 16వేల ఎకరాలను సాగులోకి తీసుకరావడానికి గౌరవ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల)ః అధ్యక్షా, ఇటీవల విశాఖపట్నంలో నీటికి చాలా ఇబ్బందులు పడడం, అలాగే నా నియోజకవర్గంలో వుండే రైవాడ రిజర్వాయర్ క్రింద వుండే రైతులు కూడా ఇబ్బంది పడడం మీకు బాగా తెలుసు. ఈ

సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, మా జిల్లా మంత్రిగారు, అలాగే ఇరిగేషన్ శాఖామాత్యులు అందరూ కలసి విశాఖపట్నానికి నీరు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా రైవాడ రిజర్వాయర్ నిర్మాణం చేసేటపుడు పాత ఆయకట్టు పదిహేను వేల ఎకరాలే గాకుండా కొత్త ఆయకట్టు ఆరువేల ఎకరాలకు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం చేశారు. ఈమొత్తం ఎకరాలకు నీరు ఇవ్వడానికి జీ.ఓ. జారీ చేసినట్లయితే నా నియోజకవర్గమే గాకుండా ఎస్. కోట నియోజకవర్గం, ఇతర ప్రాంతాలకు కూడా అది ఉపయోగపడుతుందని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః ఇదేంటి సార్, ఇంకా ఎంత సేపు మాట్లాడతారు?

ఛైర్మన్ః సభ్యులందరూ కూడా ఇరిగేషన్‌పై మాట్లాడడానికి చాలా ఉత్సాహంగా వున్నారు.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః సార్, మంత్రిగారు ఒక గంట సేపు రిప్లై ఇచ్చారు. మరో గంట క్లారిఫికేషన్స్‌కు సమయం ఇచ్చారు. ఇరిగేషన్ మీద ప్రభుత్వానికి అత్యంత ఉత్సాహం వుంటే వుండవచ్చు, నేను కాదనడం లేదు. కావాలంటే సెషన్‌ను మరో వారం రోజులు పొడిగించమనండి. మాకు అభ్యంతరం లేదు. మళ్లీ రేపు ఉదయం 8.30 గంటలకు క్వశ్చన్ అవర్ వుంది, అందులో మాది మొదటి క్వశ్చన్ . అలాగే రెండు డిబేట్స్ వున్నాయి . ఏదో మేము ఇనీషియేట్ చేశాం కాబట్టి గౌరవపూర్వకంగా కూర్చున్నాం ఇక్కడ . లేదు, వెళ్లమంటే వెళతాం . ధర్మం కాబట్టి కూర్చున్నాం గాని బాండెడ్ లేబర్ చేస్తే కష్టం సార్.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ)ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో సత్యసాయి ట్రస్ట్ 440 హేబిటేషన్స్‌కు సురక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేసింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎంఎన్‌పి, డిడిపి క్రింద అనేక సురక్షిత మంచి నీటి పథకాలను ఇచ్చింది. వీటన్నింటికీ సోర్స్ చిత్రావతి రిజర్వాయర్. ఈ రిజర్వాయర్ పూర్తి అయితే తప్ప వీటన్నింటికీ మంచినీటి సరఫరా జరగదు కాబట్టి మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఈ చిత్రావతీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? రెండవది, అనంతపురం జిల్లాలో పాపాఘ్ని , వందమానేరు, సోమావతి, చిత్రావతి, పెన్నా నదుల మీద ఎక్కడపడితే అక్కడ పైతట్టు ప్రాంతంలో కర్ణాటక రాష్ట్రం ఎక్కువగా డ్యాములు గాని చెక్‌డ్యాములు గాని కడుతోంది. దీనిమీద ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. మూడవది, అనంతపురం జిల్లాకు ఎక్కువగా ఉపయోగపడే ప్యార్‌లల్ కెనాల్‌కు డబ్బులు కేటాయించి పూర్తి చేయాలి. దీని ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతోందో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా అనంతపురం జిల్లాలో హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, జిబిసి ల క్రింద ఆయకట్టుకు నీరు అందడం లేదు, వాటి మోడ్రనైజేషన్‌కు ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎప్పటిలోగా దీని విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావుః అధ్యక్షా, ఇక్కడ అన్ని పార్టీల నాయకులున్నారు. ఈనాడు ఇరిగేషన్ ప్రాజెక్టులకు మన ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోంది. పులిచింతల ప్రాజెక్టు గురించి ఒకసారి సభ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. గతంలో కూడా మాట్లాడాను. ఇది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. కృష్ణా డెల్టాకే కాదు అందరికీ ఉపయోగపడేది ఇది. ఈ రాష్ట్రంలో వున్నటువంటి నీటిని వినియోగించుకోవడానికి 150 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్ కాటన్ డిజైన్ చేసి సూచించిన వాటిల్లో పులిచింతల ఒకటి. అదే విధంగా డాక్టర్ కె.ఎల్.రావు గారు సూచించినటువంటి ప్లాన్‌లో ఇది ఒకటి. ఎన్నడూ లేని విధంగా ఈనాడు కృష్ణా డెల్టాలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాము. కృష్ణా డెల్టా సస్యశ్యామలంగా వుందని చాలామంది అనుకోవచ్చు . కాని అంగట్లో అన్నీ వున్నా అల్లుని నోట్లో శని దాపురించినట్లుగా వుంది మా పరిస్థితి. త్రాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఏర్పడింది ఈనాడు. దయచేసి అందరూ అర్థం చేసుకోవాలి. పులిచింతల అందరికీ ఉపయోగపడేది.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి మాట్లాడుతూ అది ఏ స్టేజీలో వుంది, ఏమి చేయబోతున్నారని అడిగారు. డిసెంబర్, 2002లో టన్నెల్ ఇన్వెస్టిగేషన్‌కొరకు ఆల్‌రెడీ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. స్విట్జర్లాండుకు చెందిన మెజర్స్ ఎలక్ట్రోవాట్ ఇంజినీరింగ్ అనే ప్రైవేటు కంపెనీతో ప్రభుత్వం దీని గురించి అగ్రిమెంటు కూడా చేసుకోవడం జరిగింది. టన్నెల్ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన రిపోర్టు రాగానే ఎగ్జామిన్ చేసి వెలిగొండ ప్రాజెక్టును ప్రభుత్వం తప్పకుండా చేపడుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హెచ్‌ఎల్‌సి కి ఈ సంవత్సరం రూ. 14కోట్లు ప్లాన్ బడ్జెటులో ఎలోకేట్ చేయడం జరిగింది. ఈ రూ. 14కోట్లతో ఈ సంవత్సరం తప్పకుండా పనులు పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. జిఎన్‌ఎస్‌ఎస్ గండికోట రిజర్వాయర్‌కు సంబంధించి ఫేజు-1లో రు. 2.5కోట్లు ఎలోకేట్ చేయడం జరిగింది. ఆపనులు కూడా చేపడతాం . రామకృష్ణారెడ్డిగారు, వెంకటరమణారెడ్డిగారు ఇద్దరూ మాట్లాడుతూ కాకతీయ కెనాల్ ద్వారా పోచంపాడు నుంచి నీళ్లు వరంగల్‌కు తీసుకపోతున్నారని ప్రస్తావించారు. ఇక్కడ వాళ్లు అర్థం చేసుకోవలసిందేమిటంటే, ఎస్‌ఆర్‌ఎస్‌పి స్టేజీ-1 క్రింద ఆదిలాబాదు, నిజాంబాదు, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో 9.68 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరావలసిన అవసరం వుంది. ఇప్పుడిప్పుడే వరంగల్ జిల్లాకు కొత్త ఆయకట్టు వస్తోంది కాబట్టి దానికి కూడా నీరు తీసుకెళ్లాలి. అది లోకలైజ్డ్ ఆయకట్టు మాత్రమే. అది నాన్‌లోకలైజ్డ్ ఆయకట్టు కాదు. దయచేసి సభ్యులు ఆ విషయాన్ని తెలుసుకోవాలి.

అదే విధంగా ఫ్లడ్‌ఫ్లో కెనాలుకు సంబంధించి రూ. 65 కోట్లు మాత్రమే పెట్టారని చెప్పారు. వాస్తవంగా ఫ్లడ్‌ఫ్లో కెనాలుకు ఫైనాన్షియల్ టైఅప్ కోసం ప్రయత్నం చేస్తున్నాం . ఎఐబిపి గాని ఇతర ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ తో ఫైనాన్షియల్ టైఅప్ కోసం ట్రై చేస్తున్నాం . ఎందుకంటే దీనికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా వుంది . వర్క్స్ కూడా ఈ నెలలో స్టార్ట్ చేస్తున్నాం . రూ. 65 కోట్లు ఈ బడ్జెటులో పెట్టాం . . ఎఐబిపి గాని ఇతర ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి డబ్బు తీసుకొచ్చి దీనికి ఖర్చు చేయడం జరుగుతుంది.

ఎల్లంపల్లి రిజర్వాయర్ గురించి రామకృష్ణారెడ్డిగారు, దివాకర్ గారు మాట్లాడారు. ఆదిలాబాదు జిల్లాలో వున్న ఎస్‌ఆర్‌ఎస్‌పి స్టేజీ-2 ఏదైతే వుందో దాని ద్వారా 79వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో దాన్ని కాంటెంప్లేట్ చేయడం జరిగింది. వాళ్లు అన్నట్లుగా ఎన్‌టిపిసి వాళ్లు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. మన పదికోట్ల రూపాయలతోబాటు వాళ్ల అసిస్టెన్స్ కూడా తీసుకుని దాన్ని టేకప్ చేస్తాం . ఎల్లంపల్లికి సంబంధించిన టోటల్ రిపోర్టు వచ్చింది, దాన్ని ఎనలైజ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పనులు ఈ సంవత్సరమే టేకప్ చేయబోతున్నాం . సిపిఎం పార్టీ నుంచి నరసింహయ్యగారు మాట్లాడుతూ, కొత్త ఆయకట్టు గురించి నేను చెప్పిన వివరణ సరిగా లేదన్నారు. వాస్తవంగా ఇంతకుముందే చెప్పాను. ఇరిగేషన్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఈ మూడు డిపార్టుమెంట్లు కలిసి ఈ ప్రాజెక్టుల క్రింద, ఇరిగేషన్ సిస్టమ్స్ క్రింద వున్న ఆయకట్టును జాయింట్‌గా అజమాయిషీ చేయాలనే ఆలోచన చేస్తున్నాం . కొత్త ప్రాజెక్టుల క్రింద వచ్చి కొత్త ఆయకట్టును మనం ఇప్పటివరకు లోకలైజ్డ్ ఆయకట్టు రికార్డులో చూపించలేదు. అందుకే అది ఎకనామిక్ సర్వేలోకి వెళ్లలేదు. కాబట్టి డిస్పారిటీ వుంది. కొత్త ఆయకట్టు వచ్చిన మాట వాస్తవమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రా.8.10

అదే విధంగా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించిన జి.ఓ 70 గురించి మరొకసారి నర్సింహయ్య గారు రెయిజ్ చేశారు. గతంలో రాఘవ రెడ్డి గారు ఎన్.టి. రామారావు గారు ఉన్నప్పుడు ప్రతిపాదనలు చేశారు. అయితే నేను చాలా స్పష్టంగా మరొకసారి చెబుతున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టు ఎస్‌ఎల్‌బిసి వేరు. డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు వేరు. ఇరిగేషన్‌కు పుట్టంగండి నుంచి వాటర్ లిఫ్ట్ చేస్తున్నాము. డ్రింకింగ్ వాటర్ సుంకిశాల నుంచి వాటర్ లిఫ్ట్ చేయాలని చాలా స్పష్టమైన అవగాహనతో రాష్ట్ర

ప్రభుత్వం ఉంది. నల్గొండ జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు ఎస్ఎల్‌బిసి ద్వారా అందిస్తాము. ఎట్టి పరిస్థితులలో వారి ఇంటరెస్టుకు భిన్నంగా హైదరాబాదుకు అక్కంపల్లి నుంచి వాటర్ తీసుకు రాము అని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఏఎమ్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి చాలాసార్లు మీరు ఈ మూసీ రివర్‌లోకి వెళ్లడం లేదు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నారు అని నర్సింహయ్య గారు మాట్లాడుతున్నారు. ఏఎమ్ఆర్ ప్రాజెక్టులో కాంటెంప్లేటెడ్ స్కీమ్ ప్రతిపాదన ఉన్న మేరకు ప్రాజెక్టు తవ్వడం జరిగింది. ఏఎమ్ఆర్ ప్రాజెక్టు ఆనాడు ఉన్న ప్రజాప్రతినిధులు అందరూ కూర్చుని ఏ రకంగా చేయాలో నిర్ణయించారు. ఆ నిర్ణయాలు చేసినప్పుడు ఆనాడు నల్గొండ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు ఉన్నారు. అది ఒకసారి చదువుకుంటే ఇక్కడ ప్రశ్న నర్సింహయ్య గారు లేవనెత్తవలసిన అవసరం లేదు.

ప్రధానంగా చంద్రశేఖర రావు గారు చాలా విషయాలు లేవనెత్తారు. వాటర్ ఏలకేషన్ గురించి అడిగారు. ఈ నాడు కర్నాటక, మహారాష్ట్ర రెండూ కూడా ట్రిబ్యునల్ కావాలని చెప్పి గవర్నమెంటాఫ్ ఇండియాని అప్రోచ్ అయ్యారు. ఆ తరువాతనే మనం కూడా ట్రిబ్యునల్‌కి వెళ్లవలసి వచ్చింది. మైసూరా రెడ్డి గారు అన్నారు. వారితో మాట్లాడకుండా మీరు ఎందుకు ట్రిబ్యునల్‌కి వెళ్లారు అని అన్నారు. చెప్పకుండా కంప్లయింట్ ఎందుకు లాడ్జ్ చేశారు అన్నారు. మూడు రైపేరియన్ స్టేట్స్‌లో రెండూ కూడా కంప్లయింట్ గవర్నమెంటాఫ్ ఇండియాకి ఫైల్ చేశాయి. ఆ పరిస్థితులలో మనం ఇంకా డ్రాగాన్ చేసే అవకాశం లేదు. కాబట్టి మనం కూడా కంప్లయింట్ లాడ్జ్ చేయవలసి వచ్చింది. ఒకవేళ కంప్లయింట్ ఫైల్ చేయకపోతే మన ఆర్గ్యుమెంట్ వినిపించుకోవడానికి మనం డిఫెన్సులో ఉండాలంటే మన ఆర్గ్యుమెంట్ బలంగా ఉండాలంటే రైపేరియన్ స్టేట్స్‌లో ట్రిబ్యునల్ ముందు ఔటాఫ్ త్రీ స్టేట్స్ రెండు స్టేట్స్ కూడా కంప్లయింట్ ఫైల్ చేశాయి కాబట్టి మనం కూడా కంప్లయింట్ ఫైల్ చేయవలసి వచ్చింది. అయితే ఇక్కడ కృష్ణా వాటర్ డిస్ప్యూట్‌కి సంబంధించి వాటర్ ఏలకేషన్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు ఏ రకంగా ఉండాలి, మిగులు జలాల పంపకం ఏ రకంగా ఉండాలి అన్న ఆలోచన ఈ రోజు ట్రిబ్యునల్ ముందుకు రాబోతున్నది. అయితే ఇప్పటి వరకు బచావత్ అవార్డు ప్రకారం మిగులు జలాలను వాడుకునే స్వతంత్రం ఇచ్చారు. అయితే మిగులు జలాల పైన హక్కును పొందడానికి మనం రాజకీయాలకు అతీతంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అయితే ఒకసారి ఇక్కడ ట్రిబ్యునల్ ద్వారా మన ఏలకేషన్స్ మనం సాధించుకున్న తరువాత మిగులు జలాల పైన హక్కు సాధించుకున్న తరువాత వాటర్ ఏలకేషన్స్, రీ ఏలకేషన్స్ కానీ రీజియన్స్ వారీగా, ప్రాజెక్టుల వారీగా చేసుకునే అవకాశం ఉంది. గంగా కావేరీ అనుసంధానం గురించి మాట్లాడారు. గంగా, కావేరీ అనుసంధానం గురించి మేము ఓపెన్ మైండ్‌తో ఉన్నాము. గోదావరి వాటర్ ఇంకో దగ్గరకు తీసుకుపోయి ఈనాడు రాష్ట్ర ప్రజలను పణంగా పెట్టే ఆలోచన లేదు. ఏ రకమైన ప్రతిపాదన వచ్చినా మేము సిద్ధంగా లేము. నేషనల్ ప్రాస్పెక్టివ్ ప్లాన్‌కాని పెనున్సులర్ రిజర్వాయర్ లింకేజ్ కాని గోదావరి కావేరీ లింకేజ్ కాని ఏదైనా, ఏరకమైన ప్రతిపాదన గవర్నమెంటాఫ్ ఇండియా నుంచీ వచ్చినా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం అయ్యి, అన్ని రాజకీయ పార్టీలను కాన్ఫిడెన్సులోకి తీసుకుని ఆ ప్రతిపాదన ఓ.కే చేయాలన్నా, నెగటివ్ చేయాలన్నా మీ అందరినీ కాన్ఫిడెన్సులోకి తీసుకుని చేస్తాము తప్ప దానిని 'నో' అని 'ఎస్' అని అనడం సరైనది కాదు. దానిపై మేము ఓపెన్ మైండ్‌తో ఉన్నాము. మీ అందరినీ కాన్ఫిడెన్సులోకి తీసుకుని లింకేజ్ గురించి ముందుకు వెళతాము. దానిలో వారికి ఏ రకమైన అనుమానాలు, సందేహాలు ఉండవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. ప్రధానంగా నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ పైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రివైజ్ చేయాలి, గవర్నమెంట్ మెయిన్‌టెయిన్ చేయాలి, రైట్ కెనాల్ పైన ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ఏ రకంగా ట్రీట్ చేస్తున్నారో అదే రకంగా లెఫ్ట్ కెనాల్ పైన ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను కూడా ట్రీట్ చేయాలి అన్నారు. ఇంతకు ముందే స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకున్నాము. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ రివైజ్ చేస్తున్నాము. అందులో కొన్ని స్కీమ్స్ రివైజ్ చేయవలసిన అవసరం ఉంది. రైట్ కెనాల్ పైన ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఏ రకంగా ట్రీట్ చేస్తున్నామో లెఫ్ట్ కెనాల్ పైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కూడా అదే విధంగా ట్రీట్ చేస్తున్నాము. ఏ రకమైన డిస్‌పారిటీ ఉండదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టనెల్‌కు సంబంధించి నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించి ప్రతిపాదనలో ఉందా, క్లోజ్ చేస్తున్నారా అని అడిగారు. టనెల్‌కు సంబంధించి ఆప్షన్ ఇంకా ఓపెన్ ఉంది. టనెల్ ఆనాడు ఎందుకు తీసుకోలేకపోయారు అంటే ఒకటి ఎక్స్‌పెన్సివ్, రెండవది టైగర్ శాంక్చురీ ఉంటుంది కాబట్టి ఎన్విరాన్‌మెంట్

ఫారెస్ట్ క్లియరెన్స్ రాదని నల్గొండ ప్రజాప్రతినిధులు దానికి ఆల్టర్నేటివ్‌గా ఇది టేకప్ చేద్దామని తీసుకున్నారు తప్ప టనెల్ ఆప్షన్ క్లోజ్ చేయలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆర్‌డిఎస్ డ్యాన్‌కు సంబంధించి, మోడరనైజేషన్ గురించి అడిగారు. ఇంతకు ముందు మోడరనైజేషన్ గురించి చెప్పాను. ఆర్‌డిఎస్ ఈసారి మేము అన్ని రకాలుగా దానిని డీలింక్ చేసిన 30 వేలు కాక మిగిలిన 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే దానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము.

దయాకర రెడ్డి గారు ప్రధానంగా మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులను టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ కావాలి, జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులతో కమిటీ వేసి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆ ప్రాజెక్టులు టేకప్ చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వానికి ఏ రకమైన అభ్యంతరం లేదు. ఇంతకు ముందు ఏఎమ్ఆర్ ప్రాజెక్టు గురించి అదే రకమైన పద్ధతి అవలంభించడం జరిగిరిది. మహబూబ్‌నగర్ జిల్లాలో అదే రకంగా చేద్దాము. కోయిల్‌సాగర్ మీడియం ఇరిగేషన్‌ప్రాజెక్టుకు సంబంధించి 3.9 టిఎమ్‌సి ల వాటర్ ఏలకేషన్ ఉంది. దానికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ అయింది. దానిని మళ్లీ ఒకసారి ఎక్జామిన్ చేయడానికి రీఇన్వెస్టిగేషన్ కొరకు పంపించడం జరిగింది. 12 వేల ఎకరాల స్టెబిలైజేషన్, కొత్త ఆయకట్ 9 వేల ఎకరాలు వస్తుంది. ఆ రెండిటిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము.

గద్దె బాబూరావు గారు తోటపల్లి బ్యారేజ్ గురించి మాట్లాడారు. తోటపల్లి బ్యారేజ్ కాస్ట్ ఎకనమిక్స్ పరంగా ఆలోచించినపప్పుడు అది మోస్ట్ ఎకనామికల్ వయబుల్ ప్రాజెక్టు. 1.80 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. రు.460 కోట్లు ఖర్చు అవుతుంది అని అంచనా వేయడం జరిగింది. సిడబ్ల్యుసికి ప్రతిపాదన పంపించాము. వారు కూడా రిమార్క్సుకు తిరిగి రిప్లయ్ పంపించారు. త్వరలో మనకు క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బడ్జెటులో రు.4.00 కోట్లు పెట్టుకున్నాము. దానిని జె.వి.ఐ.సికి ఫోన్ చేయడానికి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు టైఅప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. తోటపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేపడుతున్నాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

దివాకర రెడ్డి గారు మాట్లాడుతూ హై లెవల్ ప్యారలల్ కెనాల్ గురించి అడిగారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో, నీటి పంపిణీ విషయంలో కాని కర్నాటక యొక్క రోల్ మనం ఆశించిన రీతిలో ఉండడం లేదు. మనం ఏ ప్రతిపాదన తీసుకు వెళ్లినా దానిని నెగటివ్ చేస్తున్నారు. హైలెవల్ ప్యారలల్ కెనాల్ గురించి ముఖ్యమంత్రి గారు ఆ ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. రాయలసీమకు సంబంధించి హై లెవల్ ప్యారలల్ కెనాల్ గురించిన విషయంలో కాని అదే విధంగా మనకూ, కర్నాటకకు మధ్య ఉన్న హై లెవల్ ప్యారలల్ కెనాల్ గురించిన విషయంలో కాని, సింగూరు విషయంలో కాని, ఆర్‌డిఎస్ జూరాల విషయం కాని ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తప్పకుండా హై లెవల్ ప్యారలల్ కెనాల్ గురించి మనం ఇన్సిస్ట్ చేయడం జరుగుతుంది.

సాయికల్పనా రెడ్డి గారు అడిగారు. నేను ఇంతకుముందే చెప్పాను. టనెల్‌కు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. రత్నాకర రావు గారు అరగొండాల ప్రాజెక్టుకు సప్లిమెంటేషన్ స్కీమ్ ఇవ్వమన్నారు. దీనికి క్లియరెన్స్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరమే దాని శాంక్షన్ కూడా ఇస్తున్నాము. హైమవతి గారు తోటపల్లి బ్యారేజ్ గురించి అడిగారు. దానిని గురించి కూడా చెప్పాను. జీవన రెడ్డి గారు ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి ఎల్లంపల్లి బ్యారేజ్ గురించి అడిగారు. ఈ రెండిటికీ రిప్లయ్ ఇవ్వడం జరిగింది. పోతారం ట్యాంక్ ద్వారా లిఫ్ట్ ద్వారా ఫ్లడ్ ఫ్లో ద్వారా మనం చేసుకునే అవకాశం ఉంది. ఇది కనుక చేసినట్లయితే ఆ ఏరియాలో చాలా ఆయకట్ మినిమమ్ ఎక్స్‌పెండిచర్‌తో టేకప్ చేసే అవకాశం ఉంది అన్నారు. దీనిని ఎక్జామిన్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎస్‌ఆర్‌ఎస్‌పి మోడరనైజేషన్ గురించి అడిగారు. ఎస్‌ఆర్‌ఎస్‌పికి మనం ఏపి-3 ద్వారా రు.1000 కోట్లు పెట్టి మనం మోడరనైజేషన్ చేస్తున్నాము. చివరి 100 ఎకరాలు కూడా మోడరనైజేషన్ చేయాలి అన్నారు. వాస్తవంగా ఈ రాష్ట్రంలో ఎస్‌ఆర్‌ఎస్‌పి కెనాల్ మిగతా సిస్టమ్స్ క్రింద ఉన్న కెనాల్స్‌కంటే

బాగా ఉన్నాయి అని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. ఇంకా 100 ఎకరాల దిగువన వన్ క్యూసెక్ డిస్‌ఛార్జ్ కంటే దిగువన లైనింగ్ చేయాలంటే అది సాధ్యం అయ్యే పని కాదు.

పెద్దలు అప్పల నాయుడు గారు జంఝావతి ప్రాజెక్టు గురించి అడిగారు. జంఝావతి ప్రాజెక్టు గురించి నేను స్వయంగా భువనేశ్వర్ వెళ్లి ఆ ముఖ్యమంత్రి గారితో, మంత్రి గారితో మాట్లాడడం జరిగింది. జంఝావతిలో ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం రు.5.00 కోట్లు పెట్టాము. ఏ.ఐ.బి.పి నారమ్స్‌లోకి వస్తుంది. కరక్టుగా ఫిట్ ఇన్ అయ్యే ప్రాజెక్టు కాబట్టి జంఝావతిని ఏ.ఐ.బి.పి లో తీసుకుని దానిని పూర్తి చేయాలనే ఆలోచనతో ఉన్నాము.

గోవర్థన్ గారు అలిసాగర్ గురించి, లెండి ప్రాజెక్టు గురించి, కుందు ప్రాజెక్టు ఈ మూడిటికి కలిపి రు.20 కోట్లు పెట్టారు అన్నారు. ఈ సంవత్సరం టేకప్ చేయడానికి ప్లాన్ లో పెట్టుకున్నాము. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాము. త్వరగా టెండర్స్ పిలిచి పని టేకప్ చేస్తాము అని తెలియజేసుకుంటున్నాను. అరుణతార గారు లెండి ప్రాజెక్టు గురించి అడిగారు. రు.8.00 కోట్లు పెట్టుకున్నాము. ఆ రు.8.00 కోట్లు వారికి పే చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అగ్రిమెంట్ త్వరలోనే రీచ్ కాబోతున్నాము. కౌలాసన సిస్టం ఇంప్రూవ్ చేయాలి అన్నారు. తప్పకుండా దానిని టేకప్ చేస్తాము అని చెబుతున్నాను. పాపారావు గారు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఫోర్‌షోర్ ఆఫ్ ఎస్ఆర్ఎస్‌పి నుంచి చేసినట్లయితే అప్పర్ మానేరు ప్రాజెక్టు టేకప్ చేసినట్లయితే లక్ష ఎకరాలకు ఆయకట్ వస్తుంది అన్నారు. దానిని కూడా ఎక్జామిన్ చేయాలి.

విజయమ్మ గారు బ్రహ్మం గారి మఠం రిజర్వాయర్ తెలుగు గంగ ప్రాజెక్టు గురించి అడిగారు. ఈ సంవత్సరం రు.100 కోట్లు తెలుగు గంగకు పెట్టాము. ఆ రు. 100 కోట్ల నుంచి సబ్సిడియరీ రిజర్వాయర్– 2, సబ్సిడియరీ రిజర్వాయర్–2 నుంచి బ్రహ్మం గారి మఠం రిజర్వాయర్ కెనాల్ వర్క్స్ టేకప్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము.

అదే విధంగా బాలవర్ధన రావు గారు, కాగిత వెంకట్రావు గారు పులిచింతల గురించి అడిగారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను టేకప్ చేయాలని ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. పులిచింతల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా, రాయలసీమ, ఉత్తర ఆంధ్ర లో ఉన్న ప్రాజెక్టుల విషయంలో కాని అన్ని ప్రాజెక్టుల పైన ప్రభుత్వానికి ఒకే విధమైన విధానం ఉంది. ప్రాజెక్టులను టేకప్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టమైన వైఖరితో ఉంది. కొంతమంది అనుకుంటున్నట్లు పులిచింతల టేకప్ చేసి మిగతా ప్రాజెక్టులను వదిలిపెడతారేమో అన్న అనుమానం ఎవరికీ అవసరం లేదు.
రా .8.20

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– అనుమానం తప్పకుండా ఉండాలి. గాలేరు–నగరికి రు.2.00 కోట్లు పెట్టారు.

శ్రీ కడియం శ్రీహరి:– అన్ని ప్రాజెక్టులను సమ దృష్టితో చూసి టేకప్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. రు.10 కోట్లు పెట్టాము. కిష్టారెడ్డి గారు మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టులో ల్యాండ్ అక్విజిషన్ కాంపెన్సేషన్ పే చేయవలసిన అవసరం ఉంది అన్నారు. పోయిన సారి కూడా చెప్పారు. వారికి పేమెంట్ చేయాలనే ఈ సారి ప్లాన్‌లో రు.3.00 కోట్లు బడ్జెటులో కేటాయించడం జరిగింది. అదే విధంగా బృందా ప్రాజెక్టుకు సంబంధించి బెంగుళూరు వాటర్ గురించి మాట్లాడడం జరిగింది. అది కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అప్పల సూర్యనారాయణ గారు వంశధార స్టేజ్–2 గురించి మాట్లాడారు. ఏఐబిపిలో పోస్ట్ చేస్తున్నాము. కెనాల్ వర్క్స్ టేకప్ చేస్తాము అని తెలియజేస్తున్నాను. అదే విధంగా నెహ్రూ గారు మోడరనైజేషన్ ఆఫ్ వై.ఆర్. పి గురించి అడిగారు. మోడరనైజేషన్ ఆఫ్ వై.ఆర్. పి కూడా ఎస్టిమేట్స్ తయారు చేస్తున్నాము. ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాము.

అధ్యక్షా, ఈనాడు అనేక ప్రాజెక్టులకు సంబంధించి అనేక మంది సభ్యులు అనేక విషయాలు సభ దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెటులో వివిధ ప్రాజెక్టుల పైన, మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన ఏవైతే ఏలకేషన్స్ చేశామో ఆ ఏలకేషన్స్ ప్రకారం ప్రణాళికా బద్ధంగా ఖర్చు పెట్టి ప్రాజెక్టులను వేగంగా వాటి ప్రగతిని ముందుకు తీసుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నాము అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈనాడు మేజర్, మీడియం ఇరిగేషన్‌కు సంబంధించిన డిమాండ్స్ పైన చాలా మంది గౌరవ సభ్యులు కట్‌మోషన్స్ ఇచ్చారు. వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని మేజర్ అండ్ మీడియం పద్దులను దయచేసి ఆమోదించవలసిందిగా సభను కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, చాలామంది సభ్యులు క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది. రామకృష్ణా రెడ్డి గారు రాష్ట్రంలో ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబంధించి ఎన్ని పనులు చేపట్టడం జరిగింది అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 10150 పనులు శాంక్షన్ చేయడం జరిగింది. దానిలో ఇంకా 10101 పనులు గ్రాంట్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకు 5729 వర్క్స్ కంప్లీట్ అయ్యాయి. దీనిలో మ్యానేడేస్ 7929412 క్రియేట్ చేయడం జరిగింది. అదే విధంగా శోభా హైమవతీ గారు, విజయసాగరం చెరువు గురించి, చిలకలగడ్డ గురించి అడగడం జరిగింది.

## (శ్రీ ఎమ్. వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇవి స్పెషల్ ప్యాకేజీలో ఉన్నాయి. ఈ స్పెషల్ ప్యాకేజీ లో రు.2.00 కోట్లు బడ్జెటులో పెట్టడానికి ప్రొవిజన్ ఉంది కాబట్టి ఇది తప్పకుండా తీసుకుంటాము. సాయి కల్పనా రెడ్డి గారు గుండ్లకమ్మ ప్రాజెక్టు గురించి అడగడం జరిగింది. సి.డి.ఓ డిజైన్స్ వచ్చిన ప్రకారం నాబార్డ్‌కు పంపడం జరుగుతుంది. కోనపల్లి రిజర్వాయర్ లీకేజెస్ అరెస్టు చేయడం గురించి అడిగారు. సి.డి.ఓ సలహా ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. రాజలింగం గారు లోతుకుంట వాగు గురించి చెప్పడం జరిగింది. ఇది ఆర్.ఐ.డి.ఎఫ్–7 లో ఈ ప్రోగ్రామ్ తీసుకోబడింది. దాదాపు రు.175 లక్షలు దీని మీద ఖర్చు పెట్టడం జరిగింది. 560 ఎకరాలు దీని మీద సాగు చేయడానికి అవకాశం ఉంది. ఇప్పుడు ల్యాండ్ ఎక్విజిషన్ గురించి రు.13 లక్షలు డిపాజిట్ చేయడం జరిగింది.

పార్థసారధి గారు జిల్లెల బండ రిజర్వాయర్ గురించి అడగడం జరిగింది. నాబార్డ్ సహకారంతో దీని పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. ఎస్టిమేషన్ కాస్ట్ కూడా రు.7.20 కోట్ల వరకు ఉంటుంది. దీని ఆయకట్ 2796 ఎకరాలు. దివాకర బాబు గారు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు. వారి జిల్లాలో ఇప్పటి వరకు రు.11 కోట్లతో దాదాపు 21,569 ఎకరాలు సాగు అయ్యే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ తీసుకోవడం జరిగింది. 36 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌లో దాదాపు 27 పని చేయడం లేదు. ప్రభుత్వం వీటిని పునరుద్ధరించడానికి రు.218 లక్షలు అవసరం ఉంటుంది. కరెంటు బకాయిలు రు.96 లక్షలు, రిపేర్స్‌కు రు.121 లక్షలు ఖర్చు అవుతుంది. ఇవన్నీ కూడా తీసుకోవడానికి ప్రభుత్వం ఇప్పుడు ఏదైతే లిఫ్ట్ ఇరిగేషన్ పని చేయడం లేదో ఈ కరెంటు బకాయిలు పూర్తి స్థాయిలో 100 శాతం కట్టడానికి, రిపేర్లలో 50 శాతం నిధులు ఖర్చు పెట్టడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆర్ఐడిఎఫ్–8 లో ఫేజ్–2 లో నీరు–మీరు ప్రోగ్రామ్ క్రింద సెస్ మండలాలు ఏవైతే ఉన్నాయో వాటిలో పనులు చేయమని చెప్పడం జరిగింది. విజయమ్మ గారు కాని, రాజలింగం గారు కాని వారి నియోజక వర్గాలలో స్ట్రెస్ మండలాలు అధికంగా ఉన్నాయని చెప్పడం జరిగింది. ఎవరూ రికమెండ్ చేయవలసిన అవసరం లేదు. ఈరోజు ప్రభుత్వం క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఏవైతే స్ట్రెస్ మండలాలు ఉన్నాయో అక్కడ గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ వారు ప్రెజర్ చేసిన చోట ఈ పనులు చేపట్టాలి. ఇది ప్రపోర్షనేట్‌గా పంచుకునేది కాదు. స్ట్రెస్ మండలాల్లో వర్క్స్ చేసిన తరువాతే

మిగతా నిధులు మిగిలి ఉంటే మిగిలిన చోట పనులు చేయడానికి అవకాశం ఉంది. లోకల్ మినిస్టర్ గారు దానికి ఇన్‌ఛార్జి. ఇవన్ని రెవ్యూ చేయడానికి స్థానిక శాసన సభ్యులకు అధికారం ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన మేరకు రాజలింగం గారు చెప్పింది ఏదైనా అనుమానం ఉంటే క్యాటగిరీ-1 లో ఉంది. క్యాటగిరీ-2 ఎందుకు వచ్చాయి అని అడిగారు. అధికారులను ఒకసారి వారి నియోజక వర్గానికి పంపించి పరిశీలన చేస్తాము.

చిననీటి పారుదల శాఖ మీద చాలా మంది సభ్యులు కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని అన్నిటినీ విత్‌డ్రా చేసుకోవాలని, చిన్న నీటి పారుదల శాఖ 34 వ పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

రా.8.30

శ్రీ కె. చంద్రశేఖరరావు : నేను చాలా స్పష్టంగా ఇప్పటికి నాలుగైదుసార్లు అడగడం జరిగింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మీద 1968లో ఉత్తర్వు విడుదల చేశారు. లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని జి.వొ.యం.యస్.నెం:90లో స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. ఈనాటివరకూ 22,000 ఎకరాలకు ఇంకా నీరు రాలేదు. ఇప్పుడు కూడా 22,000 ఎకరాలకు నీరు రాలేదు. వచ్చిన నీరు కూడా సక్రమంగా లేదు. మిగిలిన లిఫ్ట్స్ అన్నీ చేపట్టి లక్ష ఎకరాల లోపల వాటికి నీరు ఎప్పుడు ఇస్తారో అనేది మంత్రిగారు చెప్పలేదు. దానికి నిరసన తెలియచేస్తున్నాను. రాజోలుబండ డైవర్షన్ స్కీమ్‌లో కర్ణాటక రాష్ట్రానికి గత 40 సంవత్సరాలుగా మనం డబ్బులు రు.13 కోట్లు బకాయి ఉన్నాము. ఆ బకాయి గురించి అడిగితే పోయిన సంవత్సరం చెల్లిస్తామని శాసనసభలో అన్నారు. చెల్లించలేదా, అయితే ఎప్పుడు చెల్లిస్తారుఅనే దానికి సమాధానం చెప్పనందుకు నిరసన. సింగూరు ప్రాజెక్ట్ నీటిని మెదక్, నిజామాబాద్ జిల్లా రైతాంగానికి ఎప్పుడు నీరు ఇస్తారని అడిగితే ఆ విషయాన్ని మంత్రిగారు దాటవేసిన వైఖరికి నిరసన. అదే విధంగా, శ్రీశైలం సొరంగం ఉందని చెబుతారు. దానికి పనులు ప్రారంభించడంకానీ, బడ్జెట్‌లో నిధులు చూపనందుకు నిరసనగా మేము తెలంగాణా ప్రాంత ప్రజలయెడల ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరికి, వివక్షతకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

( టి.ఆర్. ఎస్. పార్టీకి సంబంధించిన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఎకనామిక్ సర్వేకి సంబంధించిన విషయాలు స్పష్టంగా చెప్పారు. వారు ఇచ్చిన లెక్కల ప్రకారంగా చూస్తే ఏదీ రికార్డ్‌లో రాలేదు. కాబట్టి లెక్కలు అందడం లేవు. పనులు ఉన్నాయని అంటున్నారు. ఫీల్డ్ మీద ఎక్కడ చూసినా కనబడడం లేదు. మంత్రిగారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాము. అందుకుగాను మేము ప్రొటెస్ట్ చేయదలచాము. ప్రత్యేకంగా జి.వొ. నెం: 70కి సంబంధించి రాఘవరెడ్డిగారి కాలంఅని అంటున్నారు. జి.వొ.నెం.70 ఈమధ్య కాలంలో ఇచ్చారు. వారు డిజైన్ చేసింది చెప్పారు. అక్కంపల్లికి సంబంధించి హైదరాబాదుకి, నల్గొండ నీరుకి సంబంధించి ఆ డిజైన్‌లో సగభాగం క్రింద హైదరాబాదుకు అన్నారు. వారికి కావాలంటే వార్తా పత్రికలు రేపు పంపిస్తాను. పైప్‌లైన్స్ అక్కంపల్లి నుండి ప్రారంభించారు. పైప్‌లైన్ అక్కడకు తీసుకువెళ్లి పెట్టారు. పనులు తయారవుతున్నాయి. ఇది మరో సింగూరు అవుతుందంటే మీరేమి భయపడవద్దు, మేము మాత్రం భద్రంగా ఉంచుతామని అంటున్నారు. మూసి వరకు కాలువ పూర్తి చేసి నీరు పానగల్లుదాకా ఉదయసముద్రం అన్నారు.

ఆ రకమయిన ఆందోళన పెరుగుతోంది. దానికి స్పష్టత లేదు. నన్ను రాఘవరెడ్డిగారితో కలిసి మాట్లాడమంటున్నారు. చదవమంటున్నారు. అర్థం చేసుకోవడం లేదు. ఫైనల్‌గా నీటి కేటాయింపుకు సంబంధించి సిపిఐయం పార్టీ తరఫున స్పష్టమైన నోట్ ఇచ్చాము. దీనికి వారి ఉద్దేశ్యం ఏమిటో చెప్పమనండి. ఏ రకంగా అయినా రుణాలు ఇచ్చి, పనులు పూర్తి చేయండని ఆర్థిక శాఖామాత్యులకు చెప్పినా దాని మీద స్పష్టత లేదు. ప్రత్యకించి మూసి ప్రాజెక్ట్‌కి రు.20 కోట్లు కేటాయించినా 20 పైసలు కూడా

ఖర్చు పెట్టలేదు. నా నియోజకవర్గం సూర్యాపేటకు సంబంధించింది. అక్కడంతా పూడిపోయి గేట్లన్ని దాదాపు మూసివేశారు. ఏ రకంగా అయినా దానిని తీస్తారంటే దీ లేదు.

లిఫ్టులకు సంబంధించి ఇప్పుడే చంద్రశేఖరరావుగారు చెప్పారు. లిఫ్టులకు సంబంధించి ద్వంద విధానం ఉంది. దీనికి సంబంధించిన ఈ విధానం సరిచేయాలంటే సిద్ధంగా లేరు. ఏది ఏమయినా జలాశయంలో, నదీ జలాలకు సంబంధించి సక్రమంగా వినియోగించుకోవడంలో టోటల్‌గా ఫెయిల్యూర్ అవుతున్నారు. ఏ రకమయిన స్పష్టత లేదు. ఏ విధానమూ లేదు. ఆ విధానాలను సభ ముందు ఉంచని దయనీయ పరిస్థితి ఉంది. ప్రత్యేకించి మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి ఎప్పుడో ఉన్న పద్ధతిలాగా రు.5 లక్షలు కాదు. రు.10 లక్షల నుండి రు.15 లక్షలవరకూ ఇస్తేనే నీరు అనుకున్న చెక్‌డ్యామ్స్ అవుతాయి. రు.5 లక్షలు అయితే కొంత మంది కాంట్రాక్టర్లకి సరిపోతున్నాయని కాదు. దీనిలో స్పష్టత లేదు. ఇది దారుణమయిన సమస్య. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వారి సమస్య. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుకూడా లేనందున మేము నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవనీయులైన సిపిఐయం పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, రాష్ట్రంలో నిజాంసాగర్ ప్రాజెక్ట్ పురాతనమయిన ప్రాజెక్ట్. 1932లోనిర్మించడం జరిగింది. 7 నియోజకవర్గాల పరిధిలో 2,70,000 ఎకరాలకు నిర్మించబడిన ప్రాజెక్ట్. కాలువలు సిల్ట్ కావడం, దా తరువాత తెరచుకోవడం, ఈనాడు 24 టియంసి ఉన్న ప్రాజెక్ట్‌ని 17టియంసిలకు నడపగలిగాము. ఈ మధ్యకాలంలో నిర్మించిన సింగూరు ప్రాజెక్ట్ వల్ల నిజాంసాగర్‌కి రావలసిన నీరు చాలా తగ్గింది. దీనిని గౌరవ మంత్రిగారికి ఇదివరకే చెప్పాము. నిజాంసాగర్ ప్రాజెక్ట్‌కి రావలసిన నీరు హైదరాబాదుకు సింగూరు ద్వారా పంపిస్తే మాకు రావలసిన కొద్ది వాటర్ కూడ గతసంవత్సరం అంతకుముందు సంవత్సరం కూడా......

( అంతరాయం )

డా.యం.వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఇదేమి స్పీచ్....

ఛైర్మన్ః మీరందరూ మాట్లాడారుకదా, Is it any objection to you.

డా.యం.వి. మైసూరారెడ్డిః నాకు తెలియనిది అడుగుతున్నాను. మంత్రిగారు రిప్లయి ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ సభ్యులకు ఇస్తే అర్థం ఉంది. అంతా అయి మధ్యలో ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోయారు. సమయం, సంధర్భం లేకుండా శాసనసభలో పార్టీఆఫీస్ మాదిరిగా చేస్తున్నారా, ఇది ఎలా? చీఫ్ విప్‌గారు వచ్చి మీకు చెప్పి ఇప్పిస్తూ ఉంటే ఎలా? No, No, Highly wrong. చీఫ్ విప్ గారు బాధ్యతలు నిర్వహించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. ప్రభుత్వం తరఫున చీఫ్‌విప్‌గా ఉంటూ, ఇలా భాధ్యతారహితంగా ప్రవర్తించడం చాలా దురదృష్టకరం. సమయం అంతా వృధా చేస్తున్నారు.

( అంతరాయం )

శ్రీ కాగిత వెంకటరావుః ఈ విషయంలో మైసూరారెడ్డిగారు దయచేసి అర్థం చేసుకోవాలి. ఈ రోజు శాసనసభలో ఉన్న విషయాన్ని ప్యానల్ స్పీకర్‌గా ఉన్న హరిబాబుగారు చెప్పారు. అందరూ హుషారుగా అడుగుతున్నారు కాబట్టి ఈ ప్రాజెక్టులగురించి మాట్లాడడానికి ఉందని అన్నారు. ఇప్పుడు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, నేనేదో ఇన్‌ఫ్లుయన్స్ ఉపయోగించి మా పార్టీవారికి ఇప్పించమన్నానని అంటున్నారు. దయచేసి వారు అర్థం చేసుకోవాలి. ఆయన మాట్లాడేటప్పుడు చెప్పారు. ఈనాడు మంత్రిగారు జవాబు చెబుతూ ఉంటే ఒక సభ్యుడు అడిగితే నేను చెప్పానని చెప్పడం ఏమిటి? మాటిమాటికి విప్‌ల మీద మాట్లాడడం సరయిన సాంప్రదాయం కాదు. అన్నీ తెలిసిన వ్యక్తి ఆ రకంగా మాట్లాడడం అనేది ఎంతవరకూ సమంజసం?

( అంతరాయం )

డా.యం.వి.మైసూరారెడ్డిః మంత్రిగారు క్లారిఫికేషన్ ఇచ్చారు. సమాధానం ఇచ్చాక కూడా మాట్లాడుతూ ఉంటే ఎలా?

( అంతరాయం )

శ్రీ కాగిత వెంకటరావుః వారికి ఎంతో అనుభవం ఉంది. వారు ఇలా మాట్లాడితే ఎలా?

డా.యం.వి.మైసూరారెడ్డిః వారి ఇష్ట ప్రకారంగా సభను నడపడం కాదు. సభా సాంప్రదాయం కాపాడాలి. క్లారిఫికేషన్స్ అయిన తరువాత మంత్రి సమాధానం చెప్పారు. మళ్లీ క్లారిఫికేషన్ ఏమిటి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దయచేసి ఒక్కటి ఆలోచన చేయాలి. మాకు అర్థం కావడం లేదు. విప్ అనేవారు అందరితో కోఆర్డినేట్ చేయవలసిన అవసరం ఉంది. తమరప్పుడే రెండు పార్టీలవారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. ఇక్కడవారు ప్రొటెస్ట్ చేసి బయటకు వెళ్లిన తరువాత మేము ప్రొటెస్ట్‌కి అడుగుతూ ఉంటే, మళ్లీ ఇంకొక సభ్యుడికి క్లారిఫికేషన్ ఇస్తే ఇది ఎక్కడి పద్ధతి. ఏక్కడి సాంప్రదాయం? ఇది మంచిది కాదు. ప్రొటెస్ట్ చెప్పడానికి మిమ్ములను అడిగాము.

( అంతరాయం )

ఈ రాష్ట్రంలో 70 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించి సాగునీరు ప్రాజెక్టులు లేక ఇబ్బంది పడుతున్నారు. సముద్రంలో వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ఏ మాత్రమూ చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదు. కేవలం మాటల గారడి చేశారు. కానీ ఈ రాష్ట్రానికి ఉపయోగపడే విధమయిన విజన్ వీరిలో ఏ మాత్రమూ లేదు.

రా.8.40

ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం ఈ డిమాండ్సు మీద సమాచారం మా ముందు ఉంచితే దానికి మేము తయారుగా లేము. మేము అడిగిన అనేక అంశాలను గురించి మంత్రి గారి నుంచి సరైన సమాధానాలు రాలేదు. అందుకు మా పార్టీ నుంచి నిరసన తెలియజేస్తూ మేము వాకవుట్ చేస్తున్నాము.

( కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు.)

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, మీరు ఛైర్‌లో ఉన్నారు. కొన్ని నిజాలు మేము చెప్పాల్సిన అవసరం ఉంది. మీరు శ్రీనివాసరెడ్డి గారికి మైకు ఇచ్చారు. నేను చెప్పింది, మినిస్టరు గారు రిప్లయి చెప్పేక, తర్వాత ఇద్దరు మంత్రులు డిమాండ్సు మీద క్లారిఫికేషన్సు ఇచ్చేక తర్వాత మీరు క్లోజ్ చేయవచ్చునని సలహా ఇవ్వడం జరిగింది. అందరూ ఒప్పుకున్న విషయాన్నే నేను తమరి దృష్టిలో పెట్టాను. మైసూరారెడ్డి గారు, రఘువీరారెడ్డి గారు మాటి మాటికీ చీఫ్ విప్‌లు మిమ్మల్ని ఇన్‌ఫ్లుయెన్సు చేస్తున్నారనడం

దురదృష్టకరం. శాసన సభను నడిపించవలసిన బాధ్యత మా మీద ఉంది. మిమ్మల్ని, వారిని అందరినీ కోఆర్డినేట్ చేసుకుంటున్నాం. ఈరోజున శాసన సభలో ప్రాజెక్టుల మీద ఇరిగేషను మీద సభ్యులు అత్యుత్సాహంతో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్యానల్ స్పీకరు గా ఉన్న హరిబాబు గారు గాని, జయరాం గారు గాని, తమరు గానీ సుమారు 25-30 మందికి మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. సభ్యులు మాట్లాడేక, వారు (కాంగ్రెసు పక్ష సభ్యుల నుద్దేశించి) సహనం కోల్పోయి, వారు మాట్లాడేశారు కాబట్టి మిగిలినవాళ్లు మాట్లాడతామంటే తప్పుగా భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి సరైన సమాధానం ఇవ్వాలని వారికి ఆలోచన లేదు. మాట్లాడేసి వెంటనే వెళ్లిపోవడం వారి విధానం. సీనియర్ శాసనసభ్యులం అంటున్నారు. మేము కూడా 1985 నుంచి ఈ శాసనసభలో ఉన్నాం. వారికెంత అనుభవం ఉందో మాకూ అంత ఉంది. అర్థం చేసుకుని మాట్లాడాలి. విజ్ఞత లేకుండా మాట్లాడటం దురదృష్టకరంగా భావిస్తూ, ఇకపై విప్‌ల గురించి మాట్లాడే పద్ధతి పునరావృతం కాకుండా ఉండాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, మౌలిక సదుపాయాల విషయంలో ..

(ఈ దశలో కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు తిరిగి సభలో ప్రవేశించారు.)

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చారు.

ఛైర్మన్ :- శ్రీనివాసరెడ్డి గారూ, ఆ టాపిక్ అయిపోయింది. Please take your seat.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. ఇక్కడ గవర్నమెంటు తరపున విప్స్ .. ..

CHAIRMAN : The issue is now over. Kindly allow the Minister to explain the things.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఈరోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రోత్‌కి సంబంధించి, మౌలిక సదుపాయాలలో రహదారులు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. రాష్ట్రంలో రహదారుల విషయంలో పెద్ద ఎత్తున నిధులు సేకరించి జాతీయ రహదారులు గాని, రాష్ట్ర రహదారులు గాని, జిల్లా రహదారులు గాని పెద్ద ఎత్తున నిధులు సేకరించి, అప్‌గ్రేడ్ చేయడానికి సింగిల్ లేన్‌ను డబుల్ లేన్‌గాను, డబుల్ లేన్‌ను ఫోర్‌లేన్ గానూ మార్చడం, ఆ విధంగా మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుంచి మార్కెటింగ్ సెంటర్సుకు గాని, టూరిస్టు సెంటర్సుకు, ఏర్‌పోర్టుకు, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడానికి పెద్ద ఎత్తున గత 3-4 సం.లుగా నిధులు సేకరించి, ఈ రాష్ట్రంలో రహదారుల నిర్మాణం చేపట్టిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు.

సభ్యులు మాట్లాడినపుడు ఈ ప్రధానమైన రహదారులు బాగానే ఉన్నాయి, జిల్లా పరిషత్తు నుంచి టేకెనోవర్ చేసినవి మాత్రం ఇంకా బాగు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిలో 18 వేల కి.మీ. 1999లో ఆర్ అండ్ బి కి బదలాయించడం జరిగింది. దానిలో మట్టి రోడ్లున్నాయి, ఇంకా ఫార్మేషను లేనివి ఉన్నాయి. కొన్ని మెటల్ రోడ్సు, బిటి రోడ్సు చెడిపోయినవి ఉన్నాయి. గౌరవ సభ్యులు ఈ విషయాలు సభ దృష్టికి తెచ్చారు.

గత స్టేట్ హై వే ప్రాజెక్టు కింద సుమారు రూ.1500 కోట్లు ఖర్చు చేసి, 2817 కి.మీ. రహదారులను అభివృద్ధి చేయడం, వాటిలో 297 వంతెనలు పూర్తి చేయడం జరిగింది. అంతేకాకుండా నాబార్డు బ్యాంకు నుంచి నిధులు సమీకరించి, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున రూ.456 కోట్లతో 3,320 కిమీ రహదారులను పక్కా రహదారులుగా మార్చడం జరిగింది.

అంతేకాకుండా రూ.260 కోట్లతో 126 వంతెనలను గ్రామీణ రహదారుల మీద ఉన్న వాటిని పూర్తి చేశాము. ఎపిఆర్‌పి కింద 1154 కిమీ పూర్తి చేయడం జరిగింది. మిటిగేషను కింద ఇసిఆర్‌పి కింద 774 కిమీ రహదారులు, 41 వంతెనలు పూర్తి చేయడం జరిగింది. సెంట్రల్ రోడ్ ఫండ్ నుంచి రూ.172 కోట్లతో 77 పనులను చేపట్టాం. ఆర్‌టీసీ నుంచి రూ.400 కోట్లతో 1577 కిమి పూర్తి చేశాము. ఈ రకంగా ఆర్‌టిసీలో ఇంకా కొన్ని రోడ్సు మిగిలిపోయిన మాట వాస్తవం. ఈ సంవత్సరం వాటిని టేకప్ చేసి పూర్తి చేస్తాము. సిఆర్‌ఎఫ్ కింద ఈ సంవత్సరం రూ.170 కోట్ల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. అది త్వరగా వచ్చేక 504 కిమీ వైడెన్ చేయడం, దానిలో 21 పనులు పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గతంలో చేపట్టిన రూ.253 కోట్ల పనులు పూర్తి కావచ్చాయి. 648 కిమీ పూర్తి అయ్యాయి. 12 వంతెనలు కూడా పూర్తి అయ్యాయి. మిగతావి ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినది పనికి ఆహార పథకంలో గ్రామీణ రహదారులకు రూ. 128 కోట్లు ఖర్చు చేశాము. దీనిలో 2263 కిమీ రహదారుల ఫార్మేషను పూర్తి చేయడం జరిగింది. 1903 కిమీ గ్రావెల్ రోడ్సు గా మార్చడం జరిగింది. 2933 మెటల్ రోడ్సుగా మార్చడం జరిగింది. మెయిన్ రైల్వే క్రాసింగ్స్ ఆర్‌ఓబి, ఆర్‌యుబిలు కేంద్ర ప్రభుత్వం ఎంతో ఉదారంతో రాష్ట్రంలో 388 లెవిల్ క్రాసింగ్సు పూర్తి చేసుకుంటే 50 శాతం షేరుతో డబ్బు ఇస్తామని చెప్పడం జరిగింది. కనస్ట్రక్షనులో 50 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. యుటిలిటీ గాని, ల్యాండ్ ఎక్విజిషను స్ట్రక్చరు ఎక్విజిషను గానీ రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రైల్వే మినిస్టరు గారిని అడిగాము. ఆర్‌ఓబి, ఆర్‌యుబిలలో మీరు 70 శాతం భరిస్తే 388 రాబోయే 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని కేంద్రాన్ని అడగటం జరిగింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి పరిశీలిస్తామని చెప్పారు. తప్పకుండా ఇప్పుడు పని జరుగుతున్న 45 ఆర్‌ఓబిలు తప్పనిసరిగా ఈ సంవత్సరాంతానికి పూర్తి చేయాలని, ఇంకా ఎలిజిబుల్ ఉన్న ఆర్‌ఓబి, ఆర్‌యుబిలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మిగతావి తప్పకుండా టేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

రా . 8 . 50

నాబార్డు వరల్డ్ బ్యాంకు నిధుల ద్వారా రాబట్టిన రుణాలు తప్పకుండా రాష్ట్రంలో , భారతదేశంలో నేషనల్‌హైవే నిధులు గానీ సిఆర్‌ఎఫ్ నిధులు గానీ నాబార్డు నిధులు గానీ సక్రమంగా ఖర్చు చేసింది ఆంధ్రరాష్ట్రమే అని తెలియజేస్తున్నాను . సత్యనారాయణ గారు పంచాయతీ రోడ్ల గురించి అడిగారు . పంచాయతీ రోడ్లకు కొంత ఇబ్బంది ఉన్నమాట వాస్తవం . వీటికి కూడా నిధులు సమీకరించుకుని ఫేజ్డు మ్యానర్‌లో ఆర్ ఓ బి ప్రయారిటీలో ఉంటే తప్పకుండా పూర్తిచేస్తాము . నోముల నర్సింహయ్యగారు రోడ్ సేఫ్టీ అథారిటీ నెలకొల్పాలని చెప్పారు . అది హోం మినిస్టరుగారి ఆధ్వర్యంలో పోలీసు పహారా అందించి యాక్సిడెంట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు . స్పీడ్ బ్రేకర్స్, మ్యాట్రిక్ టర్నింగుల అభివృద్ధి, సైన్ బోర్డులు ఏర్పాటుచేసి యాక్సిడెంట్లు నివారించాలని చెప్పారు . దీనిని తప్పకుండా రాష్ట్రప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను . ఎస్ వెంకటేశ్వర రావుగారు మాట్లాడుతూ జనగాం సూర్యాపేట నేషనల్ హైవే గురించి చెప్పారు . ఆర్‌టిసి నిధులతో 45వ కిలోమీటరు నుండి 55వ కిలోమీటరు వరకు జరిగాయి, ఇంకా 3 కిలోమీటర్లు చేపట్టాలని అన్నారు . తప్పకుండా చేస్తాము . దంతాలపల్లి నమ్మికల్లు రోడ్ సి ఆర్ ఎఫ్ రెండవ ఫేజులో టేకప్‌చేసి ఈ సంవత్సరం పూర్తిచేస్తాము . డా సుధాకర రావుగారు ఘనపూర్ పాలకుర్తి రోడ్ తొర్రూరు వలిగొండ రోడ్ వైడెనింగ్ గురించి అడిగారు . అక్కడ సింగిల్ రోడ్ బాగుంది, డబుల్‌రోడ్ కావాలని అన్నారు . దీనికి ట్రాఫిక్ డెన్సిటీ బట్టి తప్పకుండా సి ఆర్ ఎఫ్ నిధులతో వైడెనింగ్ చేస్తామని తెలియజేస్తున్నాను . మండలి బుద్ధప్రసాద్‌గారు పనికి ఆహారం గురించి కొన్ని బిల్స్ పెండింగ్ ఉందని అడిగారు . జిల్లాలో ఇచ్చిన రైస్‌కు జిల్లా కలక్టరును అడగవచ్చు . ఎమౌంట్ పెండింగ్ ఉంటే తప్పకుండా ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన బిల్స్ క్లియర్ చేస్తాము . భావదేవరపల్లి నుండి సంగమేశ్వరం రోడ్ అడిగారు . నాబార్డులో ఇందుకు సంబంధించి రు 93 లక్షల ప్రపోజల్స్ వున్నాయి . తప్పకుండా ఈ సంవత్సరం శాంక్షన్ తీసుకుంటాము . కుక్కుటేరు బ్రిడ్జి గురించి అడిగారు అది మద్రాసు ఐ ఐ ఐ టి ని దాని డి జైన్ ఫైనల్ చేయమని అడిగాము . వారు రెండు మూడు రోజుల్లో సైట్ మీదకు వచ్చే అవకాశం ఉంది . క్లియర్ చేయగానే పెండింగ్‌లో వున్న కుక్కుటేరు బ్రిడ్జిపనులు ప్రారంభిస్తాము . మెయిన్‌టెనెన్స్ ఫండ్స్ డెల్టా ఏరియాలలోనూ, మెరక

ప్రాంతాలలోను ఒకేవిధంగా ఇస్తే బాగుంటుందని చెప్పారు . బ్లాక్‌సాయిల్ త్వరగా చెడిపోతుంది, మెట్టప్రాంతానికి సమానంగా చూడకుండా వేరియేషన్ చూడాలని చెప్పారు . తప్పకుండా చేస్తాము . ఫ్లై ఓవర్ అడిగారు . అది ప్రయారిటీ లిస్ట్‌లో ఉంటే, కేంద్రప్రభుత్వం వద్ద పెండింగ్ అవసరం లేదు . ఎన్ని కట్టుకోగలిగితే అన్ని కట్టుకోమని అంటున్నారు . మనం నిధులు చూసుకోవలసిన అవసరం ఉంది . నిధులను బట్టి గుడివాడ ఫ్లై ఓవర్ గురించి ఆలోచిస్తాము . రాజయ్యగారు దళివాడ బ్రిడ్జి అడిగారు . అది నాబార్డు ప్రపోజల్‌లో ఉంది . మర్రికొట్ట నుండి మోరంచపల్లి రోడ్ అడిగారు . దీనికి నాబార్డు శాంక్షన్ చేశారు . టెండర్లు కూడా పిలవడం జరిగింది . ఈ సంవత్సరం పనులు టేకప్ చేస్తాము . గరిమెళ్లపల్లి రోడ్‌కు కూడా సి ఆర్ ఎఫ్ శాంక్షన్ వచ్చింది . కేంద్రం నుండి అనుమతి రాగానే పనులు చేపడతాము . శివరామి రెడ్డిగారు గుంతకల్లు ఉరవకొండ రోడ్ వైడెనింగ్ గురించి అడిగారు . అక్కడ ట్రాఫిక్ డెన్సిటి ఉంటే తప్పకుండా రోడ్ వైడెనింగ్ చేస్తాము . బ్రహ్మయ్యగారు తాళ్లపాక గ్రామానికి వెళ్లే రోడ్ అభివృద్ధి చేయాలని అన్నారు . ఆయన కానిస్టిట్యుయెన్సీకి నేను వెళ్లినపుడు అక్కడి ప్రజలు అడిగారు . తాళ్లపాక ప్రాశస్త్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ రోడ్‌కు తప్పకుండా నిధులు సమీకరించడం జరుగుతుంది . ఆనం రామనారాయణ రెడ్డిగారు సోమశిల రోడ్ నెల్లూరు పొదలకూరు నుండి గూడూరు వయా రాజంపేట రాపూరు రోడ్ అడిగారు . కొన్ని ఆర్‌టిసిలో శాంక్షన్ చేశాము . పనులు జరిగాయి . వీటిని కూడా తప్పకుండా టేకప్ చేస్తాము . బాదంకుర్తి ప్రాజెక్టు అడిగారు . ఒకపాయ మీద రు 4 కోట్లతో క్లియర్ చేశాము . ఇంకొక పాయ చేస్తే కరీంనగర్‌కు కమ్యూనికేషన్ ఏర్పడుతుంది . రామకృష్ణా రెడ్డిగారు, వెంకట రమణా రెడ్డిగారు నేషనల్ హైవేల గురించి అడిగారు . నేషనల్ హైవేలకు సంబంధించి ఉదయం క్వశ్చన్ వచ్చింది . రాష్ట్రంలో 5 వేల కిలోమీటర్ల రోడ్ల వివరాలు టేబుల్‌మీద పెట్టాము . దయచేసి అది చూస్తే అర్థం అవుతుంది . కేంద్రప్రభుత్వం ఎక్కువ తీసుకునే పరిస్థితిలో లేదు . చాలా ప్రెషర్ పెడుతున్నాము . ప్రభుత్వం వచ్చిన తరువాత 2500 కిలోమీటర్లు తీసుకున్నాము . టెంత్ ప్లాన్‌లో ప్రయారిటీ ప్రకారం తీసుకుంటామని చెబుతున్నారు . తప్పకుండా ప్రయత్నం చేస్తాము . రాష్ట్రంలో ఎక్కువభాగం స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా కన్వర్ట్ చేయడానికి కేంద్రప్రభుత్వంలో మాకు ఎంతవరకు అవకాశం ఉంటే అంతవరకు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

శ్రీ టి వెంకట రమణా రెడ్డి ః అధ్యక్షా, నేను ప్రస్తావించిన .....

ఛైర్మన్ ః క్లారిఫికేషన్‌లో అడగండి .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, వారికి అన్నీ తెలుసు . కేంద్రమంత్రిగారికి ప్రపోజల్ ఇచ్చారు . అక్కడ నుండి నోట్ వచ్చింది . అది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో వైడెనింగ్ చేయాలి తప్ప నాబార్డ్ నిధులతో గానీ, ఎస్ ఆర్ నిధులతో గానీ చేసే అవకాశం లేదు . తప్పకుండా సి ఆర్ ఎఫ్ నిధులతో మిగతావి టేకప్ చేస్తాము . నిధులను బట్టి చేయాలి తప్ప సభ్యులు అడిగినవన్నీ చేయలేము . అవకాశం, అవసరం వున్నవి తప్పకుండా టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను . ఆ రకంగా రహదారుల మీద సంతృప్తికరంగా ఉన్నారు . గ్రామీణ రహదారుల మీద కొంత ఖర్చు పెట్టాల్సి ఉంది . సభ్యుల మనోభావాలను గుర్తించి తప్పకుండా గ్రామీణ రహదారులను, టేకెన్ ఓవర్ రోడ్లను టేకప్‌చేసి దేశంలో రోడ్ నెట్‌వర్క్‌లో ఆంధ్రదేశానికి మంచిపేరు వచ్చే విధంగా తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా మనవిచేస్తూ, నా పద్దులను ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుకుంటూ మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను . జైహింద్ .

ఛైర్మన్ ః ఇది కూడా పూర్తయిన తరువాత అందరూ అడగండి . ఇలా అయితే చాలా సమయం పడుతుంది .

శ్రీ కె సుబ్బారాయుడు ః అధ్యక్షా, మా పవర్ డిమాండు మీద రాత్రి 9 . 00 గంటలకు రిప్లయి ఇచ్చే అవకాశం కలిగించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సభకు ధన్యవాదాలు తెలుపుతూ, పవర్ సెక్టారు ఎక్కువగా

ఆర్థిక సంవత్సరంలో రు 21,75,85,000 ల బడ్జెట్ ఈ సంవత్సరం ప్రభుత్వపరంగా కేటాయించడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

రా.9.00

ఈ సంవత్సరం గత చరిత్రలో ఏనాడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా బడ్జెట్‌ను అసెంబ్లీలోనే ప్రవేశపెట్టే విధానం కాకుండా 24-1-2003 నాడు పత్రికా ముఖంగా రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ తెలియజేయడం జరిగింది. అదే విధంగా 29-1-03 నాడు అన్ని జిల్లాలలో వర్క్‌షాప్స్ నిర్వహించడం జరిగింది. అదే విధంగా 6-2-2003 నాడు మర్రి చెన్నారెడ్డి ఇన్‌స్టిట్యూట్‌లో వర్క్ షాప్ పెట్టి, అధికారులు, పాత్రికేయులు, విద్యుత్ రంగ నిపుణులు, మేధావులు, అందరి సలహాలూ తీసుకుని, ఈనాడు వున్న పరిస్థితులలో ఏ విధంగా చేయగలుగుతామనే విషయాలపై అభిప్రాయాలను సేకరించి ముందుకు వెళుతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా క్రిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం 8.78 శాతం అమ్మకాలను పెంచగలిగాము. లక్ష్యాన్ని మించి మీటర్ల అమ్మకాలను 4.76 శాతం మనం పెంచడం జరిగింది. అంటే ఒక శాతానికి 60 కోట్ల చొప్పున లెక్క వేసుకుంటే, మొత్తం రు.290 కోట్లను అదనంగా మీటర్ల అమ్మకాల ద్వరా పెంచుకోగలిగాము. సరఫరా, పంపిణీ నష్టాలను 3.57 శాతం తగ్గించడం మూలంగా రు.275 కోట్లను మనం ఆదా చేయగలిగామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా క్రిందటి సంవత్సరం కంటే ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ యొక్క ఫెయిల్యూర్స్‌ను తగ్గించగలిగాము. ఇదే కాకుండా థెఫ్ట్ కంట్రోల్ చేసే విషయంలో ఈ ఆర్థిక సంవత్సరంలో గత నెలాఖరుకు 90,411 కేసులు రిజిస్టర్ కాగా, 55,226 కేసులు కాంపౌండింగ్ చేసి రు.10.84 కోట్లను వసూలు చేయడం జరిగింది, 1455 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ విధంగా ఇన్ని రకాలుగా మెలకువలను తీసుకుంటూ, ప్రజల మీద వేరే ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, అదనపు ఆర్థిక భారం వేయకుండా, టారిఫ్ పెంచకుండా అన్ని రకాలైన చర్యలనూ తీసుకుని, ముందుకు వెళుతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే కాకుండా 2003 సంవత్సరం జనవరి నాటికి మనం 10,049 మెగా వాట్స్ విద్యుత్ సామర్థ్యం వున్న విషయాన్ని కూడా మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన నాటికి 6000 మె.వా. పవర్ జనరేషన్ సామర్థ్యం వుంటే, ఈనాడు దానిని 10049 మి.యూ. సామర్థ్యానికి పెంచుకోగలిగాము. అంటే గత 7 సంవత్సరాల కాలంలో 3930 మె.వా. పవర్‌ను అదనంగా జనరేట్ చేయగలిగిన ఘనత యావత్ భారతదేశంలో ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే దక్కింది.

ఈనాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన రిఫార్మ్స్ మూలంగా ఈ ఫలితాలను సాధించగలుగుతున్నాము, టారిఫ్ పెంచకుండా మనం ముందుకు వెళ్లగలుగుతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే రకంగా 10వ పంచవర్ష ప్రణాళికలో అంటే, రాబోయే 5 సంవత్సరాలలో కూడా రమారమి 3800 మె.వా. కొత్తగా పవర్ జనరేట్ చేయడానికి అన్ని రకాలుగా కార్యక్రమాలను ఏర్పాటు చేసాము. అదే విధంగా ఎ.పి.జెన్‌కో క్రింద మనకున్న థర్మల్ ప్రాజక్ట్స్ ద్వారా భారత దేశంలోనే హయ్యస్ట్ పి.ఎల్.ఎఫ్. 87.57 శాతం సాధించి, గత 4, 5 సంవత్సరాలుగా అగ్రస్థానంలో వున్నాము.

ఈ రోజు 25000 మె.వా. సామర్థ్యం కలిగిన ఎన్.టి.పి.సి.లో 81.2 శాతం వుంటే, నేషనల్ యావరేజ్ మాత్రం 71.1 శాతం మాత్రమే వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా విద్యుత్ రంగంలో మనం పెర్ క్యాపిటా విషయాన్ని చూసినపుడు 1999 నాటికి 371 మె.వా. మన దగ్గర వుంటే, ఈనాడు దానిని 510 కి పెంచడం జరిగిందని కూడా మీ

ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భారత దేశంలో వినియోగం 330 మిలియన్ యూనిట్స్ వుంది. మన ప్రక్క రాష్ట్రాలైన కర్నాటకలో 358 మి.యూ., మధ్య ప్రదేశ్‌లో 398 మి.యూ., రాజస్థాన్‌లో 329 మిలియన్‌యూనిట్స్ తమిళనాడులో 498 మి.యూ., ఉత్తర ప్రదేశ్‌లో 196 మి.యూ. వుంది. ఆ విధంగా పవర్ జనరేషన్‌లో మనం దేశంలోని ప్రక్క రాష్ట్రాలన్నిటిలో అగ్రగామిగా వున్న విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గత 7 సంవత్సరాల కాలంలో, మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో 420 కె.వి. సబ్‌స్టేషన్లు కాని లైన్లను కాని ప్రవేశపెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. అదే విధంగా 220 కె.వి. సబ్ స్టేషన్లను కొత్తగా 29 నిర్మించుకున్నాము. 120 కె.వి. సబ్ స్టేషన్లను 35, 33/11 కె.వి. సబ్ స్టేషన్లను 707 నిర్మాణం చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఈ 7 సంవత్సరాల కాలంలో 98,623 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కింది. గత 7 సంవత్సరాలలో ఉత్పత్తి రంగంలో కాని, పంపిణీ రంగంలో కాని, రు.9200 కోట్లను వెచ్చించిన విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా, వచ్చే 5 సంవత్సరాలలో రు.7200 కోట్ల పెట్టుబడితో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా సబ్ స్టేషన్లు, లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, అదనంగా ఏర్పాటు చేయడం మూలంగా పవర్ ఓల్టేజ్ కూడా ఇంప్రూవ్ చేయగలిగాము. దీని మూలంగా పీక్ డిమాండ్‌లో 7000 మె.వా. పవర్ సప్లయ్ చేసే సామర్ధ్యం ఈనాడు ఆంధ్ర ప్రదేశ్ కలిగి వుందని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సరఫరా, పంపిణీ నష్టాల విషయంలో, 38 శాతం నుంచి 26.04 శాతానికి తగ్గించడం జరిగింది. దీని మూలంగా రు.960 కోట్లను ఆదా చేయగలిగాము. గతంలో జనవరి నుంచి జూన్ వరకూ ప్రతి సంవత్సరం హైడల్ జనరేషన్‌ను మినిమమ్ 3000 మిలియన్ యూనిట్లు జనరేట్ చేసే వారం. అది ఈనాడు కేవలం 350 మి.యూ. లకు తగ్గింది. అంటే గత సంవత్సరాలతో పోలిస్తే, 10 శాతం కూడా హైడల్ పవర్ జనరేషన్ చేయలేని పరిస్థితులలో కూడా మనం పంటలను కాపాడుకోగలుగుతున్నాము.

ప్రస్తుత కాలంలో మనం ఇంత కష్టపడుతున్నా కూడా, ఇన్ని వేల మిలియన్ యూనిట్ల పవర్‌ను జనరేట్ చేసుకుంటూ, రోజుకు రమారమి 140 నుంచి 143 మి.యూ. పవర్ సప్లయ్‌ను ప్రతి రోజూ ఇవ్వగలుగుతున్నామనే విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే గతంలో, అంటే 1992-93లో పరిస్థితి ఏ విధంగా వున్నదనే విషయాన్ని ఒకసారి చూసినట్లయితే, ఆనాడు కేవలం రోజుకు 76 మి.యూ. పవర్‌ను సప్లయ్ చేయడం జరిగేది. ఖరీఫ్ పంట కాపాడే విషయంలో, ఫైనాన్షియల్ పొజిషన్ ఏ విధంగా వుందో చూడకుండా, మన దగ్గర పవర్ ఏ విధంగా వుందో చూడకుండా, పంటలను కాపాడాలనే ఉద్దేశ్యంతో రు.659 కోట్లను అదనంగా ఖర్చు పెట్టి ఖరీఫ్ పంటలను కాపాడాము. దాని కోసం అదనంగా 1483 మి.యూ. పవర్‌ను కొన్నాము. అందుకు గాను రు.268 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. అంతే కాకుండా, హైడల్ విద్యుత్ లేకపోవడం వల్ల థర్మల్ నుంచి 2,105 మి.యూ. పవర్ కొనడానికి రు.385 కోట్లను ఖర్చు పెట్టాము. ఆ విధంగా మొత్తం రు.649 కోట్లు విద్యుత్ కొనుగోలుకు ఖర్చు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
రా.9.10

అంటే ఈ ప్రభుత్వం రైతుల విషయంలో ట్రాన్స్‌ఫార్లరు అందచేయడంలో డబ్బులు గురించి ఆలోచించే ప్రసక్తి లేదు. ఎటువంటి పరిస్థితుల్లో అయినా మేము రైతులకు కరెంట్ ఇస్తామని తెలియచేసుకొంటున్నాను. ఈనాడు భారతదేశంలోనే అగ్రగామిగా 22 లక్షల 77 వేల పంపు సెట్లకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈనాడు మరి కొంత మంది సభ్యులు మాట్లాడుతూ ఎపిఇఆర్‌సి రావడం వల్ల అగ్రికల్చర్‌కు ఇచ్చే పవర్ తగ్గిపోయిందని అన్నారు. ఇది కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే. అది సరైనటువంటి విధానం కాదు. 2001-02 సంవత్సరంలో ఎపిఇఆర్‌సి 9915 మిలియన్ యూనిట్లు సప్లయ్ చేయమని

ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మనం 12,120 మిలియన్ యూనిట్లు రైతాంగానికి సప్లయ్ చేశాం . అదే విధంగా 2002-03 సంవత్సరంలో ఏపిఇఆర్‌సి 9936 మిలియన్ యూనిట్లు సప్లయ్ చేయమంటే మనం రమారమి 12 వేల యూనిట్లు పైబడి పవర్ సప్లయ్ చేశాం . అంటే పంటలను కాపాడటానికి ఆ విధంగా ఇచ్చామని కూడ మీకు తెలియచేసుకుంటున్నాను.

ముఖ్యంగా విద్యుత్ టారిఫ్ విషయానికి వస్తే, భారతదేశంలోనే ఈ రోజున లోయస్ట్ ప్రైజ్‌కు రైతాంగానికి పవర్ సప్లయ్ చేస్తున్నటువంటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రరాష్ట్రమే అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈనాడు మనం ఆలోచన చేయాలి. పంజాబ్‌లో కూడ మొన్నటి వరకు ఫ్రీ కరెంట్ ఇస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చారు. ఢిల్లీ స్థాయిలోని అధినేతలు కూడ పంజాబ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లి రైతులకు ఫ్రీ కరెంట్ ఇస్తామని ప్రజలకు వాగ్దానం ఇవ్వడం జరిగింది. కాని అధ్యక్షా, ఈనాడు పంజాబులో జరుగుతున్నది ఏమిటి ? ఈనాడు అక్కడ రైతుల నుండి యూనిట్‌కు 57 పైసలు చొప్పున వసూలు చేస్తూ ఉంటే, మరి ఆంధ్ర రాష్ట్రం దగ్గరకు వచ్చేసరికి ఫ్రీగా కరెంట్ ఇవ్వండి, కరెంట్ గురించి మీరు ఏమి ముట్టుకోవద్దు అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా అడుగుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో తప్పనిసరిగా రైతాంగాన్ని కాపాడే విధంగా భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడ చేయని విధంగా లోయస్ట్ ప్రైజ్‌కు పవర్ సప్లయ్ చేస్తున్నామని గర్వంగా తెలియచేస్తున్నాను. ఈనాడు తమిళనాడులో కూడ ఒక హార్స్ పవర్‌కు రూ.600లు, యూనిట్‌కు 50 పైసల చొప్పున వసూలు చేయవలసిందిగా టారిఫ్ కమీషన్ అక్కడ రికమెండ్ చేయడం జరిగిందని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా కర్ణాటక చూడండి అధ్యక్షా, నిన్నటికి నిన్న అక్కడ టారిఫ్ పెంచిన విషయాన్ని తెలియపరుస్తున్నాను. ప్రక్కన మీ కృష్ణుడు ఏమి చేసినా పరవాలేదు, ఇక్కడ మటుకు మా చంద్రుడు ఏమి చేసినా విమర్శించడం ఎంతవరకు సమంజసం అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు విద్యుత్ రంగంలో మంచి రిఫామ్స్ తెచ్చి ఒక పద్ధతి ప్రకారం ఒక సైంటిఫిక్ విధానంతో రాబోయేటటువంటి రోజుల్లో క్వాలిటీ కరెంట్‌ను సప్లయ్ చేసే విధంగా, అదే విధంగా రైతాంగానికి లోయస్ట్ ప్రైజ్‌కు విద్యుత్ సప్లయ్ చేసే ప్రయత్నాలన్నింటిని పెడచెవిన పెట్టి తమ ఇష్టం వచ్చినట్లుగా కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా గౌరవ సభ్యులను ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా ఈనాడు గృహ వినియోగదార్ల నుండి రావలసిన 360 కోట్ల రూపాయాలుకాని, రైతుల నుండి రావలసిన 527 కోట్ల రూ.లుకాని సర్‌ఛార్జ్‌ను వేవ్ చేసి, గృహ రంగం నుండి 68 కోట్ల రూ.లు, అగ్రికల్చర్ నుండి 74 కోట్లరూ.లను పూర్తిగా ఈ రోజున మాఫీ చేయడం జరిగింది. కరవు ప్రాంతంలో ఉన్న రైతుల నుండి ఎక్కాడా బలవంతపు వసూళ్లు చేయడం లేదు. కాని మీరు ఇక్కడ శాసనసభలోనూ, బయటా చెపుతున్నారు. గత సంవత్సరం డిసెంబరు నెలలో అగ్రికల్చర్ డిమాండ్ 61 కోట్ల రూ.లు ఉంటే, ఈనాడు మేము కలెక్టు చేసింది కేవలం 17 కోట్ల రూ.లు మాత్రమే. మేమే కనుక బలవంతంగా, నిర్దాక్షిణ్యంగా, నిర్బంధంగా వసూలు చేసి ఉన్నట్లయితే గత సంవత్సరం 61 కోట్లు రూ.లు రావలసి ఉండగా, ఈ సంవత్సరం 14 కోట్ల రూ.లే ఎందుకు వస్తుందని అడుగుతున్నాను. కాబట్టి ఇటువంటి అసత్య ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని కోరుతున్నాను. అట్లాగే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, ఒకవేళ బోర్లల్లోనూ, బావుల్లోనూ నీళ్లు లేకుండా ఉండి, మాకు కనెక్షన్ అక్కర్లేదు, నిలుపుదల చేయాలని ఎవరైనా కోరుకొంటే, వారందరికీ ఈనాడు ఫ్రీగా కరెంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి కనెక్షన్స్ సరెండర్ చేయమన్నాం . దానిగురించి 33,343 దరఖాస్తులు వచ్చాయి. ఆ ఫెసిలిటీ కల్పించడం జరుగుతుంది.

చివరగా ఈనాడు పిపిఎ ద్వారా ప్రయివేట్ స ంస్థలు వచ్చాయని చెప్పారు . అది వాస్తవం కాదు. ఈనాడు ఆర్‌టిపిపి నుండి 420 మె.వా., విటిపిఎస్ ఫోర్త్ స్టేజ్ నుండి 66 0 మె.వా. విద్యుత్ ఉత్పత్తి తయారుచేయబోతున్నాం . అదే విధంగా ప్రయివేట్ రంగంలో బిపిఎల్ నుండి 520, ఎన్‌టిపిసి, రామగుండం నుండి 500 మె.వా, కోనసీమ నుండి 445, గౌతమి నుండి 464, జివికె నుండి 220 మె.వాట్ల కరెంట్ మనకు కొత్తగా వచ్చే అవకా శం ఉంది. ఆ విధంగా కొత్త ప్రాజెక్టులు రావడానికి ప్రయత్నం చేస్తున్నాం . అదే విధంగా నెడ్‌క్యాప్ నుండి 287 మె.వా.వచ్చే విధంగా ప్రయత్నిస్తున్నాం . ఆ విధంగా జెన్‌కో , ఎన్‌టిపిసి, బిపిఎల్ సంస్థల నుండి వీలైనంత తొందరగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకొని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లడానికి

చర్యలు తీసుకొంటున్నాం . ఆ విధంగా ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మైసూరారెడ్డిగారు, ఇంకా కొంత మంది సభ్యులు మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేయడం లేదని చెప్పడం సరైన విధానం కాదు. మీరు అడిగిన చాల వాటికి సమాధానాలను టేబుల్ మీద ఉంచడం జరిగింది. 1983 వరకు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం 2500 మె.వా. పవర్‌ను జనరేట్ చేయడం జరిగింది. అదే విధంగా తిరిగి 1989 నుండి 1994 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1436 మె.వా. పవర్‌ను జనరేట్ చేయడం జరిగింది. 1983 నుండి 1989 వరకు ఎన్.టి.రామారావుగారు అధికారంలో ఉండగా, 2073 మె.వా. పవర్ జనరేట్ చేస్తే, 1995 నుండి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తరువాత అంటే కేవలం ఈ ఏడు సంవత్సరాల్లో 3930 మె.వా. పవర్‌ను జనరేట్‌చేయడం జరిగింది. మొత్తం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు 6800 మె.వా. ఉత్పత్తి చేస్తే, కాంగ్రెస్ వాళ్ల 45 సంవత్సరాల పరిపాలనలో కేవలం 4 వేల మె.వా.లు మాత్రమే ఉత్పత్తి చేయగలిగారు. అటువంటప్పుడు ఈ రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ అంధకారంలోకి తీసుకొని వెళ్లిందని విమర్శించే హక్కు వాళ్లకు ఎక్కడ ఉందని గౌ.సభ్యులను ప్రశ్నిస్తున్నాను. 400 కె.వి. సబ్ స్టేషన్‌ను మొట్టమొదటిసారిగా మేమే నిర్మాణం చేశామని మరొక్కసారి తెలియపరుస్తున్నాను. మీ హయాంలో 220 కె.వి. సబ్ స్టేషన్ 39 నిర్మిస్తే, ఈ 14 సంవత్సరాల కాలంలో మేము 34 ఏర్పాటు చేశాం . అదే విధంగా 132 కె.వి. సబ్ స్టేషన్స్ మీరు 96 చేస్తే, మేము 100 ఏర్పాటు చేశామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా 33/11 కె.వి. సబ్ స్టేషన్స్‌ను వాళ్లు 987 చేస్తే, ఈ 14 సంవత్సరాల్లో మేము 1053 చేశాం . ఆ ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మీరు ఒకసారి ఆలోచన చేయాలి. 1983 దాకా మీరు అధికారంలో ఉండి ఎన్ని అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఇచ్చారు ? 45 సంవత్సరాల వాళ్ల పరిపాలనలో 10 లక్షల79 వేలు ఇస్తే, ఈనాడు 14 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 11 లక్షల 91 వేల కనెక్షన్స్ ఇచ్చిన ఘనత కూడ మాకే దక్కిందని మీకు తెలియపరుస్తున్నాను. అదే విధంగా డిస్ట్రిబ్యూషన్ అండ్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ కొరకు మీరు 1983 వరకు కేవలం 680 కోట్ల రూ.లు ఖర్చు పెడితే , 1989-94 వరకు 2260 కోట్లు ఖర్చు పెడితే అంటే మొత్తం 40 సంవతరాల పరిపాలనలో దాదాపు రూ. 2968 కోట్లు ఖర్చు పెడితే, ఈ 14 సంవత్సరాలో తెలుగుదేశం ప్రభుత్వం 7226 కోట్ల రూపాయాలను ఖర్చు పెట్టిన విషయాన్ని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

అదే విధంగా మీ అందరికీ తెలుసు, ఈనాడు ట్రాన్స్‌మిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ తగ్గించడానికి ఈనాడు ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొంటూ ముందుకు పోతున్నాం .

రా.9.20

ముఖ్యంగా, కాంగ్రెస్ పార్టీ నుండి బి.జె.పి. పార్టీ వారు అడిగిన ప్రశ్నలకు చాలా వరకు నేను చేసిన ప్రసంగం ద్వారా సమాధానాలు అందాయి. గోవర్ధనరెడ్డి గారు మాట్లాడుతూ.....

( అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :-అధ్యక్షా, పవర్ డిమాండ్స్ ఇనీషియేట్ చేసినప్పుడు మంత్రి గారు హౌజ్‌లో లేరు. ఆయనకు మాట్లాడే హక్కు లేదు. గంటల తరబడి శబ్దకాలుష్యం ఎందుకు చేస్తారు. When I am inititting వారి డిపార్ట్‌మెంట్ వారు లేరు. నేను లేవనెత్తిన అంశాలకు సమాధానం లేదు. ఏదో ఉకదంపుడు ఉపన్యాసాం చేస్తున్నారు. I am passing ఆయన చెప్పిందంతా నేను రిపీట్ చేయదలచుకొంటే ఒక గంటకు పైగా సమయం పడుతుంది. ఆయన సభలో లేనందుకు క్షమాపణ చెప్పాలి కానీ, ఈ మాదిరిగా శబ్ద కాలుష్యం చేయడం కంటే మేము చెప్పిన అంశాలకు రిప్లయి చెప్పమనండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU; Has any member raised any objection? When the issue is no longer relevant, no member is supposed to raise any objection.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :-అధ్యక్షా, సీనియర్ సభ్యులు, వారు మంత్రిగా కూడా ఉన్నారు. శాసనసభలో ఇది గవర్నమెంట్ బిజినెస్. గవర్నమెంట్ బిజినెస్ వేరు, మెంబర్స్ బిజినెస్ వేరు. గవర్నమెంట్ బిజినెస్ వచ్చినప్పుడు కొంచెం ప్రతిపక్షాలను హ్యామర్‌లో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుంది. వారు రిప్లయి చెప్పుకోడానికి వారికి అవకాశం ఉంది.

(అంతరాయం)

నేను సభలో డిమాండ్స్‌పై ప్రస్తావిస్తున్నప్పుడు మంత్రిగారు సభలో లేకపోవడమమిటి? శాసనసభలో ఉండాల్సిన బాధ్యత మంత్రి గారిపై ఉంది. ప్రధానమైన డిమాండ్‌పై మేము ఇనీషియేట్ చేసినప్పుడు మంత్రిగారు లేకపోతే ఎట్లా?

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, పవర్ డిమాండ్స్‌ని నేను మూవ్ చేశాను. బహుశా ఆయనే ఉండి ఉండరు. వారు మాట్లాడిన రోజు, ఎమర్జెన్సీ ఇష్యూ పై నేను స్పీకర్ గారి పర్మిషన్ తీసుకొని లేట్ నైట్‌స్ వెళ్లాను. ఎమర్జెన్సీ ఉన్నప్పుడు స్పీకర్ గారి పర్మిషన్ తీసుకొని వెళ్లడానికి every memberకి రైట్ ఉంది. మైసూరారెడ్డి గారు ఏదైతే మాట్లాడారో, ఏమేమి ప్రశ్నలు వేశారో వాటన్నిటిపైన రెండు, మూడు గంటలు కూర్చొంటానంటే అన్నిటికి సమాధానం చెపుతాను. మొత్తం సమాచారం నా దగ్గర ఉంది. వారు మాట్లాడిన ప్రతి అక్షరం కూడా క్లియర్‌గా నా దగ్గర ఉంది. జవాబులు లేకుండా కేవలం ప్రశ్నలు చదవమంటే చదువుతాను. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు .. నేను రిప్లయిలో ఆయనకేమి చెపుతానో అని తొందరపడి ఈ విధంగా చెప్పడం సమంజసం కాదు.ఈ హౌజ్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ప్రభుత్వ పరంగా ఏమి జరుగుతోందో ఈ నాడు ప్రజలు ఎన్నుకొన్న ప్రజానీకానికి ఏమి జరుగుతోందో తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఆ విధంగా కాంగ్రెస్ సభ్యులకే కాదు యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి మేము చేసిన కార్యక్రమాలపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. గుమ్మడికాలయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు అంటున్నారు. ఇక్కడ గుమ్మడికాయలు ఎత్తుకు పోవడానికి ఏమీ లేదు. ప్రతిపక్షంలో ఉన్నా ము. రూలింగ్‌లో ఉంది వారు. బొక్కసం దగ్గర వారే కాపలిగా ఉండేది. గుమ్మడికాయలు వారే అయి ఉండాలి. మేము ప్రస్తావించిన అంశాలకు సమాధానం చెప్పాలి. I am not saying unparliamentary సమయాభావం పాటించాలని నేను అడుగుతున్నాను. నాకు ఆయన చెపుతున్న దానికి ఇబ్బంది ఏమి ఉంది. నేను రూలింగ్‌లో లేను కదా? జవాబు వారు చెప్పాలి. రూలింగ్ పార్టీలో ఉన్నప్పుడు సభలో ఎట్లా ఉండాలన్నది అవి నేర్చుకోవాలని చెపుతన్నాను. నిన్న బి.ఎ.సి. నిర్ణయం ప్రకారం నాలుగు గంటలకు మంత్రుల రిప్లయి ఉంటుందంటే సరే అన్నాము. రిప్లయి 7 గంటల వరకు చెపుతున్నారు. ఇప్పుడు సమయం ఎంతైందో చూడండి.

(అంతరాయం )

CHAIRMAN: (While addressing Dr. M.V. Mysoora Reddy), I think you have also spoken for more than half an hour.

Dr. M.V.MYSOORA REDDY; You have given me a chance to speak on three demands. I request you to please observe the time as to how much time I am taking.

CHAIRMAN: Let us not waste the time of the House.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :-మీరు సమావేశ పనిదినాలు ఎన్ని రోజులంటే అన్ని రోజులు ఎక్స్‌టెండ్ చేయండి. ఎక్స్‌టెండ్ చేయకూడదని ఉందా? సంవత్సరానికి 50 రోజులే సభ నడపాలని రాజ్యాంగంలో ఉందా? శాసనసభ రూల్స్‌లొ ఉందా?

CHAIRMAN; There is no need.

SRI P. ASHOK GAJAPATHI RAJU; Mr. Chairman, Sir, the Point of order relates to the interpretation of the Constitution, rules of procedures of conducting the business in the House as well as parliamentary practices. It is unfortunate that the hon'ble member without quoting any rule tyring to raise an objection. As you all know that our parliamentary practices are very very clear that the Point of Order abruptly stops the business of the House. Therefore, one has to be very very careful while he raises the Point of Order so that the time of the House can be saved and the business cannot be interrupted. According to the parliamentary practices, the time of the House is divided in accordance with the parties strength representing in the House. Those who are responsible for wasting the time of the House should be punished. It is unfortunate that a senior colleague like Dr. M.V. Mysoora Reddy has decidied to hijack the House. We have been passing the demands for which necessary time has also been fixed. As per the rules, 18 days are given for discussing and passing the demands. It is everybody's duty and responsibility to see that all the damands are discussed and passed without wasting the time. I can only appeal to the hon'ble members to behave like a parliamentarian.

Dr.M.V.MYSOORA REDDY; I have raised about the time of the House.

(Interruptions)

Are we slaves. What is this? నీవు ఒక్కడివే పండితుడివన్నట్లు మాట్లాడితే ఎట్లా?

SRI P. ASHOKGAJAPATHI RAJU; I request the member to behave like a parliamentarian.

(అంతరాయం)

రా. 9.30

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా , గోవర్ధన రెడ్డి గారు మాట్లాడుతూ హైదరాబాదు పట్టణంలో కూడా ఒక పవర్ ప్రాజెక్ట్ వుంటే మంచిదని చెప్పడం జరిగింది. హైదరాబాదులో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి 250 ఎకరాల భూ సేకరణం కూడా చేయడం జరిగింది. అయితే ఎన్‌టిపిసి ద్వారా ఈ ప్రాజెక్టు చేయాలని అనుకున్నాము. నాఫ్తా ద్వారా దాని రేట్లు బాగా పెరగడం మూలంగా అది తాత్కాలికంగా ఆగింది. ఈ నాడు సదరన్ రీజన్‌లో గ్యాస్ బాగా వస్తున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆ విధంగా గ్యాస్ వచ్చిన వెంటనే తప్పనిసరిగా ఇక్కడకు తెచ్చి ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

సత్యనారాయణ గారు మాట్లాడుతూ పవర్ ఎక్కువ వుండాలి అన్నారు. ఆ విధంగా మనకు కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి. దానికి ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేస్తున్నాను. జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ, రైతుల విషయంలో

చెప్పడం జరిగింది.  దానికి జనరల్‌లో క్లారిటీ ఇచ్చాము.  అందులో ఎటువంటి ఇబ్బంది లేకుండా చాలా జాగ్రత్తగా చేస్తామని చెప్పడం జరిగింది.

ఎమ్ఎల్‌సి శివరామ రెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో 1000 ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని కోరడం జరిగింది.  ఈ సంవత్సరం ఒక్క అనంతపురం జిల్లాలో 100 కె.వి  ట్రాన్స్‌ఫార్మర్స్ 200 ఇవ్వడం జరిగింది.  60 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్  85 ఇవ్వడం జరిగింది.  15 కెవి ట్రాన్స్‌ఫార్మర్స్  2500 ఇవ్వడం జరిగింది. వచ్చే సంవత్సరంలో ఒక్క అనంతపురం జిల్లాలో 10,000 – 15 కె.వి.  ట్రాన్స్‌ఫార్మర్స్  ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా  అక్కడ రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని మనవి జేస్తున్నాను.

అదే విధంగా నోముల నరసింహయ్య గారు మాట్లాడుతూ  మైన్‌గా  ఫ్రాంచైస్ పద్ధతి  గురించి బాగా  స్ట్రెస్ చేసి మాట్లాడారు.  దాని గురించి  గౌరవ సభ్యులు 304 ఇవ్వడం జరిగింది.  డిమాండు అవకాశం ముందుగా రావడం మూలంగా ఇందులో  నేను గౌరవ సభ్యులకు టోటల్ క్లారిటీ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.   ముఖ్యంగా  ఈ పద్ధతి ద్వారా వినియోగదారులకు ఎఫెక్టివ్‌గా సప్లై చేయాలన్న  మంచి ఉద్దేశ్యంతో  మనం ముందుకు పోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.   ఈ నాడు మనకు  రాష్ట్రవ్యాప్తంగా 2042  , 33 కెవి సబ్‌స్టేషన్స్ వుంటే  కేవలం 86 సబ్‌స్టేషన్స్‌లో  ట్రయల్ బేసిస్  కింద  ఈ  పద్ధతిని  తీసుకోవడం  జరిగింది.   వినియోగదారులకు  లాభం  చేకూరుతుందా  లేదా  అన్న  దానిని తెలుసుకోవడానికి దీనిని  ప్రారంభించడం జరిగింది.

ఒకసారి మనం ఆలోచించినట్లైతే  ఈ కాంట్రాక్ట్ పద్ధతి  ఈ నాటిది కాదు.   1990 వ సంవత్సరం నుంచి ఆంధ్ర రాష్ట్రంలో కంట్రాక్ట్ పద్ధతి  వుందని తెలియజేస్తున్నాను.   అదే విధంగా  సబ్ స్టేషన్స్ ఇవ్వడం కూడా  ఆ నాడు 1994 వ సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నపుడు మొదలు పెట్టారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.   దేశ వ్యాప్తంగా  దీనిని మనం  చూసినట్లైతే, ఉత్తర ప్రదేశ్‌లోను, ఢిల్లీ లోను, మహారాష్ట్ర లలో కూడా  ఈ పద్ధతులు అమలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. కర్ణాటకలో  కూడా ఇప్పుడే ఈ ప్రాసెస్ మొదలు పెట్టడం జరిగింది.  స్వాతంత్ర్యం రాక పూర్వమే వెస్ట్‌బెంగాల్‌లో   ఇది వుందని మనవి జేస్తున్నాను.  అయితే అక్కడి వారు టోటల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారికి  ఇవ్వడం జరుగుతోంది.   కానీ మనం ఇక్కడెక్కడా కూడా మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్  వారికి ఇవ్వము.  మనమే ఉంచుకుంటాము.   కేవలం మనం  సప్లై  ఇవ్వడం జరుగుతుందని, దీనిలో  మనకు ఏదైనా తేడాలుంటే దానిని నిలుపుదల చేసుకోవడానికి కూడా  ప్రభుత్వానికి ఎటువంటి  అభ్యంతరం లేదని, ఆ విధంగా దీనిలో మనం ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను.  వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాలు కూడా దీనిని ఎంతో కాలంగా  చేస్తున్నాయి.   కాబట్టి ఈ విషయంలో నోముల నరసింహయ్యగారు  ఆందోళన చెందవలసిన   తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ మరి 2003-04 సంవత్సరంలో  రూ. 500 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు  పెట్టారని చెప్పడం జరిగింది.  కాని అది 2003-04 లో మనం పెట్టిన బడ్జెటులో  రూ. 500 కోట్లు  అభివృద్ధి కార్యక్రమాలకు  అన్న విషయం వాస్తవం కాదు.  అంతే కాకుండా 2003-04 సవంత్సరానికి రూ. 1,696 బిఎఫ్‌సి, ఆర్ఐసి నుంచి మనం ఫైనాన్షియల్ టైయప్ చేయడం జరిగిందని  గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా జెన్కో కి  నిధులు సరిగా లేకపోవడం అన్న విషయం వారు చెప్పారు.  అది  వాస్తవం కాదు.   జెన్కో మెయిన్‌టైన్  చేయడం, టోటల్ శాలరీస్ విషయంలో వాళ్లకు కావలసిన విధంగా మనం యూనిట్ రేట్లు పూర్తి స్థాయిలో యిస్తున్నాము.  అంతేగాకుండా  అదనంగా కావలసి వుంటే ప్రభుత్వం గ్యారంటీ వుండి ఫైనాన్షియల్  కార్పొరేషన్స్ నుంచి అన్ని

రకాలుగా పరిపూర్ణంగా జెన్కోకు సహాయం చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గవర్నరు గారి ప్రసంగంలో ఈ పవర్ గురించి ఏమీ లేదని మైసూరా రెడ్డి గారు చెప్పడం ఎంతవరకు సమంజసం? ఇంగ్లీషు వర్షన్‌లో 18 నుంచి 20 వ పేజీ లలోను , తెలుగు వర్షన్‌లో 24 , 25 పేజీలలో గవర్నరు గారి ప్రసంగంలో పవర్ గురించి వుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా 1993-94 సంవత్సరంలో రూ. 86 కోట్లు సర్‌ప్లస్ వున్నామని గౌరవ సభ్యులు చెప్పారు. ఇక్కడ నేను టోటల్‌గా కొంత క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది. ముఖ్యంగా మైసూరా రెడ్డి గారు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం బాగా చేసి లాభాలలో ఇస్తే టిడిపి ప్రభుత్వం దీనిని అప్పుల ఊబిలోకి తేల్చింది అని ఈ సభ ద్వారా ప్రజానీకానికి ఆయన చెప్పడం జరిగింది. అందులో ఎటువంటి వాస్తవం లేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే 1984 నుంచి 89 వరకు అంటే కాంగ్రెసు ప్రభుత్వం 1989-95 వరకు అధికారంలో వుంది అంటే , దానికి ముందు ఐదేళ్లూ మేము అధికారంలో వున్నాము. ఆ నాడు 1984-85 సంవత్సరంలో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా వుండగా రూ. 49.44 కోట్లతో మనం ముందుకు వెళ్లాము. 1985-86 సంవత్సరంలో రూ. 14 కోట్ల లాభాలతో , 1986-87 లో రూ. 8 కోట్ల లాభాలతో, 1987-88 లో రూ. 29.29 కోట్ల లాభాలతోనూ, 1988-89 లో రూ. 16.76 కోట్ల లాభాలతో మనం ముందు వున్నాము. టిడిపి ప్రభుత్వం అధికారంలో వుండగానే తర్వాత వచ్చిన కాంగ్రెసు పార్టీకి మనం లాభాలతో అందించిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా 1991-92 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎపిఎస్ఇబి నష్టాల బాటలో ముందుకు సాగింది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ నాడు 1991-92 సంవత్సరంలో లాభాలు రూ. 69.50 కోట్లు నష్టం వస్తే దానిని వారు అలా చూపకుండా సబ్సిడీ ఇచ్చామని చెబుతున్నారు. కానీ సబ్సిడీ కూడా ఇవ్వకుండా గవర్నమెంట్ వడ్డీగా రాయితీ ఇచ్చారు. ఆ విధంగా అడ్జెస్ట్‌మెంట్ చేసి ఆ నాడు 3 శాతం రెవెన్యూ రిటర్న్స్ చూపారు. తప్ప 1991-92 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఎపిఎస్ఇబికి రూ. 69.50 కోట్ల నష్టం తెచ్చింది వాళ్లని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఎపిఎస్ఇబి నష్టం వచ్చినా 1992-93 లో రూ. 79.45 కోట్లను వారు లాభాలుగా చూపెట్టారు. అయితే 1992-93 లో వాస్తవంగా జరిగింది రూ. 130.25 కోట్లు ఎపిఎస్ఇబికి నష్టం వచ్చిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ రూ. 130 కోట్లు వారు ఏ విధంగా అడ్జెస్ట్ చేశారో చూసినట్లైతే తెలుస్తుంది. వారు తొలగించిన సర్వీసులకు సర్‌ఛార్జీ అమౌంట్ లెక్కలలో చూపారు. ఆ విధంగా రూ. 30 కోట్లు తీసుకున్నారు. అదే విధంగా ఎన్‌టిపిసి టారిఫ్ భవిష్యత్తులో పెంచడానికి వెసులు బాటు కలిగించారు.

రా.9.40

అదే విధంగా రాని బకాయిలను ఉన్న వాటిని తీసివేసి 13 కోట్ల రూపాయలు, రాయిల్టీ సామగ్రిలో ఉండేటటువంటి రేటులో వేరియేషన్ కలిపి 130 కోట్ల 25 లక్షలరూపాయలు నష్టం వస్తే 3 శాతం మనకు రెవెన్యూ నష్టం వచ్చిందని చెప్పడం ఎంతవరకు సమంజసం అని తెలియపరుస్తున్నాను. 1992-93లో 130.25 కోట్ల రూపాయలు కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా నష్టంవచ్చిన విషయాన్ని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. 1993-94లో 275.25 కోట్ల రూపాయలు నష్టం వచ్చిన విషయాన్ని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. 1994-95లో మూడుక్వార్టర్సు వారు వుంటే కేవలం ఒక క్వార్టరు మాత్రమే మేము ఉన్న సంవత్సరంలో 856 కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆ విధంగా పూర్తిగా ఎపిఎస్ఇబిని నష్టాలో పెట్టింది కాంగ్రేస్ పార్టీ అనే విషయాన్ని ప్రజలకు తెలియపర్చుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే నష్టాలో కూరుకుపోయిందని విషయాన్ని ప్రజలకు చెప్పడానికి ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. నేను చెప్పింది ప్రతిది కూడా లెక్కల ప్రకారంగా చెబుతున్నాను తప్ప ఏదో విధంగా చేసేటటువంటి పరిస్థితి లేదు. మీకు తెలుసు ఆనాడు ఏమి జరుగుతుందో ఎవరికి తెలియకుండా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఈ నాడు టోటల్‌గా ట్రాన్స్‌పరెన్సీ పెట్టడం జరిగింది. ఎపిఆర్ఇసి పెట్టడం జరిగింది. ప్రతి విషయాన్ని కూడా ఏమి జరుగుతుంది, నష్టాల్లో వుందా, లాభాల్లో వుందా, అన్నది ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగే

విధంగా అన్ని రకాలుగా వెసులుబాటు కలుగచేసి ముందుకు వెళుతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. జి.వి.కె., స్పెక్ట్రమ్, ల్యాంకో గురించి కూడా గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా జివికె, స్పెక్ట్రమ్ గురించి మాట్లాడే హక్కు గౌరవ సభ్యులకు లేదని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ఆ నాడు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు, ఆ నాడు నోరు మెదపకుండా ఏమి తెలియనట్లుగా పట్టించుకోకుండా ఉండి, అ నాడు వచ్చినటువంటి ప్రాజెక్టులను ఏదో మేము తప్పు చేశాము అంటే ఎంతవరకు సమంసం అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. 1993లో జివికె స్పెక్ట్రమ్ బిపిఎల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జివికె 144 పైసలు, స్పెక్ట్రమ్ 136 పైసలు ఫిక్సుడు కాస్టు క్రింద వాళ్లు ఆమోదం ఇవ్వడం జరిగింది. మేము వచ్చిన తరువాత జివికెకు 15 పైసలు తగ్గించడం మూలంగా సంవత్సరానికి 22 కోట్ల రూపాయలు మొత్తం ప్రాజెక్టు లో 444 కోట్ల రూపాయలు ఆదా చేశామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. స్పెక్ట్రమ్ కూడా 136 పైసలు నుంచి 5 పైసలు తగ్గించడం మూలంగా సాలినా 8 కోట్ల రూపాయలు 18 సంవత్సరాలకు 144 కోట్ల రూపాయిల మేముఆదా చేశాము. ఈ విధంగా చూస్తే జివికెకు అదనంగా సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పడం ఎంతవరకు సమంజసం? స్పెక్ట్రమ్ కూడా చెల్లించామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా తెలియచేస్తున్నాను. జివికె మొట్టమొదటిసారిగా 1997– 98లో రావడం జరిగింది. 1997– 98లో 210 కోట్ల రూపాయలు, 1998 – 99లో 217 కోట్ల రూపాయలు, 1999 – 2000లో 204 కోట్ల రూపాయలు, 2000 – 01లో 195 కోట్ల రూపాయలు, 2001– 02లో 199 కోట్ల రూపాయలు, 2002-03లో 130 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా స్పెక్ట్రమ్ చూసుకొంటే 1998 – 99లో 204 కోట్ల రూపాయలు, 1999 – 2000లో 198 కోట్ల రూపాయలు, 2000-01లో 191 కోట్ల రూపాయలు, 2001 – 02లో 183 కోట్ల రూపాయలు, 2002 – 03లో 154 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆ ప్రాజెక్టు కాని ఈ ప్రాజెక్టు కాని 200 కోట్ల రూపాయల లోపు అటు, ఇటుగా ఇచ్చాము తప్ప, ఏ ప్రాజెక్టుకి 500 కోట్ల రూపాయలు అదనంగా ఇవ్వలేదు. ఈ రకంగా ప్రజలను మోసపుచ్చడం ఎంతవరకు సమంజసం అని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మేము అన్ని రకాలుగా మ్యాగ్జిమమ్ దానిని సెటిల్ చేయడం జరిగిందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ప్రిన్సిపల్ సెక్రటరీ లెటరు వ్రాశారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పాజిటివ్‌గా లెటరు వ్రాసారని ప్రజలను మభ్యపెట్టడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. 14-3-02 ఢిల్లీలో ఆర్ఇసిఎస్ గ్రూపు సెంట్రల్ పవర్ మినిస్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఎన్‌హాన్స్ చేయడానికి ఏమన్నా చేయవలసిన అవసరం వుందా అని కోరితే రాష్ట్ర ప్రభుత్వం చేయడానికి అవకాశం లేదని ప్రిన్సిపల్ సెక్రటరి 12-5-02 నాడు ఖచ్చితంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు లెటరు పంపితే దానిని కూడా వేరే విధంగా చెప్పడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ముఖ్యమంత్రిగారు 23-7-02 నాటికి ఉన్న వడ్డీలు ఎక్కువగా ఉన్నాయి దానిని తగ్గిస్తే వచ్చిన వెసులుబాటు ద్వారా టారిఫ్‌లో అడ్వాంటేజి వుంటుంది. వచ్చే వెసులుబాటు ద్వారా ఆ సంస్థ ఇచ్చే టారిఫ్‌లో యూనిటికి 8 పైసలు లాభం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చూస్తే దానిని కూడా వేరే విధంగా వక్రీకరించి సభలో చెప్పడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. పవర్ విషయంలో 16 గంటలకు సప్లయి చేశామని మీరు 4 గంటలు కూడా చేయడం లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం . ఈ నాడు సీలేర్లో వాటర్ లేకపోయినప్పటికి కూడా రైతాంగానికి ఖచ్చితంగా పంటలు కాపాడే విధంగా పవర్ సప్లయి చేయగల్గుతున్నాము. ఎక్కడ కూడా పంటలు ఎండిపోకుండా కాపాడుతున్న విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను. దాని గురించి అదనంగా పవర్ కొంటున్నామని నేను ముందే తెలియపర్చడం జరిగింది. ఈ నాడు మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలలో 6 గంటలు మాత్రమే పవర్ సప్లయి చేస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా 1989-95 వరకు 13 గంటలు క్వాలిటీ పవర్ సప్లయి చేశామని చెబుతున్నారు. ఆ నాడు మేము కూడా ఉన్నాము. ఆ నాడు మీకు తెలుసు, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలో రైతాంగాన్ని పోలీసులు హింసించినటువంటి విషయాన్ని మీకు తెలియదా? ఆ నాడు పవర్ సప్లయి దారుణాతిదారణంగా వుందని రైతాంగం సబ్‌స్టేషన్ల మీదకు వస్తే మోకాళ్ల మీద నడిపించిన కాంగ్రేస్ ప్రభుత్వంలో వైయస్‌రాజశేఖరరెడ్డిగారు రైతాంగం గురించి మాట్లాడే హక్కు ఎక్కడదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వ పరంగా రైతాంగాన్ని ఆదుకోవాలి, ఎంతవరకు సహకరించగల్గుతాము, ఎంతవరకు

రైతులయొక్క పంటలు కాపాడగల్గుతాము అనే విధానంలో ముందుకు వెళుతున్నాము. ఆ విధంగా రెండవ పంటను కూడా ఖచ్చితంగా కాపాడి తీరుతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గడచిన 7 సంవత్సరాలలో 902 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసిన విషయాన్ని ముందుగా చెప్పడం జరిగింది. లాసెస్ తగ్గించిన విషయాన్ని మీకు తెలియపరుస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ చాలా ఇబ్బందిగా ఉన్నాయి నెలలు తరబడి వీటిని గురించి పట్టించుకోకపోవడం జరుగుతుందని చెప్పడం సరైన విధానం కాదు . ట్రాన్స్‌ఫార్మర్స్ పోతే వెంటనే రిపేర్ చేయడం , మాదగ్గర ఉన్న స్టాక్‌తో రిప్లేస్‌మెంటు చేయడం ఇంచుమించుగా 99 శాతం సేమ్ డే ట్రాన్సుఫార్మస్ రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వగల్గుతున్నాము. అందులో అనుమానం లేదు. ఎక్కడన్నా ఒక శాతం, రెండు శాతం అక్కడ ఉన్న పరిస్థితులు బాగా ఇంటీరియర్ ఏరియాస్‌లో యాక్సిడెంటల్‌గా స్టాక్ ఎవైల్‌బుల్టి లేకపోయినా టెంపరరీగా ఒక శాతం తప్ప 99 శాతం ఏరియాస్‌ల్లో ట్రాన్సుఫార్మస్‌ను వెంటనే ఇస్తున్న విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను.
రా.9.50

1989-94 మధ్యకాలంంలో మేము రూ.5 లక్షలు ఇచ్చాము, మీరేమి ఇచ్చారని చెప్పారు. మైసూరారెడ్డిగారూ, ఈ విషయమై నేను ఇం దాక చాలా క్లియర్‌గా సమాధానం చెప్పాను. మరలా చెప్పమంటే కూడా చెప్పటానికి సిద్ధంగా ఉన్నానని తెలియచేసుకుంటున్నాను. మేము చేసినంత ఎలక్ట్రిఫికేషన్ మీరు ఎక్కడ చేశారని మాట్లాడటం జరిగింది. ఈనాడు అన్ని విలేజెస్ కూడా పూర్తిగా ఎలక్ట్రిఫికేషన్ చేశాము. 7 సంవత్సరాల కాలంలో 8,387 కుగ్రామాలకు రూ.335 కోట్లతో ఎలక్ట్రిఫికేషన్ చేశాము. 9,297 దళితవాడలకు రూ.187 కోట్లతో ఎలక్ట్రిఫికేషన్ చేయటం జరిగింది. బలహీనవర్గాల కాలనీకి 7 సంవత్సరాల్లో 3,210 కాలనీలకు రూ.64 కోట్లతో ఎలక్ట్రిఫికేషన్ చేయటం జరిగింది. బ్యాలెన్స్‌లో ఉన్నటువంటి 10,507 హేబిటేషన్స్‌ను వచ్చే 3 సంవత్సరాల కాలంలో పూర్తిచేస్తాము. 2003-04 సంవత్సరంలో 3,503 హేబిటేషన్స్‌కు రూ.126 కోట్లతో, 2004-05 సంవత్సరంలో 3,500 హేబిటేషన్స్‌కు రూ.126 కోట్లతో, 2005-06 సంవత్సరంలో 3,501 హేబిటేషన్స్‌కు రూ.124 కోట్లతో, మొత్తం రూ.376 కోట్లతో యావత్ ఆంధ్రరాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న ఏ హేబిటేషన్ అయినా సరే ఎలక్ట్రిఫికేషన్ చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఆవిధంగా ఫైనాన్సెస్ కూడా టై అప్ చేశాము

జనరేషన్ విషయం చూస్తే 1990-91లో రూ.21,103 మిలియన్ యూనిట్స్, 1991-92లో 23,508 మిలియన్ యూనిట్స్, 1992-93లో 25,347 మిలియన్ యూనిట్స్, 1993-94లో సుమారు 27,086 మిలియన్ యూనిట్స్, 1994-95లో 29,985 మిలియన్ యూనిట్స్ వారు జనరేట్‌చేశారు. మేము 1995-96లో 31,000 మిలియన్ యూనిట్స్, 1997లో 34,000 మిలియన్ యూనిట్స్, 1998లో 39,000 మిలియన్ యూనిట్స్,1999లో 40,000 1999-2000లో 45,752 మిలియన్ యూనిట్స్, 2000-01లో 46,745 మిలియన్ యూనిట్స్, 2001-02లో 46,953 మిలియన్ యూనిట్స్ జనరేట్ చేశాము. అంటే అయిదు సంవత్సరాల కాం గ్రెస్‌పార్టీ పరిపాలనాకాలంలో జనరేషన్ ఏవిధంగా ఉందో, మేము ఏవిధంగా జనరేషన్ చేశామో ఒక్కసారి గమనించాలి.

శ్రీశైలంగురించి గౌరవసభ్యులు చెప్పారు. గత శాసనసభ సమావేశాల్లో కూడా కిరణ్‌కుమార్‌రెడ్డిగారు అడిగితే దీనిపై నేను టోటల్ క్లారిటీ ఇవ్వటం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్ట్ మొట్టమొదటిసారిగా 1978లో కాంగ్రెస్‌పార్టీ హయాంలో మొదలుపెట్టారు. అదేవిధంగా దానిని 1991లో ఎ.పి.ఆర్.సి.కి ఇచ్చిన విషయం తెలిసిందే. పి.ఎ.సి. ఆమోదం 1991లో తెలియపరిచారు. అప్పుడు కూడా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నది. అక్కడ ఉన్నటువంటి ప్రాజెక్ట్‌కు కావలసినటువంటి ఇన్‌స్ట్రుమెంట్స్ విషయంలో తెలుగుదేశంపార్టీ ముందుగానే ఆర్డర్ వేసిందని సభనుతప్పుదోవ పట్టిస్తున్నారు. అటువంటిదేమీ లేదు. నూటికి నూరుపాళ్లు 1991లోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే మెటీరియల్‌గురించి ఆర్డర్ చేసిందనే విషయం ఆన్ రికార్డ్ మీద్వారా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను. ఆ తరువాత 1996లో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి దానిని ఫైనలైజ్ చేసిన విషయం గుర్తుచేస్తున్నాను.

కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి., కమ్యూనిస్ట్ పార్టీలన్నింటినీ పిలిచి దానిని ఫైనలైజ్ చేసిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను. ఎక్కడా దాపరికం లేకుండా మేము చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను.

ప్రాజెక్ట్‌ల విషయంలోగాని, పవర్‌సెక్టార్‌లో జరిగే ప్రతి విషయం ట్రాన్స్‌పరెంట్‌గా ఉంచి ప్రతి విషయంలో ప్రజానీకానికి పూర్తిగా అవగాహన కలిగేవిధంగా చేస్తున్నాము. ఈనాడు పవర్ సెక్టార్‌లో ఏమి జరుగుతుంది, రానున్న రోజుల్లో ఏమి జర గబోతోంది అనే విషయాలు ప్రజలకు తెలియపరచి, దాపరికం లేకుండా అన్ని విషయాలు ప్రజలముందుపెట్టి ప్రజల సలహాలతో, ఆలోచనలతో ఈనాడు ప్రభుత్వం ముందుకుపోతోందన్న విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను. రానున్నరోజుల్లో ఎ.పి. పవర్ సెక్టార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఒక మోడల్ సెక్టార్‌గా తీర్చిదిద్దుతామని తెలియచేస్తున్నాను. నా డిమాండ్స్‌పైన ఉన్న అన్ని కట్‌మోషన్స్‌ను గౌరవసభ్యులు ఉపసంహరించాలని కోరుతున్నాను. ప్రజానీకానికి, కన్‌జ్యూమర్స్‌కు ఎంతో జనరంజకంగా ఉన్న నా డిమాండ్స్ ఆమోదించాలని మీద్వారా సభను కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఇది బహిరంగ ఉపన్యాసమో, సభముందు డిమాండ్స్‌పై మంత్రులు ఇచ్చే సమాధానమో మాకైతే అర్థంకావటంలేదు. అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను. ఈరోజు ఆర్ అండ్ బిలో మెయింటెనెన్స్ గ్రాంట్ చాలా దుర్వినియోగం అవుతోంది. నాబార్డ్ రోడ్లు అధికారులు చేయటంలేదు, మంత్రిగారు చేయటంలేదు. ఇవన్నీ ముఖ్యమంత్రిగారి ఆఫీసులో టి.డి.పి. ఇన్‌ఛార్జ్‌లు ఇచ్చిన రోడ్లు ప్రాధాన్యత లేకపోయినప్పటికీ వాటినే చేస్తున్నారు. ప్రతిపక్ష శాసనసభ్యులుగాని, పార్లమెంట్ సభ్యులుగాని ఇచ్చిన ఏ ఒక్కటి కూడా కన్‌సిడర్ చేయలేదు. టేకెన్ ఓవర్ రోడ్లు చాలా నిర్లక్ష్యానికి గురౌతున్నాయి. దానిపై ఈ ప్రభుత్వానికి ఎటువంటి ఆసక్తిలేదు. నేషనల్ హైవేస్ విషయంలో కూడా ఈ ప్రభుత్వానికి సరైన దృక్పథం లేదు. బోర్డర్ ఏరియాస్‌లో ఉన్న రోడ్లను ఏదోవిధంగా ఆచరణలోకి తీసుకువస్తారా అని మంత్రిగారిని అడిగితే వారు దానిపై మాట్లాడలేదు. పులిగడ్డ–పెనుమూడి వంతెన విషయంలో స్పష్టమైన విధానాన్ని వారు ప్రకటించలేకపోయారు. పవర్ మినిష్టర్‌గారిని చూస్తే ఒకటి అనిపిస్తుంది. తీగెల్లో ఎక్కడా కూడా ఓల్టేజ్ కన్పించటం లేదు. మొత్తం ఓల్టేజ్ ఇతనే లాగేసుకున్నాడు. 10 గంటలైనా ఫుల్ ఓల్టేజ్‌తో ఉన్నాడు. ఎక్కడ పగిలిపోతాడో అని అనుకున్నాము. ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్‌ల క్యాపిటల్ కాస్ట్ మరీ ఎక్కువగా వీరు ఆమోదించటంవల్ల ఈరోజు ప్రజలకు చాలా భారమైనది. ఈనాడు వరల్డ్‌బ్యాంక్‌నుండి తెచ్చిన లోన్స్ ట్రాన్స్‌కోవారు లాభదాయకంకాని పనులకు పెట్టటంవల్ల అవినీతి జరిగింది, ఆదాయం లేదు. తద్వారా ట్రాన్స్‌కో, జెన్‌కోలను వీరు ముంచివేశారు. అంతేకాకుండా అగ్రికల్చర్‌కు చాలా అమానుషంగా పవర్ కట్ చేస్తున్నారు. ఫ్రీ పవర్ ఇవ్వమంటే దానిగురించి మాట్లాడటంలేదు. ఈనాడు ఇ–సేవ కేంద్రాలను పెట్టారు. దాంట్లో తప్పులు దొర్లుతున్నాయి. ఉన్నటువంటి ఇ.ఆర్.ఓ. ఆఫీసులను క్లోజ్‌చేయమని వీరు ఉత్తర్వులు కూడా ఇచ్చారు. సుబ్బారాయుడుగారు ఇంత బాధ ఎందుకుపడుతున్నారో నాకు అర్థంకావటంలేదు. వీరు కేవలం సబ్సిడీ కోసమే మమ్మల్ని డిమాండ్స్ ఆమోదించమని అన్నారుగాని డెవలప్‌మెంట్ కోసం మమ్మల్ని అడగలేదు. ఏదిఏమైనప్పటికీ ఈనాడు మా ముందు పెట్టిన డిమాండ్స్ ఈ రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్న రీతిలో లేవు. మేము వ్యక్తంచేసిన అనేక అభిప్రాయాలకు వారివద్దనుండి సమాధానం లేదు. దీనికి నిరసనగా కాంగ్రెస్‌పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రోడ్లు, భవనాల మంత్రిగారినుండి ఒకటి, రెండు విషయాల్లో క్లారిఫికేషన్ కోరుతున్నాను. ఇప్పటిదాకా టేకెన్ ఓవర్ రోడ్లు ఎన్ని ఉన్నాయి? వాటికి మీరు ఖర్చుపెట్టిన డబ్బు ఎంత? ఎన్నింటికి తారురోడ్లు వేయగలిగారు? ఎన్నింటికి తారురోడ్లు వేయలేకపోయారు? ఈ వివరాలు చెప్పలేదు, చెప్పాలి. వీటి విషయంలో అనేక కట్

మోషన్స్ ఇచ్చాను. విజన్ ఉన్నవారు. మోయలేని బరువు ఎందుకు తీసుకున్నారు, మీ విజన్‌లో ఏమైనా లోపం వచ్చిందా అంటే మంత్రిగారివైపునుండి వివరాలు రాలేదు.
రా.10.00

ఈ కోస్తా జాతీయ రహదారికి సంబంధించి సరియైన సమాచారం అందడం లేదు. ఒకసారి జాతీయరహదారి అని ఇంకొకసారి రాదారి అని అంటున్నారు. దాని విషయంలో స్పష్టత లేదు. కాబట్టి దానికి సంబంధించి స్పష్టత రావలసిన అవసరముంది. ఇక కాకినాడ పోర్టు గురించి మనం ఉదయమే చర్చ చేశాము. దాని విషయంలో ఇంకా క్లారిటీ రావలసిన నఅవసరముంది. నిధుల దుర్వినియోగం జరిగిందా లేదా అన్న విషయం తేల్చి చెప్పండి. ఇక గంగవరం పోర్టుకు సంబంధించి దిబ్బపాలెం అనే ఊరు ఊరే మొత్తం లేచిపోతున్నది. దానికి సంబంధించి రిహాబిలిటేషన్ అంశం గురించే చెప్పడం లేదు. దానికి మీరు ఏమి చేస్తున్నారో చెప్పవలసిన అవసరముంది. ఇక జీఓ 211 ప్రకారం కోఆర్డినేట్ చేసుకుంటామంటున్నారు. ఆ కోఆర్డినేషన్ అనేది ఏ రకంగా చేస్తారో చెప్పడం లేదు. దాని గురించి చెప్పాలని కోరుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి సుబ్బరాయుడుగారు తన శాఖకు సంబంధించి అది చేస్తున్నాం, ఇది చేస్తున్నాం, మాలాగా ఎవరూ చేయడం లేదని ఎంతో ఆవేశంగా చెప్పారు. పాపం ఆయన అంత ఆవేశంగా చెప్పడం వల్ల ఆయన బట్టలన్నీ చెమటతో తడిసి ముద్ద అయి పోయాయి గాని ఆయన మాత్రం వాస్తవ విషయాలు చెప్పనే లేదు. ఈ విషయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి గారు ఎంతో కొంత మేలుగా కనిపిస్తున్నారు. ఈ పవర్ శాఖకు సంబంధించి లార్జెస్ట్ సర్క్యులేటెడ్ డైలీ ఈనాడు చెప్పింది ఏమిటంటే 3 హెచ్‌పి. ని 5 హెచ్‌పి గా కన్వర్ట్ చేయడం వల్ల రైతుల నుండి రు.125 కోట్లు దోచుకున్నారని చెప్పింది. దాని గురించి అడిగితే క్లారిఫికేషన్ రాలేదు. మీ దగ్గర పవర్ సర్‌ప్లస్‌గా వున్నది. కాని వ్యవసాయానికి ఏడు గంటలే ఇస్తున్నారు. ఏప్రిల్ తరువాత వ్యవసాయానికి అసలు ఇవ్వరని చెబుతున్నారు.ఎందుకు ఆ విధంగా చెయ్యాలి? మీరుసర్‌ప్లస్ పవర్ విషయంలో అనుసరిస్తున్న విధానం వల్ల పవర్ గ్రిడ్ ఫ్రీక్వెన్సీలో ఫెయిల్యూర్ ఏర్పడినట్లయితే మొదటికే మోసం వచ్చేపరిస్థితి వుంది. దాని గురించి ఎందుకు ఆలోచించరు? దాని మీద ఒక మాట కూడా చెప్పలేదు. మీరు పవర్ సప్లయ్‌కి కొదువ లేకుండా చేస్తామంటున్నారు. గుడిసె వాసులు 11 లక్షల మంది వున్నట్లు మీ లెక్కలే చెబుతున్నాయి కదా! వారికి గవర్నమెంటు బియ్యం కూడా ఇస్తున్నది కదా! అలాంటి గుడిసెవాసులకైనా కరెంటు బిల్లులు కట్టకుండా ఎగ్జెంప్షన్ ఇవ్వమని అడుగుతుంటే పట్టించుకోవడం లేదు. కనీసం ఈ కరువు పరిస్థితుల్లోనైనా ఇస్తారా అని అడిగితే దాని గురించే ఎత్తడం లేదు. ఇక మీ డిపార్ట్‌మెంటుకు సంబంధించి లైన్‌మెన్, హెల్పర్ లాంటి పోస్టులు ఎన్నో ఖాళీలున్నాయి. వాటి భర్తీ విషయంలో ఎటువంటి చర్యా లేదు. 60 వేల కోట్ల ఏపీఎస్ఇబి సంస్కరణల పేరుతో ఈనాడు ముక్కలై, చెక్కలై, వక్కలై ఎక్కడికక్కడ పూర్తిగా ఖరాబైంది. మీ ఆపరేషన్ సక్సెస్. కాని పేషంట్ మాత్రం డైడ్. అంత చక్కదనంగా వుంది మన ఎలక్ట్రిసిటీ బోర్డు పని తీరు. టోటల్ ఫెయిల్యూర్ అయ్యారు. వారి దగ్గర ఒక నట్టు లేదు, ఒక బోల్ట్ లేదు, జానెడు వైరు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఇంత మాత్రానికే మంత్రి సుబ్బరాయుడు గారు మాది ఇంత ఘనం, అంత ఘనం, మా అంత ఎవరూ చేయలేదు, మా లాగా దీన్ని ఇంత అభివృద్ధి ఎవరూ చేయలేదంటూ కొండంత రాగం తీస్తున్నారు. అసలు మీ పని తీరు కొండను త్రవ్వి ఎలుకను పట్టుకున్నట్లుంది తప్పితే సాధించిన అభివృద్ధి మాత్రం శూన్యం. ఇంకొక రెండు గంటల తరువాత అర్ధ రాత్రి సమయంలో ఈ చర్చ జరిగివుంటే బాగుండేది. ఇక్కడ కేవలం మంత్రి గారి మాటల్లో నే కనిపిస్తున్నది హైవోల్టేజీ. అక్కడ గ్రామాల్లోకి పోతే లో వోల్టేజితో రైతులు, ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారు. ఈ రకంగా ప్రజలకు వ్యతిరేకంగా వున్న మీ డిమాండ్స్‌ను మేము ఏ రకంగాను ఆమోదించలేము. ప్రజలపై మీరు ఎక్కువ భారం వేస్తున్నారు తప్పితే మీరు ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం శూన్యం. మీ డిపార్ట్‌మెంట్ మీద ప్రజలంతా వ్యతిరేకంగా వున్నారు కాబట్టే ఎక్కడికి పోయినా సబ్‌స్టేషన్ల మీద కరెంట్ ఆఫీసుల మీద దాడి చేస్తున్నారు. ప్రజా కంటకంగా మీ డిమాండ్స్ వున్నాయి కాబట్టి మేము ఎనో కట్ మోషన్స్ ఇచ్చాము. వాటి గురించి చెప్పనే లేదు. ప్రజా కంటకంగా వున్న మీ డిమాండ్స్‌ను మేము నిరసిస్తున్నాము. ఈ డిమాండ్స్ ఆమోదించలేమని తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

**( సి.పి.ఐ (ఎమ్) పార్టీకి చెందిన గౌ.సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్నం రాజయ్య గారలు సభ నుండి వాకౌట్ చేశారు)**

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరేదేమంటే రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని పుష్కర ప్రాధాన్యమున్న రోడ్లపై కాని వంతెనలపై కాని ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని మనవి చేస్తున్నాను. 214 జాతీయ రహదారిలోని పాశర్లపూడి, బాజీపూర్ నది మధ్య నున్న వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలోని ముంగండ, కె.ముంజవరం గ్రామాలలోని రోడ్లను రిపేర్ చేయిస్తామని అప్పటి రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ విజయరామారావు గారు రెండు సంవత్సరాల క్రితం చెప్పినప్పటికీ అవి ఇంకా అలాగే వున్నాయి. కాబట్టి వాటిని కనీసం ఇప్పుడయినా రిపేర్ చేయించాలని కోరుతున్నాను. అదేవిధంగా పుష్కర ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అప్పనపల్లి, పాశర్లపూడి ప్రాంతాలలోని రోడ్లు, వంతెనలను నిర్మాణం చేయాలని కోరుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి గారిని రాబోయేవిద్యార్థుల పరీక్షల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి నిరంతరాయంగా కరెంట్ సప్లయ్ వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించి ఆర్.ఇ.సి.లకు చెల్లించవలసిన తొమ్మిది లక్షల రూపాయల బకాయిలను గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించడం లేదు. ట్రాన్స్‌కోవారు మాత్రం రికవరీ చేసుకుంటున్నప్పటికీ వారికి చాలా కాలంగా చెల్లింసందున వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్ ఇ సీలు నష్టపోయే పరిస్థితులున్నాయి. కాబట్టి వారి బకాయిలను వెంటనే రీయింబర్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ శ్రీరామ్ భద్రయ్య(మహబూబాబాద్): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పాత తాలూకా హెడ్ క్వార్టర్ అయినటువంటి నెక్కొండకు ప్రతి రోజు అనేక గ్రామాలనుండి ప్రయాణం చేస్తుంటారు. దానికి ఆర్ అండ్ బి రోడ్డు మంజూరైనట్లు తెలిసింది. దయచేసి దాన్ని వెంటనే నిధులు మంజూరు చేసి, టెండర్లను పిలిచి దాన్ని తొందరలో పూర్తి చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే మా దగ్గర జవాన్లపల్లి, మొండి వాగు అనే రెండు లో లెవెల్ బ్రిడ్జీలున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే వాటి వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి వాటిని హై లెవెల్ బ్రిడ్జీలుగా మార్చాలని మంత్రి గారిని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఆరు ప్రధానమైన రోడ్లున్నాయి. అవి మైబాద్-నెల్లికుదురు, మైబాద్-కేసముద్రం, మైబాద్-గూడూరు, మైబాద్-ఇల్లెందు, మైబాద్-నరసింహులుపేట, మైబాద్-నెక్కొండ. ఈ ఆరు ప్రధానమైన రోడ్లన్నీ సింగిల్ రోడ్స్‌గా వున్నాయి. వాటిని వెడల్పు చేయవలసిన అవసరముంది. కాబట్టి ఈ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలో ముఖ్యంగా రెండు, మూడు కిలో మీటర్ల పరిధిలో నున్న దాదాపు 40 గ్రామాలకు ఎటువంటి రోడ్డు సౌకర్యం లేదు వాటిని దయచేసి పంచాయతిరాజ్ శాఖ మంత్రి గారు టేకనోవర్ చేసుకొని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

అదేవిధంగా మా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గారైన విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి గారు మా నియోజకవర్గంలో లోవోల్టేజి సమస్యను ఎదుర్కోవడానికి రెండు సబ్ స్టేషన్స్, 300 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తానని గతంలో చెప్పడం జరిగింది. వాటిని కనీసం ఇప్పుడైనా మంజూరు చేయాలని కోరుతున్నాను.

రా.10.10

శ్రీమతి కె. విజయమ్మ: అధ్యక్షా, పోరుమామిళ్ల నుంచి బద్వేల్‌కు, బద్వేల్ నుంచి కడపకు పోయే సిద్ధమఠం రోడ్డు చాలా ఇరుకుగా వుంది, ట్రాఫిక్ కూడా చాలా ఎక్కువగా వుంది. కాబట్టి ఆ రోడ్డును వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని

కోరుతున్నాను.  తిరుపతి, మద్రాసుకు కూడా ఆ రోడ్డు ద్వారానే వెళ్లాలి.  నా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి టేకోవర్ చేసిన రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి.  వాటిని బాగుచేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

పవర్ మినిష్టర్‌గార్కి సంబంధించిన విషయం అడుగుతున్నాను.  పోరుమామిళ్లలో 132కెవి లైను శాంక్షన్ అయింది. కాని నిధులు ఇంతవరకు మంజూరు చేయలేదు.  ఈ బడ్జెట్‌లోనైనా మంజూరు చేయాలని మంత్రిగార్ని కోరుతున్నాను.  నా నియోజకర్గంలో బద్వేల్ మండలంలో లో ఓల్టేజీ వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.  కాబట్టి 33 కెవి లైన్ మంజూరు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులు(రామచంద్రాపురం)ః  అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మినిష్టర్‌గార్కి సంబంధించిన విషయం . కాకినాడ – కోటిపల్లి రైల్వే లైను పూర్తి అవుతోంది.  స్వర్గీయ బాలయోగి గారు వున్నపుడు కాకినాడ – కోటిపల్లి రైల్వే లైనును నర్సాపురం వరకు తీసుకరావడానికి కోటిపల్లిలో రైల్వే బ్రిడ్జీని నిర్మాణం చేయాలనే ప్రతిపాదన చేశారు.  దానికి సంబంధించి శంఖుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రిగారు, రైల్వేశాఖా మంత్రిగారు వచ్చినపుడు మేము ఒక ప్రపోజల్ ఇవ్వడం జరిగింది. కోటిపల్లి రైల్వే బ్రిడ్జీని రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జీగా మార్చాలని కోరాము.  దానికి అధికారులు ఇచ్చిన అంచనా ప్రకారం రూ. 130కోట్లు అవుతుంది.  రూ. 100కోట్లు రైల్వే బ్రిడ్జీకి అవుతుంది, అదనంగా మరో రూ.30,35కోట్లు అవుతుందని వారు చెప్పడం జరిగింది.  రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జీని స్టేట్ గవర్నమెంటు నిర్మాణం చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది.  గతంలో బాలయోగిగారు వుండగా, ఆర్ అండ్ బి మంత్రిగారు ఢిల్లీలో ఒక మీటింగు ఏర్పాటు చేసి డబ్బును ఖర్చు పెట్టి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జీని కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెబుతూ ఒక లెటర్ కూడా ఇవ్వడం జరిగింది.  కాబట్టి మంత్రిగారు చర్యలు తీసుకుని ఆ రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జీని నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

మరొక విషయం పవర్ మినిష్టర్‌గార్కి సంబంధించినది.  లో ఓల్టేజీ వున్న సందర్భంగా ద్రాక్షారామం, రామచంద్ర పాలెం లలో రెండు సబ్‌స్టేషన్స్ ఇవ్వాలని కోరడం జరిగింది.  కాబట్టి ఇప్పటికైనా ఆ రెండు సబ్‌స్టేషన్లను మంజూరు చేయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః  అధ్యక్షా, వేమ గారు పుష్కరాలకు సంబంధించి మాట్లాడారు.  దానికి సంబంధించిన రోడ్ల కనెక్టివిటీని డెవలప్ చేస్తున్నాం .  ఆయనగారు చెప్పిన రోడ్లను పుష్కరాల సందర్భంగా టేకప్ చేస్తున్నాం .  విజయమ్మగారు మాట్లాడుతూ పోరుమామిళ్ల రోడ్డు గురించి అడిగారు.  వైడెనింగ్‌కు అనువుగా వుంటే తప్పకుండా దాన్ని టేకప్ చేస్తాం . శ్రీరామ్‌భద్రయ్య నెక్కొండ ఆర్ఓబి ను శాంక్షన్ చేయమన్నారు, వచ్చే సంవత్సరంలో నెక్కొండను తీసుకుంటాం .  రోడ్లను టేకోవర్ చేసే అవకాశం లేదు, ఇప్పటికే తీసుకున్న వాటిని బాగు చేయవలసిన అవసరం వుంది.  మహబూబాబాద్‌లో రోడ్ల వైడెనింగ్ గురించి అడిగారు, వాటిని పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటాం .  తోట త్రిమూర్తులు గారు కోటిపల్లి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జీ గురించి అడిగారు.  ఆ విషయమై కేంద్రంతో సంప్రదిస్తున్నాం, ఆయనకు కూడా అది తెలుసు.  కేంద్ర అధికారుతో త్వరలో ఒక మీటింగు ఏర్పాటు చేసి చరలు తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః  అధ్యక్షా, దాడి వీరభద్రరావు అడిగిన విషయాన్ని ఏవిధంగా చేయాలో ప్రభుత్వపరంగా ఆలోచించి పూర్తిగా సహకరిస్తామని తెలియజేస్తున్నాను.  విజయమ్మగారు అడిగిన సబ్‌స్టేషన్ ను నిర్మాణం చేస్తాము.  శ్రీరామ్ భద్రయ్యగారు సబ్‌స్టేషన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి అడిగారు.  మేము ఆల్‌రెడీ కొన్ని శాంక్షన్ చేసినవి వున్నాయి.  ఆయన అడిగన వాటిని కూడా తప్పకుండా చేస్తాం.  త్రిమూర్తులు గారు అడిగిన విషయం ప్రాసెస్‌లో వుంది, తొందరలోనే వాటిని ఇస్తున్నాం .  టూ హెచ్‌పి, త్రీ హెచ్‌పి మోటార్లను ఫైవ్ హెచ్‌పి క్రింద ట్రీట్ చేసి కరెంటు బిల్లులను వసూలు చేసి రైతులకు

అన్యాయం చేస్తున్నారన్నారు. దాని మీద సెన్సెస్ వెరిఫికేషన్ చేసిన విషయాన్ని ట్రాన్స్కో వారు తెలియజేయడం జరిగింది. రైతులకు సంబంధించిన విషయంలో పూర్తిగా సహకరిస్తాం . రైతులకు అన్యాయం జరగదు. ప్రభుత్వం గాని, ట్రాన్స్కోగాని రైతుల విషయంలో పూర్తిగా సహకరించడం జరుగుతుంది. ఎవరికైనా గాని అన్యాయం జరిగినట్లు ప్రభుత్వానికి గాని, ట్రాన్స్కో దృష్టికి గాని తీసుకొస్తే తప్పనిసరిగా దాని సరిచేసి న్యాయం చేస్తాం, రైతులకు పూర్తిగా కోఆపరేట్ చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 2014,86,03,000/- under Demand No. XI (11) - Roads, Buildings and Ports."

" That the Government be granted a sum not exceeding Rs. 302,98,43,000/- under Demand No.XXXIV (34) - Minor Irrigation."

" That the Government be granted a sum not exceeding Rs. 3722,71,78,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation."

" That the Government be granted a sum not exceeding Rs. 2100,75,67,000/- under Demand No. XXXV (35) - Energy."

(Pause)

The motion was adopted and the Demands were granted.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House adjourned at 10.17 P.M to meet again at 8.30 A.M on Thursday, the 13th March, 2003.)

- - -